



# మనసులో మాట

KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:1 సంచిక:78:- శుక్రవారం 31 అక్టోబర్ 2025:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు25:- వెలరూ/ 7-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్





# ఆదుకుంటాం



**నష్టపోయిన రైతుల్లో భరోసా నింపిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**

**అవనిగడ్డ నియోజకవర్గ పరిధిలో**

**తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన**

**నేలకొరిగిన పంట పొలాల పరిశీలన... తుపాను ప్రభావంపై ఆరా**

**మానవతా దృక్పథంతో తుపాను**

**నష్టం అంచనాలు రూపొందించాలని అధికారులకు సూచన**

**అవనిగడ్డ (మనసులో మాట), అక్టోబరు 30:** మోకాలు లోతు బురదలో దిగారు. అన్నదాత కష్టాన్ని విని ఓదార్చారు. తుపాను కారణంగా జరిగిన పంట నష్టాన్ని పంట పొలాల మధ్యకు వెళ్లి పరిశీలించారు. అరటి రైతుల ఆవేదన విన్నారు. మీ కష్టంలో మేమున్నామంటూ భరోసా ఇచ్చారు. గురువారం కృష్ణా జిల్లాలోని తుపాను ప్రభావిత ప్రాంతాల్లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటన సాగిన తీరిది.




అవనిగడ్డ నియోజకవర్గం పరిధిలోని మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాలను పరిశీలించేందుకు వచ్చిన పవన్ కళ్యాణ్ నేరుగా కోడూరు మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామంలో నేలకొరిగిన వరి చేల వద్దకు వెళ్లారు. రైతులతో కలసి బురద చేలోకి దిగి పడిపోయిన పంటల వివ రాలు అడిగి తెలుసుకున్నారు. పొట్ట దశలో ఉన్న వరి కంకులను పరిశీలించారు. అన్ని విధాలా ఆదుకుంటామంటూ కూటమి ప్రభుత్వం తరపున భరోసా ఇచ్చారు. పొట్ట దశలో పుట్టి ముంచింది.. కృష్ణాపురం గ్రామానికి చెందిన రైతు కోట రమేష్ కి చెందిన అయిదు ఎకరాల వరి పంట పూర్తిగా నేలకొరిగింది. పవన్ కళ్యాణ్ పర్యటనలో భాగంగా ఆ రైతు తనకు వచ్చిన కష్టాన్ని ఆయనకు వివరించారు. ఇప్పుడిప్పుడే వరి పొట్ట పాలు పోసుకుంటున్న దశలో తుపాను రావడం వల్ల పంట పూర్తిగా నాశనం అయిందని, ఎందుకూ పనికి రాకుండా పోయిందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎదుట వాపోయారు. మరో రెండు వారాలు ఆగితే పంట కోత దశకు వచ్చేదని తెలిపారు. రైతులు వెంకటేశ్వరరావు, గోవాడ నాగేశ్వరరావు అనే రైతులతో మాట్లాడి నష్టం వివరాలు తెలుసుకున్నారు. నీటిలో తడిసిన ధాన్యపు గింజలను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ కు త్వరితగతిన పంట నష్టం నివేదికలు ఇవ్వాలని డిప్యూటీ సీఎం సూచించారు. నష్టపోయిన వారిలో

మిగతా 2

## మొంథా తుఫాను వల్ల రాష్ట్రానికి నష్టం

# రూ.5,265 కోట్లు !



- సమిష్టి కృషి, టెక్నాలజీ సాయంతో తుఫాను నష్టం తగ్గించాం
- క్షేత్రస్థాయిలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ప్రజాప్రతినిధులు పర్యటించారు
- గ్రామస్థాయి సిబ్బంది నుంచి ప్రధాన కార్యదర్శి వరకు నిరంతరంగా పని చేశారు
- రూ.5,265 కోట్ల మేర తుపాను నష్టం అనేది ప్రాథమిక అంచనా
- తుఫాను నష్ట నివారణపై సీఎం చంద్రబాబు మీడియా సమావేశం

**అమరావతి, అక్టోబరు 30 (మనసులో మాట) :** మొంథా తుపాను వల్ల రాష్ట్రానికి రూ. 5,265 కోట్ల మేర నష్టం వాటిల్లినట్టు ప్రాథమికంగా అంచనాకు వచ్చామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. శాటిలైట్ చిత్రాలు, డ్రోన్లు, సీసీ కెమెరాల లాంటి సాంకేతికత వినియోగించి ఈ ప్రాథమిక నష్ట అంచనాలను రూపొందించామని వెల్లడించారు. మొంథా తుపాను ప్రభావంతో కలిగిన నష్టాన్ని కూడా టెక్నాలజీ సాయంతోనే తగ్గించినట్టు సీఎం స్పష్టం చేశారు. బుధవారం సచివాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన సీఎం.. రాష్ట్రంపై తుపాను ప్రభావం, టెక్నాలజీ సాయంతో నష్ట నివారణ అంశాలపై విలేఖరులకు వివరించారు. వ్యవసాయ పంటలకు రూ. 829 కోట్లు, ఉద్యాన రంగంలో రూ. 39 కోట్లు, సెరీకల్చర్ రూ. 65 కోట్లు, ఆక్వా రంగంలో రూ. 1,270 కోట్లు, ఆర్అండ్ బీకి

మిగతా 2

## బీహార్‌లో వేడెక్కిన

# రాజకీయం

- నేడు మోదీ ప్రచారం, నిన్న రాహుల్ విమర్శలు
- బీహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ
- నేడు ముజఫర్‌పూర్, ఛప్రాలో రెండు బహిరంగ సభలు
- ఎన్డీఏ కూటమిదే ఘన విజయమని ధీమా
- మహారాష్ట్ర, హర్యానా లాగే బీహార్‌లో ఓట్లు దొంగిలిస్తారని ఆరోపణ
- నవంబర్ 6, 11 తేదీల్లో రెండు దశల్లో జరగనున్న పోలింగ్



**ముజఫ్ఫర్‌పుర్,అక్టోబరు 30 (మనసులో మాట) :** బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ దగ్గరపడుతోన్న వేళ ప్రచార వేడి పెరుగుతోంది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ గురు వారం ముజఫ్ఫర్‌పుర్‌లోని ఎన్నికల 2025) ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్జేడీ–కాంగ్రెస్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ పార్టీలు

మిగతా 2

## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా

# జస్టిస్ సూర్యకాంత్

- ప్రస్తుత సీజేఐ జస్టిస్ గవాయ్ సిఫార్సులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం
- 2025 నవంబర్ 24న బాధ్యతలు స్వీకరించనున్న కొత్త సీజేఐ
- దాదాపు 14 నెలల పాటు ఈ పదవిలో కొనసాగనున్న జస్టిస్ సూర్యకాంత్



న్యూఢిల్లీ, అక్టోబరు 30 (మనసులో మాట ) :సుప్రీంకోర్టు 53వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్రపతి

మిగతా 2

## తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి

# కేసులో కీలక మలుపు



- కల్తీ నెయ్యి సరఫరా వెనుక భారీ కుట్ర ఉన్నట్లు సిట్ గుర్తింపు
- వై.వి. సుబ్బారెడ్డి సన్నిహితుడు చిన్న అప్పన్న రిమాండ్ రిపోర్టులో కుట్ర కోణం
- కమీషన్ ఇవ్వకపోవడంతో భోలేబాబా డెయిరీని తప్పించిన వైనం

2

## మొంథా తుపాన్ ప్రభావంపై కలెక్టర్లతో సీఎం రేవంత్

# వీడియో కాన్ఫరెన్స్



**హైదరాబాద్,అక్టోబరు 30 (మనసులో మాట ) :** మొంథా తుపాన్ ప్రభావంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వరి కోతల సమయం కావడంతో పాటు పలు చోట్ల కళ్లాల్లో ధాన్యం ఆరబోసిన నేపథ్యంలో రైతులకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాల్లోనూ తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి వరంగల్, ఉమ్మడి నల్గొండ జిల్లాల్లో మొంథా తుపాన్ ప్రభావం అధికంగా ఉండగా, హైదరాబాద్ సహా ఇతర

మిగతా 2

## బైకర్‌ను వెంబడించి

# చంపిన జంట



2

## 20 మంది పిల్లలను

# స్టూడియోలో బంధించిన వ్యక్తి...

### పోలీస్ కాల్పుల్లో మృతి



3

## ట్రంప్ పేరిట

# ఫేక్ ఆధార్ కార్డు

### ఎమ్మెల్యేపై కేసు నమోదు



2

## ఆస్ట్రేలియా పై


# భారత్ విజయం

- ఉమెన్స్ వరల్డ్ కప్ సెమీ ఫైనల్ లో సంచలనం సృష్టించిన మహిళా క్రికెటర్ లు
- ఫైనల్లో తలపడనున్న భారత్, సౌత్ ఆఫ్రికా



2

## ఏపీలో బిక్షాటన నిషేధం జీవో జారీ చేసిన ప్రభుత్వం



2




# సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్

**మొదటి పేజీ తరువాయి**

ద్రౌపది ముర్ము గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. నవంబర్ 24వ తేదీన జస్టిస్ సూర్యకాంత్ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఇప్పటి వరకు ఈ పదవిలో ఉన్న బీఆర్ గవాయ్ నవంబర్ 23వ తేదీన రిటైర్ కానున్నారు.సుప్రీంకోర్టులో సీనియర్.ఇక సుప్రీంకోర్టులో సీనియర్ న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ ఉన్నారు. ఈ నేపథ్యంలో తదుపరి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్‌ను నియమించాలంటూ కేంద్ర న్యాయశాఖకు జస్టిస్ బీఆర్ గవాయ్ బుధవారం సిఫార్సు చేసిన సంగతి తెలిసిందే. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ సిఫార్సు చేసిన కొన్ని గంటల్లోనే జస్టిస్ సూర్యకాంత్ నియామకానికి రాష్ట్రపతి ఆమోద ముద్ర వేశారు. ఈ విషయాన్నికేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ తన ఎక్స్ ఖాతా ద్వారా వెల్లడించారుశు భాకాంక్షలు తెలిపిన కేంద్ర మంత్రి.సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమితులైన జస్టిస్ సూర్యకాంత్‌కు కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ శుభాకాంక్షలు తెలిపారు. భారత రాజ్యాంగం ప్రసాదించిన అధికారాలను వినియోగించి.. సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్‌ను రాష్ట్రపతి నియమించారని తెలిపారు.

2025, నవంబర్ 24వ తేదీన ఆయన ఈ బాధ్యతలు చేపడతారని వివరించారు. చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియాగా బాధ్యతలు చేపట్టనున్న జస్టిస్ సూర్యకాంత్‌కు ఈ సందర్భంగా హృదయపూర్వక అభినందలు, శుభాకాంక్షలు అని కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ తెలిపారుహర్యానాకు చెందిన..హర్యానాకు చెందిన జస్టిస్ సూర్యకాంత్..

గతంలో హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా విధులు నిర్వహించారు. అంతకు ముందు పంజాబ్, హర్యానా హైకోర్టు జడ్జిగా పని చేశారు. ఆ తర్వాత 2019 మేలో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఆయన పదోన్నతి పొందారు. హర్యానా నుంచి ఈ పదవిని చేపట్టనున్న తొలి వ్యక్తిగా జస్టిస్ సూర్యకాంత్ ఖ్యాతికెక్కనున్నారు. ఇక న్యాయపరమైన అంశాలు, సామాజిక న్యాయం, పాలన వ్యవహారాలు, పర్యావరణ సమస్యలు తదితర అంశాలపై ఆయనకు బలమైన పట్టుంది. అలాగే అనేక రాజ్యాంగ ధర్మాసనాల్లో ఉండి.. కీలక తీర్పులు సైతం వెలువరించారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ 14 నెలలపాటు కొనసాగనున్నారు. ఈ సమయంలో ఎన్నికల సంస్కరణలు, క్రిమినల్ జస్టిస్, డిజిటల్ ప్రైవసీకి సంబంధించిన అంశాలు విచారణకు వచ్చే అవకాశం ఉంది.

# ఆదుకుంటాం

**మొదటి పేజీ తరువాయి**

కౌలు రైతులు కూడా ఉన్నారని, వారిని ఆదుకోవాలని పలువురు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువచ్చారు. తుపాను కారణంగా నష్టపోయిన కౌలు రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. అందుకనుగుణంగా నివేదికలు సిద్ధం చేయాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు.

**నేలకొరిగిన అరటి తోట పరిశీలన..**

అవనిగడ్డ మండల పరిధిలోని రామచంద్రపురం సమీపంలో తుపాను ధాటికి దెబ్బతిన్న అరటి తోటను పవన్ కళ్యాణ్ పరిశీలించారు. విష్ణుమూర్తి అనే రైతుకి చెందిన అరటి తోట మొంథా తుపాను సమయంలో వీచిన పెనుగాలులకు పూర్తిగా నేల మట్టం అయినట్లు తెలుసుకున్నారు. సుమారు 1400 అరటి గెలలు పనికిరాకుండా పోయాయని బాధిత రైతు పవన్ కళ్యాణ్ కి వివరించారు. ఉద్యాన శాఖ అధికారులు పంట నష్టాన్ని అంచనా వేసే సమయంలో రైతులకి మేలు చేసేలా ఆలోచన చేయాలని సూచించారు. దెబ్బతిన్న అరట తోటలో ఎంత మేర పనికొస్తుంది? తిరిగి తోట బతుకుతుందా లేదా? మొత్తం తీసి తిరిగి పంట వేసుకోవడానికి ఎంత ఖర్చు అవుతుంది? అనే వివరాలతో సమగ్ర నివేదికలు రూపొందించాలని తెలిపారు.

**మానవతా దృక్పథంతో పంట నష్టం నివేదికలు రూపొందించండి**

పంట నష్టంపై గణన చేపట్టే సమయంలో వ్యవసాయ అధికారులు మానవతా దృక్పథంతో వ్యవహరించాలని, రైతుల పక్షాన నివేదికలు రూపొందించాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచించారు. జరిగిన నష్టానికి పక్కాగా అంచనా వేసి పరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కౌలు రైతులకు కూడా న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తుపాను కారణంగా నష్టపోయిన ప్రతి రైతుకీ కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని, ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు.

**నూతన అవుట్ ఫాల్ స్లూయిజ్ నిర్మాణంపై చర్చ**

ఈ సందర్భంగా కోడూరు, అవనిగడ్డ మండలాల్లో సముద్రపు పోటుకు తీర ప్రాంత గ్రామాల్లో పంట నష్టం వాటిల్లుతోన్న విషయాన్ని డిప్యూటీ సీఎం దృష్టికి స్థానిక శాసన సభ్యుడు మండలి బుద్ధప్రసాద్ తీసుకువచ్చారు. సముద్రం కరకట్టపై బ్రిటీష్ హయాంలో నిర్మించిన అవుట్ ఫాల్ స్లూయిజ్ లు దెబ్బతినడం కారణంగా పోటు సమయంలో సముద్రపు నీరు పంట పొలాల్లోకి చొచ్చుకు వస్తోందని తెలిపారు. నూతన స్లూయిజ్ ల నిర్మాణం చేపడితే 5 వేల ఎకరాల్లో పంటలను కాపాడవచ్చని చెప్పారు. ఈ సమస్యపై సమగ్ర నివేదిక రూపొందించి సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో ఒక సమావేశం ఏర్పాటు చేస్తానని, సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ప్రజలతో మమేకం.. తుపాను ప్రభావంపై ఆరా

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటన ఆద్యంతం ప్రజలతో మమేకమయ్యారు. రైతుల పరామర్శ అనంతరం తిరుగు ప్రయాణంలో కోడూరు, అవనిగడ్డ మధ్య విశ్వనాథపల్లి, వీ కొత్తపాలెం, మాచవరం తదితర గ్రామాల్లో రోడ్లపై బారులు తీరిన ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఆ ప్రాంతంలో తుపాను ప్రభావం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. ప్రజలు తమ సమస్యలు చెప్పుకునేందుకు, పవన్ కళ్యాణ్ తో ఫోటోలు దిగేందుకు పోటీపడ్డారు.పులిగడ్డ సమీపంలో రోడ్ సైడ్ కూరగాయలు, కొబ్బరి బొండాలు విక్రయించే వ్యాపారులను పవన్ కళ్యాణ్ పలకరించారు. అక్కడ ఉన్న ప్రజలను కలుసుకు న్నారు. తుపాను ప్రభావం వల్ల ఎమైనా నష్టం వాటిల్లిందా అన్న విషయంపై ఆరా తీశారు. కుటుంబ పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. గొర్రె నాగసూరి అనే మహిళ ఇల్లు కావాలని పవన్ కళ్యాణ్ ని కోరారు.చెందిన దెబ్బతిన్న ఇంటిని పరిశీలించి, ఇంటి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బొర్రా రాము అనే ఆటో డ్రైవర్ ను పలకరించి జీవనోపాధి ఎలా సాగుతోంది అని అడిగి తెలుసుకున్నారు. మచిలీపట్నం పోర్టుకి అనుసంధానంగా జాతీయ రహదారులను అనుసంధానం చేస్తూ నిర్మించనున్న గ్రీన్ ఫీల్డ్ హైవే లో భూములు కోల్పోతామన్న భయంతో పలువురు రైతులు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి తమ సమస్యను విన్నవించుకున్నారు. గతంలో 65వ నెంబర్ జాతీయ రహదారి నిర్మాణంలోనూ భూములు కోల్పోయామని, ఇప్పుడు మరోసారి విలువైన భూములు కోల్పోతామన్న భయం పట్టుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఉన్న జాతీయ రహదారిని విస్తరించకుండా, నేరుగా పోర్టు రోడ్డుకి కలిపేలా సమాంతరంగా మరో రహదారిని నిర్మించాలన్న తమ సూచనను పరిగణలోకి తీసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరి సమస్యలు వింటూ, ఎప్పటికప్పుడు అధికారులతో మాట్లాడి సూచనలు చేస్తూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ముందుకు సాగారు

# బీహార్‌లో వేడెక్కిన రాజకీయం

**మొదటి పేజీ తరువాయి**

(నాటు తుపాకీ), క్రూరతా (క్రూరత్వం), కటుత (దురుద్దేశం), కుశాసన (సుపరిపాలన లేకపోవడం), కరప్షన్ (అవినీతి).. ఇవే ఆ పార్టీల పాలనా విధానాలు. ఆయుధం ఉన్నచోట క్రూరత్వం ఉంటుంది. ఆటవిక రాజ్యం వస్తుంది. ఆర్జేడీ అధికారంలో ఉన్న సమయంలో షోరూంలో నుంచి వాహనాలను దోచుకెళ్లారు. వారి హయాంలో బిహార్‌లో 35వేల నుంచి 40వేల వరకు కిడ్నాప్ కేసులు నమోదయ్యాయి" అని మోదీ మండిపడ్డాంవారిది నూనె-నీటి బంధం.ఇక, మహాగఠ్‌బంధన్‌లో విభేదాల గురించి ప్రస్తావిస్తూ మోదీ వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. "ఆర్జేడీ-కాంగ్రెస్ పార్టీలది నూనె-నీటి లాంటి బంధం. ఆ రెండూ ఎప్పటికీ కలవవు. బిహార్‌లో వారు కలిసి చేస్తున్న ర్యాలీలన్నీ ఓట్ల కోసం చేస్తున్న బూటకపు చర్యలే" అని ప్రధాని ఎద్దేవా చేశారు. తనను విమర్శించడం అంటే.. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ, ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ తమ జన్మహక్కులా భావిస్తున్నారని అన్నారు.ఛఠ్ పూజను డ్రామా అన్నారు.ప్రపంచవ్యాప్తంగా ఎంతో ప్రసిద్ధి చెందిన ఛఠ్ పూజను కాంగ్రెస్, ఆర్జేడీ పార్టీలు అవమానించాయని మోదీ విమర్శించారు. ఓట్ల కోసం వారు ఎంతకైనా దిగజారుతారని మండిపడ్డారు. ఇలాంటి అవమానాన్ని బిహార్ తల్లులు ఎన్నటికీ మర్చిపోరని, అలాంటి వారిని క్షమించబోరని అన్నారు. ఇక, ఛఠ్ పూజకు యునెస్కో గుర్తింపు దక్కేలా తమ ప్రభుత్వం కృషి చేస్తోందని మోదీ ఈ సందర్భంగా తెలిపారు.

# మొంథా తుఫాను వల్ల రాష్ట్రానికి నష్టం రూ.5,265 కోట్లు

**మొదటి పేజీ తరువాయి**

రూ. 2,079 కోట్లు, మున్సిపల్ శాఖలో రూ. 109 కోట్లు, జలవనరుల విభాగంలో రూ. 207 కోట్లు, పంచాయితీరాజ్ రూ. 8 కోట్లు, విద్యుత్ శాఖ రూ. 16 కోట్లు పశుసంవర్ధక శాఖలో రూ. 71 లక్షలు నష్టం వాటిల్లిందని ముఖ్యమంత్రి తెలిపారు. తుపాను కారణంగా రాష్ట్రవ్యాప్తంగా 120 పశువులు చనిపోయాయని వివరించారు. త్వరలోనే నష్టం అంచనాలను తయారు చేసి కేంద్రానికి పంపిస్తామని స్పష్టం చేశారు. ఈ అంశంపై సీఎం మాట్లాడుతూ"సాంకేతిక పరిజ్ఞా నంతో తుపాను గమనాన్ని ఎప్పటికప్పుడు అంచనా వేశాం. అత్యంత ఖచ్చితత్వంతో ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలకు హెచ్చరికల్ని చేరవేయగలిగాం. టెక్నాలజీ సాయంతో తుఫాన్ ప్రభావం వల్ల కలిగే నష్టాన్ని గణనీయంగా తగ్గించకలిగాం. అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేశాయి. మొదటి రోజునే పరిస్థితులను చాలా వరకూ చక్కదిద్దాం. ఎప్పటికప్పుడు తుఫాన్ సమీపంలో తీరం దాటి రాష్ట్రంలో భారీ వర్షాలు కురిశాయి. శాటిలైట్ ఇమేజ్ ల ఆధారంగా తుఫాన్ పరిస్థితిని అంచనా వేశాం. సన్నద్ధత, ముందస్తు ప్రణాళికలతో ప్రకృతి వైపరీత్యం వల్ల జరిగిన నష్టాన్ని బాగా తగ్గించాం. వర్షాలు, గాలుల తీవ్రతను అంచనా వేస్తూ ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేసి చర్యలు తీసుకున్నాం. గతంలో తుఫాన్ ప్రభావం తగ్గిన వారం రోజుల వరకూ కోలుకునే పరిస్థితి ఉండేది కాదు. తుఫాన్లు, వర్షాలను ఆపలేం కానీ అప్రమత్తత, ముందస్తు చర్యలతో ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించే అవకాశం ఉంది. తుఫాను ప్రభావం ఉన్న అన్ని ప్రాంతాల్లో టెక్నాలజీ ద్వారా నష్టాలను తగ్గించాం. భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో ఎక్కడెక్కడ ప్రవాహాలు పెద్ద ఎత్తున వస్తాయనేది అంచనా వేసి ముందస్తుగా హెచ్చరికలు ఇచ్చాం." అని ముఖ్యమంత్రి అన్నారు.

**ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొనేందుకు ఓ మాన్యువల్**

"మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు ఇతర ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజలకు భరోసా ఇచ్చారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నుంచి కలెక్టర్ వరకూ, లైన్ డిపార్టుమెంట్ల నుంచి గ్రామ వార్డు సచివాలయం వరకూ ఉద్యోగులు, సిబ్బంది తుపాను నష్టాల తీవ్రతను తగ్గించటంలో కృషి చేశారు. ఆర్టీజీఎస్ నుంచి మంత్రులు లోకేష్, అనితలు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ క్షేత్రస్థాయికి ఆదేశాలు జారీ చేశారు. అంతా కలిసి సమష్టిగా పని చేయబట్టే ఇది సాధ్యమైంది. వారందరికీ అభినందనలు తెలియ చేస్తున్నాను. గతంలో అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకు పోయినా.. గుండ్లకమ్మ, పులిచింతల గేట్లు కొట్టుకు పోయినా పట్టించుకోలేదు. రియల్ టైమ్ లోనే డేటా లేక్ ద్వారా సమాచారం విశ్లేషించి త్వరగా నిర్ణయాలు తీసుకోగలిగాం. టెక్నాలజీ వినియోగించి పంట నష్టాలు, ముంపు ప్రాంతాలు తదితర అంశాలను కూడా గుర్తించాం. ప్రభుత్వం సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ప్రజలకు నష్టం వాటిల్లకుండా చూస్తుంటే కొందరు ఫేక్ మనుషులు.. ఫేక్ పోస్టులు పెట్టి దుష్ప్రచారం చేస్తున్నారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేయడం కూడా వారికి ఇష్టం లేనట్టు ఉంది. తుపాను కారణంగా నెల్లూరు నుంచి విశాఖ వరకూ భారీ వర్షాలు కురిసినా రాయలసీమలో కొన్ని చోట్ల వర్షాలు పడలేదు. వర్షాభావంతో కొన్ని ప్రాంతాలు ఉన్నాయి. రాష్ట్రంలో మొత్తం 37 కరవు మండలాలుగా ప్రకటిస్తున్నాం. ప్రకృతి విపత్తులను సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు మొంథా తుపాను అనుభవాన్ని ఓ మాన్యువల్ గా రూపొందిస్తాం. టెక్నాలజీ వినియోగం ప్రజా ప్రయోజనాల కోసమే" అని ముఖ్యమంత్రి అన్నారు

## మొంథా తుపాన్ ప్రభావంపై కలెక్టర్లతో సీఎం రేవంత్‌వీడియో కాన్ఫరెన్స్

**మొదటి పేజీ తరువాయి**

జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురుస్తుండడంతో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించార మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ జంక్షన్‌లో గోల్కొండ ఎక్స్‌ప్రెస్, గుండ్రాతి మడుగు స్టేషన్‌లో కోణార్క్ ఎక్స్‌ప్రెస్ నిలిచిపోవడంతో పలు రైళ్లను దక్షిణ మధ్య రైల్వే అధికారులు దారిమళ్లించిన నేపథ్యంలో ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు తుపాన్ ప్రభావం అధికంగా ఉన్న జిల్లాల్లో ఎస్‌డీఆర్‌ఎఫ్, ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు సమన్వయంతో పనిచేయాలని, జిల్లా కలెక్టర్లు ఆయా బృందాలకు తగిన మార్గదర్శకత్వం వహించాలని సూచించారు. వాగులు, వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండి, లోతట్టు ప్రాంతాల కుటుంబాలను సహాయక శిబిరాలకు తరలించాలన్నారునీటి పారుదల శాఖ అధికారులు, సిబ్బంది రిజర్వాయర్లు, చెరువులు, కుంటల నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నీటి విడుదలపై ముందుగానే కలెక్టర్లకు మరియు క్షేత్రస్థాయి సిబ్బందికి సమాచారం ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పూర్తిగా నిండిన చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలన్నారు. రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో, లో లెవల్ బ్రిడ్జీలు, కాజ్‌వేలపై నుంచి రాకపోకలను పూర్తిగా నిషేధించాలని, పోలీసులు, రెవెన్యూ అధికారులు వాటి సమీపంలో బారికేడ్లు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేయాలని ఆదేశించారుతుపాన్ ప్రభావంతో వర్షపు నీరు నిలువ ఉండి దోమలు, ఇతర క్రిమికీటకాలు విజృంభించే అవకాశం ఉన్నందున నగర, పురపాలక, గ్రామ పారిశుద్ధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని ముఖ్యమంత్రి చెప్పారువైద్యారోగ్య శాఖ తగినంత మందులు అందుబాటులో ఉంచుకోవాలని, అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రాణనష్టం, ఆస్తినష్టం, పశునష్టం చోటుచేసుకోకుండా అన్ని శాఖలు జాగ్రత్తలు వహించాలన్నారు. రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, వైద్యారోగ్య, పోలీస్, అగ్నిమాపక శాఖలు, ఎస్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి గారు సూచించారు. హైదరాబాద్ నగరంలో ప్రజల నుంచి వచ్చే వినతులకు జీహెచ్‌ఎంసీ, హైడ్రా, ఎస్‌డీఆర్‌ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బంది తక్షణమే స్పందించాలని ఆదేశించారు.

# బైకర్‌ను వెంబడించి చంపిన జంట

బెంగళూరు: రోడ్డు ప్రమాదంలో బైక్‌ను కారుతో ఢీకొట్టి, అందులో ప్రయాణిస్తున్న ఒకరిని చంపిన కేసులో బెంగళూరు పోలీసులు దంపతులను అరెస్టు చేశారు. ఈ కేసు బెంగళూరులోని పుట్టెనహళ్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైంది. మృతుడిని 24 ఏళ్ల దర్శన్ ఎన్ గా గుర్తించారు. అతని స్నేహితుడు, 24 ఏళ్ల వరుణ్ తీవ్రంగా గాయపడి ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. నిందితులను కలరిపయట్టు మార్షల్ ఆర్ట్స్ బోధకుడు మనోజ్ కుమార్, అతని భార్య ఆర్తి శర్మగా గుర్తించారు. "అక్టోబర్ 25న పుట్టెనహళ్లి సమీపంలోని బైక్‌ను కారు ఢీకొట్టింది. ఈ సంఘటన అక్టోబర్ 25న రాత్రి 11.30 గంటలకు జరిగింది. మొదట జె.పి. నగర్ ట్రాఫిక్ పోలీసులు ప్రమాదవశాత్తు మరణం కేసు నమోదు చేశారు" అని డీసీపీ (సౌత్) లోకేష్ జగలసర్ తెలిపారు. అయితే, కారు డ్రైవర్ ఉద్దేశపూర్వకంగా బైక్‌ను వెనుక నుండి ఢీకొట్టాడని సీసీటీవీ ఫుటేజ్ తర్వాత వెల్లడైంది. తదుపరి దర్యాప్తులో ఇద్దరు బైకర్లు అక్కడి నుండి వెళ్లిపోయే ముందు కారు అద్దం పగలగొట్టారని తేలిందని డీసీపీ తెలిపారు. దీనితో ఆగ్రహించిన కారు డ్రైవర్, యూ-టర్న్ తీసుకుని, బైక్‌ను వెంబడించి, ఉద్దేశపూర్వకంగా దాన్ని ఢీకొట్టి, అక్కడి నుండి పారిపోయాడని తెలుస్తోంది.దర్యాప్తు తర్వాత పుట్టెనహళ్లి పోలీస్ స్టేషన్‌లో హత్య కేసు నమోదైంది. నేరం చేసిన తర్వాత, కారు డ్రైవర్ ముసుగు ధరించి సంఘటనా స్థలానికి తిరిగి వచ్చి సాక్ష్యాలను దాచడానికి విరిగిన కారు భాగాలను సేకరించాడని ఆరోపించారు. నిందితులైన భార్యాభర్తలిద్దరూ ముఖాలకు కప్పి, కారు భాగాలను సంఘటన స్థలం నుండి బయటకు తీస్తున్నట్లు సీసీటీవీలో కనిపించింది. హత్య కేసులో ఆధారాలను నాశనం చేసిన అభియోగాలను కూడా పోలీసులు జోడించారని డీసీపీ తెలిపారు. ఆ జంటను అరెస్టు చేసి కోర్టు ముందు హాజరుపరిచారు. మృతుడు గిగ్ వర్కర్ కాగా, నిందితుడిఫిజికల్ ఆర్ట్స్ టీచర్‌గా పనిచేస్తున్నాడని పోలీసులు తెలిపారు. భారతీయ న్యాయ సంహిత సెక్షన్లు 103(1), 109, 238, 324(5), మరియు 3(5) కింద కేసు నమోదు చేయబడింది. ఈ సంఘటనకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. నిందితుడు డ్రైవర్ మనోజ్ బైక్‌ను దాదాపు 2 కిలోమీటర్ల దూరం వెంబడించి ఈ దారుణానికి పాల్పడ్డారని పోలీసు వర్గాలు తెలిపాయి. ఈ ప్రమాదంలో బైక్‌పై ఉన్న ఇద్దరు రైడర్లు గాల్లోకి దూసుకెళ్లి కింద పడిపోయారు. బైక్ రైడర్లు ఉద్దేశపూర్వకంగా తమ కారు ముందుకి వచ్చి అద్దం పగలగొట్టి వేగంగా వెళ్లిపోయారని, ఇదే తమకు కోపం తెప్పించిందని నిందితులు పోలీసులకు తెలిపారు.

## తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి కేసులో కీలక మలుపు

తిరుమల: తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి కేసు కీలక మలుపు తిరిగింది. కల్తీ నెయ్యి సరఫరా వెనుక భారీ కుట్ర ఉన్నట్లు సిట్ అధికారులు గుర్తించారు. వైవీ సుబ్బారెడ్డి సన్నిహితుడు చిన్నఅప్పన్న అరెస్టుతో కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి. ఈ మేరకు అప్పన్న రిమాండ్ రిపోర్టులో కుట్ర కోణాలను సిట్ ప్రస్తావించింది. 2022 తితిదే కొనుగోళ్ల విభాగం జీఎంను అప్పన్న సంప్రదించారు. నెయ్యి సరఫరా చేసే భోలేబాబా డెయిరీ యాజమాన్యానికి ఫోన్ చేశారు. ప్రతి కిలో నెయ్యిపై రూ. 25 కమీషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అందుకు భోలేబాబా డెయిరీ యాజమాన్యం నిరాకరించింది. దీంతో ఆ డెయిరీపై అనర్హత వేటు వేసేలా చిన్నఅప్పన్న కుట్రకు తెరలేపారు. డెయిరీని తనిఖీ చేయాలంటూ తితిదే అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చారు. డెయిరీపై అనర్హతవేటు వేసేలా అజ్ఞాతవ్యక్తులతో పిటిషన్లు వేయించారు. చిన్నఅప్పన్న కుట్రతో భోలేబాబా డెయిరీ నుంచి నెయ్యి సేకరణను తితిదే నిలిపివేసింది. ఆ స్థానంలో ప్రీమియర్ అగ్రిఫుడ్స్ సంస్థ ప్రవేశించి.. రూ. 138 ఎక్కువ కోట్ చేసింది. పోటీ లేకపోవడంతో కాంట్రాక్టు దక్కించుకుంది. కల్తీ నెయ్యి కేసులో అప్పన్నను సిట్ 24వ నిందితుడిగా చేర్చింది.

# ఏపీలో బిక్షాటన నిషేధం జీవో జారీ చేసిన ప్రభుత్వం

అమరావతి (మనసులో మాట), అక్టోబరు 30:

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో బిక్షాటనను పూర్తిగా నిషేధిస్తూ నిర్ణయం తీసుకున్నది. ఈ మేరకు 'బిక్షాటన నివారణ (సవరణ) చట్టం- 2025' అధికారికంగా ప్రచురితమైంది. ఈ చట్టం అమలుతో ఇకపై ఏపీలో ఎక్కడ బిక్షాటన చేసినా తీవ్రమైన నేరంగా పరిగణించనున్నారు. ఈ నెల 15న చట్టానికి గవర్నర్ ఆమోద ముద్ర వేయగా 27న ఏపీ గెజిట్‌లో చట్టం ప్రచురితమైంది. లా డిపార్ట్‌మెంట్ సెక్రటరీ గొట్టాపు ప్రతిభాదేవి సంతకంతో జీవో ఎంఎస్ నెంబర్. 58 విడుదల చేశారు.

ఈ చట్టాన్ని సంక్షేమ, పోలీసు శాఖ సమన్వయంతో అమలు చేయనున్నాయి. రాష్ట్రంలో పెరుగుతున్న బిక్షాటన మాఫియా, వ్యవస్థీకృత బిక్షాటనను పూర్తిగా నిర్మూలించడం, నిరుపేదలకు పునరావాసం కల్పించాలన్న లక్ష్యంతో చట్టాన్ని తీసుకొచ్చారు.

# ట్రంప్ పేరిట ఫేక్ ఆధార్ కార్డు..

**న్యూఢిల్లీ,అక్టోబరు 30 (మనసులో మాట ) :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్( పేరుతో నకిలీ ఆధార్ కార్డును సృష్టించారనే ఆరోపణలపై నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (శరద్ పవార్ వర్గం) ఎమ్మెల్యే రోహిత్ పవార్ పై సౌత్ రీజియన్ సైబర్ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదైంది. ఈ నెల ప్రారంభంలో జరిగిన విలేకరుల సమావేశంలో పవార్ నకిలీ ఆధార్ కార్డును సృష్టించి, పంపిణీ చేశారని బీజేపీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ దాఖలు చేసిన ఫిర్యాదు చేశారు. సమాచార సాంకేతిక చట్టంలోని నిబంధనలు, ఫోర్జరీ, గుర్తింపు దొంగతనం, తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయడం వంటి వాటికి సంబంధించిన భారత శిక్షాస్మృతిలోని సంబంధిత విభాగాల కింద ఈ కేసు నమోదు చేయబడింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేరుతో ఆధార్ కార్డును జారీ చేశారుఅక్టోబర్ 16న ఒక మీడియా సమావేశంలో రోహిత్ పవార్ అనధికార వెబ్‌సైట్‌ను ఉపయోగించి కేవలం 20 రూపాయలకే నకిలీ ఆధార్ కార్డులను(%జతీమఫ్‌అఅస్త్ర ఖీఃనెవ ాఝఃనస్త్రఝఃఝతీ ఝఃతీం%) ఎలా సృష్టించవచ్చో బహిరంగంగా చూపించారు. ప్రదర్శనలో భాగంగా, పవార్ నియోజకవర్గంలోని నివాస చిరునామాకు అనుసంధానించబడిన డొనాల్డ్ ట్రంప్ పేరు, ఫోటోగ్రాఫ్ ఉన్న నమూనా ఆధార్ కార్డును పవార్ ప్రదర్శించారు. మోసపూరిత ఆధార్ కార్డులను సులభంగా ఎలా తయారు చేయవచ్చో బహిర్గతం చేయడమే ఈ ప్రక్రియ ఉద్దేశించబడిందని పవార్ పేర్కొన్నారు. ఇటువంటి లొసుగులు మహారాష్ట్ర ఓటర్ల జాబితాలో నకిలీ ఓటర్ల నమోదు, గుర్తింపు దుర్వినియోగానికి దోహదపడతాయని హెచ్చరించారుఫిర్యాదు మేరకు సైబర్ పోలీసులు నకిలీ ఆధార్ కార్డు రూపకల్పన, వ్యాప్తిలో పాల్గొన్న గుర్తు తెలియని వ్యక్తులపై కేసు నమోదు చేశారు. నకిలీ గుర్తింపు పత్రాలను ఆన్‌లైన్‌లో సృష్టించడం, పంచుకోవడం జాతీయ డేటా సమగ్రతను దెబ్బతీస్తుందని, భద్రతా ప్రమాదాన్ని కలిగిస్తుందని అధికారులు తెలిపారు. "ఈ ప్రదర్శన, ఉదాహరణ ప్రయోజనాల కోసం చేసినప్పటికీ, నకిలీ ప్రభుత్వ పత్రాలను ఉపయోగించడం జరుగుతుంది. ఇది శిక్షార్హమైన నేరం" అని ఒక సీనియర్ పోలీసు అధికారి తెలిపారు. వెబ్‌సైట్ సృష్టికర్త, వినియోగదారు రోహిత్ పవార్, దాని యజమాని ఇందులో పాల్గొన్న ఇతర వ్యక్తులపై ఫిర్యాదు, కేసు నమోదు చేసినట్లు బిజెపి అధికార ప్రతినిధి నవనాథ్ బాన్ తెలిపారు. సామాజిక భద్రతకు ముప్పు కలిగించే చర్యలకు వారు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. దీంతో భారత శిక్షాస్మృతిలోని సెక్షన్లు 336(2), 336(3), 336(4), 337, 353(1)(%దీ), 353(1)(జ%), 353(2), అలాగే ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టంలోని సెక్షన్ 66(%జ%) కింద అభియోగాలు నమోదు చేశామని ఆయన పేర్కొన్నారు.

## వీరబ్రహ్మేంద్ర స్వామి వారి గృహంపునర్నిర్మాణానికి ఆదేశాలు

**మొంథా తుపాను ధాటికి**
**పాక్షికంగా కూలిన వీరబ్రహ్మంగారి నివాస గృహం**
**మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్లిన విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్ పర్సన్ కమ్మరి పార్వతమ్మ**
**తక్షణమే స్పందించిన మంత్రి లోకేష్ కు ధన్యవాదములు తెలిపిన పార్వతమ్మ**
**నేడు బ్రహ్మంగారి మఠం సందర్శించనున్న చైర్ పర్సన్ పార్వతమ్మ**

అమరావతి అక్టోబర్ 30 (మనసులో మాట) : కందిమల్లాయపల్లె వీరబ్రహ్మేంద్రస్వామి వారు స్వయంగా నిర్మించి, నివశించిన గృహం మొంథా తుపాను ధాటికి పాక్షికంగా కూలింది. సదరు విషయాన్ని ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ అభివృద్ధి సంక్షేమ కార్పోరేషన్ చైర్ పర్సన్ కమ్మరి పార్వతమ్మ మంత్రి లోకేష్ బాబు దృష్టికి తీసుకెళ్లారు. తక్షణం స్పందించి జిల్లా కలెక్టర్ కు పునర్నిర్మాణం కొరకు ఆదేశాలు ఇచ్చారు. ఈ మేరకు మంత్రి లోకేష్ కు పార్వతమ్మ ధన్యవాదములు తెలుపుతూ పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తుఫాన్ ప్రమాదాన్ని ఎదుర్కొనే పనిలో బిజీగా ఉన్న లోకేష్ బాబు ను స్వయంగా కలవకపోయినా తమ




కార్యాలయ అధికారులకు తాను చేసిన విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకొని తక్షణం జిల్లా కలెక్టర్ ను ఇతర యంత్రాంగాన్ని తక్షణ చర్యలకు అప్రమత్తం చేయడంతో పాటు చర్యలు తీసుకున్న సమాచారాన్ని ఒఎస్ డి ద్వారా తమకు సమాచారం అందించారని పార్వతమ్మ తెలిపారు. లక్షలాదిమంది భక్తుల మనోభావాలను, స్వామి వారి గృహం చారిత్రక ప్రాధాన్యత ను దృష్టిలో ఉంచుకుని పురావస్తుశాఖ సాంకేతిక నిపుణుల సూచనలు, ఆధ్యాత్మిక వేత్తలు,



గ్రామస్తులు, భక్తులు, పండితుల సూచనలు సలహాలు స్వీకరించి పునర్నిర్మాణం చేపట్టేందుకు శుక్రవారం నాడు బ్రహ్మంగారి మఠం సందర్శించనున్నట్లు ఆమె తెలిపారు. రాష్ట్రంలోని విశ్వబ్రాహ్మణ సామాజిక వర్గం కుల దైవంగా కొలుస్తూ లక్షలాదిమంది భక్తులు దర్శించుకునే స్వామి వారి నివాస గృహం పై తక్షణం స్పందించి చర్యలు చేపట్టిన కూటమి ప్రభుత్వ యంత్రాంగానికి 25 లక్షల విశ్వబ్రాహ్మణ సామాజిక వర్గం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఆస్ట్రేలియా పై భారత్ విజయం

ముంబయి: మహిళల ప్రపంచ కప్ లో భారత్, ఆస్ట్రేలియా మధ్య జరిగిన సెమి ఫైనల్ మ్యాచ్లో భారత్ ఘన విజయం సాధించడంతో పాటు సరికొత్త చరిత్ర సృష్టించింది. సెమీఫైనల్స్ లో భాగంగా మొదటి బ్యాటింగ్ చేసినటువంటి ఆస్ట్రేలియా మహిళల జట్టు 49.5 ఓవర్లకు 338 పరుగులు చేశారు. ఆ తరువాత 339 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన టీమ్ ఇండియా 48.3 ఓవర్లలోనే చేదించింది. ఈ మ్యాచ్ లో జిమ్మీ రాడ్రిక్స్ 127 పరుగులు చేసి జట్టు విజయానికి వెన్నెముకగా నిలిచారు. మరోవైపు హర్మన్ ప్రీత్ కౌర్ కూడా 89 పరుగులతో రాణించి జట్టు విజయానికి కీలక పాత్రలు పోషించారు. ఈ మ్యాచ్ లో విజయం సాధించిన తర్వాత జట్టులోని ప్రతి మహిళతోపాటు డక్ అవుట్ లో ఉన్న వారందరూ కూడా బాగోద్వేగానికి గురయ్యారు. అయితే ఈ మ్యాచ్ కి ముందు ప్రతి ఒక్కరు కూడా ఎంతో బలమైన జట్టు ఆస్ట్రేలియా అనే విజయం సాధిస్తుంది అని అనుకున్నారు. కానీ వారి మాటలను తిప్పి కొట్టి ఎన్నడు లేనటువంటి చరిత్రను సృష్టించారు. ఇక ఆదివారం సౌత్ ఆఫ్రికా తో భారత మహిళల జట్టు ఫైనల్ మ్యాచ్ లో పోటీ పడనుంది. వీరిలో ఎవరు గెలిస్తే వారే ఉమెన్స్ వరల్డ్ కప్ ట్రోఫీని గెలిచిన వారు అవుతారు.

## టెన్త్, 12 పరీక్షల ఫైనల్ డేట్ షీట్స్ విడుదల




**దిల్లీ,అక్టోబర్ 30( మనసులో మాట ):** 2026లో జరగనున్న సీబీఎస్ఈ పది, 12వ తరగతి బోర్డు పరీక్షలకు ఫైనల్ డేట్ షీట్‌లు విడుదల య్యాయి. ఈ పరీక్షలు ఫిబ్రవరి 17 నుంచి ప్రారంబ ్మవుతా యని సీబీఎస్ఈ స్పష్టం చేసింది. పదో తరగతి పరీక్షలు మార్చి 10 వరకుబీ 12వ తరగతి విద్యార్థులకు ఏప్రిల్ 9 వరకు ఈ పరీక్షలు నిర్వహించనున్నట్లు సీబీఎస్ఈ బోర్డు కంట్రోలర్ (ఎగ్జామ్స్) భరద్వాజ్ ఓ ప్రకటనలో వెల్లడించారు. రోజూ ఈ పరీక్షలు ఉదయం 10.30గంటలకు ప్రారంభమవుతాయని తెలిపారు.పది, 12 తరగతి పరీక్షల ఫైనల్ డేట్‌షీట్ల కోసం క్లిక్ చేయండిసీబీఎస్ఈ తొమ్మిది, 11వ తరగతి విద్యార్థుల రిజిస్ట్రేషన్ డేటా ఆధారంగా గత నెలలో ఈ పరీక్షలకు తాత్కాలిక డేట్‌షీట్‌లను విడుదల చేసిన విషయాన్ని ఈ సందర్భంగా బోర్డు గుర్తు చేసింది. అయితే, అన్ని పాఠశాలూ తమ విద్యార్థుల జాబితా (ఎల్ఓసీ)లను సమర్పించడంతో ఆ డేటా ఆధారంగా తాజాగా సీబీఎస్ఈ పరీక్షల తుది డేట్ షీట్‌లను సిద్ధం చేసి విడుదల చేసినట్లు పేర్కొంది. సకాలంలో జాబితాలు ఇవ్వడం వల్లే తొలిసారి ఈ పరీక్షలకు 110 రోజుల ముందుగా తుది డేట్ షీట్‌లను విడుదల చేసినట్లు తెలిపిందిరెండు సబ్జెక్టుల మధ్య విద్యార్థులకు తగినంత సమయం ఉండేలా చూడటంతో పాటు 12వ తరగతి విద్యార్థులకు ప్రవేశ పరీక్షల తేదీలను దృష్టిలో ఉంచుకొని ఈ డేట్ షీట్‌లను సిద్ధం చేసినట్లు బోర్డు పేర్కొంది. విద్యార్థులకు ప్రవేశ పరీక్షల కంటే చాలా ముందుగానే బోర్డు పరీక్షలను ముగించే ప్రయత్నం చేయడం ద్వారా ఇటు బోర్డు పరీక్షలు, అటు ప్రవేశ పరీక్షలకు తమ సమయాన్ని మెరుగ్గా వినియోగించుకోగలుగుతారని తెలిపింది. పరీక్షల ఆందోళనను అధిగమించి తమ పెర్ఫామెన్స్‌ను మెరుగుపరుచుకొనేందుకూ ఈ చర్యలు ఉపయోగపడతాయని పేర్కొంది.

## 13 ఏళ్లుగా పరారీలో.. ఎట్టకేలకు పోలీసులకు చిక్కిన ఆర్థికనేరగాళ్లు



**జమ్మూకశ్మీర్ అక్టోబర్ 30( మనసులో మాట ):**పోలీసులు ఇద్దరు ఆర్థికనేరగాళ్లను అరెస్టుచేశారు మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో వారిని అదుపులోకి తీసుకున్నారు. 13 ఏళ్లుగా వారు పరారీలో ఉన్నారని గురువారం అధికారులు వెల్లడించారు.దోపిడీ, కిడ్నాప్ కేసులు ఎదుర్కొంటున్న ముదాసిర్ అహ్మద్, ముస్తఖ్ అహ్మద్ వనీ పోలీసుల కళ్లుగప్పి 13 ఏళ్లుగా పరారీలో ఉన్నారు. వారిని కర్ణాటక, మహారాష్ట్రలో గుర్తించి, అదుపులోకి తీసుకున్నారు. రెండు ప్రత్యేక బృందాలు వారిని గుర్తించడంలో కీలక పాత్ర పోషించాయని జమ్మూకశ్మీర్ పోలీసు ఉన్నతాధికారి ఖలీల్ అహ్మద్ పోస్వాల్ వెల్లడించారు ఇది పోలీసుల నిబద్ధతకు నిదర్శనమని, ఏ ఒక్కరు కూడా చట్టానికి అతీతులు కారని వెల్లడించారు. గండేర్బల్ జిల్లా వ్యాప్తంగా 91మంది పరారీలో ఉండగా.. ఇప్పటివరకు గుర్తించి, అదుపులోకి తీసుకున్నవారి సంఖ్య 24కు చేరిందని చెప్పారు. మిగతావారిని సాధ్యమైనంత త్వరలో అరెస్టు చేస్తామని చెప్పారు.

## పట్టపగలే 20 మంది పిల్లలను బంధించి.. ముంబయిలో కలకలం



**ముంబయి,అక్టోబర్ 30( మనసులో మాట ):** ఓ వ్యక్తి పట్టపగలే పలువురు చిన్నారులను బంధించి బెదిరింపులకు పాల్పడిన ఘటన మహారాష్ట్ర రాజధాని ముంబయిలో తీవ్ర కలకలం రేపింది. పవయి ప్రాంతంలోని ఆర్ఏ యాక్టింగ్ స్టూడియోలో గురువారం మధ్యాహ్నం ఈ ఘటన చోటుచేసుకుంది. ఆడిషన్స్ కోసం వచ్చిన చిన్నారులను స్టూడియోలో పనిచేస్తోన్న ఓ వ్యక్తి బంధించాడు పోలీసులు అప్రమత్తమై చిన్నారులను కాపాడారు. వివరాల్లోకి వెళితే.ఆర్ఏ స్టూడియోలో పనిచేసే రోహిత్ ఆర్య గత నాలుగైదు రోజులుగా ఆడిషన్స్‌ను నిర్వహి స్తున్నాడు. గురువారం ఉదయం 15 ఏళ్ల వయసులోపు పిల్లలు 100 మంది ఆడిషన్స్ కోసం స్టూడియోకు వచ్చారు. వీరిలో 80 మంది వరకు చిన్నారులను బయటకు పంపించిన రోహిత్.. మరో 20 మందిని మాత్రం స్టూడియో నుంచి వెళ్లకుండా అక్కడే బంధించాడు. దీంతో భయాందోళనలకు గురైన పిల్లలు స్టూడియో కిటికీల నుంచి సాయం కోసం అరిచారు. అవి గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారమిచ్చారుపోలీసులు అక్కడకు చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. అదే సమయంలో రోహిత్ ఆర్య ఓ వీడియో విడుదల చేశాడు. "నేను ఆత్మహత్య చేసుకోవడానికి బదులు మరో ప్లాన్ ఆలోచించా. ఈ చిన్నారులందరినీ బంధించా. నేను ఉగ్రవాదిని కాదు. నాకు డబ్బులు అక్కర్లేదు. కానీ, కొంతమందితో నేను మాట్లాడాలి. వారి నుంచి సమాధానాలు తెలుసుకోవాలి" అని అతడు వీడియోలో పేర్కొన్నట్లు తెలిసింది. దీంతో పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి బందీలుగా ఉన్న చిన్నారులను రక్షించారు. నిందితుడు రోహిత్‌ను అరెస్టు చేశారు. అతడి మానసిక పరిస్థితి సరిగా లేదని ప్రాథమికంగా గుర్తించారు. దీనిపై కేసు

## పాక్ వ్యోమగామిని గగనతలంలోకి తీసుకెళ్లేందుకు చైనా సన్నాహాలు



**చైనా అక్టోబర్ 30( మనసులో మాట ):** చెందిన మానవ సహిత అంతరిక్ష కేంద్రం (సీఎంఎస్ఏ) గురువారం ఓ కీలక ప్రకటన చేసింది. తమ దేశ వ్యోమగాములతో పాటు పాకిస్థాన్ వ్యోమగామిని అంతరిక్షంలోకి తీసుకెళ్లేందుకు సిద్ధమైనట్లు తెలిపింది. దీనికి సంబంధించి పాకిస్థాన్‌కు చెం దిన ఇద్దరు వ్యోమగాములకు శిక్షణ ఇవ్వనున్నట్లు పే ర్కొందిపాక్ అంతరిక్ష కేంద్రం ఎంపిక చేసిన ఇద్దరు వ్యోమ గాములు.. చైనా వ్యోమగాములతో కలిసి శిక్షణ తీసుకుం టారని సీఎంఎస్ఏ ప్రతినిధి జాంగ్ జింగ్బో పేర్కొన్నారు. ఈక్రమంలో వారిలో ఒకరిని పెలోడ్ స్పెషలిస్ట్‌గా స్వల్పకాలిక అంతరిక్ష ప్రయాణ మిషన్‌లో పాల్గొనేందుకు ఎంపిక చేస్తామని వెల్లడించారు. పాక్ వ్యోమగామి మిషన్ సమ యంలో శాస్త్రీయ ప్రయోగాలతో పాటు సాంకేతిక ప్రదర్శ నలకు సంబంధించి చైనా వ్యోమగాములకు సాయం అందిస్తారని తెలిపారు2030 నాటికి చంద్రుడి పైకి చైనాఇదిలాఉండగా.. 2030 నాటికి చంద్రుడిపై తమ వ్యోమగామిని దింపేందుకు సిద్ధంగా ఉన్నామని జింగ్బో పేర్కొన్నారు. అంతరిక్ష పరిశోధనల్లో అగ్రగామిగా ఉండాలనే ప్రతిష్ఠాత్మక ప్రణాళికతో ఉన్నట్లు తెలిపారు. దీనికి సంబంధించిన వ్యోమగాముల బృందాన్ని త్వరలోనే వెల్లడిస్తామన్నారు. ఈ సందర్భంగా టియాంగాంగ్ అంతరిక్ష కేంద్ర నిర్మాణంలో భాగంగా.. వ్యోమగాములను రీప్లేస్ చేసేందుకు సిద్ధమైనట్లు తెలిపారు. జాంగ్ లు, వు ఫీ, జాంగ్ హాంగ్ జాంగ్‌లు ఈ మిషన్‌లో భాగమైనట్లు తెలిపారు. శు క్రవారం రాత్రి 11:44 గంటలకు చైనాలోని జియుక్వాన్ ప్రయోగ కేంద్రం నుంచి ఈ మిషన్ బయలుదేరుతుం దన్నారు. తాజా మిషన్‌లో వ్యోమగాములు తమతో పాటు నాలుగు ఎలుకలను కూడా తీసుకువెళతారని వివరించారు.

## అఫ్గాన్ సార్వభౌమత్వానికి కట్టుబడి ఉన్నాం - భారత్

**అఫ్గానిస్థాన్ అక్టోబర్ 30( మనసులో మాట ):**పాకిస్థాన్ మధ్య కొంతకాలంగా కొనసాగుతున్న ఘర్షణలపై భారత్ స్పందించింది. అఫ్గాన్ సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రత, స్వాతంత్ర్యానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేసింది. ఈ సందర్భంగా పాక్ తీరుపై తీవ్ర స్థాయిలో మండిపడింది. సీమాంతర ఉగ్రవాదం కొనసా గింపును ఓ హక్కుగా భావిస్తున్నట్లు కనిపిస్తోందని ధ్వజ మెత్తింది. కాబుల్‌తో చర్చలు విఫలమవడానికి భారత్ కారణ మంటూ పాక్ ఆరోపించిన నేపథ్యంలో విదేశాంగశాఖ ఈ విధంగా స్పందించింది"అఫ్గానిస్థాన్ తన సొంత భూభాగాన్ని పాలించుకోవడంపై పాకిస్థాన్ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. సీమాంతర ఉగ్రవాదాన్ని యథేచ్ఛగా కొనసాగించే హక్కు ఉందని పాక్ భావిస్తున్నట్లు కనిపిస్తోంది. ఈ చర్యలను పొరుగు దేశాలు ఆమోదించవు. అఫ్గాన్ సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రత, స్వాతంత్ర్యానికి భారత్ కట్టుబడి ఉంది" అని విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ అఫ్గాన్‌పై ఈ నెల ప్రారంభంలో పాకిస్థాన్ దాడులు జరపడం ఇరు దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలకు కారణమైంది. అయితే, సరిహద్దులో కాల్పుల విరమణ, సీమాంతర ఉగ్ర వాదం తదితర అంశాలపై తుర్కియే వేదికగా ఇటీవల ఆ రెం డు దేశాలు చర్చలు జరిపినప్పటికీ అవి విఫలమయ్యాయి. ఇదే అంశంపై పాక్ మంత్రి ఖవాజా ఆసిఫ్ స్పందిస్తూ.. తాలిబన్లను భారత్ నియంత్రిస్తోందని, వాళ్లు భారత్ చేతిలో కీలుబొమ్మలుగా మారారని ఆరోపించారు. అఫ్గాన్‌తో చర్చలు విఫలమవడానికి



భారత్ కారణమని అక్కసు వెళ్లగక్కిన విషయం తెలిసిందే.

## ప్రేయసి కాన్సర్ట్ .. ప్రభుత్వ జెట్‌లో వెళ్లిన కాశ్ పటేల్



**అమెరికాఅక్టోబర్ 30( మనసులో మాట ):** ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (ఎఫ్‌బీఐ) డైరెక్టర్, భారత సంతతి నేత కాశ్ పటేల్ మరో వివాదంలో ఇరుక్కున్నారు. తన ప్రియురాలి కాన్సర్ట్‌ను చూసేందుకు ఆయన విలువైన ప్రభుత్వ విమానంలో వెళ్లినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఫెడరల్ షట్‌డౌన్‌తో కొంతమంది ఉద్యోగులకు జీతాలు కూడా అందని సమయంలో.. కాశ్ పటేల్ తన వ్యక్తిగత అవసరాలకు ప్రభుత్వ సొమ్మును ఖర్చు చేయడం వివాదాస్పదంగా మారిందిటెన్నెసీ రాష్ట్రంలోని నాష్‌విల్లేలో గత వారాంతంలో ఓ రెజ్లింగ్ ఈవెంట్‌లో కాశ్ పటేల్ ప్రియురాలు 26 ఏళ్ల అలెక్సిస్ విల్‌కిన్స్ కాన్సర్ట్ జరిగింది. ఈ కార్యక్రమానికి పటేల్ కూడా హాజరయ్యారు. ఆ కాన్సర్ట్‌లో అలెక్సిస్‌తో దిగిన ఫొటోలను ఆయన సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. అయితే, ఇందుకోసం పటేల్ ప్రభుత్వ విమానాన్ని ఉపయోగించినట్లు ఎఫ్‌బీఐ మాజీ ఏజెంట్ కైల్ సెరాఫిన్ ఓ పాడ్‌కాస్ట్‌లో ఆరోపించారు. అటు ఫ్లైట్ డేటా రికార్డుల్లోనూ ఆ విమానం టెన్నెసీ వెళ్లినట్లుగా ఉంఎఫ్‌బీఐ నేషనల్ హెడ్‌క్వార్టర్స్ పేరుతో రిజిస్టర్ అయిన ఆ విమానం అక్టోబరు 25న వర్జీనియా నుంచి బయల్దేరి పెన్సిల్వేనియాలోని స్టేట్ కాలేజీ రీజినల్ ఎయిర్‌పోర్టులో ల్యాండ్ అయ్యింది. దాదాపు రెండున్నర గంటల తర్వాత ఇదే విమానం టెన్నెసీలోని నాష్‌విల్లేకు వెళ్లినట్లు ఫ్లైట్ డేటాలో రికార్డ్ అయ్యింది. ఈ విమానంలోని ప్రయాణికుల జాబితా బయటకు రాలేదు. దీంతో ఆయన అందులో ప్రయాణిం చారా?లేదా అన్నదానిపై స్పష్టత లేనప్పటికీ.. ఆయనపై విమ ర్శలు వ్యక్తమవుతున్నాయిఅయితే, ఆయన గతంలో అనేక సార్లు వ్యక్తిగత పర్యటనల కోసం ప్రభుత్వ విమానాన్ని వినియోగించారనే ఆరోపణలు ఉన్నాయి. భద్రతా కారణాల రీత్యా ఎఫ్‌బీఐ డైరెక్టర్ అధికారిక విమానాన్ని వ్యక్తిగత అవసరాల కోసం ఉపయోగించే అవకాశం ఉంది. కానీ, ఆ ఖర్చులను ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుంది. పటేల్ మాత్రం . కాదు. ఆయన బ్యూరో హెడ్‌క్వార్టర్స్ కంటే ఎక్కువగా నైట్‌క్లబ్స్‌లోనూ ఉంటున్నారని ఎఫ్‌బీఐ కౌంటర్ ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ఫ్రాంక్ ఫిగ్లీజీ ఈ ఏడాది ఆరంభంలో ఆరోపించారు. ఇక, దర్యాప్తు విభాగం నుంచి సున్నితమైన సమాచారాన్ని లీక్ చేసే ఏజెంట్లను గుర్తించేందుకు పటేల్ తరచూ పాలీగ్రాఫ్ పరీక్షలకు ఆదేశిస్తున్నారనే విమర్శలూ వచ్చాయి.

## చేయని నేరానికి 43 ఏళ్లు అమెరికాలో జైల్లోనే.. ఎవరీ వేదం సుబ్రహ్మణ్యం?



**అమెరికా,అక్టోబర్ 30( మనసులో మాట ):** తొమ్మిది నెలల ప్రాయంలో భారత్ నుంచి అమెరికాకు పయనం.. 19 ఏళ్లకు స్నేహితుడి హత్య కేసులో అరెస్టై నాలుగు దశాబ్దాలు జైలు గోడల మధ్యే.. సుదీర్ఘ న్యాయపోరాటంతో చివరకు నిర్దోషిగా తేలినా మరో కేసులో మళ్లీ నిర్బంధంలోకి..! ఇదీ భారత సంతతికి చెందిన వేదం సుబ్రహ్మణ్యం అమెరికాలో ఎదుర్కొంటున్న దయనీయ పరిస్థితి! నాలుగు దశాబ్దాల కాలంలో అనేక మలుపులు తిరిగిన ఈ కేసు అమెరికా న్యాయవ్యవస్థ చరిత్రలోనే అత్యంత అసాధారణమైనదిగా నిలుస్తోంది. వివరాల్లోకి వెళ్తేస్నేహితుడి హత్య కేసు..వేదం సుబ్రహ్మణ్యం (64) కుటుంబం 1962లో అమెరికాకు వలస వెళ్లింది. తండ్రి 1956లో పోస్ట్‌డాక్టోరల్ ఫెలోగా అగ్రరాజ్యానికి వెళ్లగా.. తల్లి లైబ్రేరియన్. వీరి కుమార్తె సరస్వతి అమెరికాలో జన్మించగా.. సుబ్రహ్మణ్యం 1961లో భారత్‌లో జన్మించారు. తొమ్మిది నెలల వయసు ఉన్నప్పుడు తల్లిదండ్రులతో (1962) ఆయన చట్టబద్ధంగా అమెరికా చేరుకున్నారు. పెన్సిల్వేనియాలోని స్టేట్ కాలేజీలో స్థిరపడిన వీరికి.. అమెరికా పౌరసత్వం కూడా వచ్చింది. సుబ్రహ్మణ్యం, థామస్ కిన్సర్(19)లు చిన్నప్పటి నుంచే స్నేహితులు. పెన్సిల్వేనియా స్టేట్ యూనివర్సిటీ విద్యార్థులు. 1980 డిసెంబర్‌లో థామస్ కనిపించకుండా పోయాడు. తొమ్మిది నెలల తర్వాత సెంటర్ కౌంటీలో శవమై కనిపించాడు. చివరిసారిగా థామస్‌తో సుబ్రహ్మణ్యం ఉన్నట్లు గుర్తించిన పోలీసులు 1982లో అతడిని అరెస్టు చేశారు. పిస్తోల్‌తో కాల్చినట్లు ఆరోపించినప్పటికీ.. ఆ ఆయుధాన్ని మాత్రం గుర్తించలేకపోయారు. సరైన సాక్ష్యాధారాలు లేకుండానే హత్యా నేరం అభియోగాలు మోపారు.విచారణ జరిపిన న్యాయస్థానం.. 1983లో దోషిగా నిర్ధరించి సుబ్రహ్మణ్యానికి జీవిత ఖైదు విధించింది. అధికారులు పాస్‌పోర్టు, గ్రీన్‌కార్డును స్వాధీనం చేసుకున్నారు. అప్పుడు సుబ్రహ్మణ్యం వయసు 22 ఏళ్లు. పెన్సిల్వేనియా జైల్లో ఉన్న సమయంలో అనేక డిగ్రీలు పూర్తిచేసిన ఆయన.. వందలాది మంది ఖైదీలకు పాఠాలు నేర్పించాడు. మరోవైపు ఇదే సమయంలో తాను నేరం చేయలేదని నిరూపించేందుకు నలభై ఏళ్లు ప్రయత్నాలు చేశాడు. అతడి కుటుంబం, స్నేహితులు సుదీర్ఘ న్యాయ పోరాటం చేసినప్పటికీ అనేక పర్యాయాలు చుక్కెదురైంది. కానీ.. బయటకు వస్తాననే ఓ చిన్న ఆశ మాత్రం అతడిలో సజీవంగా మిగిలింది2022లో కీలక మలుపు.అక్రమంగా జైలు శిక్ష అనుభవిస్తున్న వారికోసం పోరాడుతున్న ఓ స్వచ్ఛంద సంస్థ సుబ్రహ్మణ్యానికి అండగా నిలిచింది. ఈ కేసును సమీక్షించి ఓ కీలక విషయాన్ని గుర్తించింది. దీనిపై న్యాయస్థానాన్ని ఆశ్రయించి పోరాటం కొనసాగించింది. చివరకు సరైన ఆధారాలు లేవని తేలడంతో పెన్సిల్వేనియా కోర్టు ఇటీవల అతడిని నిర్దోషిగా ప్రకటించింది. దీంతో అక్టోబర్ 3న జైలు నుంచి విడుదల కావాల్సి ఉన్నప్పటికీ.. కథ మళ్లీ మొదటికి వచ్చింమళ్లీ పోరాటమే.నాలుగు దశాబ్దాల తర్వాత సుబ్రహ్మణ్యం బయటకు వస్తుండడంతో స్నేహితులు, కుటుంబ సభ్యుల్లో ఆనందంలో మునిగిపోయారు. ఈ క్రమంలోనే మాదక ద్రవ్యాల కేసులో అమెరికా ఇమ్మిగ్రేషన్ అధికారులు (%×జజు%) అతడిని అదుపులోకి తీసుకొని నిర్బంధించారు. హత్య కేసులో అరెస్టుకు కొంతకాలం ముందు సుబ్రహ్మణ్యంపై మాదకద్రవ్యాల సరఫరా కేసు నమోదు కావడం, ఆ కేసులో దోషిగా తేలడంతో చట్టపరంగా దేశ బహిష్కరణను ఎదుర్కోవాల్సి ఉంటుంది. అయితే, అప్పటికే హత్య కేసులో జైల్లో ఉండటంతో ఆ చర్యలకు బ్రేక్ పడింది. తాజాగా ఆయన విడుదల కావడంతో తమ నిర్బంధంలోకి తీసుకున్న ఇమ్మిగ్రేషన్ అధికారులు.. ఆయన్ను భారత్‌కు పంపించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే, భారత్‌లో ఆయనకు ఎవరూ లేరని వాదిస్తున్న అతడి సోదరి సరస్వతి సహా కుటుంబ సభ్యులు.. మళ్లీ న్యాయపోరాటం మొదలుపెట్టారు.

## 67: జెన్‌ఆల్ఫా తెగవాడేస్తోన్న నంబర్.. ఏంటీ '67'..?

: ప్రముఖ ఆన్‌లైన్ డిక్షనరీ వెబ్‌సైట్ 'డిక్షనరీ.కామ్' '67'ను 2025 సంవత్సరానికి వర్డ్ ఆఫ్ ద ఇయర్ 2025)గా ప్రకటించింది. ఈ నంబర్ ఇప్పుడిప్పుడే టీనేజ్‌లోకి అడుగుపెట్టినవారు, జెన్‌ఆల్ఫా నోట్లో తెగనానుతోంది. కానీ 30 ఏళ్లు పైబడినవారంతా అసలు దీనర్థం ఏంటని ఆశ్చర్యపోతున్నారు. దీనిని నిఘంటువులో చేర్చడం ఏంటని మరికొందరు ప్రశ్నిస్తున్నారు. ఇంటర్నెట్‌లో పేల్చే జోకులు ఇంగ్లీష్ భాషను నాశనం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నార67.. దీనిని కలిపి కాకుండా సిక్స్‌సెవెన్ అని చదవాలి. జెన్‌ఆల్ఫా (2010-2025 మధ్య జన్మించినవారు) ఈ పదాన్ని విపరీతంగా వాడుతున్నప్పటికీ దాని అర్థంపై మాత్రం స్పష్టత లేదు "ఏదో ఊరికే అలా వాడేపదం. దీనికి అర్థమేమి లేదు. దీనిని నిర్వచించడం అసాధ్యం" అని డిక్షనరీ.కామ్ వెల్లడించింది. ఇది రెండు చేతులతో చేసే సంజ్ఞ అని పేర్కొంది. అమెరికా ర్యాపర్ స్క్రిల్లా పాడిన డ్రిల్ సాంగ్ (6 7)" నుంచి ఈ పదం ఉద్భవించిందని భావిస్తున్నట్లు తెలిపింది. ఆ పాటమొత్తం '67' హుక్ వర్డ్‌గా వినిపిస్తూనే ఉంటుంది.అప్పటినుంచి ఈ పదాన్ని జెన్‌ఆల్ఫా తన రోజూవారీ జీవితంలో భాగం చేసుకుంది. తమ విద్యార్థులు




ఈ పదాన్ని వాడకుండా ఎలా ఆపాలంటూ టీచర్లు నెట్టింట్లో పోస్టులు పెట్టారు. పలువురు దానికి టిప్స్ చెప్పారు. ఇలా ఆన్‌లైన్ సంభాషణలో ఈ వర్డ్ భాగమైంది. దాంతో ఇది విపరీతంగా వైరల్ అయింది. దీంతోపాటు ఆరాఫార్మింగ్, బ్రోలిగార్కీ, ట్రాడ్‌వైఫ్, టారిఫ్, ఓవర్‌టూరిజం వంటి పదాలు కూడా షార్ట్ లిస్ట్ అయినా 67 ముందు నిలవలేకపోయాయి. దాంతో ఈ నంబర్ వర్డ్ ఆఫ్ ద ఇయర్‌గా నిఘంటువులో స్థానం దక్కించుకుంది. ఇక పదాలు నిండుకున్నాయని, వచ్చే ఏడాది ఎమోజీ వర్డ్ ఆఫ్ ద ఇయర్‌గా నిలుస్తుందేమోనని నెటిజన్లు కామెంట్ పెడుతున్నారు.

## వర్క్ పర్మిట్ల ఆటోమేటిక్ రెన్యువల్స్ రద్దు.. వేల మంది భారతీయ ఉద్యోగులపై పిడుగు

**దిల్లీ,అక్టోబర్ 30( మనసులో మాట ):** వలసదారులపై కఠిన విధానాలు అమలుచేస్తోన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం తాజాగా మరో సంచలన నిర్ణయం తీసు కుంది. వలసదారుల పని అనుమతులను ఆటోమేటిక్‌గా రెన్యువల్ చేసే విధానానికి ముగింపు పలికింది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీ ఈ మేరకు ప్రకటన చేసింది. దీంతో వేలాది మంది విదేశీయులు ముఖ్యంగా భారతీయులు తమ ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉంది."అక్టోబరు 30 లేదా ఆ తర్వాత నుంచి వర్క్ పర్మిట్లను (ఎంప్లాయిమెంట్ ఆథరైజేషన్ డాక్యుమెంట్స్) పునరుద్ధరించుకునేందుకు దరఖాస్తు చేసుకునే వలసదారులకు ఇకపై ఆటోమేటిక్ రెన్యువల్ ఉండదు. అయితే ఈ తేదీ కంటే ముందు పని అనుమతులను పొడిగించుకున్న వారిపై ఎలాంటి ప్రభావం ఉండదు" అని హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం తమ ప్రకటనలో వెల్లడించింది. ప్రజా భద్రత, జాతీయ ప్రయోజనాలను కాపాడుకోవాలనే ఉద్దేశంతోనే ఈ కొత్త నిబంధనలు తీసుకొచ్చినట్లు తెలిపిందిగతంలో బైడెన్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో వలసదారులు తమ వర్క్ పర్మిట్ కాలపరిమితి ముగిసిన తర్వాత కూడా 540 రోజుల వరకు అమెరికాలో ఉద్యోగం చేసుకునేందుకు వీలుండేది. ఈ విధానానికి ముగింపు పలుకుతూ తాజాగా ట్రంప్ సర్కారు కొత్త రూల్స్ తీసుకొచ్చింది. పని అనుమతుల పొడిగింపు కోసం వలసదారులు ముందుగానే దరఖాస్తు చేసుకోవాలని అగ్రరాజ్య అధికారులు స్పష్టం చేశారు. " ఎంప్లాయిమెంట్ ఆథరైజేషన్ డాక్యుమెంట్ల రెన్యువల్ కోసం దరఖాస్తులను వలసదారులు ఎంత ఆలస్యం చేస్తే వారికి అంత నష్టం. ఒక్కోసారి తాత్కాలికంగా పని అనుమతులను కోల్పోయే ప్రమాదం కూడా ఉంది. అందుకే వర్క్ పర్మిట్ల గడువు ముగియడానికి 180 రోజుల ముందే రెన్యువల్ కోసం దరఖాస్తులు సమర్పిస్తే మంచిది" అని సూచించింది. అమెరికాలో ఉద్యోగం అనేది ఒక అవకాశం మాత్రమేనని, వలసదారుల హక్కు కాదని డైరెక్టర్ జోసెఫ్ అన్నారఎంప్లాయిమెంట్ ఆథరైజేషన్ డాక్యుమెంట్ అనేది ఓ వ్యక్తికి నిర్దిష్ట కాల వ్యవధి వరకు అమెరికాలో పనిచేసేందుకు



అధికారం ఉందని నిరూపించే పత్రం. ఇది ఉంటేనే వలసదారులు అమెరికాలో ఉద్యోగం చేసుకునేందుకు అనుమతులు లభిస్తాయి. అయితే, గ్రీన్‌కార్డుతో శాశ్వత నివాసం పొందిన వారు ఈ పత్రాల కోసం దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదు. హెచ్-1బీ, ఎల్-1బీ, ఓ, పీ వంటి నాన్ ఇమిగ్రెంట్ స్టేటస్ ఉన్నవారికి కూడా ఈ అనుమతులు అవసరం లేదు. గ్రీన్‌కార్డు పెండింగ్‌లో ఉన్నవారు, వారి జీవిత భాగస్వాములు, పిల్లలు, ఎఫ్-1, ఎం-1 వీసాలపై వచ్చే విద్యార్థుల, డిపెండెంట్ వీసాలపై వచ్చేవారు అమెరికాలో ఉద్యోగం చేయాలనుకుంటే ఈ పత్రాలు తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉంటుంది.

## న్యూక్లియర్ డేటా, 14 మ్యాప్‌లు..
## నకిలీ శాస్త్రవేత్త వద్ద కీలక సమాచారం



: ప్రముఖ అణు పరిశోధనా విభాగం బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ (బార్క్)లో నకిలీ శాస్త్రవేత్తగా చలామణీ అవుతున్న అక్తర్ కుతుబుద్దీన్ హుస్సేనీ ఇటీవల అరెస్టయ్యాడు. ఈ కేసు దర్యాప్తులో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. నిందితుడి వద్ద అణు కార్యక్రమాలకు సంబంధించిన కీలకమైన డేటా తో పాటు 14 మ్యాప్‌లను స్వాధీనం చేసుకున్నట్లు తాజాగా పోలీసులు తెలిపారు.స్వాధీనం చేసుకున్న వాటిలో సున్నితమైన సమాచారం ఏదైనా ఉందా అన్న కోణంలో పరిశీలిస్తున్నామన్నారు. గతవారం ముంబయిలో అరెస్టయిన అక్తర్ నుంచి అనేక నకిలీ పాస్‌పోర్టులు, ఆధార్, పాన్ కార్డులు గుర్తించారు. వీటితో పాటు బార్క్‌కు సంబంధించిన రెండు నకిలీ ఐడీ కార్డులు కనుగొన్నారు. ఇతడు కొన్ని నెలలుగా అనేక అంతర్జాతీయ కాల్స్ చేశాడని, ఆ రికార్డులను పరిశీలిస్తున్నామన్నారు. న్యూక్లియర్ డేటాకు సంబంధించి అక్తర్‌కు పలు విదేశీ నెట్‌వర్క్‌లతో సంబంధాలు ఉన్నట్లు తెలుస్తోంది. జంషెడ్‌పుర్ నివాసి అయిన అక్తర్ నకిలీ పాస్‌పోర్టుతో కొంతకాలం దుబాయ్‌లో ఉన్నట్లు తెలిపారు. ఆ తర్వాత అతడు అక్కడ బహిష్కరణకు గురయ్యాడని వెల్లడించారు. ఈ క్రమంలో నకిలీ పాస్‌పోర్టులు ఉపయోగించి దుబాయ్, ఇరాన్ వంటి ఇతర దేశాల్లోను ప్రయాణించినట్లు గుర్తించారు. ఇరానియన్ గూఢచారులతో జరిగిన ఓ ఒప్పందం ద్వారా వచ్చిన డబ్బుతో విదేశాల్లో పెట్టుబడి పెట్టినట్లు అధికార వర్గాలు తెలిపాయి. గూఢచర్యానికి పాల్పడుతూ నకిలీ పాస్‌పోర్ట్ రాకెట్ నడుపుతున్న ఆరోపణపై అక్తర్ సోదరుడు మహమ్మద్ అదిల్ హుస్సైనీని కూడా ఇటీవల పోలీసులు అరెస్టు చేశారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# సంపాదకీయం

## రక్షణ కోరుతున్న -వ్యవసాయం

నీటి వనరులు మెండుగా ఉన్న పంజాబ్, హర్యానా, పశ్చిమ ఉత్తరప్రదేశ్ ప్రాంతాలే ప్రధాన లాభదారులుగా మారాయి. వర్షాధారిత ప్రాంతాల్లో రైతులు ముందుకు రాలేకపోయారు. రెండు ధాన్యాలపైనే దృష్టి సారించడంతో చిరుధాన్యాల దిగుబడి తగ్గూతూ వస్తున్నది. దేశంలో ఆహార భద్రత ఉన్నప్పటికీ పోషకాహార లోపం మాత్రం తగ్గడం లేదు.భారత వ్యవసాయం ఒకప్పుడు ఆకలితో పోరాడిన ప్రజలకు జీవనాధారంగా నిలిచింది. గోధుమ, వరి పంటల విజయాలు స్వయంపూర్తి దిశగా దేశాన్ని నడిపించాయి. కానీ నేడు పంట పొలాల్లో కొత్త ఆందోళనలు పెరుగుతూ వస్తున్నాయి. భూమి అలసిపోయింది, జల వనరులు తగ్గాయి, రైతు ఆదాయం నిస్సహాయంగా మారిపోయిందనంలో అతిశ యోక్తి లేదు. పోషకాహార లోపాల సంఖ్య పెరుగుతూనే ఉంపంటల ఉత్పత్తి పెరిగినా రైతు చేతికి అందే లాభం మాత్రం నేలలో కలిసిపోతోంది. రేపటి భారతదేశాన్ని కాపాడాలంటే మన వ్యవసాయ సాగు ఆలోచనలు మారాలి. భారతదేశం లో 1960 దశకంలో ప్రారంభమైన 'హరిత విప్లవం' దేశాన్ని ధాన్య దిగుమతులపై ఆధారపడిన స్థితి నుంచి ఆహార భద్రత కలిగిన దేశంగా తీర్చిదిద్దింది.అధిక దిగుబడి విత్తనాలు, సాగునీటి విస్తరణ, రసా యన ఎరువులు, పంట సంరక్షణ, మందు ల వినియోగం పెరగడంతో గోధుమలు, వరి ఉత్పత్తి గణనీయంగా పెరిగి కోట్లాది జనాభా ఆకలికి చెక్ పెట్టాయనడంలో సందేహం లేదు. ఈ విప్లవం దేశానికి బతుకు భరోసా ఇచ్చిన గొప్ప ఘట్టం.తగ్గుతున్న పౌష్టికతకానీ ఈ పురోగతి దేశమంతటా ఒకేలా విస్తరించలేదు. నీటి వనరులు మెండుగా ఉన్న పంజాబ్, హర్యానా, పశ్చిమ ఉత్తరప్రదేశ్ ప్రాంతాలే ప్రధాన లాభదారులుగా మారాయి. వర్షాధారిత ప్రాంతాల్లో రైతు లు ముందుకు రాలేకపోయారు. రెండు ధాన్యాలపైనే దృష్టి నిలవడంతో చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు, నూనెగింజల పంటలు, వాటి దిగుబడి తగ్గూతూ వస్తున్నది. దేశంలో ఆహార భద్రత ఉన్నప్పటికీ పోషకాహార లోపం మాత్రం తగ్గడం లేదుఐదేళ్లలోపు చిన్నారుల్లో పొట్టితనం, కృశత సమస్యలు దేశానికి ఇంకా భారంగానే కనిపిస్తున్నాయి. ధాన్యం పెరిగినా అందులో పౌష్టికత అనేది తగ్గడంతో దేశానికి సంక్లిష్ట పరిస్థితి ఏర్పడింది. ప్రపంచం మొత్తం భూమిలో భారతదేశ విస్తీర్ణం 2.3% మా త్రమే. ప్రస్తుత ప్రపంచ పంట విస్తీర్ణంలో 11 శాతం భూమి భారతదేశంలో పంటభూమిగా ఉంది. పశువుల పెంపకంలో భారతదేశం ప్రపంచంలో 30 శాతానికి పైగా వాటా కలిగి ఉంఅభివద్ధి చెందిన దేశాలు వస్తు ఉత్పత్తిలో అదనపు విలువను తోడు చేయడంలో కూడా 65% వాటా ఉన్నా, వ్యవసాయంలో 35 శాతం అదనపు విలువను మాత్రమే తోడు చేయగలుగుతున్నాయి. 1992లో భారతదేశ వ్యవసాయ సంబంధ రంగాల్లో తోడు చేసిన అదనపు విలువ 7.4% ఉండగా 2018 నాటికి 12.8 శాతానికి పెరిగిం ది. అదే కాలంలో అభివద్ధి చెందిన పెట్టుబడిదారీ దేశాల వాటా 36.4% నుంచి 14.3%కి తగ్గిందివీటన్నిటికీ భిన్నంగా చైనా వ్యవసాయంలో అదనపు విలువను తోడు చేయడంలో 9.4% నుండి 30.7% కి చేరి మొదటి స్థానాన్ని సాధించింది. ఈ కాలంలో భారతదేశ ఎగుమతులు, దిగుమతుల్లో పెద్దగా పెరుగుదల లేదు. ప్రపంచీకరణ క్రమంలో దేశ వ్యవసాయం నూతన వరవడితో అభివద్ధి కాలేదని తెలుస్తున్నదిపర్యావరణ సమస్యలపర్యావరణం కూడా వ్యవసాయంపై ఎప్పటికప్పుడూ తీవ్రమైన నష్టాన్నే చూపిస్తుంది. రసాయనాల అధిక వినియోగం నేల ఆరోగ్యాన్ని దెబ్బతీసింది. భూగర్భజలాలు రోజురోజకు దిగజారుతున్నాయి. ఒకే పంట సాగుతో పంటల వైవిధ్యం తగ్గిం ది. తెగుళ్లు వచ్చినప్పుడు రైతులు భారీ నష్టాలను భరించాల్సి వస్తోంది. ఖర్చులు పెరిగి లాభం తగ్గిపోవడంతో రైతు కుటుంబాలు కష్టాల్లో కూరుకుపోతున్నాంఇలాంటి సమస్యలకు శాశ్వత పరిష్కారం 'హరిత విప్లవమే'. హరిత విప్లవం కింద పర్యావరణాన్ని కాపాడుతూ రైతు కుటుంబానికి భరోసా ఇచ్చే సాగు విధానం. దేశం ఈ దిశగా అడుగులు వేస్తోంది. సహజ పద్ధతుల్లో సాగు, సూక్ష్మ నీటిపారుదల, పంటల వైవిధ్యీకరణ, మట్టికి ఆరోగ్యపు పట్టికలు వంటి కార్యక్రమాలు భవిష్యత్తు మార్గాన్ని చూపిస్తున్నాయి. రైతు ఖర్చు తగ్గి లాభం పెరిగే సహజ సాగు పునరావిష్కరణకు మార్గం చూపుతోంచిరు ధాన్యాలు మళ్లీ ప్రాముఖ్యత పొందాలి. తక్కువ నీరు అవసరమైన చిరు ధాన్యాల్లో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఎండలను తట్టుకునే ఈ పంటలు గ్రామీణ కుటుంబాలకు ఆరోగ్య భరోసా ఇవ్వగల వు. ప్రజా పంపిణీ వ్యవస్థ, పాఠశాల భోజన పథకాల్లో చిరుధాన్యాలు చేరిస్తే దేశంలో పౌష్టిక లోపాలు గణనీయంగా తగ్గుతాయి. రైతులకు కూడా మంచి ఆదాయ మార్గం ఉంటుందిసాగుభూమి తగ్గుదఇక సాగుభూమి పరిమాణం తగ్గుతూనే ఉంది. వాతావరణ మార్పుల ప్రభా వం పెరుగుతోంది. ఈ సందర్భంలో సం ప్రదాయ జ్ఞానం, ఆధునిక విజ్ఞానం రెండు చేతులు కలపాలి. పంటను రక్షించడానికి శాస్త్రం, రైతును రక్షించడానికి విధానం.. ఈ రెండు సమన్వయం తప్పనిసరి. గ్రామీ ణ యువత వ్యవసాయం వైపు ఆకర్షితులవడం కోసం ఆదాయ భద్రత కలిగిన అవకాశాలను కేంద్ర ప్రభుత్వం పెంచాల్సిన అవసరముందిహరిత విప్లవం మన కు ఆకలి నుంచి విముక్తి ఇచ్చింది. రైతు కుటుంబానికి గౌరవప్రద జీవితం ఇవ్వగల శాశ్వత హరిత విప్లవం అవసరమనేది మరోసారి నొక్కి చెప్పాల్సిన అవసరముం ది. ప్రకృతిని కాపాడుతూ సాగు కొనసాగితేనే రాబోయే తరాలు సురక్షితంగా జీవిం చగలవు. దేశం ఎదుగుదల రైతు బలంపై ఆధారపడి ఉంటుంది. రైతుని బలపరిచే ప్రతి అడుగు భారత భవిష్యత్తుని బలపరుస్తుంది.శాస్త్రవేత్తలు, రైతు సంఘాలు, విధాన నిర్ణేతలు.. ఒకే లక్ష్యంతో ముందుకు రావాలి. రైతు అభ్యున్నతి, పంటల వైవి ధ్యం, పర్యావరణ రక్షణ కోసం పాటుపడాలి. హరిత విప్లవం చరిత్రను పూర్తిగా మార్చేసింది. ఇక శాశ్వత హరిత విప్లవం మన భవిష్యత్తును కాపాడాలి. భారత వ్యవసాయాన్ని ప్రపంచానికి ఆదర్శంగా నిలిపే సామర్థ్యం మనకు ఉంది. అందుకు ధైర్యమైన అడుగులు అవసరం.ఈ దిశగా ప్రభుత్వం, శాస్త్రవేత్తలు, రైతు సంఘాలు, పరిశ్రమ- ఒకే లక్ష్యంతో ముందుకు సాగా లి. పట్టుదల, సరైన పెట్టుబడులు, సమయానుకూల విధానాలు ఉంటే భారత వ్యవసాయం ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తుంది. ఇది రైతు జీవన పరిరక్షణ మాత్రమే కాదు. భారతదేశ అభివృద్ధి దిశలో అత్యంత కీలకమైన అడుగు అవుతుంది.



డాక్టర్ కంచర్ల అచ్యుతరావు
ఎడిటర్, మనసులో మాట దిన పత్రిక

# కాన్పు ఎంత సుఖిమో



కాన్పు నొప్పులు అత్యంత తీవ్రమైనవి. అవెంత దుర్భరమో అనుభవించిన తల్లులకే తెలుసు. అయినా కూడా బిడ్డకు జన్మ ఇవ్వటానికి తల్లి అంత వేదననూ తట్టుకుంటుంది. వైద్యరంగం ఎంతో పురోగతి సాధించినా మహిళలు ఇంకా వీటిని భరించాల్సిందేనా? సుదీర్ఘంగా ప్రసవ వేదనను అనుభవించాల్సిందేనా? అలాంటి అవసరం లేదంటోంది 'ఎపిడ్యూరల్ అనస్థీషియా' విధానం. ఇదోరకం కాన్పు మత్తు. బిడ్డకు హాని కలగకుండా, తల్లికి హాయిగా ప్రసవం కావటానికి తోడ్పడే ప్రక్రియ. ఆధునిక వైద్య ఆవిష్కరణల్లో మత్తుమందు (అనస్థీషియా) అద్భుతమైంది. ఎంతటి తీవ్రమైన నొప్పినైనా క్షణాల్లో మైమరిపించేస్తుంది. ప్రస్తుతం ఎంతటి శస్త్రచికిత్సలనైనా సునాయాసంగా, విజయవంతంగా చేయగలుగుతున్నామంటే కారణం ఇదే. మరి దీన్ని కాన్పు నొప్పులు తగ్గించటానికి వాడుకోలేమా? ఈ ఆలోచనే కాన్పు మత్తు పద్ధతికి శ్రీకారం చుట్టింది. ఆది నుంచీ రకరకాల నమ్మకాలు, ఆచారాల పేరుతో పురిటి నొప్పులను ఎవరూ పట్టించుకునేవారే కాదు. అవి సహజమని, భరించాల్సిందేనని భావిస్తూ వచ్చారు. కానీ 1853లో బ్రిటన్ రాణి క్వీన్ విక్టోరియా ప్రసవ సమయంలో క్లోరోఫామ్ అనే మత్తుమందు వాడటం అందరినీ ఆలోచింపజేసింది. ప్రజలకు మార్గదర్శకంగా నిలిచింది. అలా పురుడు పోసుకున్న కాన్పు మత్తు విధానం రాన్రానూ ఊపందుకుంది. సురక్షితమై, సమర్థమైన కొత్త కొత్త మత్తుమందులు అందుబాటులోకి రావటంతో ప్రాచుర్యం పొందుతూ వచ్చింది. అయినా కూడా ఇప్పటికీ చాలాచోట్ల దీన్ని వాడుకోకపోవటం, అపోహలతో వెనకాడటం గమనిస్తున్నాం.కాన్పు నొప్పులెందుకుగర్భసంచి పైన వెడల్పుగా, కింద చిన్నగా.. పియర్ ఆకారంలో ఉంటుంది. దీని చుట్టూ నాడులుంటాయి. నొప్పి భావనకు ఇవే మూలం. ప్రసవమయ్యేటప్పుడు మెదడులోని పిట్యుటరీ గ్రంథి నుంచి ఆక్సిటోసిన్ విడుదలవుతుంది. ప్రేమ హార్మోన్‌గా పిలుచుకునే ఇది గర్భసంచి సంకోచించటానికీ తోడ్పడుతుంది. గర్భసంచి పై నుంచి సంకోచిస్తూ.. బిడ్డను బయటకు నెట్టటానికి ప్రయత్నిస్తుంది. అప్పుడు గర్భాశయ ముఖద్వారం (సర్విక్స్) వెడల్పు కావటం ఆరంభమవుతుంది. ఇదో బిగుతైన కండర వలయం. రుతుక్రమం, ప్రసవ సమయంలోనే తెరచుకుంటుంది. సాధారణంగా బిడ్డ తల 10 సెంటీమీటర్లు ఉంటుంది. గర్భాశయ ముఖద్వారమేమో మూసుకొని ఉంటుంది. ఇది కాన్పయ్యేటప్పుడు తక్కువ సమయంలో వెడల్పు కావటం నొప్పులకు దారితీస్తుంది. అనంతరం పొత్తికడుపు, యోని, దాని చుట్టుపక్కల కండరాలు సాగటంతోనూ నొప్పులు తలెత్తుతాయి. గర్భసంచి చుట్టూ ఉండే నాడుల ద్వారా మెదడుకు చేరుకునే సంకేతాలే ఈ నొప్పి భావన కలిగిస్తాయి. మెదడుకు సంకేతాలు అందకుండా చేస్తే నొప్పీ తగ్గుతుంది కదా. కాన్పు మత్తు ఉద్దేశమూ ఇదేమూడు రకాలతొలిచూరు తర్వాత రెండో కాన్పులో నొప్పి కాస్త తక్కువగా ఉంటుంది. ఏదేమైనా పురిటి నొప్పులను తగ్గించటానికి రకరకాల పద్ధతులున్నాయి. వీటిల్లో వైద్యపరంగా ప్రధానంగా చెప్పుకోవాల్సినవి ఇవీఎంటనాక్స్ పీల్చటం: నైట్రస్ ఆక్సైడ్, ఆక్సిజన్ సమపాళ్లలో కలిపి తయారుచేసిన ఎంటనాక్స్ వాయువును మాస్కు ద్వారా పీల్చుకోవటం ఒక పద్ధతి. నొప్పి వస్తుందని అనిపించగానే గాఢంగా శ్వాస తీసుకుంటే వాయువు శరీరంలోకి వెళ్లి మత్తు కలుగుతుంది. అయితే నొప్పి వచ్చిన ప్రతిసారీ దీన్ని పీల్చుకోవాల్సి ఉంటుంది. ఇదంత సౌకర్యంగా ఉండదు. కాబట్టి అంతగా వాడటం లేదు. ఈ వాయువు పర్యావరణ కాలుష్యానికీ కారణమయ్యే ప్రమాదమూ ఉంది. చుట్టుపక్కల వారికి దీర్ఘకాలంలో కొన్ని సమస్యలూ తలెత్తొచ్చురక్తనాళం (ఐవీ) ద్వారా: ఫెంటనిల్, పెథడిన్ వంటి మత్తు మందులను సెలైన్ రూపంలో రక్తనాళం ద్వారా ఇవ్వటం మరో పద్ధతి. అయితే ఇది కొన్నిసార్లు ఇబ్బందికరంగా పరిణమించొచ్చు. సాధారణంగా తల్లిలోని ఎంజైమ్‌లు ఐదారు గంటల్లోనే ఈ మందులను నిర్వీర్యం చేస్తాయి. ఒకవేళ ఆలోపే బిడ్డ పుడితే శ్వాస సరిగా తీసుకోకపోవటం వంటి సమస్యలు తలెత్తొచ్చు. కాబట్టి తక్కువకాలం ప్రభావం చూపే మందులే వాడాలి. ఇటీవల మనదేశంలో రెమీఫెంటనిల్ అనే మందు అందుబాటులోకి వచ్చింది. దీని ప్రభావం 2, 3 నిమిషాలే ఉంటుంది. దీన్ని నిరంతరం అందేలా చూస్తే మంచి ఫలితం కనిపిస్తుంది. ఇచ్చినంత సేపూ నొప్పి తెలియదు.ఎపిడ్యూరల్ విధానం: కాన్పు మత్తులో ఎక్కువగా వాడుతున్నది, బాగా ప్రాచుర్యం పొందింది ఇదే. వెన్నుపాము పైపొర (డ్యూరా)కు వెలుపలి భాగంలో నిరంతరం మందులు విడుదలయ్యేలా చేయటం దీని ప్రత్యేకత. ఇందులో లిగ్నొకేన్, బుపివకేన్ వంటి తేలికరకం మత్తు మందులను వాడతారు. అదీ చాలా పలుచగా చేసి, వీటితో ఫెంటనీల్ మందును కలిపి ఇస్తారు. ఇవి నొప్పి భావనను అణచివేయటం ద్వారా కాన్పు హాయిగా అయ్యేలా చూస్తాయి. పురిటి నొప్పులు తెలియకపోతే ప్రసవం ఎక్కువసేపు సాగుతుందని కొందరు భావిస్తుంటారు. ఇది నిజం కాదు. గర్భసంచి సంకోచించటానికి తోడ్పడే ఆక్సిటోసిన్ హార్మోన్ రక్తంలోకి విడదలవుతుంది. ఎపిడ్యూరల్ మందులు అసలు రక్తంలోకే వెళ్లవు. గర్భసంచి చుట్టుపక్కల నాడుల నుంచి మెదడుకు సంకేతాలు వెళ్లకుండా అడ్డుకుంటాయంతే. అందువల్ల గర్భసంచి సంకోచించటం, గర్భిణి ముక్కటం, ఇతర కండరాలు వ్యాకోచించటం యథావిధిగా సాగుతాయి. కాన్పు సజావుగా అవుతుందిఅసలు ఎందుకు తగ్గించాసాధారణంగా పురిటి నొప్పులు 6-8 గంటలు ఉంటాయి. కొన్నిసార్లు 18-20 గంటల వరకూ కొనసాగొచ్చు. ఇంతసేపూ విపరీతమైన నొప్పితో విలవిల్లాడుతుంటే చూడటం ఎవరికైనా బాధాకరమే. వైద్య సదుపాయాలు అంతగా లేని రోజుల్లో ఇళ్లలోనే పురుడు పోసేవారు. ఇప్పుడు పరిస్థితి మారింది. తల్లీ బిడ్డా క్షేమం కోసం అంతా ఆసుపత్రులకు వస్తున్నారు. అయితే ఒక్క క్షేమమే కాదు, సుఖంగా కాన్పయ్యేలా చూడటమూ ముఖ్యమే. గర్భిణులు పురిటి నొప్పులతో అరుస్తుంటే అది మామూలే అనటం అమానుషం. కాన్పు తర్వాత నొప్పులు తగ్గుతాయని తెలుసు. కానీ ప్రసవ సమయంలో ఎందుకు అంత నొప్పిని భరిస్తూ ఉండాలి? ఒక వైద్యుడిగా ముందు చేయాల్సింది బాధను తగ్గించటమే కదా. కాన్పు మత్తు ఉద్దేశమూ ఇదే. ప్రపంచవ్యాప్తంగా వైద్య సంస్థలూ దీన్ని గుర్తించాయి. కాన్పు నొప్పులకు చికిత్స తప్పనిసరనీ నిర్ణయించాయిఎపిడ్యూరల్ అనస్థీషియా ఎలా ఇస్తారు ముందుగా నడుం కింది భాగంలో చర్మం మీద నొప్పి తెలియకుండా మత్తు ఇంజెక్షన్ ఇస్తారు. తర్వాత వెన్నుపూసల (వెర్టిబ్రా) మధ్య నుంచి సూదిని గుచ్చి, దాన్ని వెన్నుపాము పైపొర (డ్యూరా) ముందు వరకూ పంపుతారు అనంతరం సూదిలోంచి దారంలాంటి తీగ గొట్టాన్ని పంపిస్తారు. దాన్ని అలాగే ఉంచి సూదిని తీసేస్తారు. కదలకుండా పైన ప్లాస్టర్ వేసేస్తారు. దీని ద్వారానే మందు లోపలికి వెళ్తుంది. ఎంత మోతాదులో, ఎంతసేపు మందు అవసరమో ఒకసారి నిర్ణయిస్తే చాలు. యంత్రమే ఆ పని పూర్తిచేస్తుంది. మందు ఇచ్చిన 10-15 నిమిషాల్లోనే నొప్పి తగ్గటం మొదలవుతుంది. ఒకవేళ నొప్పి ఎక్కువగా వస్తున్నట్టు అనిపిస్తే మీటను నొక్కే సదుపాయమూ ఉంటుంది. గర్భిణులే దీన్ని నొక్కొచ్చు. అప్పుడు మరింత ఎక్కువ మందు విడుదలవుతుంది. నొప్పి తెలియకుండానే కాన్పు ప్రక్రియ కొనసాగుతుంది ఒకవేళ కాన్పు సమయంలో ఏదైనా ఇబ్బంది తలెత్తి, సిజేరియన్ చేయాల్సి వస్తే అదే గొట్టం ద్వారా మరింత మత్తు కలిగించే మందులు ఇవ్వటానికీ అవకాశముంటుంది. ప్రత్యేకించి మత్తు కోసం వేరే సూది గుచ్చాల్సిన అవసరముండదు. సహజ కాన్పు అయిన వెంటనే మందు పంపటం ఆపేస్తారు. కొద్దిసేపట్లోనే గొట్టం తీసేస్తారు. ఒకవేళ సిజేరియన్ అయితే 24 గంటల సేపు గొట్టాన్ని అలాగే ఉంచి, కోత పెట్టిన చోట నొప్పి తగ్గటానికి మందు ఇస్తారు. తర్వాత గొట్టాన్ని తొలగిస్తారు కాన్పు తర్వాత కొందరికి ఏవైనా ఇబ్బందులు తలెత్తొచ్చు. ఇలాంటి సమయంలో రెండు, మూడు గంటల సేపు గొట్టాన్ని అలాగే ఉంచుతారు. మళ్లీ మత్తుమందు అవసరమైతే వెంటనే ఇవ్వచ్చు. అపోహాలు వద మత్తుమందులతో గర్భసంచి సరిగా సంకోచించదని, ఇది సిజేరియన్లకు దారితీస్తుందని కొందరు అపోహ పడుతుంటారు. ఎపిడ్యూరల్ విధానం వచ్చిన మొదట్లో ఇది నిజమైతే అయ్యిండొచ్చు. అప్పట్లో కాస్త ఎక్కువ మోతాదులో మందు ఇవ్వటం వల్ల కండరాల కదలికలు సరిగా సాగక కొన్ని ఇబ్బందులు తలెత్తేవి. ఇప్పుడు అలాంటి ప్రమాదమేమీ లేదు. నిజానికి పురిటి నొప్పులకు భయపడి సిజేరియన్లు చేయించుకునే వారి సంఖ్య ఎపిడ్యూరల్ మూలంగా తగ్గుతుండటం గమనార్హం. వెన్నెముకకు సూది గుచ్చటం వల్ల నడుంనొప్పి వస్తుందనేది మరో అపోహ. మామూలుగా గర్భం ధరించిన తర్వాత భంగిమ మారుతుంది. కాన్పు సమయంలో కాళ్లు వెడల్పుగా చేయాల్సి ఉంటుంది. ఇలాంటివి వెన్నెముక, నడుం కండరాల మీద ఎలాంటి ప్రభావం చూపుతాయో పూర్తిగా తెలియదు. వెన్నెముకకు సూది గుచ్చకపోయినా చాలామందిలో కాన్పు అనంతరం నడుం నొప్పి చూస్తుంటాం. ఇలాంటి స్వభావం గలవారు నెపాన్ని సూది మీద మోపుతుంటారు. కాన్పు మత్తుకూ నడుంనొప్పికీ ఎలాంటి సంబంధం లేదని అధ్యయనాల్లోనూ తేలింది. కాకపోతే ఆధునిక సదుపాయాలు, మత్తుమందు నిపుణులు నిరంతరం అందుబాటులో గల ఆసుపత్రుల్లో ఎపిడ్యూరల్ విధానంలో ప్రసవం చేయించుకోవటం మంచిది దుష్ప్రభావాలుంటాయాఎపిడ్యూరల్ విధానంతో దీర్ఘకాలంలో పెద్దగా దుష్ప్రభావాలు ఉండవనే చెప్పుకోవాలి. కొన్నిసార్లు రక్తపోటు పైకీ కిందికీ అవ్వచ్చు. సుమారు 10% మందిలో నొప్పి అంతగా తగ్గకపోవచ్చు. లేదూ ఒకవైపు నొప్పి తగ్గొచ్చు, మరోవైపు తగ్గకపోవచ్చు. దీనికి ప్రధాన కారణం గొట్టం సరైన స్థానంలో కుదురుకోకపోవటం. దీన్ని గమనిస్తే వెంటనే సరిచేయొచ్చు. అవసరమైతే గొట్టాన్ని తీసేసి, తిరిగి ప్రవేశపెట్టొచ్చు. వీరికి వదరక్తం గడ్డకట్టటంలో సమస్యలు గలవారికి, రక్తాన్ని పలుచగా చేసే మందులు వాడేవారికి, వీపు మీద ఇన్‌ఫెక్షన్లు గలవారికి, వెన్నెముకకు సర్జరీ అయినవారికి ఎపిడ్యూరల్ పద్ధతి కుదరదుబిడ్డను కంటున్నామన్న ఆలోచనతోనే గర్భిణి మనసు ఆనందడోలికల్లో తేలియాడుతుంది. కానీ కాన్పు నొప్పులే భయపడేలా చేస్తుంటాయి. అలజడి, ఆందోళనకు దారితీస్తుంటాయి. సంతోషాన్ని ఆవిరి చేస్తుంటాయి. ఇక్కడే కాన్పు మత్తు ఆదుకుంటుంది. భరోసా ఇస్తుంది. సుఖ ప్రసవం కోసం ప్రయత్నించటమనేది తల్లి ధైర్యాన్ని శంకించటం ఏమాత్రం కాదు. కడుపులో నవమాసాలు మోసిన బిడ్డను ఆనందంగా ఆహ్వానించటానికి చేసే ప్రయత్నమే. ఎపిడ్యూరల్ అనస్థీషియా సురక్షితమైన, సమర్థమైన విధానం. ఇది నొప్పిని తగ్గించటానికే కాదు.. తల్లి ప్రశాంతంగా, విశ్వాసంగా ఉండటానికీ తోడ్పడుతుంది. ప్రసవాన్ని మధురానుభూతిగా మలుస్తుంది. కాబట్టి వీలైనన్ని ఎక్కువ ఆసుపత్రుల్లో దీన్ని అమలు చేయటం మంచిది.

# ఆయుష్షు పెంచుకుందాం రండి

అంతా ఎక్కువకాలం జీవించాలని కోరుకునేవారే. ఇందుకోసం ఎన్నెన్నో ప్రయత్నాలూ చేస్తుంటారు. ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా జీవనకాలమూ పెరిగింది. ఎంతోమంది 90ల్లోకి అడుగిడుతుండటం చూస్తూనే ఉన్నాం. మంచి వైద్య సదుపాయలు అందుబాటులోకి రావటం, ఇన్‌ఫెక్షన్లను నియంత్రించటం, ఎక్కువకాలం జీవించటానికి అవసరమైన వాటిపై అవగాహన పెరగటం వంటివన్నీ ఇందుకు దోహదం చేస్తున్నాయి. అయితే వ్యక్తిగత శ్రద్ధ కూడా అవసరమే. జీవనశైలి జబ్బులు, అకాల మరణం ముంచుకురాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవటం తప్పనిసరిస్నేహ బాంధవ్యాలు: ఒంటరితనం త్వరగా వృద్ధాప్యాన్ని తెచ్చిపెడుతుంది. అకాల మరణానికి దారితీస్తుంది. రోజంతా టీవీ ముందు కూలబడితే శరీరం, మనసు రెండూ క్షీణిస్తాయి. కాబట్టి నలుగురితో కలివిడిగా ఉండాలి. కుటుంబసభ్యులు, బంధువులు, స్నేహితులతో మంచి సంబంధాలు పెట్టుకోవాలి. వీలున్నప్పుడల్లా



స్వచ్ఛంద, సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలి. ఇవి తృప్తి భావం కలిగించి ఆయుష్షు పెరిగేలా చేస్తాయి కొన్ని ఆహార పదార్థాల్లో వయసును అడ్డుకునే గుణాలుంటాయి. ఉదాహరణకు- అక్రోట్లు (వాల్‌నట్స్) ఒమేగా 3 కొవ్వు ఆమ్లాల గనులు. ఇవి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. డిమెన్షియా, గుండెజబ్బుల వంటివి త్వరగా ముంచుకురాకుండా కాపాడతాయి. రోజుకు 6 నుంచి 8 అక్రోట్లు తింటే చాలు. సాధారణంగా శాకాహారులు ఎక్కువకాలం జీవిస్తుంటారు. ఎందుకంటే కూరగాయలు, ఆకుకూరలు, పండ్లలో పీచు, యాంటీఆక్సిడెంట్లు, రుచి కారకాలు, లేశమాత్ర మూలకాలు దండిగా ఉంటాయి. మాంసాహారంతో పోలిస్తే అంతే మొత్తం శాకాహారంలో తక్కువ కేలరీలు ఉంటాయి కాబట్టి బరువు పెరిగే అవకాశమూ తక్కువే. కాబట్టి తరచూ ఆరోగ్యకరమైన శాకాహారం తినాలి. పిజ్జాలు, బర్గర్లు, కూల్‌డ్రింకులు, వేపుళ్లు, తీపి పదార్థాల వంటివి ఎంత తగ్గించుకుంటే అంత మంచిది. పుచ్చకాయలు, రంగురంగుల కూరగాయలు, గ్రీన్‌టీలో వయసును నిరోధించే సూక్ష్మపోషకాలుంటాయివ్యాయామం: ఆయుష్షు పెరగటానికి శారీరక శ్రమ, వ్యాయామం ఎంతగానో ఉపయోగపడతాయి. రోజుకు కనీసం 20 నిమిషాలు వ్యాయామం చేసినా జీవనకాలం పెరుగుతుంది. ఒక్క నడక మాత్రమే కాదు.. ఈత, సైకిల్ తొక్కటం వంటి ఏరోబిక్ వ్యాయామాలూ చేయాలి.

# ప్రజలను కంటికి రెప్పలా కాపాడాం

**ఎక్కడా ఆస్తి, ప్రాణ నష్టం లేకుండా చూశాం**

**తుపాను బాధితులకు నిత్యావసరాలు పంపిణీ చేసిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్**

**హాజరైన మేయర్ కోవెలమూడి నాని, కమిషనర్ పులి శ్రీనివాసులు**

గుంటూరుఅక్టోబర్ 30( మనసులో మాట ):తుపాను నేపథ్యంలో రాష్ట్ర ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకున్నామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ లెజిస్లేటివ్, వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. స్థానిక చౌత్రా సెంటర్ లోని పాల కేంద్రం వద్ద పునరావాస కేంద్రంలో నిర్వాసితులకు మేయర్ కోవెలమూడి నాని, కమిషనర్ పులి శ్రీనివాసులుతో కలిసి ఎమ్మెల్యే నసీర్ గురువారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తుపాను నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకొని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు తెలిపారు. పునరావాస కేంద్రాల్లో భోజన వసతి, మంచినీరు, పాలు సదుపాయాలు కల్పించామని వెల్లడించారు. తుపాను ప్రభావ ప్రాంతాల్లో కూటమి ప్రభుత్వం పెద్ద మనస్సుతో చర్యలు చేపట్టిందని వెల్లడించారు. సీఎం చంద్రబాబు నాయుడు గారు అర్ధరాత్రి సమయంలో కూడా రాష్ట్రంలో



తుఫాను ప్రభావాన్ని పరిశీలిస్తూ అధికారులకు, నాయకులకు దిశానిర్దేశం చేశారని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు స్ఫూర్తితో రేయింబవళ్లు గుంటూరు తూర్పు నియోజకవర్గంలో పరిస్థితిని సమీక్షించానని స్పష్టం చేశారు. అందుకే రాష్ట్రంలో ఆస్తి, ప్రాణ లేకుండా చేయగలిగామని తెలిపారు. ఒక కుటుంబానికి రూ.3 వేలు, ఒక వ్యక్తికి ?1000 చొప్పున పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. దీంతోపాటు రూ.3 వేలు విలువ చేసే నిత్యావసర సరుకుల కిట్లను అందించామని అన్నారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో గుంటూరు తూర్పు నియోజకవర్గంలో 25 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తుపానుకు చిత్తశుద్ధితో పని చేసిన అధికారులకు, పార్టీ నాయకులకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృతజ్ఞతలు చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ షైక్ షజిలా, కార్పొరేటర్ చిష్టి, మొహమ్మద్ హాఫీజ్, డివిజన్ అధ్యక్షులు అబ్దుల్ సలీం, కొణిదె దుర్గ, ఎస్ఎస్ పి జాదా, బద్రీనాథ్, షాహిముల్లా తదితరులు పాల్గొన్నారు

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం
శుక్రవారం 31 అక్టోబర్ 2025



# మొంథా తుఫాన్ బాధితులకు అండగా నిలిచిన జనసేన పార్టీ

### గుర్రంపేటలో కూరగాయలు పంపిణీ కార్యక్రమం




**నాతవరం, అక్టోబర్ 30,( మనసులో మాట ):**మొంథా తుఫాన్ బాధితులకు నర్సీపట్నం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీరసూర్యచంద్ర ఆధ్వర్యంలో వర్షాలతో ఇబ్బందులు పడుతున్న నాతవరం మండలం ఏపీ.పురం పంచాయతీ గుర్రంపేట గ్రామంలో తుఫాన్ నేపథ్యంలో ఇంట్లో నుంచి బయటకు వెళ్లలేని పలువురు బాధితులకు గురువారం కూరగాయలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తుఫాన్ నేపథ్యంలో ముందు చూపుతో పకడ్బందీ చర్యలు చేపట్టడంతో తుఫాన్ ముంపు నుండి బయటపడటం జరిగిందన్నారు. గ్రామంలో వర్షాల కారణంగా దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించి ఈ విషయాన్ని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు దృష్టికి తీసుకువెళ్లి నష్టపరిహారం అందించే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కష్టాల్లో, ఆపదలో ఉన్న ప్రజలకు జనసేన పార్టీ ఎప్పుడు అండగా నిలుస్తుందని చెప్పారు. అనంతరం నాతవరం జనసేన పార్టీ కార్యాలయంలో కూడా పలువురు బాధితులకు కూరగాయలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పూడి చక్రవర్తి, జిల్లా కార్యదర్శులు అల్లాడ సురేష్, పంచాద హరినాథ్, నర్సీపట్నం వైస్ ఎంపీపీ ఇన్నం రమణ, నాతవరం మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ, సీనియర్ నాయకులు పోలుపర్తి శ్రీనివాస్, నాతవరం మండల ఉపాధ్యక్షులు గుడివాడ అసేన్ కుమార్, వర్రే నరసింహ, రెడ్డి నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీవారికి తలనీలాలు సమర్పించిన అనకాపల్లి ఎంపీ డా. సి.ఎం. రమేష్



**అనకాపల్లి రూరల్ అక్టోబర్ 30 (మనసులో మాట):**కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామివారికి రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్ గురువారం వేకువజామున కుటుంబసమేతంగా శ్రీవారిని దర్శించుకున్నారు దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం అందించగా, ఆలయ అధికారులు శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రమేష్ మాట్లాడుతూ వేంకటేశ్వర స్వామికి మొక్కులో భాగంగా నేడు తలనీలాలు సమర్పించడం జరిగింది అని అదేవిధంగా దేశం మరింత ఉన్నతంగా అభివృద్ధి చెందాలని,తెలుగు రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో ఆనందదాయకంగా ఉండాలని భగవంతుని కోరుకున్నట్లు తెలిపారు.

# పాడేరు ఘాట్లో విరిగిపడిన కొండచరియలు

### ఘటన స్థలాని పరిశీలించిన ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు



**పాడేరు, అక్టోబర్ 30 (మనసులో మాట):** మెంథా తుపాన్ ప్రభావంతో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కారణంగా బీభత్సం సృష్టించింది. పాడేరు ఘాట్ రోడ్డు వ్యూ పాయింట్ సమీపంలో బండ రాళ్లు విరిగిపడి రోడ్డు కొట్టుకుపోయింది ఘటన స్థలానికి పాడేరు శాసన సభ్యులు వైసీపీ జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు చేరుకుని పరిశీలించారు. కొండ చరియలు విరిగిపడడంతో పూర్తిగా రోడ్డు ధ్వంసం అయిందన్నారు. కావున పాడేరు, చోడవరం వెళ్లే ప్రయాణికులు పలు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. రాకపోకలు నిలిచిపోవడంతో వాటిని తొలగించే ప్రక్రియను దగ్గరుండి పర్యవేక్షించారు. త్వరితగతిన సమస్యను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

రోడ్డు మరమ్మతులు అయ్యే వరకు చోడవరం, విశాఖపట్నం వెళ్లే ప్రయాణికులు ఈ మార్గంలో ప్రయాణించకూడదని ప్రత్యామ్నాయ మార్గని చూసుకోవాలని కోరారు. అధికారులు సూచనల మేరకు ప్రయాణికులు తూచ తప్పకుండా పాటించి సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని అన్నారు. సంఘటన స్థలంలో ఇంచార్జి ఆర్డీవో, ఎస్డీసీ లేకేశ్వరరావు, డీఎల్పీఓ కుమార్, ఎస్సై సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## లింగంపేటలో నిలిచిన వర్షం నీరు



**గొలుగొండ, (మనసులో మాట)అక్టోబర్ 30**:తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు లింగంపేట పంచాయతీలో వర్షం నీరు ప్రవాహం లేక రోడ్లపైనే నిలిచి రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయి. నిత్య కృత్యాలలో భాగంగా మహిళలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాల్వల్లో నీటి ప్రవాహం లేక గ్రామంలో భారీగా నీరు చేరి ఇళ్లల్లో కూడా ప్రవహించేలా మారింది. పంచాయతీ అధికారులు స్పందించి నీటి ప్రవాహానికి చర్యలు తీసుకుంటారని గ్రామ మహిళలు కోరుతున్నారు. పంచాయతీలో సరైన పారిశుధ్యం పనులు లేక వ్యవస్థలు తలెత్తుతున్నాయని మహిళలు వాపోతున్నారు.

## మెడికల్ కాలేజీల ప్రవేటి కరణ పై కోటి సంతకాలు సేకరణ



**గొలుగొండ (మనసులో మాట )అక్టోబర్ 30:** ఏజెన్సీ లక్ష్మీపురం గ్రామంలో గురువారం నాడు మెడికల్ కాలేజీలు ప్రైవేట్ కరణ పై కోటి సంతకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు స్థానిక ఎంపీటీసీ చింతల బుల్లి ప్రసాద్ తో పాటు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు యువకులు ఉత్సాహంగా పాల్గొని మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, వారు సంతకాలు చేసి తమ సంతకాలు చేసి నిరసన తెలిపారు.


# విద్యార్థినుల తాగునీటి ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం

### ఎంపీపీ అనూష దేవి చొరవతో కొత్త బోరుబావి ఏర్పాటు సిబ్బంది, విద్యార్థుల హర్షం



**చింతపల్లి. అక్టోబర్.30 (మనసులోమాట):** చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థినుల వసతి గృహంలో చాలా కాలంగా వేధిస్తున్న మంచినీటి సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. ఎంపీపీ అనూష దేవి ప్రత్యేక చొరవతో, రెండు లక్షల రూపాయల మండల పరిషత్ నిధులతో వసతి గృహ ఆవరణలో విజయవంతంగా నూతన బోరుబావికి కళాశాల సిబ్బంది వసతి గృహ నిర్వాహకులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఆధ్వర్యంలో ఆమె శంకుస్థాపన నిర్వహించి బోరు పనులను ప్రారంభించారు. బోరుబావి తవ్వకం పనులను వసతి గృహం వార్డెన్ పద్మావతి తదితరులు దగ్గరుండి పర్యవేక్షించారు. తగినంత లోతులో నీటి వనరు లభించడంతో విద్యార్థినులు, హాస్టల్ సిబ్బంది సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ అనూష దేవి మాట్లాడుతూ, హాస్టల్‌లో చదువుకునే బాలికలకు కనీస అవసరాలు తీర్చడం మనందరి బాధ్యతనీ, నీటి సమస్య వల్ల వారు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, తక్షణమే నిధులు కేటాయించి బోరును తవ్వించామన్నారు. విద్యార్థినులకు ఇప్పుడు నిరంతరాయంగా మంచి నీరు అందుబాటులో ఉంటుందని తెలిపారు. వసతి గృహంలో తాగునీటి సమస్యపై స్పందించిన ఎంపీపీ అనూష దేవి పట్ల కళాశాల విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఇకనుంచి వసతి గృహంలో తాగునీటి సమస్యకు చెక్ పడిందని విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం విజయ భారతి ఆమెను సాదరంగా ఆహ్వానించి సాలువతో సన్మానించారు. ఎంపీపీకి మరియు ప్రజా ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, కొత్తగా తవ్విన బోరుబావి వల్ల హాస్టల్ రోజువారీ నీటి అవసరాలు తీరుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ చిందాడ జయలక్ష్మి, కో ఆప్షన్ సభ్యులు నాజర్ వలి, వార్డెన్ వినాయక రావు కళాశాల గ్రంథాలయ అధికారి జగత్ రాయ్, తదితరులు పాల్గొన్నారు.

# మోసయ్య పేటలో డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచాలి, సిపిఎం



**అచ్యుతాపురం అక్టోబర్ 30 మనసులో మాట**:తుఫాను కారణంగా గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మోసయ్యపేట పంచాయితీ బర్మా కాలనీ దుర్గా నగర్ ,శ్రీరామ్ కాలనీ లో మోకాలు లోతు నీళ్లలో ఇబ్బందులు పడుతున్నారు మోటార్ వాహనాలు నీట మునిగి పాడై విధులకు కూడా వెళ్లలేని పరిస్థితిలో ఉన్నారు విష సర్పాలు ఇళ్లలోకి వస్తున్నాయి ఈ కాలనీలో సిపిఎం నాయకులు పర్యటించడం జరిగింది డ్రైనేజీ మూసుకుపోవడం వలన ఎమ్మార్వో ఆఫీస్ కి వెళ్లే కాలువలు కప్పేయడంతో వర్షం నీరు మోకాళ్ళ లోతు నిలిచిపోయింది వెంటనే అధికారులు వర్షం నీరు పోయేలా తగు చర్యలు తీసుకొని ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో అచ్యుతాపురం సిపిఎం కన్వీనర్ ఆర్ రాము, శాఖ కార్యదర్శి కే సోమనాయుడు, బాధితులు ధర్మ రెడ్డి రాము ,ఆడారి గోపి, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# అధ్వాన్నంగా ఆర్.అండ్.బీ. రహదారి



**కోటవురట్ల(మనసులో మాట) అక్టోబర్ 30**:కోటవురట్ల,ఎస్ రాయవరం మండలాల సరిహద్దుల్లో గల ఇందేశమ్మ వాగు వద్ద నర్సీపట్నం రేవు పోలవరం ఆర్ అండ్ బి రహదారి పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. మరమత్తులకు గురైన ఈ రహదారి వర్షాలకు మరింత ధమనీయంగా తయారయింది. రహదారిపై పెద్ద పెద్ద గుంతల్లో చేరిన నీరు, నీటి కుంటలను తలపిస్తున్నాయి. దీనిపై ప్రయాణించే వాహన చోదకులు పలు అవస్థలు పడుతున్నారు. దీనిపై ప్రయాణించే వాహనాలు తొందరగా రిపేర్లకు వస్తున్నాయని తెలిపారు. ఘాట్ రోడ్డు అయిన ఇందేసమ్మ వాగు వద్ద రహదారి ఇరుకుగా ఉన్న కారణంగా ఎదురెదురుగా వస్తున్న వాహనాలు తప్పించుకోవడానికి వాహన చోదకులు పలు అవస్తులు పడుతూ ఉంటారు. ఈ నేపథ్యంలో రహదారి పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గత వైసిపి ప్రభుత్వంలో ప్రస్తుత హోం మంత్రి వంగలపూడి అనిత ఈ రహదారిని అభివృద్ధి చేయాలని డిమాండ్ చేస్తూ పాదయాత్ర కూడా చేశారు. వైసిపి అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర పైగా అవుతున్న రహదారి పరిస్థితిలో ఎటువంటి మార్పు లేదు. ఇప్పటికైనా దీనిపై దృష్టి సారించాలని ప్రయాణికులు వాహన

## 8 నెలల సూడు ఆవు చనిపోయినది



**అచ్చుతాపురం అక్టోబర్ 30 మనసులో మాట:** మండలంలో ఎర్రవరంలో 8 నెలల సూడు ఆవు గురువారం తెల్లవారుజామున చనిపోయినది దీంతో పాడి రైతు గంగిరెడ్డి సత్యవతి కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది అకస్మాత్తుగా ఆవు చనిపోవడంతో జీవనాధారంతో పాటు ఆర్థిక నష్టాన్ని మిగిల్చింది. ఆవు చనిపోవడంతో ఆయాసంబంధిత అధికారులు సమాచారం అందించినట్లు స్థానికులు తెలిపారు.

# దేవాలయం గోడ నిర్మాణానికి 25000 విరాళం

**మాడుగుల అక్టోబర్ 30 (మనసులో మాట):**మాడుగుల మండలంలోని ఎం కోడూరు గ్రామ దేవత శ్రీ మోదకొండమ్మ వారి దేవాలయంలో గోడ నిర్మాణానికి గ్రామానికి చెందిన కొన్ని శంకర్రావు కొండమ్మ దంపతుల కుమార్తె కుమారి గురువారం నాడు ఆలయ కమిటీ చైర్మన్ గొల్లవిల్లి సంజీవరావుకు దేవాలయం గోడ నిర్మాణ నిమిత్తం 25 వేల రూపాయలను అందించారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారికి కృతజ్ఞతలు తెలియజేసింది ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రమణబాబు పోతిని జగదీష్ వేణు



టిడిపి నాయకుడు మజ్జి విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

## తుఫాను ప్రభావిత గ్రామాలలో వరిపంటను పరిశీలించిన శాస్త్ర వేత్తలు బృందం



**ఎస్. రాయవరం, అక్టోబర్ 30,(మనసులో మాట):**ఎస్. రాయవరం మండలం దార్లపూడి గ్రామంలో తుఫాన్ వర్షాలుఅనంతరం గురువారం వరిపోలాలను వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం పరిశీలించింది. ఎస్. రాయవరం మండలంలో తుఫాన్ కారణంగా కురిసిన వర్షాలుకు వరిపంటలు ఆరోగ్యంగా ఉన్నాయని అనకాపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం కీటక శాస్త్రం ప్రధాన శాస్త్ర వేత్త డాక్టర్ భవాని తెలిపారు. ఈ ప్రాంతంలో వరి పంట పిలక, పొట్ట దశలో ఉన్నపొలాల్లో పొటాషియం లోపం గమనించి నట్లు ఆమె తెలిపారు. వర్షం పూర్తిగా తగ్గిన తరువాత పొట్ట దశలో ఉన్న పొలాల్లో ఎకరాకు మ్యూరెట్ పొటాష్ 20 కిలోలు, యూరియా 20కిలోలు చల్లు కోవాలని శాస్త్ర వేత్తలు సూచించారు. వర్షాలు తగ్గిన తర్వాత పూతదశలో ఉన్నబిపిటి 5204 రకం,బిపిటి 3219 వరి రకాలలో మానిపండు తెగులు నివారణకు ప్రోపి కొనజోల్ 1 మిల్లీలీటర్, లీటర్ నీటిలో కలిపి మధ్యాహ్న సమయం లో పిచికారి చేయాలన్నారు. పొడ తెగులు మరియు మెడ విరుపు తెగులు నివారణకు హెక్సాకోనజోల్ 2 మీ. లి, ట్రైసైక్లోజోల్ 0.6 గ్రాములు,ఒక లీటర్ నీటీలో కలిపి పిచికారి చేయాలని రైతులుకు సూచించారు. ఆకు ముడత ఉన్నట్లయితే కార్ టాప్ హైడ్రోక్లోరైడ్ 4జి గుళికలు ఎకరాకు 8 కిలోలు, 15 కిలోలు ఇసుకలో కలిపి చల్లుకోవాలని తెలిపారు. గ్రామాలలోని రైతులతో చర్చించి, పలు సూచనలు చేశారు. ఈ బృందంలోప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎం జిబిఎస్ కుమారి, సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఎం.రవి బాబు, బి సిటీ కెవికె శాస్త్రవేత్త డాక్టర్ ప్రసాద రావు, వ్యవసాయమండల వ్యవసాయ అధికారిసౌజన్య, దార్లపూడి గ్రామ వ్యవసాయ సహాయకులు రాకేష్ , విఅర్ ఓ జోగారావు, రైతులు పాల్గొన్నారు.

# గంగమ్మ తల్లీ శాంతించు

### శారదా నదికి పసుపు కుంకాలు సమర్పించిన 82 వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పోలారపు త్రినాథరావు



**అనకాపల్లి రూరల్ , అక్టోబర్ 30.( మనసులో మాట ):**గంగమ్మ తల్లి నీ శాంతించమని ప్రార్థిస్తూ శారదా నదికి పసుపు కుంకాలు సమర్పించారు 82 వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పోలారపు త్రినాథరావు. తుఫాన్ ప్రభావం వల్ల గత నాలుగు రోజుల నుండి కుండపోత వర్షాలతో శారదానది ఉగ్ర రూపం దాల్చింది. శారదానది వద్ద పూజలు అందుకుంటున్న ఉమా మహేశ్వరుని దేవాలయం మెట్లు పూర్తిగా మునిగిపోయి దేవాలయం లోకి నీరు చేరింది. శారద ఉధృతం గా ప్రవహిస్తూ గట్లు తెగేలా ఉరకలెత్తుతుంది. ఇప్పటికే రెవెన్యూ,పోలీస్, ప్రజా ప్రతినిధులు అప్రమత్తమై ప్రజా జీవనానికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు చేపట్టారు. మరో వైపు వరి ,చెరుకు రైతులు మరో రెండు నెలల్లో పంట చేతికొస్తుందని ఆనంద పడుతున్న సమయంలో పిడుగుపాటులా ఈ తుఫాన్ వారి ఆశలపై నీళు కాదు భారీ వర్షాల రూపంలో పంటలు మునిగాయి. వారికి తీవ్ర నష్టం కలిగించాయి. మరో వైపు ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని అధికారులు లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారు. అందులో భాగంగా స్థానిక శ్రీరామ నగర్, మధుర నగర్, అంజయ్య కాలనీ వాసులు పునరావస కేంద్రాలకు తరలిరావాలని రెవెన్యూ అధికారులు ఆయా ప్రాంతాలలో మైకుల లోను అనౌన్స్ చేస్తున్నారు. ఇలాంటి తరుణంలో శ్రీరామ నగర్ కాలనీ వద్ద శారదా నది ప్రవాహాన్ని పరిశీలించిన త్రినాధ రావు మన ప్రయత్నం మనం చేయడమే కాదు దైవం కూడా తోడవ్వాలనే సదుద్దేశంతో ఆయన ఆ గంగమ్మ తల్లిని శాంతించమని శారదా నదికి పసుపు కుంకాలు సమర్పించారు., ఈ సందర్భంగా త్రినాధ రావు మాట్లాడుతూ ఈ వర్ష ప్రభావం వలన ప్రజలు చాల ఇబ్బందులు పడుతున్నారని రైతులు నష్టపోయారని ఈ తీవ్ర వర్షాలు ప్రభావంతో జనజీవనం స్తంభించినట్లు అయిందని అన్నారు. గేట్లు ఎత్తివేయడం వల్ల శారదా నది ఉరుకులు పరుగులు పెడుతుందని ఆ తల్లి ప్రవాహానికి గట్లు తెగి ఊర్లోకి వస్తే అది జన నష్టం కింద మారుతుందని అలాంటి సమస్య రాకూడదన్న ఉద్దేశంతో ఆ తల్లిని కరుణించమని శాంతించమని కోరుతూ ఈరోజు గంగమ్మకు పసుపు కుంకాలు సమర్పించామన్నారు. తుఫాన్ ప్రభావం వలన ప్రాణ నష్టం, ధన నష్టం కలక్కుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలతో కలెక్టర్ , ఎస్పీ, ప్రభుత్వ యంత్రాంగం చక్కటి చర్యలు చేపట్టిందని వారందరికీ అభినందనలు అన్నారు. ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి సంబంధిత శాఖల మంత్రులకు స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణకు, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముప్పడి మణికంఠ, పెద్దాడ దుర్గారావు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# మొంథా తుఫాను నష్టాన్ని అంచనా వేసి రైతులకు అండగా ఉంటాం

**కశింకోట, అక్టోబర్ 30,( మనసులో మాట):**మొంథా తుఫాను ప్రభావం వల్ల అనకాపల్లి నియోజకవర్గంలో అనకాపల్లి , కశింకోట మండలంలోని పంటలు దెబ్బతిన్నాయనీ,వాటి నివేదికను వెంటనే ఇవ్వాలని అధికారులను ఆదేశించడం జరిగిందని ఎమ్మెల్యే కొణతల రామకృష్ణ అన్నారు. గురువారం తుఫాన్ కారణంగా లోతట్టు ప్రాంతాలను మండలంలోని జోగరావుపేట, గ్రామంలో మునిగిపోయిన వరి పంటలను ఎమ్మెల్యే రామకృష్ణ పరిశీలించి రైతులకు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మొంథా తుపానుపై ముందుగానే ప్రణాళికతో కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. గతంలో తుపానుల సమయంలో పనిచేసిన అనుభవం ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉందన్నారు. ముందు జాగ్రత్తలు తీసుకుని ప్రాణనష్టం లేకుండా కూటమి



అన్ని జాగ్రత్తలు తీసుకుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు గొంతిన శ్రీనివాసరావు, ఉగ్గిన రమణమూర్తి, బుదిరెడ్డి గంగయ్య , కలగా సోమేశ్వరరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# ప్రతి పంచాయితీలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలి



**ఎస్. రాయవరం, అక్టోబర్ 30,(మనసులో మాట):**తుఫాన్ వర్షాలుకారణంగా గ్రామాల్లో వ్యాధులు ప్రబల కుండా ప్రతి పంచాయతీ పరిధిలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని ఎస్. రాయవరం ఎంపిడిఓ పి. మీనాకుమారి సూచించారు. ఎస్. రాయవరం మండలం జెవిపాలెం తదితర గ్రామాలైలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను డిప్యూటీ ఎంపిడిఓ సత్యనారాయణ తోకలిసి గురువారం ఆమె పరిశీలించారు.గ్రామాల్లోని మంచినీటి ట్యాంకులలో క్లోరినేషన్ చేసిన తరువాయ ప్రజలకు త్రాగునీరు పంపిణీ చేయాలని ఆమె సూచించారు. ప్రజలందరూ కాచిచల్లార్చిన నీరు త్రాగేలా ప్రజలుకు వ్యవసాయ సిబ్బంది అవగాహన కల్పించాలన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచడం ప్రతీఒక్కరు భాద్యత అంటూ సైతారుపేట, సర్వసిద్ధి, ధర్మవరంగ్రామాలలో ఆమె ప్రజలుకు వివరించారు.

# వెదురుపర్తి వద్ద కోతకు గురైన శారదానది ఎడమ గట్టు

**అనకాపల్లి డిఎస్పి శ్రావణి, కశింకోట సీఐ స్వామినాయుడుల ఆధ్వర్యంలో హుటాహుటిన ఇసుక బస్తాలు ఏర్పాటు**



**కశింకోట, అక్టోబర్ 30 (మనసులో మాట):**మోంత తుఫాన్ దాటికి, విస్తారంగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని వెదురుపర్తి గ్రామం వద్ద శారదా నది ఎడమ గట్టు కోతకు గురైంది. దీంతో అనకాపల్లి డిఎస్పి శ్రావణి, కశింకోట సీఐ అల్లుస్వామి నాయుడు ఆధ్వర్యంలో ఇసుక బస్తాలను ఏర్పాటు చేసి గట్టును పటిష్టం చేశారు. దీంతో వెదురుపర్తి గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు, ఇంకోపక్క రిజర్వాయర్ల గేట్లు తెరవడంతో శారదా అనేది నీటిమట్టం ఉధృతంగా పెరిగింది. నీటి ఉధృతికి వెదురుపర్తి గ్రామం వద్ద ఎడమగట్టు కోతకు గురి కావడాన్ని పహారా కాస్తున్న పోలీసులు గమనించారు. దీంతో వెంటనే అప్రమత్తమై కూలీల సాయంతో ఇసుక బస్తాలను కోతకు గురైన ప్రాంతంలో వేశారు. పోలీసులు ముందుగానే కోతకు గురైన ప్రాంతాన్ని పరిశీలించడంతో పెద్ద ప్రమాదం తప్పింది. అనకాపల్లి డిఎస్పి శ్రావణి, సీఐ స్వామినాయుడు, మండల ఎమ్మార్వో తిరుమలరావు , కశింకోట మండల స్పెషల్ ఆఫీసర్ వి. లక్ష్మీ సుభాషిని లు చూపిన చొరవను స్థానికులు అభినందించారు.

## ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే బల్క్ డ్రగ్స్ పార్క్ రద్దు చేసేంతవరకు పోరాటం ఆగదు

**మత్స్యకారుల పై పోలీసుల అక్రమ కేసులు అన్యాయం.**

**నక్కపల్లి అక్టోబర్ 30 మనసులో మాట:** ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే బల్క్ ట్రక్ పార్క్ కంపెనీ రద్దు చేసేంతవరకు ఉద్యమం ఆగదని రాజయ్యపేట మత్స్యకారులు తెలియజేశారు. బల్క్ డ్రగ్స్ పార్క్ వ్యతిరేక ఉద్యమం గురువారం నాటికి 47వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మత్స్యకారులు మాట్లాడుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే బల్క్ డ్రగ్స్ పార్క్ రద్దు చేసేంతవరకు పోరాడుతామని ఇప్పటికే పోలీసులు అమాయకమైన మత్స్యకారులపై కేసులు పెట్టి మత్స్యకారులను భయాందోళనలకు గురిచేస్తున్నారని అయినా పోరాటం చేస్తామని పోరాటం మత్స్యకారులకు కొత్త కాదని నిరంతరం సముద్రాన్ని దాటుకుంటూ బతుకే పోరాటం దిశగా కొనసాగుతుందని అలాంటి మత్స్యకారులను ఇబ్బంది పెట్టే విధంగా ఎన్ని చేసినా ఈ ఉద్యమాన్ని ఆపమని కలిసి వచ్చిన గ్రామాలు అన్నిటిని కలుపుకొని ఈ ఉద్యమాన్ని మరింత



ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు బి. బాబ్జి, మత్స్యకార నాయకులు గోశాల సోము, తాతీలు, సూరిబాబు, స్వామి, కాశి, సిహెచ్ సోమేశ్, ఎం.సోమేశ్, దేవుడు, నాగరాజు, వీరన్న, లోకనాథం , ఆదిరాజు, నూకరాజు , నారాయణరావు తదితరులు పాల్గొన్నారు

# రంపచోడవరం జిల్లాను ప్రకటించాలి:ఆదివాసీ పార్టీ



**గూడెం/సీలేరు అక్టోబర్ 30(మనసు లో మాట):**రంపచోడవరం జిల్లాను ప్రకటించాలని భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు డిమాండ్ చేసారు.ప్రభుత్వం రాష్ట్రంలో పరిపాలన సౌలభ్యం కోసం జిల్లాల పునర్విభజన చేస్తుందని,దానిలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గతంలో పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో ముంపుకు గురయ్యే మండలాలతో కలిపి జిల్లా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారని,చింతూరు,రంపచోడవరం,కెఆర్ పురం డివిజన్లు కలిపి రంపచోడవరం కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేయాలని గత కొంతకాలంగా రంపచోడవరం,చింతూరు,కె ఆర్ పురం డివిజన్ పరిధిలో గల ప్రజలు కోరుతున్నారు.ప్రజల ఆశలు, ఆకాంక్షలను అనుగుణంగా రంపచోడవరం కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేయాలని,అల్లూరి సీతారామరాజు జిల్లా లో ఉన్న చింతూరు,రంపచోడవరం పరిధిలో గల చాలా గ్రామాలకు జిల్లా కేంద్రమైన పాడేరు దూరం కావడం కూడా ప్రజలు,అధికారులకు ఇబ్బందిగా ఉందని,రాజ్యాంగంలో గల 5 వ షెడ్యూల్డ్ భూభాగాన్ని కలుపుతూ,పోలవరం ప్రాజెక్టు బాధితులను దృష్టిలో పెట్టుకుని చంద్రబాబు నాయుడు పేరు నిలిచి పోయే విధంగా రంపచోడవరం జిల్లాను ప్రకటించాలని ఆయన కోరారు.

# భారీవర్షాలుతో జాతీయ రహదారి పై గోతులు

**ఎస్. రాయవరం, అక్టోబర్ 30,(మనసులో మాట):**తుఫాన్ కారణంగా ఎస్. రాయవరం మండలంలో కురిసిన భారీవర్షాలుకు మండల పరిధిలోనిజాతీయ రహదారితోపాటు పలుగ్రామాల్లో గోతులు ఏర్పడ్డాయి. వర్షాలుకు రోడ్డు పై నీరు నిలిచిపోవుటంతో అడ్డురోడ్డుజాతీయ రహదారి పైవంతెన వద్ద సర్వీసురోడ్డుపై గోతులు ఏర్పడటంతో వాహనాలురాక పోకలుకు ఇబ్బంది గా మారింది. దీనిపై స్పందించిన ఎన్ హెచ్ఎ ఐ సిబ్బంది గురువారం తాత్కాలికం గా గోతులుపూడ్చే పనులను చేపట్టారు. పలుగ్రామాల్లో వర్షాలు కారణంగా రహదారులు పరిస్థితిఅధ్వాన్నంగా మారింది. రేవుపోలవరం-బంగారమ్మపాలెం రోడ్డు, జాతీయ రహదారినుండి నర్సీపట్నం వెళ్ళేరోడ్డు, గెడ్డపాలెం రోడ్డు



పరిస్థితి అధ్వాన్నంగా మారిదంటూ ఆగ్రామస్తులు అందోళన వ్యక్తంచేసారు.

# ట్రైన్ ది ట్రైనర్స్ వర్క్ షాప్



**విజయనగరం: (మనసులోమాట)అక్టోబర్ 30:**దేశ విదేశాలలో ఎంతో మందిని మోటివేషనల్ స్పీకర్స్ గా ట్రైనర్స్ గా తయారు చేస్తున్న గంప నాగేశ్వర రావు ఆధ్వర్యం లో నడపబడుతున్న ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ వారి ట్రైన్ ది ట్రైనర్స్ వర్క్ షాప్ ఇప్పుడు మన విజయనగరం లో జరుగుతుంది అని రీజినల్ ప్రెసిడెంట్ కె ఆర్ కె రాజు పాస్ట్ నేషనల్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ సోనూ ఒక ప్రకటనలో తెలిపారు .దేశవ్యాప్తం గా నిషా?తుల్కెన ట్రైనర్స్ తో ప్రతి రోజు ఒక ట్రైనర్ తో ఆన్లైన్ లో క్లాసెస్ ఇవ్వబడతాయి అని ఈ క్లాస్ అన్ని పూర్తిగా ఉచితం గా అందించబడతాయి అని తెలిపారు.విద్యార్థులు నిరుద్యోగులు గ ృహిణులు ఉద్యోగస్తులు ఉపాధ్యాయులు మార్కెటింగ్ రియల్ ఎస్టేట్ వారికి ఇది బాగా ఉపయోగం అని తెలిపారు ఈ క్లాస్ ద్వారా అనర్గళం గా మాట్లాడటమే కాకుండా జీవితం లో మనకి మనమే ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితి కి చేరుకోవటానికి ఉపయోగపడుతుంది అని తెలిపారు కోర్సు పూర్తి అయిన తరువాత రెండు రోజుల పాటు కానారేటన్స్ హాల్ లో ఆఫ్లైన్ ట్రైనింగ్ ఇవ్వబడుతుంది అనంతరం వారికి సర్టిఫైడ్ ట్రైనర్ గా సర్టిఫికేట్ కూడా అందజేయబడుతుంది అని తెలిపారు ఆసక్తి గలవారు 8978947752 లేదా 9949092425 నంబర్లను సంప్రదించాలని కోరారు

**వర్షాల ప్రభావాన్ని పరిశీలించిన**

## జిల్లా కలెక్టర్ రాంసుందర్ రెడ్డి



**విజయనగరం: (మనసులోమాట)అక్టోబర్ 30:** మొంథా తుఫాను కారణంగా కురిసిన భారీ వర్షాల ప్రభావాన్ని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి గురువారం పరిశీలించారు. ఆయన గురువారం రాజాం నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన జరిపారు. రహదారులను, పంట పొలాలను, నీటి ప్రవాహాలను పరిశీలించారు. రేగిడి ఆమదాలవలస మండలం సంకిలి బ్రిడ్జి వద్ద ఉధ ృతంగా ప్రవహిస్తున్న నాగావళి నదిని పరిశీలించారు. నది ప్రవాహం, దిగువనున్న ప్రాంతాలు, పంట పొలాల పరిస్థితిని తెలుసుకున్నారు. నష్ట నివారణా చర్యలు తీసుకోవాలని, పరివాహక ప్రాంతాల ప్రజలను హెచ్చరించాలని కలెక్టర్ ఆదేశించారు. రాజాం తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈ పర్యటనలో ఆర్డీవో జీవి సత్యవాణి, తహసీల్దార్ క ృష లత , ఇతర రెవెన్యూ అధికారులు, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

# ఐటిఐలోజాబ్ డ్రైవ్




**విజయనగరం (మనసులోమాట)అక్టోబర్ 30:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివ ృద్ధి సంస్థ సహకారంతో స్థానిక గవర్నమెంట్ ఐ.టి.ఐ కాలేజీ, విజయనగరం నందు జాబ్ మేళా నిర్వహించడం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ టి . వి గిరి మాట్లాడుతూ , చదువుకున్న నిరుద్యోగ యువతకు జర్మన్ భాష నేర్పించి జర్మన్ లో ఉద్యోగం కల్పింటకు జాబ్ డ్రైవ్ నిర్వహించటం జరిగింది అని తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు నైపుణ్యాలను అభివ ృద్ధి పరచుకోవాలని తెలిపారు. ఈ జాబ్ మేళ కి 80 మంది అభ్యర్థులు అటెండ్ అయ్యారు , వీరిలో 30 మంది ఉద్యోగాల కు ఎంపికయ్యారు. ఇంటర్వ్యూ లో ఎంపిక కాబడిన అభ్యర్థులకు 4 నెలలు జర్మన్ భాష మీద శిక్షణ ఇచ్చి శిక్షణ అనంతరం జర్మనీ కి పంపించటం జరుగుతుంది అని తెలియచేశారు జీతం నెలకు 252658/- నుండి 324846/- వరకు ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. ఈ యొక్క జాబ్ మేళాలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నవారు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి జి . ప్రశాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు టిడిపి హామీ



**విజయనగరం(మనసులోమాట)అక్టోబర్30:** విజయనగరం పట్టణం 35వ డివిజన్ వి.టి. అగ్రహారం చుక్క వీధి లో నివసిస్తున్న పొదిలాపు పాపునాయుడు, లావేటి గౌరీ, గ్రంథం లక్ష్మి ఇల్లు తుఫాన్ కారణంగా దెబ్బతిని కూలిపోయాయి. విషయం తెలుసుకున్న విజయనగరం శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు సదరు బాధితుల వద్దకు పార్టీ నాయకులను పంపించి, బాగోగులు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా బాధితులతో వీడియో కాల్ ద్వారా మాట్లాడిన శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు.

# బాధితులకు సాయం



**విజయనగరం(మనసులోమాట)అక్టోబర్30:** విజయనగరం బాబామెట్ట గర్ల్స్ హై స్కూల్లో ప్రభుత్వం తుఫాన్ బాధితుల కోసం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో ఉన్న వారికి ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు విజయనగరం శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు గారి సూచనలతో ప్రభుత్వం తరపున ఒక్కో వ్యక్తికి వెయ్యి రూపాయలు మరియు ఒక కుటుంబానికి 25 కేజీల బియ్యం, కేజీ ఆయిల్, కేజీ పంచదార, కేజీ కందిపప్పు, కేజీ ఉల్లిపాయలను అధికారులతో కలిసి పార్టీ నాయకులు పంపిణీ చేశారు

**ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి**

## ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్

**అచ్చుతాపురం అక్టోబర్ 30 మనసులో మాట:**వర్షాలు తగ్గుముఖం పడుతుండడంతో ప్రజలంతా 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ తెలిపారు. అధికారులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలని సమన్వయంతో కష్టపడి పనిచేయాలని ఆయన అన్నారు.

## జలాశయాల్లో నీటి స్థాయిలు సాధారణ స్థితికి వచ్చే వరకూ జాగ్రత్త వహించాలి

**జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి**



**విజయనగరం: (మనసులోమాట)అక్టోబర్ 30:** జిల్లాలోని జలాశయాలన్నిటి లో , అవుట్ ఫ్లో లను పరిశీలిస్తూ ఎక్కడా ఎటువంటి నష్టాలూ జరగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి తెలిపారు. జలాశయాల్లో నీటి స్థాయిలు సాధారణ స్థితికి వచ్చే వరకూ పర్యవేక్షించాలని, వచ్చే రెండు రోజులు జాగ్రత్త వహించాలని తెలిపారు. గురువారం ఉదయం కలెక్టర్ తుఫాన్, వరద పరిస్థితి పై జిల్లా అధికారులతో టెలికానారేటన్స్ ద్వారా సమీక్షించారు. భారీ వర్షాలకు, వరదలకు జరిగిన ప్రతి చిన్న నష్టాన్ని కూడా నమోదు చేయాలనీ , అలాగే నష్టం విలువను కూడా అంచనా వేయాలని తెలిపారు. రహదారులు, విద్యుత్, పంట, పశు నష్టాల తో పాటు ప్రభుత్వ భవనాలైన వసతి గ ృహాలను , పాఠశాలలను , వైద్య, పశు శాఖల భవనాలను నమోదు చేయాలన్నారు. గురువారం సాయంత్రానికి పూర్తి స్థాయి నివేదికలను అందజేయాలని తెలిపారు.సంయుక్త కలెక్టర్ సేదు మాధవన్ మాట్లాడుతూ జిల్లాలో తుఫాన్ బాధితులైన వారు చేనేత, మత్స్యకార కుటుంబాలు, పునరావాస కేంద్రాల్లో ఉన్నవారు 4949 మంది కార్డు దారులు ఉన్నారని, వారిలో చేనేత, మత్స్యకార వారికీ 50 కేజీ ల చొప్పున బియ్యం , పామ్ ఆయిల్ 1 లీటర్ , చెక్కెర 1 కేజీ , ఉల్లిపాయలు 1 కేజీ బంగాళా దుంపలు 1 కేజీ చొప్పున పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పునరావాస శిబిరాల్లో ఉన్న వారికీ 25 కేజీ ల చొప్పున బియ్యం, ఇతర నిత్యావసరాల వస్తువులు అందించనున్నట్లు తెలిపారు. ఈ సరుకులు వెంటనే అందేలా తహసిల్దార్లు చర్యలు తీసుకోవాలని సూచించారు.

## కార్యాలయ వ్యర్థాలు కలెక్టరెట్ ప్రాంగణంలో వేస్తే సహించేది లేదు

**విజయనగరం(మనసులోమాట) అక్టోబర్ 30 :** కలెక్టరేట్ పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలలో వ్యర్థాలు కలెక్టరెట్ ప్రాంగణంలో వేస్తే సహించేది లేదని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి హెచ్చరించారు. ప్రభుత్వ కార్యాలయాలలో శుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, కలెక్టర్లు తమ పరిధిలోని కార్యాలయాలు పరిశుభ్రంగా, పచ్చదనంతో ఉండేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు తెలిపారు. ఇటీవల సమీక్ష సమావేశంలో ఇప్పటికే అన్ని శాఖాధికారులకు తమ కార్యాలయాలను శుభ్రంగా, చక్కగా ఉంచాలని, ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించిన విషయం ఈ సందర్భంగా కలెక్టర్ గుర్తు చేసారు.అయినప్పటికీ కొన్ని కార్యాలయాలు కలెక్టరేట్ ప్రాంగణంలోనే వ్యర్థాలను పారబోసి పరిశుభ్రతను నిర్లక్ష్యం చేస్తున్నారని వచ్చిన వార్తల నేపథ్యంలో, సంబంధిత అధికారుల నిర్లక్ష్యాన్ని సీరియస్‌గా పరిగణిస్తామని కలెక్టర్



హెచ్చరించారు.కార్యాలయాలయాలతో పాటు పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉంచే, బాధ్యత అధికారులు చేపట్టాలన్నారు. ప్రతి నెల మూడవ శనివారం తప్పనిసరిగా స్వచ్ఛఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించారు. ఈ మేరకు కలెక్టర్ జిల్లా అధికారులకు ఒక ప్రకటన ద్వారా ఆదేశించారు.

## మొంథా తుఫానులో ప్రజలకుపునరావాసం కల్పించుటలో ప్రభుత్వం విఫలం

**మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ , బొడ్డేడ ప్రసాద్ఆరోపణ**



**మునగపాక, అక్టోబర్ 30, మనసులో మాట:**అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం మునగపాక మండలం మునగపాక బొడ్డేడ ప్రసాద్ కార్యాలయంలో మొంథా తుఫాన్ పై మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ మొంత తుఫాన్ ప్రభావంతో గుంపునకు గురైన ప్రాంతాల్లో ఆయా ప్రజలకు పునరావాసం కల్పించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ తుఫాన్ ప్రభావంతో రైతాంగంచాలా నష్టపోయారని, తుఫానుపై అధికారులకు ముందే ముందస్తు హెచ్చరికలు జారీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని, తక్షణమే పంట నష్టం గుర్తించి పంట నష్టపోయిన రైతులందరికీ న్యాయం చేయాలని ప్రసాద్ డిమాండ్ చేశారు.యలమంచిలి నియోజకవర్గం సమన్వయకర్త ,రాంబిల్లి మండలంలోని కుమ్మరపల్లి, రజాల,అగ్రహారం కట్టుబోలు మురకాడ, మర్రిపాలెం, ప్రజలకు ఎటువంటి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు... అలాగే మునగపాక మండలంలోని చూచుకొండ గణపర్తి మెల్లిపాక యాదగిరి పాలెం, ప్రభుత్వాలు స్పందించే వెంటనే ప్రజలకు ముంపు ప్రాంతాలకు తగిన రీతిలో సౌకర్యాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. విలేకరుల సమావేశంలో జడ్పిటిసిలు సోమ సత్యనారాయణ,నాగరాజు, మండలం పార్టీ అధ్యక్షులు ఆడారి గణపతి ఆచ్చినాయుడు, కిషోర్ రాజుగ, నాయకులు కాంద్రేగుల జగన్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# గాలిపాడు రహదారి కోతకు గుర్రై ఇబ్బందులు

**రోడ్డు పరిశీలన చేస్తున్న పంచాయతీరాజ్ శాఖ అధికారులు.**



**హుకుంపేట అక్టోబర్ 30 (మనసులో మాట):** మండలంలోని గత్తుం పంచాయతీ నుండి గాలిపాడు వైపు వెళ్లే రహదారి వర్షాల కారణంగా కోతకు గుర్రై రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారింది. ఈ విషయమై గ్రామస్తులు అధికారులు దృష్టికి తీసుకెళ్లారు.మొంథా తుఫాన్ ప్రభావంతో రహదారి దెబ్బతినడంతో, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ తామర్భ కొండయ్య పడల్, పంచాయతీరాజ్ జూనియర్ ఇంజనీర్ సంజీవరావు, స్థానిక ప్రజలతో కలిసి గురువారం రోడ్డు స్థితిని పరిశీలించారు.జరిగిన నష్టాన్ని అంచనా వేసిన అధికారులు, కాంట్రాక్టర్లకు తక్షణ మరమ్మతు పనులు ప్రారంభించేందుకు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ తామర్భ కొండయ్య పడల్ మాట్లాడుతూ, “డోలి మోత ఉన్న గ్రామాలకు ట్రైబల్ సబ్ ప్లాన్ నిధులతో రూ.2 కోట్ల బీటు రోడ్డు గ్రాంట్ మంజూరైంది. తుఫాన్ కారణంగా దెబ్బతిన్న రోడ్డును తాత్కాలికంగా పూడ్చి, త్వరలోనే బీటు రోడ్డు పనులు ప్రారంభిస్తాం. గ్రామస్తులు ఎటువంటి ఇబ్బంది పడకూడదు అని తెలిపారు.గత్తుం పంచాయతీ గాలిపాడు మలుపు మధ్య సుమారు 170 మీటర్ల రహదారి కోతకు గురైనట్లు ఆయన పేర్కొన్నారు. గోతులను పూడ్చి, రహదారి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు.ఈ పరిశీలనలో పంచాయతీరాజ్ జూనియర్ ఇంజనీర్ సంజీవరావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ కామరాజు, గ్రామస్తులు అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## తుఫానులు దెబ్బతిన్న ఇళ్లకు నష్టపరిహారం ఇప్పించి ఆదుకుంటాం

**మునగపాక, అక్టోబర్ 30, మనసులో మాట :**పంచాయతీ పాటిపల్లి గ్రామంలో పూర్తిగా తుఫాన్ కారణంగా మంగళ వరపు పేట లో ఉన్న వర్షం వలన ఇల్లు శిధిలమైపోయిన పెంకుటిల్లులను పూర్తిగా నీటిలో మునిగిపోయాయి. అందులో నివసిస్తున్న కుటుంబ సభ్యులు పూర్తిగా నీటిలోని మునిగే ఉండి నిరాశయులుగా ఉండిపోయినారు. ఈ విషయాన్ని తక్షణమే పరిష్కరించాలని ఎమ్మెల్యే సుందర్ విజయకుమార్ ఆదేశాల మేరకు మునగపాక మండలం జనసేన పార్టీ మండల అధ్యక్షుడు టెక్కలి పరుశురాం సందర్శించారు.వాటిని చూచి అధికారులు పిలిపించి వీటికి సరైన న్యాయం చేయమని వీళ్ళకి ఈ వీరికి సరైన



సదుపాయాలు చేయమని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ నాయకులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కుటుంబానికి న్యాయం చేయమని విలేజ్ సెక్రటరీ ని కోరారు

## తుఫాను వల్ల నష్టపోయిన తమలపాకు రైతులను అన్ని విధాల ఆదుకుంటాం



**పాయకరావుపేట అక్టోబర్ 30 మనసులో మాట:**మోంథా తుఫాన్ వల్ల నష్టపోయిన తమలపాకు రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా న్యాయం చేకూర్చే విధంగా ప్రభుత్వం తరఫున అన్ని విధాల ఆదుకుంటామని టిడిపి మండల అధ్యక్షుడు చించలపు పద్దు రైతులకు భరోసా కల్పించారు.ఈ సందర్భంగా రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు టిడిపి నాయకులు,హార్టికల్చర్ అధికారి సాయి ప్రియ,వ్యవసాయ పరిశోధనా సంస్థ శాస్త్రవేత్తల బృందం సత్యవరం తదితర గ్రామాల్లో పర్యటించి దెబ్బతిన్న తమలపాకు తోటలను పరిశీలించి రైతులకు తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు యాళ్ళ వరహాలు బాబు,మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కంకిపాటీ వెంకటేశ్వరరావు, పిఎసిఎస్ చైర్మన్ చిక్కాల శ్రీనివాసరావు, మజ్జూరి నారాయణరావు,తెలుగు యువత అధ్యక్షుడు గొల్లపల్లి నాగు,సత్యవరం గ్రామ శాఖ అధ్యక్షుడు వడ్డాది వాసు తదితరులు పాల్గొన్నారు.

## బియ్యం పంచదార పంపిణీ చేసిన కూటమి నేతలు కేఎన్ఆర్



**గాజువాక (మనసులోమాట)అక్టోబర్ 30** :గాజువాక 70వ వార్డు ఎల్.వి నగర్ రేషన్ డిపో నంబరు 591 మరియు డ్రైవర్స్ కాలనీ రేషన్ డిపో నంబరు 301 లో బిజేపి రాష్ట్ర మీడియా పేనలిస్ట్ కరణంరెడ్డి నరసింగరావు , జిల్లా ఉపాధ్యక్షుడు దీనంకొండ కృష్ణంరాజు, జనసేన నాయకులు చిరంజీవి,టిడిపి నాయకులు శంకరరావు తదితర కూటమి నాయకులు ఈ నెల కోటా ముందస్తుగా బియ్యం పంచదార పంపిణీ చేసారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ మొంథా తుఫాన్ బాధితులకు రాష్ట్రంలో వున్న కూటమి ప్రభుత్వం అండగా ఉందని అన్నారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు ప్రతి రేషన్ కార్డు దారునికి ఐదు కేజీల బియ్యం,

అర కేజీ పంచదార ఈ నెల కోటా ముందస్తుగా ఉచితంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. పునరావాస కేంద్రాల్లో ఉన్న వారికి ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల నగదు చొప్పున ఇవ్వడం జరిగిందని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత దేశంలో వున్న ఎనభై కోట్ల మందికి ప్రతి నెల ఒక్కొక్కరికి ఐదు కిలోల బియ్యం ఉచితంగా అందిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీకి,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి,బాజపా రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ కి ,టిడిపి రాష్ట్ర అధ్యక్షులు మరియు గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావుకి పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు శంకరరావు, చిరంజీవి రావు,లంకా శ్రీను , హరిసుందర్ ,రమేష్, అజయ్ ,కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులు అంటే అంత చులకనా

**మాడుగుల అక్టోబర్ 30 (మనసులో మాట):**గిరిజనులు అంటే అంత చులకనా ఆది వాసిలను బెదిరించి అదాని నవయుగ కంపినిలు కోమ్ముకాస్తు హైడ్రో పవర్ ప్రాజెక్టుల నిర్మాణం,చేస్తారా!అని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్య క్షులు డి,వెంకన్న ప్రశ్నిం చారు,గురువారం అయిన ఓ్రపకటన విడుదల చేసారు అనంతరం మాట్లాడారు,గిరిజన ప్రాంతంలో హైడ్రోపవర్ ప్లాంట్లు ఒప్పందాలకు సంబంధించిన జిఒ నెంబర్లు 2, 13, 51లను రద్దు చేయాలని గత కొంతకాలంగా పోరాడుతున్న ఆదివాసీల పై క్రిమినల్ కేసులు పెడతామని అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ బెదిరించడాన్ని అయిన తప్పు బట్టారు ఎక్కడైనా ఐఎఎస్ హెూదాలో ఉన్న అదికారులు ప్రజలు మనోభావాలను అర్దం చేసుకుని వాస్తవ పరిస్థితులను ప్రభుత్వానికి నివేదిక పంపించి మెజార్టీ ప్రజలకు న్యాయం చేయాలని కలెక్టర్లు చూడాలి తప్ప ఉద్యమాలు చేస్తే కేసులు పెడతామని జిల్లా కలెక్టర్ స్వయంగా ప్రకటన చేయడం విడ్డూరంగా ఉందన్నారు, అనిచి వేత ఎక్కడ ఉంటే తిరుగు బాటు అక్కడ ఉంటుందని కలెక్టర్ గారు గుర్తించాలని పేర్కొన్నారు హైడ్రో పవర్ ప్రాజెక్టుల వల్ల ఆదివాసీ గ్రామాలు, భూములు, అడవులు పర్యవరణం సహజ వనరులు నష్ట



పోవని కలెక్టర్ గారే గిరిజనులు ఉద్యమాన్ని తప్పుదోవ పట్టించె విధంగా ప్రచారం చేయడం అత్యంత దుర్మార్గ మన్నారు,దీన్ని ప్రజాస్వామ్య వాదు ప్రజా సంఘాలు స్వచ్ఛంద సంస్థలు తీవ్రంగా ఖండించాలని కోరారుపెదకోట చిట్టం వలస, గుజ్జెలి వద్ద హైడ్రో పవర్ ప్రాజెక్టుల నిర్మాణాలతో నాలుగు మండలాల పరిధిలోని 15 పంచాయతీల్లో 145 ఆది వాసీ గ్రామాలు జల సమాధి కావడంతో పాటు రైవాడ ఆయకట్టు ప్రాంతం పూర్తిగా దెబ్బతింటుందని తెలిపారు వేలాది ఎకారాలకు సాగునీరు లక్షలాది మందికి త్రాగునీరు అందిస్తున్న రైవాడ క్యాచ్ మెంట్ ఎరియాలో హైడ్రోపవర్ ప్రాజెక్టులకు ఎలా అనుమతులు ఇస్తారని ప్రశ్నించారు ఈ ప్రాజెక్టులతో ఉపాధి వస్తుందని అబద్దపు ప్రచారం చేయడం దారుణ మన్నారు. సీలేరు, డొంక రాయి, మోతు గూడెం విద్యుత్ ప్లాంట్ల నిర్మాణాల్లో స్థానిక ఆది వాసీలకు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు.నెడ్ క్యాప్ ప్రభుత్వ సంస్థ కూడా ఐదో షెడ్యూల్ ప్రాంతంలో భూమి పొందడం నిషేధ మన్నారు.సమత కేసులో సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం ప్రభుత్వ సంస్థ కూడా గిరిజనేతర సంస్థ గానే వస్తుందని తెలిపారు. నవయుగ సంస్థకు నెడ్ క్యాప్ బినామీ సంస్థ అని పేర్కొన్నారు. చిట్టం వలస, గుజ్జెలి హైడ్రో పవర్ ప్రాజెక్టుల నిర్మాణంలో పది వేల ఎకరాల అటవీ, అటవీయేతర భూములకు నష్టం వాటిల్లనున్న విషయాన్ని కలెక్టర్ గారు దాచి పెడుతున్నారని తెలిపారు.ఆది వాసీల పట్టా భూముల్లో వారి అనుమతి లేకుండా నవయుగ, అదాని ఏజెంట్లు చట్ట విరుద్ధంగా డ్రోన్ సర్వేలు, భూమిలో సర్వే రాళ్లు పాతుతుంటె వారిపై ఎస్సి, ఎస్టి అట్రాసిటీ కేసులు నమోదు చెయ్యకుండా ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. కలెక్టర్ బెదిరింపులకు ఆదివాసీ భయ పడేది లేదని స్పష్టం చేశారు.కలెక్టర్ గిరిజన చట్టాలకు గిరిజనులకు రక్షకునిగా ఉండాలి తప్ప నవయుగ, అదాని ప్రైవేటు సంస్థలకు సేవకునిగా ఉండ రాదని ఆదివాసీలను గిరిజనుల ను బెదింపులు మానుకుని గిరిజనులు మనోభావాలను అర్థం చేసుకోవాలని వాస్తవ పరిస్థితులను ప్రభుత్వానికి వివరించాలని తక్షణమే ఏజెన్సీలో హైడ్రో పవర్ ప్రాజెక్టుల నిర్మాణానికి ఇచ్చిన జిఒలను రద్దు చేయాలని వెంకన్న కోరారు,

## లోతట్టు ప్రాంతాలను పరిశీలిస్తున్న కరణం ధర్మశ్రీ, బొడ్డేడ ప్రసాద్

**మునగపాక, అక్టోబర్ 30, మనసులో మాట:**మొంథా తుఫాన్ ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు లోతట్టు ప్రాంతాలను గురువారం పరిశీలించారు. అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం మునగపాక మండలం మొంథా తుఫాన్ ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు రైవాడ జలాశయం గేట్లు ఎత్తిన పరిస్థితుల్లో కారణంగా లోతట్టు ప్రాంతాలను వారు స్వయంగా పరిశీలించారు. మండలంలోని యాదగిరిపాలెం,గణపర్తి, మెల్లిపాక,గ్రామాల్లోకి నీరు ప్రవాహంతో ముంపుగురైన గ్రామాలను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రభుత్వ విప్ యలమంచిలి నియోజకవర్గం సమన్వయకర్త కరణం ధర్మశ్రీ మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్



మాట్లాడుతూ అధికారులతో మాట్లాడి ప్రజలకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక జడ్పిటిసి సభ్యులు పెంటకోట స్వామి సత్యనారాయణ, మండల వైఎస్సార్సీపీ అధ్యక్షులు ఆడారి గణపతి అచ్చయ్య నాయుడు, చూసుకోండ గణపతి గ్రామాల సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

# భారీ వర్షానికి కూలిన రెండు ఇల్లులు



**పాయకరావుపేట అక్టోబర్ 30 మనసులో మాట**:మొంథా తుఫాను నేపధ్యంలో ఇటీవలే కురిసిన భారీ వర్షాలకు మాసాహెబ్ పేట గ్రామంలో రెండు ఇల్లులు నేల కూలాయి.దీంతో బాధితులు జియ్యని కాసులమ్మ,కంకిపాటి సత్తిబాబు, కంకిపాటి రామాంజనేయులు ఇల్లులు కూలిపోవడంతో నిలువ నీడ లేక నిరాశ్రయుల య్యారు.అధికార పార్టీ నాయకులు,ప్రభుత్వ అధికారులు స్పందించి తమని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## మొంథా తుఫాన్ బాధితులకు అండగా నిలిచిన జనసేన పార్టీ

**గుర్రంపేటలో కూరగాయలు పంపిణీ కార్యక్రమం**



నాతవరం మొంథా **(మనసులోమాట)అక్టోబర్ 30:**తుఫాన్ బాధితులకు నర్సీపట్నం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీరసూర్యచంద్ర ఆధ్వర్యంలో వర్షాలతో ఇబ్బందులు పడుతున్న నాతవరం మండలం ఏపీ.పురం పంచాయతీ గుర్రంపేట గ్రామంలో తుఫాన్ నేపధ్యంలో ఇంట్లో నుంచి బయటకు వెళ్లలేని పలువురు బాధితులకు గురువారం కూరగాయలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తుఫాన్ నేపధ్యంలో ముందు చూపుతో పకడ్బందీ చర్యలు చేపట్టడంతో తుఫాన్ ముంపు నుండి బయటపడటం జరిగిందన్నారు. గ్రామంలో వర్షాల కారణంగా దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించి ఈ విషయాన్ని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు దృష్టికి తీసుకువెళ్లి నష్టపరిహారం అందించే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కష్టాల్లో, ఆపదలో ఉన్న ప్రజలకు జనసేన పార్టీ ఎప్పుడు అండగా నిలుస్తుందని చెప్పారు. అనంతరం నాతవరం జనసేన పార్టీ కార్యాలయంలో కూడా పలువురు బాధితులకు కూరగాయలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పూడి చక్రవర్తి, జిల్లా కార్యదర్శులు అల్లాడ సురేష్, పంచాడ హరినాథ్, నర్సీపట్నం వైస్ ఎంపీపీ ఇన్నం రమణ, నాతవరం మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ, సీనియర్ నాయకులు పోలుపర్తి శ్రీనివాస్, నాతవరం మండల ఉపాధ్యక్షులు గుడివాడ అసేన్ కుమార్, వర్రే నరసింహ, రెడ్డి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మో..దందాల 'షాడో'




**-ఇతగాడిని చూసి ఎందుకంత కలవరపాటు?-మున్సిపల్ సిబ్బందికి వణుకు దేనికీ?**
**-అతగాడికి రాచమర్యాదలు దేనికి?-ఎవరి వత్తాసుతో ఈ పెద్ద మనిషి ఆటలు సాగుతున్నాయి?**

విజయనగరం (మనసులోమాట), అక్టోబరు 30: అతనో పెద్ద బ్లాక్ మెయిలర్. దందాల షాడో. ఎవరినైనా ఎదిరించి బెదిరించి డబ్బులు గుంజడమే అతగాడి నిత్యకృత్యం. అధికారంలో ఉన్నాము కదా మనల్నేం పీకుతారు. (ఇది వారి భాషే....)అనే ధోరణితో..సిబ్బందిని..చివరకు మున్సిపల్ ఉన్నతాధికారులను బెదిరిస్తూ తన హవా సాగిస్తు న్నాడా పెద్ద మనిషి. అతనో సీనియర్ కార్పొరేటర్. అంతకు మించి అతగాడికి అదనపు క్వాలిఫికేషన్లు లేవు. కానీ అతని వెనుక గత ప్రభుత్వ రాష్ట్ర నేత ఒకరున్నారు. వారు కదలరు. కానీ కాగల కార్యం గంధర్వులు చేస్తారు అన్నట్టు తనకు..తన వాళ్ళకు కావలసిన పనులు చుట్టబెడతాడు. సామాన్యులు తమకు జరుగుతున్న అన్యాయాన్ని..లేదా కార్పొరేషన్ లో 'షాడో'నేత వింత ప్రవర్తనలని తన చెవిని వేసినా దున్నపోతుమీద వాన పడ్డ చందాన్న ఎవరూ పట్టించుకోరనేది నగర ప్రజల ఆవేదన. అదేంటో కానీ ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా తన మాటకు ఎదురు చెప్పేవాడు లేడనే మొండి ధైర్యం ఇతగాడి అణువణువులో నిండిపోయిందేమో తెలియదు కానీ..తన మాట వినని అధికారులను బ్లాక్ మెయిల్ చేయటం..బెదిరించడం...హెచ్చరించ డం... ఏసిబీతో ట్రాప్ చేయిస్తానని వేలెత్తి మాట్లాడటం..చిన్నా..పెద్దా తారతమ్యం లేకుండా ప్రవర్తించడం ఇతగాడి తీరు. కొత్తగా వచ్చిన టౌన్ ప్లానింగ్ అధికారులు...ఇంజినీర్లు అయితే అతని పోరు భరించుకోలేక బదిలీలకు దరఖాస్తులు చేసుకున్నారంటే ఎంతలా వేధిస్తున్నాడో చెప్పకనే అర్థం అవుతుంది. చివరికి కమిషనర్ కూడా అదే ప్రయత్నంలో ఉన్నారని ప్రచారం జరుగుతోంది. ఇతగాడు ఒక గూఢచారి వ్యవస్థను నగర పాలక సంస్థలో పకడ్బందీగా మేనేజ్ చేస్తున్నాడని పెద్ద టాక్. చివరికి ఎవరేం మాట్లాడినా ఇతగాడి చెవిలో క్షణాల్లో పడిపోతుందట. అందుకే అక్కడ గోడలకి చెవులుంటాయి జాగ్రత్త అని వచ్చిన ప్రజలను కూడా హెచ్చరిస్తుంటారు. చివరికి రిపోర్టర్లు వెళ్ళినా...ఏఏ సెక్షన్లో ఎవరితో ఏమి మాట్లాడినా అతని నిఘా విభాగం క్షణాల్లో ఆ వార్తను మోసేస్తుంది. ఆఫీసుకు అతను వచ్చాడంటే...అందరూ లేచి నిలబడాలి. లేదంటే వాడికేదో మూడిందని అర్థం. చిలువలు..పలువలు అల్లేసి ఓదో ఒక ఆరోపణతో అందరి ముందు అవమాన పర్చడం అతగాడి శాడిజం. దీంతో అందరూ బెంబేలెత్తిపోతున్నారు. కార్యాలయానికి సంబంధించిన పాలనా పరమైన సమాచారం...పాలనా వ్యవహారాలు ఎప్పటికప్పుడు తెలుసుకుని చిన్నచిన్న లోపాలున్నా వాటిని తన దగ్గర ఉన్న బూతద్దంలో పెట్టి చూపిస్తాడు. పనిచేయనీయడు..చేసినా ఏదో ఒక నెపం పెడతాడు. ఇటీవల వైఎస్సాఆర్ పార్టీకి చెందిన ఒకాయన ఆ షాడో పెత్తనాన్ని చూసి నాలుగు చెడామడా తిట్టాడట. అంతే వారిని పార్టీ కార్యకర్తల ముందు బదనాం చేశాడట. కూటమి అధికారంలోకి వచ్చినా..మున్సిపాలిటీ పాలనా వ్యవస్థ..పాత ప్రభుత్వ పోకడలతో నడుస్తున్నాదంటే కారణం ఆ నేతే అని గట్టిగా నమ్ముతారు. కారణం స్థానిక ఎమ్మెల్యే అతిధి గజపతి రాజు ఏనాడూ ఈ పంచలకు కూడా రారు. మున్సిపాలిటీ గూర్చి వాకబు చేయరు. ఏడాదిన్నర క్రితం ఆమె మున్సిపాలిటీకి ముఖం చూపెట్టారు. అప్పటి నుంచి ఆ వైపు కన్నెత్తి చూడలేదు. టీడీపీ కార్యకర్తలు కూడా ఈ విషయంలో అసహనాన్ని వ్యక్తం చేశారు. ఇక మేయరు ఉన్నారంటే ఉన్నారు. ఆమెను సిబ్బంది కానీ, కార్పరేటర్లు కానీ పట్టించుకోరు. ఆమె ఏదీ "మేయరు" మేసుకుపోతున్న వాళ్ళని అడగలేరు. నిజానకి ఆమెకు చాలా సందర్భాలలో ప్రోటోకాల్ కూడా ఇవ్వరు. ఒక అటెండర్ మాత్రం ఆమె ప్రక్కన ఉంటాడు. డమ్మీ మేయర్గా పేరుపొందిన ఆమె సమావేశాల్లో కూడా మాట్లాడరు. ఈ మధ్య జరిగిన ఉత్సవాల్లో కూడా ఆమె ప్రాధాన్యత లేదు. ప్రోటోకాల్ ఎవరూ పాటించలేదు. ఈ షాడో నేత పీడవదిలితే కానీ, కార్పొరేషన్ కాదు..నగరం కూడా బాగుపడదని పలువురు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ఇంతకూ ఇతగాడు ఎవరి షాడోనో తెలియదు కానీ ఇటువంటి అక్రమార్కులకు అధికారులు, ప్రజాప్రతినిధులు ముక్కుతాడు వేయకుంటే మరింత రెచ్చిపోయే ప్రమాదం ఉందని అంటున్నారు. చూడాలి మరి అధికారులు ఎలా స్పందిస్తారో. షాడో ఆటలకు చెక్ పెడతారో లేదో.

## తోటాడ రెగ్యులేటర్ దగ్గర శ్రమదానంతో జంగిల్ క్లియరెన్స్

**శ్రమదానం చేస్తున్న కూటమి నేతలు**

**మునగపాక, అక్టోబర్ 30, మనసులో మాట**:ఎలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ ఆదేశాలతో అనకాపల్లి ఆవ కాలువ తోటాడ రెగ్యులేటర్ వెళ్లినఎలమంచిలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు దొడ్డి శ్రీనివాసరావుమాట్లాడుతూ తోటాడ రెగ్యులేటర్ తలుపులకు అడ్డంగా జంగిల్ఉండిపోవడం వలన అనకాపల్లి ఆవకాలవ చైర్మన్ ఆడారి ఆనంద్ సన్యాసినాయుడు ఆధ్వర్యంలో రైతులు మరియు యువత అందరూ స్వచ్ఛంగా పాల్గొని జంగిల్ క్లీనింగ్ చేయడం జరిగిందని శ్రీనివాసరావు తెలిపారు. రైతులకు అండగా కూటం ప్రభుత్వం ఉంటుందని శ్రీనివాసరావు అన్నారు. కాలువలు గండి కొట్టకుండా చూడడం ద్వారా అటు



రైతులకు గాని ప్రజలకు గాని ఎటువంటి ఇబ్బంది ఉండకుండా చేయడం ద్వారా రైతులు నష్టపోరు అని అన్నారు. ఈ జంగిల్ క్లీనింగ్ కార్యక్రమంలో పోలమరశెట్టి మురళి,ఆడారి జనార్దన్ రావు, తదుతరి కూటమి నాయకులు పాల్గొన్నారు.

## తుపాన్‌లో నష్టపోయిన రైతాంగాన్నిఆదుకోవాలి

**ఏపీ రైతు సంఘం నాయకులు డిమాండ్**

**మునగపాక, అక్టోబర్ 30, మనసులో మాట**:మోథ్ర తుఫన్ కారణంగా తీవ్రంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కోసాధికారులు కర్రీ అప్పారావు, గండి నాయన బాబులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం మండలంలోని యాదగిరి పాలెం, చూచుకొండ, గణపర్తి, ఆనందపురం తదితర గ్రామాలలో పర్యటించారు. తుఫాన్ కారణంగా నేల వాలిన చెరకు పంటలను, వరి పొలాలను పరిశీలించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూమండలంలో అత్యధికంగా ఉండే పాడి రైతులకు వర్షాల కారణంగా పశు గ్రాసం కొరత తీవ్రంగా ఉందని ప్రభుత్వం పాడి రైతుల ను ఆదుకునేందుకు ఉచితంగా పసుదానా పంపిణీ చేయాలన్నారు. తుఫాను వంటి విపత్తుల సమయంలో పశువుల ప్రాణాలకు రక్షణ నిచ్చే షెల్టర్లను నిర్మించాలన్నారు. వర్షాల కారణంగా సన్న, చిన్న కారు రైతులు పనులు లేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో ప్రభుత్వం, అధికారులు ముంపు ప్రాంతాలను సందర్శించి వారికి నిత్యవసర వస్తువులు సరఫరా చేసి ఆర్థికంగా సహాయ సహకారాలు



అందించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వరద ఉధృతి ఎక్కువగా ఉన్న సమయాలలో ప్రయాణికులకు అసౌకర్యంగా ఉన్న చూచుకొండ- గణపర్తి గ్రామాల మధ్య ఉండే బ్రిడ్జి ఎత్తు పెంచి నిర్మాణం చేపట్టాలన్నారు. అధికారులు తాత్సారం చేయకుండా భారీ వర్షాల కారణంగా రైతులు నష్టపోయిన పంట భూములను సందర్శించి రైతులను తక్షణమే ఆదుకోవాలని అన్నారు. వర్షాల కారణంగా నష్టపోయిన చెరకు రైతులకు ఎకరాకు రూ. 50 వేలు, వరి రైతులకు రు. 25 వేలు పంట నష్టపరిహారాన్ని అందజేయాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ రాము, కౌ లు రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎస్ బ్రహ్మాజీ, కూండ్రపు సోమనాయుడు, కాండ్రేగుల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కూలిన గొల్లగాని బంధ చెరువు గట్టు



**చీడికాడ, అక్టోబర్ 30, (మనసులో మాట):** మండలంలో మండలంల జి. కొత్తపల్లి పంచాయతీ శివారు చినగోగాడ నందు గల గొల్లవాని బంద చెరువు గట్టు తెగిపోయింది దీని వల్లన నీరు పొలాలపైకి వెళ్ళిపోవటం వలన పంట పొలాలు ముంపుకి గురు అయ్యాయి గట్టు తెగిపోయిన ప్రదేశాన్ని సర్పంచ్, కొల్లి సూరి నాయుడు నాయుడు పంచాయతీ కార్యదర్శి పట్నాల గోపి గురువారం పరిశీలించి సంబంధిత అధికారులకు తెలియజేసారు

## ఉధృతంగా ప్రవహించే గెడ్డవాగులు దాటొద్దు



**దుంబ్రిగుడ, (మనసులో మాట) అక్టోబర్ 30,** :ఉధృతంగా ప్రవహించే గెడ్డవాగులను దాటోదని రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. మొంథా తుఫాన్ ప్రభావం వల్ల గెడ్డవాగులు ఉప్పొంగి ప్రవహించడం వల్ల కితలాంగి కాజ్వే కొంత కొట్టుకుపోవడంతో గురువారం ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాన్ ప్రభావం వల్ల ఏకధాటిగా గత మూడు రోజులుగా కురిసిన వర్షాలకు గెడ్డవాగులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయని చెప్పారు. దీంతో ఇదే కాజ్వేకి పోయే ఆయా గ్రామాల గిరిజనులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఉధృతంగా కాజ్వే పైకి ప్రవహించే గెడ్డవాగులను దాటోదని చెప్పారు. అత్యవసరమైనప్పుడు ఆయా పంచాయితీల అధికారులకు సమాచారం అందించాలని చెప్పారు. పూర్తిగా గెడ్డవాగులు తగ్గుముఖం పడితేనే గెడ్డవాగులు ఉన్న ఆయా గ్రామాల గిరిజనులు బయటకు రావాలన్నారు. తుపాన్ కారణంగా నష్టపోయిన బాధితులకు అన్ని విధాలుగా రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవడానికి సిద్ధంగా ఉందని చెప్పారు. వరద తాకిడికి కొంత కొట్టుకుపోయిన కాజ్వేకి మరమ్మత్తులు చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కనీస వేతనాలు డైరెక్టర్ సుబ్బారావు, అరకు పార్లమెంట్ కోశాధికారి నాగేశ్వరరావు, అరకు పార్లమెంట్ టి యు ఎన్ టి యు సి స్వామి, మాజీ ఎంపీపీ దన్నే రావు, మాజీ సొసైటీ బ్యాంక్ అధ్యక్షులు భాస్కరరావు, కించుమండ మాజీ సర్పంచ్ పొత్తి, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

## అన్ని గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు ప్రారంభం



**పాయకరావుపేట అక్టోబర్ 30 మనసులో మాట**:అనకాపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పాయకరావుపేట మండలంలో అన్ని గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా శ్రీ రాంపురం,వెంకటనగరం గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శి వై.సత్యనారాయణ పర్యవేక్షణలో గురువారం పారిశుద్ధ్య పనులు చేపట్టారు.

**మొంథా తుఫాన్ వల్ల నష్టపోయిన బాధితులకు**

## తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలి:



పాడేరు, అక్టోబర్ 30(మనసులో మాట): మొంథా తుఫాన్ ప్రభావం వల్ల గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు అల్లూరి జిల్లా గిరిజన ప్రాంతాల్లో రైతులు చాలా నష్టపోయారని పాడేరు శాసన సభ్యు లు అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఒక ప్రకటనలో తెలిపారు. తుఫాన్ ప్రభావం వల్ల పంట పొలాలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించి, ఇళు కోల్పోయిన కుటుం బాలకు ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. మారుమూల గ్రామాల్లో రోడ్లు వంతెనలు కూలి పోయాయని అత్యవసర సేవలకు ప్రజలు చాల ఇబ్బందులు పడుతున్నారన్నారు. గ్రామాల్లో అధికారులు పర్యవేక్షించి తక్షణమే చొరవ తీసుకుని మరమత్తులు చేపట్టాలని తెలిపారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
కోస్తాంధ్ర
| తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా |
|---|---|---|
| గుంటూరు | ప్రకాశం | నెల్లూరు |

శుక్రవారం 31 అక్టోబర్ 2025





# రాజమండ్రి వైసీపీలో మిరాకిల్

▸▸ ఉప్పూ నిప్పూ ఒకటయ్యాయట!
▸▸ ఉత్తర దక్షిణ ధృవాలు కలిశాయట
▸▸ కలహాల కాపురంలో..కలహాలు లేవట
▸▸ మాజీ ఎంపీ భరత్ - జక్కంపూడి గణేష్ 'రహస్య' భేటీ ఎవరి స్వార్థం కోసం?
▸▸ ఎవరిని మభ్యపరచడానికి?
▸▸ రాజమహేంద్రవరం నగరంలో ఇప్పుడిదే ఆసక్తికర చర్చ

**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 30:** రాజమహేంద్రవరం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఇటీవల పెద్ద మిరాకిల్ జరిగిందని విస్తృత ప్రచారమైతే జరుగుతోంది. వైసీపీ యూత్ ఐకాన్ గా చెప్పుకునే జక్కంపూడి గణేష్, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ రాజకీయంగా బద్ధ శత్రువులు. ఈ ఇద్దరూ అధికార ప్రతిపక్ష పార్టీలు అనుకుంటే పొరపాటు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు. ఉప్పూ నిప్పూ అని అందరికీ తెలిసిందే. కత్తులూ కటారులూ లేకుండా వాగ్బాణాలతో ఒకరిపై ఒకరు దాడి చేసుకునే ఈ ఇద్దరు నాయకులు కలిసి మాట్లాడుకోవడం అంటూ జరిగిందంటే 2019 ఎన్నికల సమయంలో. భరత్ ఎంపీ అయిన తరువాత..విభేదాలు చోటు చేసుకుని..నువ్వెంత అనే స్థాయికి సోషల్ మీడియా వేదికగా సమరానికి దిగారు. ఒకరిపై ఒకరు వార్నింగ్ లు కూడా ఇచ్చుకున్నారు. అటువంటి నాయకులు అత్యంత రహస్యంగా కరచాలనం చేసుకున్నారని, ఈ సందర్భంలో ఒక ఫోటో కూడా తీసుకున్నారని ఆసక్తికరమైన ప్రచారం జరుగుతోంది. మంచిదే కదా..తప్పేముందని ప్రశ్నించవచ్చు. తప్పులేదు. కానీ..ఈ విషయాన్ని ఇద్దరూ బయటకు తెలియకుండా అత్యంత గోప్యంగా దాచి పెట్టడమే..ఏదో ఉందనే అనుమానాలను రేకెత్తిస్తోంది. ఇంతకూ ఇది నిజమా..అబద్ధమా అంటే 'నిజమే' అంటున్నారు. ఈ విషయంలో మాత్రం అటు భరత్, ఇటు గణేష్ నోరు మెదపడం లేదు. కలహాల కాపురంలో కలహాలు లేవని ఎవరికి చెప్పడానికి?, ఉత్తర దక్షిణ ధృవాలు కలుస్తాయా?. ఇదే అనుమానం అందరిలోనూ.

దేనినైనా నమ్మవచ్చు కానీ..రాజమహేంద్రవరం నగరంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతల్లో గ్రూపు రాజకీయాలు లేవంటే నమ్మడం చాలా చాలా కష్టం. వర్గ విభేదాల, ఆదిత్య పోరు ఆది నుంచీ కాదు కానీ..ఆ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాజమండ్రి వైసీపీలో ఒకరంటే ఒకరికి పడని కలుషిత వాతావరణ నెలకొంది. దీనికి ఆద్యులెవరని ప్రశ్నించుకుంటే..భరత్, జక్కంపూడి సోదరులు అని ఎవరైనా ఇట్టే చెప్పేస్తారు. దీంట్లో ఎటువంటి సందేహం లేదు. ఈ రెండు వర్గాలూ పంతాలు, పట్టింపులు, ఆరోపణలు ప్రత్యారోపణలు, చూస్కో కాస్కో కవ్వింపు చర్యలతో మొత్తానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వలువలు విప్పి నడి బజార్లో నవ్వుల పాల్జేశారు. ఇది యదార్థం. ఈ విషయం రహస్యమేమీ కాదు. రాజమండ్రి నగరంలోనూ, తూర్పు గోదావరి జిల్లాలోనే కాదు..రాష్ట్రంలో వైసీపీ అగ్ర నేతలనే కాదు..సామాన్య కార్యకర్తలు ఎవరిని అడిగినా 'కరెక్టే' అంటారు. భరత్ ఎంపీ అయిన తరువాత మార్గాని– జక్కంపూడి వర్గాల మధ్య తగాదాలు, వాగ్బాణాలు ఏ స్థాయికి చేరుకున్నాయంటే..సాక్షాత్తూ ఆ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి జోక్యం చేసుకునే దాకా. అంతకు ముందు అగ్రనేతలు వైవీ సుబ్బారెడ్డి, బొత్స సత్యనారాయణ.. ఇలా ఎవరి శైలిలో వారు...రాజమండ్రిలో వైసీపీలో బద్ధ శత్రువులను కలపడానికి విశ్వ ప్రయత్నాలు చేసి ఇది సాధ్యమయ్యే పని కాదని నెమ్మదిగా పక్కకు తప్పుకున్నారు. చివరికి ఈ పంచాయతీ జగన్ సమక్షానికి చేరింది. జగన్ ఎదుట అయిష్టంగానే 'తప్పక' అంగీకరించినా..ఆ తరువాత రగడ మామూలే. మొన్నటి (2024) సార్వత్రిక ఎన్నికలలో ఒకరిని ఒకరు ఓడించుకోవడానికి తెరవెనుక కుళ్ళు కుతంత్ర రాజకీయాలు చాలానే జరిగాయి. భరత్ ఎట్టిపరిస్థితుల్లోనూ నెగ్గడానికి వీల్లేదని జక్కంపూడి సోదరులు పట్టుదలతో టీడీపీ విజయానికి కృషి చేశారని, అలాగే రాజానగరంలో రాజా నెగ్గకుండా అక్కడ జనసేన అభ్యర్థి బత్తుల బల రామకృష్ణ కు భరత్ పరోక్షంగా మద్దతిచ్చారని ప్రచారం చాలా బలంగా వినిపించింది. నిప్పు లేకుండా పొగ రాదు. మొత్తంపై రాజానగరం, రాజమండ్రి వైసీపీ అభ్యర్థులు ఒకరి కంట్లో ఒకరు పొడుచుకుని..'తను నెగ్గలేదు అది చాలు' అని ఇరు వర్గాలూ సంతోషించే స్థాయికి చేరుకున్నాయంటే శతృత్వం ఏ స్థాయిలో ఉందో ఇట్టే అర్థం అవుతుంది. అయ్యో మన పార్టీ పరాజయానికి మనమే కారణమనే కించిత్తు పశ్చాత్తాపం ఏ ఒక్కరిలోనూ కనిపించలేదు. ఎన్నికల సమయంలో జగన్ ఆదేశాల మేరకు జక్కంపూడి రాజా, మార్గాని భరత్ రామ్ అయిష్టంగా చేతులు కలిపినా, ఆ తరువాత ఎవరింటికి వారు వెళ్లి డెట్టాల్ తోనూ, సబ్బుతోనూ చేతులు కడుగుకొనే ఉంటారు. రాజమండ్రిలో వైసీపీ బలహీన పడటానికి కారకులు ఎవరూ అంటే..జక్కంపూడి రాజా, గణేష్, మార్గాని భరత్ అంటారు. రాజమండ్రి వైసీపీలో కోవర్టుల సంస్కృతి, గ్రూపులను పెంచిపోషించింది వీరేనని రాజకీయ విశ్లేషకులే కాదు..ఆ పార్టీ అగ్రనేతలు సైతం 'ఆఫ్ ది రికార్డు' గా చెబుతుంటారు. ఈ రెండు వర్గాల నాయకులకు ప్రజాదరణ ఉంది. అయితే ఈ వర్గాలలో ఆజ్యం పోసింది కూడా ఆ పార్టీ ద్వితీయ శ్రేణి నాయకులే. ప్రతిపక్ష పార్టీలకు కావలసినది కూడా ఇదే. అవకాశం వచ్చినప్పుడు చక్కగా వినియోగించుకున్నారు. రాజకీయమంటేనే ఇది. భరత్ మనస్తత్వం ఎవరు చెప్పినా వింటున్నట్టే కనిపిస్తారు. అయితే ఆచరించరు. వచ్చిన హోదా తాత్కాలికమని, ఈ సమయాన్ని ప్రజా సేవకు వినియోగిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని భావించకుండా..ఈ పదవి నాదే..రాజమండ్రి అడ్డా నాదే..నేను లేకుంటే అసలు రాజమండ్రి నగరమే లేదన్నట్టు వ్యవహరించారు. తొందరపాటు అహంకార పూరిత మాటలు, చర్యలు..ఎవరికీ అగుపించని ఆయనలోని అసలు భరత్ రూపాన్ని ప్రజలకు చూపించాయి. నేనే రాజు..నేనే బంటు అన్న ధోరణిలో సీనియర్లను సైతం దూరం పెట్టారు. వారికి ఇవ్వాల్సిన గౌరవం, గుర్తింపు ఇవ్వలేదు. తనకు నచ్చిన వారికి పదవుల్లో నియమించడం, నచ్చని వారిని నిర్దాక్షిణ్యంగా పక్కకు తోసేయడం భరత్ రాజకీయ పతనానికి కారణమైంది. నేను పల్లకీలో కూర్చుంటా..మొయ్యండి అంటే ఎవరికైనా అహం దెబ్బతింటుంది. దాంతో ఒకరొకరుగా భరత్ శిబిరాన్ని విడిచి పార్టీ వ్యవహారాలకే దూరమయ్యారు. కొందరు 'బాగోదు' అన్నట్టు హాజరు వేయించుకుని వెళ్ళిపోయేవారు. విద్యాధికుడే..దానికి తగ్గట్టు వినయం, అణకువ ఉంటే రాజకీయాలలో రాణించగలుగుతారు. కానీ ఇకపై అలానే ఉంటానని చెప్పినా నమ్మే పరిస్థితులలో ప్రజలు లేరు. నిజాయితీగా చాలా కష్టపడితేనే కానీ రాజకీయంగా నిలదొక్కుకోవడం కష్టమని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం.

ఇక రాజానగరం మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు జక్కంపూడి రాజా..ఆయన సోదరుడు గణేష్. మాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహన్ రావు తనయులు. తండ్రి, తనయులకు 'రాజకీయ వ్యూహాలలో' చాలా వ్యత్యాసం కనిపిస్తుంది. రామ్మోహన్ రావు కు ఎంత ఆవేశం ఉందో, అంత వినయం, కార్యకర్తలంటే అంత ప్రేమ ఉండేది. మరొకటి.. కాంగ్రెస్ పార్టీని ఎవరు విమర్శించినా అంతకు ధీటుగా బదులిచ్చేవారు. మీడియాతో చాలా గౌరవంగా ఉండేవారు. తన గురించి ఎవరు ఏమి రాసినా..అది చదివి చిరునవ్వు నవ్వి ఊరుకునే వారు. మీడియాతో స్నేహపూర్వకంగా ఉండేవారు. అదే జక్కంపూడి రామ్మోహన్ రావుకి శ్రీరామ రక్షగా నిలిచింది. తండ్రి చాటు బిడ్డలుగా ఉన్న రాజా, గణేష్..రామ్మోహన్ రావు మరణం తరువాత ప్రత్యక్ష రాజకీయాలలోకి వచ్చారు. ప్రజలూ స్వాగతించారు. అధికారం వచ్చాక అన్నదమ్ముల్లో ఒక రకమైన గర్వం. 'జక్కంపూడి' మార్క్ అంటే ఇట్లనే ఉంటది అనేలా వ్యవహరించడం ప్రారంభించారు. వీరి వ్యవహార తీరు..జక్కంపూడి అభిమానులకు సంతోషంగా ఉంటే ఉండొచ్చు గాక. మిగతా ప్రజానీకానికి మాత్రం చాలా ఎబ్బెట్టుగా అనిపిస్తోంది. మా నాయకుడిలో మేము చూడాలనుకున్నది ఇది కాదు..ప్రజా ప్రతినిధిని అంటారు రాజానగరం నియోజకవర్గం ప్రజలు. తమ పార్టీకి చెందిన ఎంపీ భరత్ ను ఉద్దేశించి హెచ్చరించిన గణేష్ వీడియోలు సోషల్ మీడియా వేదికగా వైరల్ అయ్యాయి. అలాగే వైసీపీ నేత ఇంటికి వెళ్ళి బహిరంగంగా సవాల్ చేసిన వీడియోలు విపరీతంగా వైరల్ అయ్యాయి. ఇటువంటి చర్యలు నాయకుడిగా ఎదగడానికి ఆటంకాలు గా ఉంటాయి.

**ఇంతకూ రహస్య కలయికకు కారణం?..**

"రాజకీయ బద్ధ శత్రువులుగా చెప్పుకునే జక్కంపూడి గణేష్, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్..'రహస్యంగా' కలుసుకున్నారట. పైపెచ్చు ఒక ఫోటో కూడా తీసుకున్నారట. ఇది మామూలు విషయం కాదు. పెద్ద మిరాకిల్" అనే మాటలు నగరంలో షికార్లు చేస్తున్నాయి. ఉత్తర దక్షిణ ధృవాలుగా ఉన్న భరత్ ఇంటికి గణేష్ ఎందుకు వెళ్ళారు?.. ఎవరి వత్తిడి మేరకు 'తప్పనిసరి' పరిస్థితుల్లో కలుసుకున్నారు అనే ప్రశ్నలు అందరిలోనూ కలుగుతున్నాయి. ఇటీవల పార్టీ అధినేతను కలవడానికి జక్కంపూడి గణేష్ వెళితే..ముందు భరత్ ను మీట్ అవ్వు. కలిసినట్టు ఒక ఫోటో తీసుకురా అని జగన్మోహన్ రెడ్డి ఆదేశించడంతో..ఈ రహస్య సమావేశం 'తప్పనిసరి' అయిందని చెబుతున్నారు. మాజీ ఎంపీ భరత్..పార్టీ అధినేత వద్ద జక్కంపూడి సోదరులతో తనకు పెద్ద తలనొప్పిగా ఉందని చెప్పడంతో..మాజీ సీఎం వీరిద్దరి భేటీకి ఈ విధమైన ఆదేశాలిచ్చినట్టు తెలుస్తోంది. భరత్ ఇంటికి గణేష్.. పార్టీ అధినేత జగన్ 'కోరిక'పై ఒక ఫోటో కోసం వెళ్ళి..వచ్చాడని అంటున్నారు. ఈ భేటీ అనంతరం కూడా రకరకాల ప్రచారాన్ని ఇరువర్గాలు 'ఎవరికి వారు అనుకూలంగా' మలుచుకుంటున్నారు. అయితే ఈ వ్యవహారం జిల్లా వ్యాప్తంగా గుప్పుమన్నా..ఈ ఇద్దరు నేతలు నోరు మెదపడం లేదు. జరిగిన నష్టం జరిగింది. ఇంకా ఎవరిని మభ్యపరచడానికి ఈ రహస్య భేటీలు. బయటకు చెప్పడానికి ఇబ్బంది పడే ఈ కరచలనాలు దేనికి?, నాయకుడి దృష్టిలో ఒకలా, ప్రజల దృష్టిలో మరొకలా..ఇది పార్టీ అధినేతను మోసం చేయడం కాదా?. ఇంకెన్నెళ్ళు..చీకటి రాజకీయాలు?. ఇదే విధానం, ఇదే శైలి కొనసాగిస్తే..భవిష్యత్తులో పార్టీకి భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు. అహంకారం, ఈర్ష్య, అసూయ, పగ, ప్రతీకారం..పక్కన పెట్టి ప్రజలతో నాయకులు మమేకమైతేనే ప్రజాభిమానం పొందగలరు. కత్తులు నూరుతూ కృత్రిమ నవ్వులు, అవసరానికి కపట స్నేహం.. ఏ ప్రజాప్రతినిధికీ మంచిది కాదు. పార్టీ పది కాలాలపాటు మనుగడలో ఉండాలంటే..వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇప్పటికైనా కళ్లు తెరవాలి. లేదంటే మొత్తానికే నష్టం.

# సమగ్ర సర్వే

- నష్టపరిహారం కోసం సరైన నివేదిక ప్రభుత్వానికి...
- మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాలలో పర్యటించిన కలెక్టర్ కీర్తి చేకూరి



**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 30:** మొంథా తుఫాను ప్రభావిత ప్రాంతాలైన రాజమహేంద్రవరం రూరల్ రాజవోలు, కడియం మండలం ఆవ ప్రాంతాలను జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి గురువారం పరిశీలించారు. తుపాను బాధిత రైతులతో మాట్లాడారు. మొంథా తుపాను కారణంగా మునిగిన వరి పొలాలు, ఒరిగిన పంటలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ పంట నష్టాలను పూర్తి స్థాయిలో అంచనా వేయడానికి వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో సమగ్ర సర్వే నిర్వహిస్తున్నారని తెలిపారు. రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, నష్టపరిహారం కోసం సరైన నివేదిక ప్రభుత్వానికి పంపబడుతుందన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ నిపుణులు పంట మునిగిన లేదా ఒరిగిన సందర్భాల్లో రైతులు అనుసరించవలసిన సస్య రక్షణ పద్ధతులపై అవగాహన కల్పించారు. పంటల పునరుద్ధరణకు అవసరమైన మార్గదర్శకాలు అందజేశారు. ఈ సందర్శనలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవరావు, తహసీల్దార్లు శ్రీనివాస్, సునీల్ కుమార్, వ్యవసాయ సిబ్బంది, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

- అనపర్తి ఎమ్మెల్యే



**పెదపూడి (మనసులో మాట) అక్టోబర్ 30..** ప్రస్తుత తుఫాన్ కారణంగా పంట పొలాలకు ఏర్పడ్డ నష్టాలపై రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తెలిపారు. గురువారం పెదపూడి మండలం గండ్రేడు, పుట్టకుండా, కుమారప్రియం, సంపర, కాండ్రేగుల, సహపురం, కైకవోలు గ్రామాల్లో ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి పర్యటించారు. పుట్టకొండలో కేత శ్రీనివాస్, కుమార ప్రియం లో ఫణీంద్ర, సంపరలో జనసేన మండల శాఖ అధ్యక్షుడు నాగిరెడ్డి వీరాస్వామి, సొసైటీ చైర్మన్ తిబిరిశెట్టి ఆదినారాయణ, తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తిబిరిశెట్టి గణేష్, బండారు నాగు కాండ్రేగుల గ్రామంలో యూత్ నేత శివ, కైకలూరు గ్రామంలో నూనె దొరబాబు, పంట పొలాల పరిస్థితులను వివరించారు. వరి పంట చేతికి వస్తున్న తరుణంలో భారీ నష్టం వాటిల్లిందని ఆయా గ్రామాల రైతులు తెలిపారు. అపార నష్టం వాటిల్లినందున తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరారు. అనపర్తి ఏఎంసీ చైర్మన్ జుట్టుక సూర్య కుమారి, ఆత్మ కమిటీ చైర్మన్ ఆర్.నాగు, పెదపూడి సొసైటీ చైర్మన్ పుట్ట గంగాధర్ చౌదరి, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ కరకుదురు దత్తుడు, శహపురం నేతలు మెర్ల చినబాబు, టేకుమూడి రాంబాబు, వనుము పెద వెంకటరమణ, తిబిరిశెట్టి ఫణీంద్ర, తహశీల్దార్ సీతాపతి రావు, ఎంపీడీవో నరేంద్రరెడ్డి, మండల వ్యవస్థాయ అధికారి సత్యప్రసాద్, పలివెల బుజ్జి తదితర నేతలు రైతులు పాల్గొన్నారు

# అరటి రైతు అతలాకుతలం..!

## తక్షణం రైతులను ఆదుకోవాలి



**నిడదవోలు/పెరవలి, అక్టోబర్ 30..** మట్టి కొట్టుకుపోయిన అరటి నేలకొరిగిన అరటి తోట సందర్శించి రైతులను నిడదవోలు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు జి. శ్రీనివాస్ నాయుడు ,రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ పరామర్శించారు. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు నియోజకవర్గంలో అరటి పంటకు అపార నష్టం వాటిల్లింది. మరో నెల రోజుల్లో చేతికందే అరటి మట్టి కొట్టుకుపోయింది. నిడదవోలు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు జి. శ్రీనివాస్ నాయుడు రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, గురువారం నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలం ముక్కామల తదితర గ్రామాల్లో తుపాన్ కు నష్టపోయిన అరటి తోటలను పరిశీలించి బాధిత రైతులను పరామర్శించారు. రైతులను ఓదార్చారు. ఈ సందర్భంగా జి.శ్రీనివాస్ నాయుడు , గూడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ నష్టపోయిన రైతులను తక్షణం ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. పంట నష్టాన్ని సత్వరం అంచనాలు వేసి రైతులను ఆదుకోవాలన్నారు. రైతుల సంక్షేమానికి విశేషంగా కృషి చేసిన ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. రైతు భరోసా.. క్రాఫ్ ఇన్సూరెన్స్.. ఇన్పుట్ సబ్సిడీ.. సకాలంలో ఎరువులు పంపిణీ వంటి సర్వీస్ లన్నీ కూడా చేయడం జరిగిందన్నారు. చేతి కందే పంట అంతా నష్టపోవడం జరిగిందన్నారు. వైఎస్ఆర్సిపి రైతుల వెంట ఉంటుందన్నారు. అనంతరం ఉపాధి కోల్పోయిన పేదలకు బియ్యం, నగదు సాయం అందించారు. ఈ కార్యక్రమంలో పెరవలి మండలం అధ్యక్షులు జిల్లా వ్యవసాయ సలహా మండలి మాజీ చైర్మన్, వివిధ గ్రామాల సర్పంచులు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు,




# 7న రెడ్‌క్రాస్ జిల్లా కమిటీ ఏర్పాటు సమావేశం

## కలెక్టర్ కీర్తి చేకూరి అధ్యక్షతన నిర్వహణ

**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 30:** వచ్చే నెల 7న శుక్రవారం ఉదయం 10.30 గంటలకు స్థానిక కలెక్టరేట్ పీజీఆర్ఎస్ హాల్‌లో రెడ్‌క్రాస్ జిల్లా కమిటీ ఏర్పాటు సమావేశం నిర్వహించనున్నట్టు తూర్పుష గోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఒక అధికారిక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు తూర్పు గోదావరి జిల్లా రెడ్‌క్రాస్ శాఖలో సభ్యత్వం కలిగిన పేట్రాన్, వైస్ పేట్రాన్, లైఫ్ మెంబర్స్, లైఫ్ అసోసియేట్ సభ్యులు అందరికీ కలెక్టర్ ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, తూర్పు గోదావరి జిల్లా శాఖకు నూతన మేనేజ్‌మెంట్ కమిటీ ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తూర్పు గోదావరి జిల్లా యూనిట్ చైర్మన్ హోదాలో అధ్యక్షత వహించనున్నారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ జిల్లా శాఖకు నూతన మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యుల ఎంపిక జరగనున్నందున, జిల్లా రెడ్‌క్రాస్ శాఖలో సభ్యత్వం కలిగిన అందరూ తప్పనిసరిగా హాజరు కావలసిందిగా కలెక్టర్ కీర్తి చేకూరి ఆ ప్రకటనలో కోరారు.

## విద్యుత్ షాక్ తో మృతి చెందిన రెండు కుటుంబాలకు

# మంత్రి సుభాష్ ఆర్థిక సాయం

**రామచంద్రపురం(మనసులో మాట) అక్టోబర్ 30..** విద్యుత్ షాక్ తో మృతి చెందిన ఇద్దరు వ్యక్తుల కుటుంబాలకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు. ఇటీవల కేంద్ర పురావస్తు శాఖ ఆధ్వర్యంలో పనిచేసే ద్రాక్షారామ గ్రామానికి చెందిన దొంగల భీమశంకరం ( భీమన్న) కాలభైరవ స్వామి ఆలయం సమీపంలో పని చేస్తూ విద్యుత్ షాక్కు గురై మరణించారు. ఆ కుటుంబానికి మంత్రి సుభాష్ రూ. 25 వేలు ఆర్థిక సహాయం చేశారు. అలాగే శ్రీ భీమేశ్వర స్వామి ఆలయ ఈవో, సహాయ కమిషనర్ అల్లు వెంకట దుర్గా భవాని తన నెల జీతంతో పాటు, ఆలయ రెగ్యులర్ సిబ్బంది వ్యక్తిగతంగా సమకూర్చిన రూ. 2 లక్షలు మొత్తం రూ.2 లక్షల 25 వేలు మంత్రి సుభాష్ ద్వారా ఆ కుటుంబానికి అందించి మానవత్వం చాటుకున్నారు. అలాగే రామచంద్రపురం ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో బుధవారం విద్యుత్ ఘాతానికి గురై మత్యువాత పడిన బూర్ల చైతన్య కృష్ణ కుటుంబానికి మంత్రి సుభాష్ రూ.25 వేలు అందించగా, మంత్రి సూచన మేరకు జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ రూ. 10 వేలు, చందమామ వాసు మరో రూ.15 వేలు మొత్తం రూ.50 వేలు మృతుని తండ్రి రాంబాబుకు అందించారు. వ్యక్తిగతంగా సహాయం చేయడంతో పాటు తన ద్వారా కూటమి పార్టీ నాయకులతో సహాయం అందించడం పట్ల కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. మంత్రి సుభాష్ వెంట కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, పట్టణ టిడిపి ఉపాధ్యక్షులు చందమామ వాసు, టేకిమూడి సత్యనారాయణ, కంచుమర్తి బాబురావు తదితరులు పాల్గొన్నారు.





వరద బాధిత కుటుంబానికి

## నిత్యావసర సరుకులు పంపిణీ

**రౌతులపూడి (మనసులో మాట)అక్టోబర్ 30 :** మండలంలోని ఏ మల్లవరం గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గ్రామాలకు చెందిన ఉండా వరహాలు బాబు సంబంధించిన గృహం పడిపోవడంతో స్థానిక తెలుగుదేశం నాయకులు మండల టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు గవిరెడ్డి గురునాథ్ ఆ కుటుంబానికి పునరావస కేంద్రం ఏర్పాటు చేసి నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గురునాథ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ఎవరికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నామని ఈ కుటుంబానికి తమకు తోచిన సహాయం అందించామని గురునాధ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ మల్లవరం తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి కందుల దుర్గేష్ పరామర్శ




**నిడదవోలు (మనసులో మాట) అక్టోబర్ 30..** నిడదవోలు పట్టణ యాదవులు వీధి 4వ. వార్డు నందు ఇటీవల గంగుల బాబురావు మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక,సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ పరామర్శించారు. కుటుంబానికి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి తో పాటు పలువురు కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్య యూనివర్సిటీ లో

## భక్తి శ్రద్దలతో ఛట్ పూజ



**గండేపల్లి (మనసులో మాట)అక్టోబర్ 30 :** మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ లో వివిధ కోర్సులను అభ్యసిస్తున్న బీహార్, జారండ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన హాస్టల్ విద్యార్థులు ఈరోజు ఉదయం ఎంతో భక్తి శ్రద్ధలతో ఛట్ పూజ నిర్వహించారని డిప్యూటీ ప్రో. చాన్సలర్ డా.మేడపాటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ప్రతిసంవత్సరం కార్తీక మాసంలో వచ్చు మొదటి సప్తమి తిధి నాడు ప్రత్యక్షదైవమైన సూర్య భగవానునికి ఈ పూజా విధుల తో ఆరాధించడం బీహార్,జార?ండ్,ఉత్త ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన ప్రజల సంప్రదాయమని మనం రధసప్తమి ఏవిధంగా జరుపుకొంటామో అదే విధంగా ఛట్ పూజ నిర్వహిస్తారని శ్రీనివాసరెడ్డి తెలిపారు. సూర్యోదయానికి ముందుగా స్నానమాచరించి శుచిగా చెరుకు గడలు,ముల్లంగి,వివిధ రకాల పండ్లు ,పూలు ఒక చేట లో సిద్ధం చేసుకొని చెరువులు నదులు కాలువల వద్దకు చేరి సూర్యోదయం అయిన వెంటనే సూర్యభగవానునికి సమర్పించి తదనంతరం పూజావిధులు నిర్వహించడం ఈ పూజ యొక్క ప్రత్యేకత అనితెలిపారు. ఆదిత్య ప్రాంగణం నందు గల సరస్వతి,సాయిబాబా ఆలయాల అర్చకులు శ్రీ రామ్ శర్మ,ప్రసాద్ లనేతృత్వంలో పూజ విధులు సంప్రదాయ బద్ధంగవేదోక్త మంత్రాలతో నిర్వహించారు. ఆదిత్య హాస్టల్ నందు గల ఆయా రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి తీర్ధ ప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ ఇంచార్జ్ జి.హరీష్ రెడ్డి హాస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదిత్య యాజమాన్యం విద్యార్థులకు ఆయా రాష్ట్రాల సాంప్రదాయక పిండివంటలతో చక్కటి విందు ను ఏర్పాటుచేశారు.



ప్రభుత్వం ప్రకటించిన ఆర్థిక సహాయం, నిత్యావసర వస్తువులు

# బాధితులకు మూడు రోజుల్లో అందజేయాలి - కలెక్టర్



**అమలాపురం (మనసులో మాట) అక్టోబరు 30:** మొంథా తుఫాన్ మూలం గా నష్టపోయిన వారికి తాత్కాలిక ఉపశమనంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆర్థిక సహాయం మరియు నిత్యవసర వస్తువులను రానున్న మూడు రోజులలో పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్ట రేట్ నందు జిల్లా స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించి మొంథా తుఫాన్ ఉపశమన చర్యలు పంట నష్ట అంచనాలు రూపకల్పన పై సమీక్షిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పున రావాస కేంద్రాలలో నిత్యవసర వస్తువు లైన ఉల్లిపాయలు బంగాళ దుంపలు కందిపప్పు, పామ్ ఆయిల్ పంచదార ప్యాక్ చేసి పంపిణీ చేయాలని 25 కేజీలు, బియ్యం మాత్రం చౌక ధరల దుకాణాల వద్ద పంపిణీ చేయాలన్నారు. అదేవి ధంగా గత ఐదు రోజులుగా చేపల వేట కోల్పోయిన మత్స్యకారుల కు చేనేత రంగ కార్మికులకు 50 కేజీల చొప్పున బియ్యా న్ని ఈ పాస్ ఎనేబుల్ పద్ధతిలో ఉచితంగా సరఫరా చేయాలన్నారు. జిల్లావ్యాప్తం గా పునరావాస కేంద్రాలలో ఆశ్రయం పొందిన వారు సుమారు 30 వేల మంది వరకు ఉన్నారని వీరందరికీ ఆర్థిక సహాయం కుటుంబానికి రూ 3 వేలు ఒంటరి వ్యక్తులకు వెయ్యి చొప్పున అందిం చాల న్నారు. తీర ప్రాంత వ్యాప్తంగా 45 గ్రామాలలో సుమారు 30 వేల మత్స్యకార కుటుంబాలకు 50 కేజీలు బియ్యం సంబంధిత మత్స్య అభివృద్ధికారుల జీవన భృతి కోల్పోయారనే ధ్రువీకరణ తో అదేవిధంగా చేనేత జౌలి శాఖ ధ్రువీకరణతో చేనేత రంగ కార్మి కులకు ఉచితంగా అందిం చాలన్నారు. మూడు రోజులలో తుఫాన్ ఉపశమన ప్రక్రియను సంబంధిత ప్రజాప్రతినిధుల భాగ స్వామ్యంతో ప్రారంభించి పూర్తి చేయాలని ఆదేశించా రు.అదేవిధంగా ఉప శమన పరిహారాలు అందించు ప్రక్రియలో స్థానిక తాహసిల్దారు ఎంపీడీవో సమన్వయం సహ కారం పొంది పారదర్శకంగా బియ్యం నిత్య వసరాలు పంపిణీ చేయాలన్నారు. సముద్రపు తీర ప్రాంతంలో ఇతర జిల్లాల నుండి వలస వచ్చి తుఫాను మూలంగా జీవనోపాధి కోల్పోయిన మత్స్యకారుల జీవన భృతికి ఉచితంగా బియ్యం అందించా లన్నారు. వ్యవసాయ ఉద్యాన శాఖలు పంట నష్టాలను అంచ నా వేసి లెక్కించడానికి బృం దాలను నియమించాలని ఆదేశించారు. పంట నష్ట అంచనాలు శాస్త్ర యుక్తంగా వ్యవసాయ శాస్త్రజ్ఞుల నిబంధనలు పరిగణన లోకి తీసుకొని గణించాలన్నారు. జిల్లావ్యాప్తంగా ప్రాథమిక అంచనాగా సుమారు 31 వేల ఎకరాలలో వరి పంట దెబ్బ తిందని గుర్తించినట్లు తెలిపారు. రెవెన్యూ గ్రామ వ్యవసాయ సహాయకులు వ్యవసాయ అధికారులు శాస్త్రజ్ఞుల ద్వారా బృందాలు నియమించి పంట నష్ట అంచనాలను రూపొందిం చాలన్నారు. పంటలు సాగు చేసి నష్టపోయిన కౌలు రైతులకు మాత్రమే పరిహారం అందేలా చూడాలన్నారు. తుఫాను నేపథ్యంలో పశుసం వర్ధక శాఖ 50% రాయితీతో పశుదాన సరఫరా చేసేలా 800 టన్నులు సిద్ధం చేసిందని రైతులు సద్వినియోగం చేసు కోవాలన్నారు. అదేవిధంగా పశు వైద్యశాలల తుఫాన్ డామేజ్లను పశు ఔషధాలను, మత్స్య శాఖ ఫిష్ ల్యాండింగ్ కేంద్రాలు జెట్టీలు, హార్బర్ల డామేజ్ లను, గృహ నిర్మాణ సంస్థ దెబ్బతిన్న గృహాల అంచనాలను గణించాలన్నారు. జిల్లా గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య విభాగం వారు సి పి డబ్ల్యు ఎస్, సింగల్ విలేజ్ స్కీముల ఓవర్ హెడ్ ట్యాంకులు పైప్ లైన్లు, జనరేటర్లు వంటి నష్టాలను గణించాలన్నారు. పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ వారు డామేజ్ రోడ్లు వంతెనలు నిర్దేశిత ప్రొఫార్మాలో కిలోమీటర్ల వారీగా గణించాలన్నారు పాఠ శాల విద్యాశాఖ 47 పాఠశాలల్లో డ్యామేజీలను ఆటస్థలం కాంపౌండ్ వాల్ తో సహా ఎడ్యుకే షన్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ ఇంజనీర్ల ద్వారా అంచనాలు రూ పొందించాల న్నారు. ఐ సి డి ఎస్ వారు అంగన్వాడీ కేంద్రాలు అంగ న్వాడీ కార్యాలయాల డామేజీలపై నివేదికలో సమర్పించాలన్నారు. జల వనరుల శాఖ ఇంజనీర్లు లాకులు కాలువ గట్ల షట్టర్లు డామేజ్ పై నివేదికలు రూపొం దించాలన్నారు. డ్రైనేజీ శాఖ ఇంజనీర్లు డ్రైనేజీలలో పూడికతీత షట్టర్ల రిపేర్లు డామేజ్ లను లెక్కించాల న్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, పీహెచ్సీ సిహెచ్సి ఆరోగ్య కేంద్రాలు డామేజ్ లను విద్యుత్ శాఖ కరెంటు స్తంభాలు ట్రాన్స్ఫా ర్మర్లు కండక్టర్లు డామేజీలను రూపొందించాలన్నారు. అధికా రులు తమ హెచ్ఓడీలకు జిల్లా కలెక్టర్ వారికి నివేదించే అంచనా లు ఒకే విధంగా ఇటువంటి వ్యత్యాసాలకు తావు లేకుండా సమర్పించాలని ఆయన స్పష్టం చేశారు. రానున్న ఐదు రోజుల లో ఈ నివేదికలు రూపకల్పన చేసి సమర్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు కే మాధవి పి శ్రీకర్, జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు

## కేరళ జాతీయ ఇంద్రజాల పోటీలకు న్యాయ నిర్ణేతగా స్టిక్ మనోహర్




**రాజమహేంద్రవరం(మనసులో మాట) అక్టోబరు 30 :** ఇంద్రజాల కళ ద్వారా ప్రజలను చైతన్యవంతులను చేస్తున్న ప్రముఖ మెజీషియన్ డాక్టర్ ఎస్ మనోహరరావు ( స్టిక్ మనోహర్ ) కేరళ రాష్ట్రం అలెప్పిలో నిర్వహించిన రెండవ జాతీయ ఇంద్రజాల పోటీలకు న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు. మలయాళీ మెజీషియన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేరళ రాష్ట్రం అలెప్పిలో ఈ నెల 25, 26 తేదీల్లో జరిగిన ఎంఎంఎ నేషనల్ మేజిక్ ఫెస్ట్ - 2025 లో జూనియర్స్, సీనియర్స్ పోటీలకు స్టిక్ మనోహర్ న్యాయ నిర్ణేతగా వ్యవహరించే అరుదైన గౌరవం లభించింది. ఈ కార్యక్రమంలో ఆయన కొత్త కొత్త మేజిక్ అంశాలను ప్రదర్శించారు. వాటికి సంబంధించిన పరికరాలను స్వయంగా ఆయన తయారు చేసుకుని ప్రదర్శించే విధానాన్ని మెజీషియన్స్ అందరికీ అర్థమయ్యే విధంగా వివరించారు. ముఖ్య అతిథిగా హాజరైన కేరళ రాష్ట్ర మాజీ మంత్రి జీ సుధాకరన్, అసోసియేషన్ చీఫ్ అడ్వైజర్ ఆర్కే మళయాత్, చీఫ్ ప్యాట్రన్ సామ్రాజ్, అసోసియేషన్ ప్రెసిడెంట్ బినూ పట్టెల్, జనరల్ సెక్రటరీ జోసెఫ్ జీబా, మాయాన్ వైదర్ షా సమక్షంలో మనోహర్ ను శాలువా, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాజమహేంద్రవరానికి చెందిన న్యాయవాదులు, మెజీషియన్లు, ప్రముఖులు మనోహర్ రావును అభినందించారు.

## 'వెలుగు' ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన




**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 30:** స్థానిక 13వ డివిజన్ అంబేద్కర్ నగర్లోని అంబేద్కర్ కమ్యూనిటీ హాల్లో మాజీ కార్పొరేటర్, డివిజన్ ఇన్ఛార్జ్ కప్పల వెలుగు కుమారి నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పుట్టిన రోజును పురస్కరించుకుని భాను తేజస్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, రేవతి హాస్పటల్ సంయుక్త సహకారంతో ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించినట్టు కప్పల వెలుగు కుమారి తెలిపారు. తాము నిర్వహించిన వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన వచ్చిందని, తమ డివిజన్ నుంచి దాదాపు 350 మంది పేదలు వచ్చి వివిధ వైద్య పరీక్షలు చేయించుకోగా, అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశామన్నారు. తమ ప్రాంత ప్రజల కోసం భవిష్యత్తులో తాము మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాశీ నవీన్ కుమార్, మజ్జి రాంబాబు, బుడ్డిగ రాధా, ఉప్పులూరి జానకి రామయ్య, మహ్మద్ అబ్దుల్లా, మాలే విజయలక్ష్మి, కోసూరి చండీప్రియ, తురకల నిర్మల, మీసాల నాగమణి, కర్ణం లక్ష్మీ నాయుడు, అప్సరి, శ్రీలత, స్వర్ణ, కోన సత్య, నగరబోయిన రామకృష్ణ, మల్లెల శ్రీనివాస్, కనక దుర్గ తదితరులు పాల్గొన్నారు.

దంత వర్క్ షాప్ ల ద్వారా

## స్పెషలిస్టులతో సంబంధాలు పెంపొందించుకోవచ్చు

- హ్యాండ్సమ్ వర్క్ షాప్ లో పాల్గొనవచ్చు.. - ఆచరణాత్మక నైపుణ్యాలను మెరుగుపరుచుకోవచ్చు...
- క్లినిక్ నిర్వహణ రోగుల కమ్యూనికేషన్ మార్కెటింగ్ వంటి అంశాలపై చిట్కాలు లభిస్తాయి...
- 44 వ ఐ డి ఎ రాష్ట్ర స్థాయి దంత వైద్య సదస్సు గోడ పత్రిక ఆవిష్కరణ




**కాకినాడ (మనసులో మాట) అక్టోబర్ 30..** స్థానిక నాగమల్లి తోట వద్ద ఉన్న శ్రీ సత్య దంత వైద్యశాల లో ఈ సంవత్సరం నవంబర్ నెలలో 21, 22, 23 తేది ల లో విజయనగరం లో జరుగు ఐ డి ఎ రాష్ట్ర స్థాయి దంత వైద్య సదస్సు గోడ పత్రిక ను డా గోరంట్ల సతీష్ బాబు,డా సుధాకర్ నాయుడు తో కలిసి డా అడ్డాల ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డా గోరంట్ల మాట్లాడుతూ దంత వైద్యులు తమ వృత్తిలో అధునాతన జ్ఞానాన్ని నైపుణ్యాలను మెరుగుపరచుకోవడానికి రాష్ట్ర స్థాయి సదస్సులు చాలా ముఖ్యమైన వేదికలనీ, దంత వైద్యంలో వస్తున్న ఆధునిక వైద్య పద్ధతులు, డిజిటల్ డెంటిస్ట్రీ, మరియు కొత్త పరికరాల గురించి తెలుసుకోవచ్చనీ అన్నారు. ఈ సంవత్సరం మా విజయనగరం ఐ డి ఎ శాఖ నిర్వహించటం ఆనందం గా ఉంది అని అన్నారు .ఈ సదస్సు కు వచ్చే ప్రతీ ఒక్కరికి ఎప్పటికీ గుర్తుండిపోయేలా అద్భుతమైన మా విజయనగరం సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు.డా సుధాకర్ నాయుడు మాట్లాడుతూ "దంత వైద్య రంగంలో అత్యంత అనుభవం కలిగిన నిపుణులు మరియు వక్తలు ఇచ్చే ఉపన్యాసాలు మరియు వర్క్షాప్ల ద్వారా ఎంతో నేర్చుకోవచ్చనీ, అలాగే రాష్ట్రంలోని ఇతర దంత వైద్యులు, అధ్యాపకులు, మరియు స్పెషలిస్టులతో సంబంధాలు ఏర్పరచుకోవచ్చనీ తెలిపారు. హ్యాండ్స్-ఆన్ వర్క్షాప్లలో పాల్గొనడం ద్వారా ఆచరణాత్మక నైపుణ్యాలను మెరుగుపరుచుకోవచ్చని, క్లినిక్ నిర్వహణ, రోగుల కమ్యూనికేషన్, మరియు మార్కెటింగ్ వంటి అంశాలపై విలువైన చిట్కాలు లభిస్తాయని ప్రముఖ దంత వైద్య ఉత్పత్తుల కంపెనీలు తమ తాజా పరికరాలు, మెటీరియల్స్ మరియు సాఫ్ట్వేర్లను ప్రదర్శిస్తాయని. వాటిని నేరుగా చూసి, వాటి గురించి తెలుసుకునే అవకాశం ఉంటుందని అన్నారు. కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా అడ్డాల మాట్లాడుతూ "రాష్ట్ర స్థాయి సదస్సులు దంత వైద్యులకు నాణ్యమైన విద్య మరియు వృత్తిపరమైన వృద్ధికి దోహదపడతాయని, తద్వారా వారు రోగులకు మరింత మెరుగైన సేవలను అందించగలుగుతారని అన్నారు. మన దైనందిక జీవనం లో వృత్తి పరమైన దినచర్య నుంచి కాస్త సమయం ఈ సదస్సు కు కేటాయించాలని, తద్వారా మానసిక ఉల్లాసం మరియు ఆటవిడుపు ఉంటుంది అని అన్నారు, మన రాష్ట్రం నుంచి అధిక సంఖ్యలో దంత వైద్యులు హాజరు కావాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఐడిఎ సభ్యులు డా వి వి రావు, డా రఘురామ్, డా సిరాజ్, డా కృష్ణ మోహన్, డా పద్మావతి, డా శ్రీవల్లి,డా దీప, డా సువర్ణ, డా మూర్తి, మరియు విజయనగరం దంత వైద్యులు పాల్గొన్నారు.



## ఓల్డ్ సిటీకి ఇబ్బంది లేకుండా అభివృద్ధి

ఛాంబర్ సభ్యులకు కమిషనర్ రాహుల్ మీనా స్పష్టమైన హామీ

**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 30:** 'ది రాజమండ్రి ఛాంబర్ ఆఫ్ కామర్స్' సభ్యులు నగర పాలక సంస్థ కమిషనర్గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన రాహుల్ మీనాను గురువారం ఆయన ఛాంబర్లో మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్ప గుచ్ఛం అందజేసి, శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఛాంబర్ అధ్యక్షుడు తవ్వా రాజా, ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీను, మాజీ అధ్యక్షుడు దొండపాటి సత్యంబాబు తదితరులు పలు విషయాలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. కాగా రానున్న పుష్కరాలను దృష్టిలో పెట్టుకుని నగరానికి వచ్చే భక్తుల తాకిడిని కారణంగా ఏర్పడే ట్రాఫిక్నకు ఇబ్బంది లేకుండా తగు చర్యలు తీసుకోనుందని, దీనిలో భాగంగా నగరంలో ఓల్డ్ సిటీని ట్రాఫిక్నకు అనుగుణంగా క్రమబద్ధీకరించేందుకు నగర పాలక సంస్థ ప్రణాళికలు సిద్ధం చేస్తోందని తెలిసి సదరు విషయాన్ని ఈ ఛాంబర్ సభ్యులు రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ దృష్టికి తీసుకువచ్చారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో భాగంగా ఓల్డ్ సిటీకి ఏం కాకుండా చూడాలని ఛాంబర్ సభ్యులు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ను కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కమిషనర్ రాహుల్ మీనా దృష్టికి తీసుకువెళతానని తెలిపారు. ఛాంబర్ సభ్యులు కూడా ఈ ఓల్డ్ సిటీ విషయాన్ని కమిషనర్ రాహుల్ మీనా దృష్టికి తీసుకురాగా ఆయన సానుకూలంగా స్పందించి ఓల్డ్ సిటీకి ఏం కాకుండా చూస్తామని హామీ ఇచ్చారు. కమిషనర్ను కలిసిన వారిలో ఛాంబర్ పాలకవర్గం సభ్యులు తోట లక్ష్మీ నారాయణ, హనుమాన్ సింగ్, పులవర్తి వెంకటేష్, ఇయ్యపు మురళీధర్, నూలు శివ, గునిశెట్టి విజయ్కిరణ్, ఒంటెద్దు సూరిబాబు తదితరులు ఉన్నారు.

## డైట్ లో ఖాళీ పోస్టుల భర్తీకి చర్యలు

- డిప్యుటేషన్ పై బోధనా పోస్టుల నియామకం
- నేటి వరకూ దరఖాస్తులకు గడువు - ప్రిన్సిపాల్ ఆర్ జేడీ రాజు

**రాజమహేద్రవరం (మనసులో మాట), అక్టోబరు 30:** తూర్పు గోదావరి జిల్లా బొమ్మూరులో గల విద్య శిక్షణా సంస్థ (డైట్) లోని ఖాళీలను భర్తీ చేసేందుకు, డిప్యూటేషన్ ప్రాతిపదికన నియమించడానికి పాఠశాల విద్యా శాఖ నోటిఫికేషన్ జారీ చేసిన సంగతి విదితమే. అందుకు అర్హులైన వారి నుండి దరఖాస్తుల స్వీకరణకు నేడు (31వ తేదీ) ఆఖరు అని కళాశాల ప్రిన్సిపాల్ ఆర్ జేడీ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. నియమావళిని అనుసరించి పూర్తి చేసిన దరఖాస్తును సంబంధిత అధికారిచే కౌంటర్ సైన్ చేయించి, జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో గాని బొమ్మూరు డైట్ కార్యాలయంలో గాని సబ్మిట్ చేయాలన్నారు. పరిశీలన అనంతరం తగు అర్హతలు ఉన్న వారికి నవంబరు 5 నుండి 8వ తేదీ వరకు మొత్తం ఆరు సెషన్లలో వ్రాత పరీక్ష నిర్వహించబడుతుందని, అనంతరం నవంబరు 13న ఫలితాలు వెల్లడించ బడతాయన్నారు. నవంబరు 14 నుండి 15వ తేదీ వరకు త్రీ మెన్ కమిటీ ద్వారా ఇంటర్వ్యూ నిర్వహించబడుతుందని,. వ్రాత పరీక్ష మార్కులు, ఇంటర్వ్యూ మార్కులు ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేసి ఆర్డర్స్ ఇవ్వబడతాయని తెలియజేశారు. నవంబరు 19న సంబంధిత డైట్ లో డిప్యుటేషన్ అండర్ ఫారిన్ సర్వీస్ పై జాయిన్ కావలసి ఉంటుందని, కావున నియమావళిని క్షుణ్ణంగా అవగాహన చేసుకున్న తరువాత మాత్రమే అప్లికేషన్ లు సబ్మిట్ చేయాలని ఆ ప్రకటనలో తెలిపారు.

## దుగ్గన బాబ్జి చొరవతో

## కొలిక్కి వచ్చిన ఇంటి తగదా...

కలెక్టర్, ఎస్పీ, దుగ్గన బాబ్జి కి కాకినాడకి చెందిన బాధితులు ప్రత్యేక కృతజ్ఞతలు...



**కాకినాడ (మనసులో మాట) అక్టోబర్ 30..** ఇటీవల కాకినాడ రూరల్ రాజేశ్వరి నగర్ లో కొంపెల్ల కథారి చేతిలో మోసపోయిన గృహ యజమాని ఆకుల దుర్గ ఆమె వారసులు ఆకుల వేంకట లక్ష్మి, ఆమె కుమార్తె పామ పట్టి సత్య భరణిలు తమ ఇంటిని స్వాధీనం చేసి అప్పగించినందుకు గాను జిల్లా ఎస్పీ బిందు మాధవ్ కి కలెక్టర్లకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తమ పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరిచి, హైదరాబాద్ మల్కాజీ గిరి జనసేన పార్టీ కి చెందిన తమ కుటుంబానికి స్థానిక జనసేన పార్టీ నాయకులు దుగ్గన బాబ్జి అండగా నిలిచి తమ ఇంటిని అక్రమార్కుల చెర నుండి కాపాడి, తమ ఇంటిని తమకు అప్పగించెందుకు కృషి చేసిన దుగ్గన బాబ్జి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇందుకు సంబందించి గృహ యజమానులు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పామ్ పట్టి సత్య భరణిలు మాట్లాడుతూ తన అమ్మమ్మ కొంపెల్ల కథారి అనే ఆశామిని చిన్నప్పటి నుండి చేరతీసి పెళ్లి చేశారని అయితే తాము హైదరాబాద్ లో ఉండడం తో అమ్మమ్మ ఆకుల దుర్గ వృద్దాప్యం ఆసరాగా తీసుకొని విచ్చలి విడిగా ఇంటి పై బ్యాంకుల్లో అప్పులు చేసిందని, అలాగే ఇంటిని అద్దె కిచ్చి వారి వద్ద నుండి 4 లక్షల నగదు తీసుకొని అద్దె లేకుండా ఉందే విధంగా ఒప్పందం చేసుకుందని తెలిపారు. ఈ నేపథ్యంలో బ్యాంకు వాళ్ళు అప్పు తెర్చక పోవడం, కాలయాపన కారణంగా ఇంటికి నోటీసులు అంటించడంతో కొంపెల్ల కథారి అసలు మోసం వెలుగు చూసిందని తెలిపారు. అయితే కాకినాడ లో జరిగిన కుట్రకు సంబందించి తన తల్లి హైదరాబాద్ జనసేన పార్టీ వీరామహిళా విభాగం లో క్రియాశీలక కార్యకర్తగా వ్యవహారిస్తున్న తరుణం లో కాకినాడ జనసేన పార్టీ నాయకులు దుగ్గన నాగరాజు (బాబ్జి ) సహాయం కోరగా ఆయన తమకు ఎంతగానో శ్రమించి మా న్యాయ పోరాటాన్ని ముందుకు నడిపించి తమ ఇంటిని కాపాడి తమకు స్వాదినం చేసుకునేల విజయం సాధించి పెట్టారని తెలిపారు. అయితే ఈ నేపథ్యంలో కుట్రకు సూత్రాదారి కొంపెల్ల కథారి అన్యాయానికి, అక్రమానికి అడ్డు కట్ట వేసిన దుగ్గన బాబ్జిని టార్గెట్ చేసుకుని సోషల్ మీడియా ఆధారంగా లేని పోనీ అసత్యాలను వండివార్చి కల్పిత కథనాలు ప్రచారాలు ట్రోల్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికైనా తమ సమస్య పరిష్కారం జరిగిన సందర్భంగా ఇకపై నిస్వార్థంగా సాయం చేసిన దుగ్గన బాబ్జి పై తప్పుడు ప్రచారం ఆపుకోవాలని పేర్కొన్నారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం లో దుగ్గన బాబ్జి ముందు ఉంటారని తెలిసే తాము సహాయం కోసం ఆయన్ని ఆశ్రయించామని అందుకు నిదర్శనంగానే బాబ్జి తమకు సంపూర్ణ సాయం చేశారని తెలిపారు. జరిగిన ఘటన పై రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ని కలిసి తెలియజేయడం జరిగిందని అందుకు ఆయన కూడా సానుకూలంగా స్పందించి జనసేన పార్టీ వీర మహిళ కుటుంబానికి ఆపదలో అండగా నిలిచిన దుగ్గన బాబ్జి ప్రతిష్ట కు బంగం కలిగించే లా చేస్తున్న సోషల్ మీడియా కథనాల ప్రచారానికి కారకుల పై చర్యలు తీసుకునే విధంగా హామీ ఇచ్చారని తెలిపారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక



## పెదపూడిలో వైభవంగా సుబ్రహ్మణ్య స్వామి ప్రతిష్ట



**పెదపూడి (మనసులో మాట) అక్టోబర్ 30..** మండల కేంద్రమైన పెదపూడి కావమ్మ చెరువు గట్టు వద్ద నూతనంగా పునః నిర్మించిన సుబ్రమణ్య స్వామి ఆలయంలో గురువారం సుబ్రహ్మణ్యస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. వేద పండితులు చెరుకూరి రామనాథ కాశ్యపశర్మ, కృష్ణశర్మ, అర్చకులు మత్తుర్తి సత్యానంద స్వామి ఆధ్వర్యంలో గ్రామస్తులు భక్తుల సహకారంతో మేళ తాళాలు, మంగళ వాయిద్యాలు, హోమ పూజలు, శ్రీవల్లి దేవసేన సమేత కుమార సుబ్రహ్మణ్య స్వామి వారి ప్రతిష్ట అత్యంత వైభవంగా జరిగింది. ఈదేటి వంశీకులు యజ్ఞకర్తలుగా స్వామివారి ప్రతిష్టలు నిర్వహించారు. అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి తదితర ప్రముఖులు స్వామివారిని అమ్మవార్లను దర్శించారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో లోక కళ్యాణార్థం శ్రీవల్లి దేవసేన సమేత కుమార సుబ్రమణ్య స్వామి వారి దివ్య కళ్యాణాన్ని నిర్వహించి, అన్న ప్రసాద సమర్పణ కూడా ఆలయం వద్ద నిర్వహించారు. కాకర సాయిబాబు, నూనె వెంకటేశ్వరరావు, మార్ని రుద్ర ఉమామహేశ్వరరావు, కోరా వీర్రాజు చౌదరి, ఉండేటి వీరరాఘవులు గ్రామస్తులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత..



**తణుకు (మనసులో మాట) అక్టోబర్ 30..** తణుకు టీడీపీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే ఆరమిల్లి రాధాకృష్ణ ఆదేశల మేరకు కూటమి నాయకుల ఆధ్వర్యంలో గురువారం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి తణుకు నియోజకవర్గానికి చెందిన 68 మంది సభ్యులకు గానూ రూ.29,61, 684ల చెక్కులను లబ్ధిదారులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మండలాల పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎంల భద్రతకు చర్యలు

**-జిల్లా కలెక్టర్ షణ్మోహన్**



**కాకినాడ (మనసులో మాట), అక్టోబర్ 30:** ఈవీఎం, వీవీపాట్స్ (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్) భద్రతకు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. గురువారం కాకినాడ కలెక్టర్ కార్యాలయం వద్దనున్న ఈవీఎం గోదామును జిల్లా కలెక్టర్ షణ్మోహన్..రెవిన్యూ, ఎన్నికలు అగ్నిమాపక, పోలీస్ శాఖల అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ఈవీఎం గోదాము భద్రతకు చేపడుతున్న చర్యలను జిల్లా కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈవీఎం, వీవీపాట్స్ భద్రతకు చర్యలు చేపట్టాలని రెవెన్యూ,ఎన్నికల శాఖల అధికారులను ఆదేశించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెల ఈవీఎం గోదాము భద్రతను తనిఖీ చేసి, నివేదిక పంపిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట కాకినాడ కలెక్టరేట్ ఎన్నికల విభాగం డీటి ఎం. జగన్నాథం ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా దేవదాయ పాలక మండళ్ళ కమిటీలు

- సిటీలో కూటమి ఐక్యతకు ఇదే తార్కాణం
- హితకారిణి చైర్మన్ గా డాక్టర్ యాళ్ళ ప్రదీప్ సుకుమార్
- కోటిలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గా కొయ్యల రమణ
- పుష్కరాల నాటికి దేవస్థానాలు అభివృద్ధి చేసి భక్తులకు సదుపాయాలు కల్పించాలి
- వ్యక్తిగతంగా పేరు తెచ్చుకోవాలి - ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 30:** రాజమహేంద్రవరం నగరంలో ప్రతిష్ఠాత్మక హితకారిణి సమాజం ట్రస్టు చైర్మన్ గా డాక్టర్ యాళ్ళ ప్రదీప్ సుకుమార్, శ్రీ ఉమా కోటిలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గా కొయ్యల రమణ నియమితులయ్యారని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) ప్రకటించారు. స్థానిక తిలక్ రోడ్డులోని నగర టీడీపీ కార్యాలయంలో గురువారం కమిటీలను ప్రకటించిన అనంతరం ఆయన మాట్లాడుతూ చైర్మన్లతో పాటు కూటమిలోని టీడీపీ, జనసేన, బీజేపీ వారితో మొత్తం 11 మంది వంతున సభ్యులను నియమించామని చెప్పారు. రాజమండ్రి నగరంలోని 14 దేవదాయ ధర్మదాయ శాఖ ఆధీనంలోని ఆలయాలకు కమిటీలు ఉండగా ఇంత వరకు 12 కమిటీలు వేశామని, త్వరలో చందా సత్రం, శ్రీ గౌతమీ జీవకారుణ్య సంఘం చైర్మన్లు, సభ్యులను నియమిస్తామని ఆయన తెలిపారు. రాజమండ్రి క్షేత్ర పాలకుడు శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానం చైర్మన్ ను నియమించినా పునః పరిశీలనకు వెళ్ళిందని ఆయన వివరించారు. ఇప్పుడు నియమించిన ఈ రెండు కమిటీలు నవంబరులో ప్రమాణ స్వీకారం చేస్తాయని తెలిపారు. రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో లేని విధంగా ముందుగా రాజమండ్రి సిటీలో ఎండోమెంటు కమిటీలను వేసుకోవడం జరిగిందని, కూటమి లోని టీడీపీ జనసేన బీజేపీ నాయకులంతా ఐకమత్యంతో, సఖ్యతతో ఒకే మాట మీద ఉండటంతో ఇది సాధ్యమైందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చెప్పారు. ఈ కమిటీల నియామకంలో సహకరించిన ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, జిల్లా బీజేపీ అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, జనసేన సిటీ ఇంచార్జి అనుశ్రీ సత్యనారాయణ, కార్పొరేషన్ అధ్యక్షుడు వై శ్రీను, టీడీపీ కుటుంబ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రానున్న పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని ఎండోమెంటు కమిటీలు వేస్తున్నామని, దేవస్థానాలు అభివృద్ధి చేసి, వాటి ఆస్తులను పెంచాలని, పుష్కర యాత్రికులు, భక్తులకు సదుపాయాలు కల్పించాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు సూచించారు. తద్వారా చైర్మన్లు, సభ్యులు వ్యక్తిగతంగా కూడా బాగా చేశారనే విధంగా మంచి పేరు తెచ్చుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

**హితకారిణి సమాజం సభ్యులు వీరే..**

ఆదిరెడ్డి వీర వెంకట సత్యనారాయణ, బండారు శ్రీనివాసరావు, మేడపాటి సాయి భాగ్యలక్ష్మి, కూచర్లపాటి లలిత రాణి, గుణ్ణం శ్యామ్ సుందర్, చెరుకుమల్లి అనంత సత్య నాగవల్లి, కొడమళ్ళ శ్రీనివాసరావు, మంచెం విజయకుమార్, తణుకు శేషు కుమారి, కిలారి వెంకట నాగలక్ష్మి ఉన్నారు.

కోటిలింగేశ్వర స్వామి దేవస్థానం సభ్యులు..

పిల్లి ప్రసాద్, జొన్న సత్యవతి, అలజంగి దేవుడు, నిమిషకవి వెంకటేశ్వరరావు, గుబ్బల గంగా భవాని, జీవీఆర్ రెడ్డి, తోట కిరణ్, ముద్దుకూరి అనురాధ, ముంగండ త్రివేణి, సమ్మంగి లక్ష్మీదుర్గ ఉన్నారు.

### జ్యోతుల నవీన్ ను కలిసిన జగ్గంపేట

# కాపు సంక్షేమ సంఘం నూతన కమిటీ



**జగ్గంపేట (మనసులోమాట) అక్టోబర్ 30..** స్థానిక రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ ను జగ్గంపేట కాపు సంక్షేమ సంఘం నూతన అధ్యక్షులు మీసాల చినబాబు ఆధ్వర్యంలో నూతన కమిటీ సభ్యులందరూ మర్యాదపూర్వంగా కలిశారు. వారిని జ్యోతుల నవీన్ ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసి సంఘాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మండలం టిడిపి అధ్యక్షులు జీను మణిబాబు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు దేవరపల్లి మూర్తి, జగ్గంపేట మండల తెలుగు యువత అధ్యక్షులు రాయి సాయి, కాపు సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు జీను పెద్దరాంబాబు, దవులూరి ఈశ్వరరావు, ఉపాధ్యక్షులు మారిశెట్టి రాధా, తులా నరసింహారావు, ప్రధాన కార్యదర్శి తోలేటి సూర్యనారాయణ, కోశాధికారి భైరవ స్వామి, కార్యనిర్వాహక కార్యదర్శిపుర్రే సూరన్న, గేడ్డమూరి బాబ్జి, తదితరులు పాల్గొన్నారు.

### రాజకీయాలను పక్కనపెట్టి ఏలేశ్వరం అభివృద్ధి కోసం

# అందరూ కలిసి కట్టుగా పనిచేయాలి...


- తాను పుట్టిన ఊరు ఏలేశ్వరం అని ఈ ఊరినే ఆధునిక సౌకర్యాలతో తీర్చిదిద్దమే తన ప్రధాన లక్ష్యం....
- పట్టణంలో రోడ్లు డ్రైనేజీలు పార్కు విద్యుత్ సదుపాయాలకి నాలుగు కోట్ల రూపాయలు నిధులు ఖర్చు చేయండి...
- ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ...




**ఏలేశ్వరం (మనసులో మాట) అక్టోబర్ 30..** ఏలేశ్వరం మున్సిపల్ చైర్పర్సన్ అలమండ సత్యవతి చలమయ్య అధ్యక్షతన గురువారం నిర్వహించిన మున్సిపల్ సర్వసభ్య సమావేశానికి ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో పట్టణ అభివృద్ధి కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించి, రోడ్లు, డ్రైనేజీలు, పార్కులు, విద్యుత్ సదుపాయాల విస్తరణ వంటి మౌలిక వసతుల కల్పన తో పాటు పట్టణాభివృద్ధికి సంబందించిన సుమారు నాలుగు కోట్ల రూపాయల నిధులు ఖర్చు చేయాలని కౌన్సిల్ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేసి ఆమోదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ, రాజకీయాలను పక్కనబెట్టి ఏలేశ్వరం అభివృద్ధి కోసం అందరూ కలసి పని చేయాలి. తన పుట్టిన ఊరు ఏలేశ్వరాన్ని ఆధునిక సౌకర్యాలతో తీర్చిదిద్దడమే తన ప్రధాన లక్ష్యం అని అన్నారు. రాష్ట్ర పురపాలక శాఖ కాకినాడ జిల్లా ఇంచార్జ్ మంత్రి ఎం.నారాయణ తో మాట్లాడి పాత బీ పీ ఎస్ 2019, ఎల్ ఆర్ ఎస్ కి సంబంధించిన 2020 సంవత్సరాలలో వచ్చిన గ్రాంట్ల ద్వారా 3 కోట్ల రూపాయలను ఏలేశ్వరం మున్సిపాలిటీకి తీసుకురావడంలో కృషి చేసిన ఎమ్మెల్యే సత్యప్రభ మున్సిపల్ పాలకవర్గ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. గత వైసీపీ పార్టీ ప్రభుత్వం ఏలేశ్వరం నగర పంచాయతీ అభివృద్ధికి ఏ కోసనా నోచుకోలేదని అయితే తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత నగరాభివృద్ధికి విశేషంగా కృషి జరుగుతుందని కౌన్సిలర్ బొదిరెడ్డి గోపాలకృష్ణ ఎలియాస్ గోపి సభకు తెలిపారు. ప్రత్యేకంగా ప్రత్తిపాడు ఎమ్మెల్యేగా ఎన్నికైన 15 నెలలకు మొట్టమొదటి సారిగా నగర పంచాయతీ సాధారణ సమావేశంలో పాల్గొనడం కౌన్సిల్స్ లందరికీ చాలా సంతోషంగా ఉందని అంతేగాక రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కి ఈ మున్సిపాలిటీ గురించి వివరించి మూడు కోట్ల రూపాయల పాత నిధులను సమకూర్చిన ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా కి కౌన్సిల్ సమావేశం ఏకగ్రీవంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వైసిపి పార్టీకి చెందిన మాజీ ఎంపీపీ ప్రస్తుత కౌన్సిలర్ వైస్ చైర్మన్ శిడగం త్రివేణి వెంకటేశ్వరరావు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ కి దుస్సాల్వా కప్పి పూలదండ వేసి ఘనంగా సన్మానించారు. ఈ కౌన్సిల్ సమావేశంలో వైస్ చైర్పర్సన్ సిడగం త్రి వేణి మరో వైస్ చైర్మన్ మశిర బుజ్జి కౌన్సిలర్లు బదిరెడ్డి గోవింద్ బాబు బోధిరెడ్డి గోపాలకృష్ణ ( గోపి ) పెంద్రా శ్రీను కొనాల వెంకటరమణ అలమండ చలమయ్య కోరాడ రామ లక్ష్మి దేవి రొట్ట చిట్టీ గౌరి సామంతుల హైమావతి మూది నారాయణ స్వామి సుంకర హైమావతి బదిరెడ్డి వెంకటరమణమ్మ యండగుండి నాగబాబు కోఆప్షన్ నెంబర్లు వాగు బలరామ్ దాకమూరి వెంకటరమణ కుమారి మున్సిపల్ కమిషనర్ పి సూర్య ప్రకాశ రావు మేనేజర్ జ్ఞాన ప్రకాష్ ఆర్ ఇ రాజవ్ సెనటరీ ఇన్సక్టర్ కుమార్ రాజా సీనియర్ అసిస్టెంట్ శేషు రాజు ఎలక్ట్రికల్ అసిస్టెంట్ ఇంజనీర్ ఎం. సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రేలంగి లో ఉచిత వైద్య సేవలు





**తణుకు /ఇరగవరం (మనసు లో మాట) అక్టోబర్ 30..** తణుకు నియోజకవర్గం ఇరగవరం మండలం రేలంగి గ్రామంలో తణుకు ఎమ్మెల్యే ఆరమిల్లి రాధాకృష్ణ ఆద్వర్యంలో ప్రగడ చారిటబుల్ ట్రస్ట్ వారి ప్రగడ అప్పారావు, ప్రగడ శ్రీను ఆధ్వర్యంలో 11వ. సేవ కార్యక్రమం లో భాగంగా రేలంగి గ్రామంలో సంఘం పాక ఉమార్ అలీషా పీఠం లో ఉచిత కంటి మరియు స్త్రీల సంబంధిత సమస్యలు పై కంటి డాక్టర్: వి. ఆదిత్య రెడ్డి , తణుకు గీత హాస్పిటల్ స్త్రీల డాక్టర్: డి. సాయి మేఘన వారి చే ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ క్యాంపులో సుమారుగా 200 మంది పైగా ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంలో ప్రగడ అప్పారావు , ప్రగడ శ్రీను మీడియాతో మాట్లాడారు.



# సమగ్ర సర్వే

## పాలు గ్రామాలలో పంట నష్టాలను పరిశీలించిన ఎం.ఎల్.ఎ.వరుపుల సత్యప్రభ

**ప్రత్తిపాడు (మనసులోనిమాట) అక్టోబరు 30...** మొంథా తుఫాన్ ప్రభావంతో ప్రత్తిపాడు మండలంలోని ధర్మవరం, పెద్దిపాలెం గ్రామాల్లో భారీ ఈదురుగాలులు, వర్షాల కారణంగా దెబ్బతిన్న పొలాలను. పరిశీలించేందుకు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ స్వయంగా సందర్శించారు. పత్తి, వరి పంటలతో పాటు అరటి, బొప్పాయి, ఆకుకూరలు, కూరగాయల పంటలు కూడా నష్టపోయిన పరిస్థితిని ఎమ్మెల్యే పరిశీలించి, స్థానిక రైతులు, వ్యవసాయ అధికారులు నుంచి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ, నియోజకవర్గ వ్యాప్తంగా తుఫాన్ తాకిడికి గురైన ప్రాంతాల్లో పంట నష్టాన్ని పూర్తి స్థాయిలో అంచనా వేయాలని, అధికారులకు సూచించారు ప్రాథమికంగా చాలా రకాల పంటలు నష్టపోయిన విషయం గమనించామని, పూర్తి నివేదిక అందిన వెంటనే రైతుల నష్టాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. ప్రభుత్వం అండగా ఉంటుందని, ఏ ఒక్క రైతు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే సత్యప్రభ హామీ ఇచ్చారు. తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన రైతుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారుఆమె వెంట కూటమి నాయకులు కార్యకర్తలు అధికారులు ఉన్నారు.

### పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో

# విజిలెన్స్ వాక్ థాన్




**గండేపల్లి (మనసులో మాట) అక్టోబర్ 30..** సూరంపాలెంలోని పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో విజిలెన్స్ అవేర్ నెస్ వీక్ -2025 సందర్భంగా సంస్థ ఉద్యోగులు రామేశ్వరంపేట జంక్షన్ వరకు వాక్ థాన్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీఎం పవన్ కుమార్ మాట్లాడుతూ అవినీతిని నిరోధించడమనేది మనందరి భాద్యతని, ప్రతి పౌరుడు అవినీతిని అంతమొందించడంలో తమవంతు కృషి చేయాలని, ప్రతి ఒక్కరూ ఇలా పూనుకున్నప్పుడు అవినీతి భూతాన్ని తరిమికొట్టగలమని, ఎవరైనా కేంద్ర ప్రభుత్వ అధికారులు అవినీతికి పాల్పడితే 'పిడిపి 'చట్టం ద్వారా సంబంధిత అధికారులకు, విజిలెన్స్ కమిషన్ కు ఫిర్యాదు చేయవచ్చునని పేర్కొన్నారు. ప్రజలంతా తమ వంతు కృషిచేసి అవినీతికి వ్యతిరేకంగా పోరాడి దేశాన్ని ముందుకు తీసుకు వెళ్ళవలసిందిగా తెలిపారు. చిన్నపిల్లలలో విద్యార్థి దశ నుండి అవినీతి గురించి, దేశ సమగ్రత గురించి అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ర్యాలీలో అవినీతికి వ్యతిరేకంగా ప్రదర్శించిన "అవినీతి వద్దు నిజాయితీ ముద్దు", "అవినీతి సొమ్ము నిలువదు నమ్ము", "చేయి చేయి కలుపుదాం అవినీతిని తరుముదాం" తదితర నినాదాలు పలువురిని ఆకొట్టుకోవడమే కాక ఆలోచింపచేసాయి. ఈ కార్యక్రమంలో మేనేజర్లు నవీన్, కోటేశ్వరరావు, మహేష్ పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

### మత్స్యకారుల ప్రాణాలకు మృత్యువుగా ఉన్న బ్రిడ్జి

# నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలి

- సముద్రంలో గల్లంతై మృతి చెందిన సాయి కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలి....
- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్ డిమాండ్...



**కాకినాడ (మనసులో మాట) అక్టోబర్ 30..** కాకినాడలో బీచ్ రోడ్ లో కుంభాభిషేకం గుడి వద్ద బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని మత్స్యకారుల గురువారం ఉదయం 6 గంటల నుండి రహదారుల దిగ్బంధించి ఆందోళన వ్యక్తం చేసారు. మత్స్యకారులు చేస్తున్న ఆందోళనకు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్ మద్దతు తెలియజేసారు. ఈ సందర్భంగా తోకల ప్రసాద్ మాట్లాడుతూ ఏళ్ల తరబడి మత్స్యకారులు జీవనోపాధి చేపల వేటకు వెళ్లడం అని. వారు తెల్లవారు జాము నుండే వేటకు వెళ్లే సమయంలో బోట్ల నుండి వెళ్లేటప్పుడు కుంభాభిషేకం గుడి వద్దనున్న బ్రిడ్జి కింద నుంచి వెళ్తుండగా బ్రిడ్జి హైట్ నిర్మాణం తక్కువగా ఉండడం కారణంగా అనేక ప్రమాదాలు జరిగి బోట్లు గుద్దుకుని కార్మికుల కిందపడి మృతి చెందుతున్నారని, కొత్త బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టాలని అనేకసార్లు ప్రజాప్రతినిధులకి తెలియచేసిన పట్టించుకోలేదని అన్నారు. ఈ పరిస్థితుల్లో ప్రమాదానికి గురైన మత్స్యకారులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. మత్స్యకార గంగపుత్రులు చేపల వేట మాత్రమే తెలుసు అని రాజకీయాలు రావని తమ మత్స్యకారులంతా ప్రమాదాలకు గురై చనిపోతున్నారని ఆవేదనలో ఈ నిరసన తెలియజేస్తున్నారని ఈ నిరసనలో ఏ రాజకీయ ప్రమేయాలు లేవని నూతన బ్రిడ్జి నిర్మాణం జరిగే వరకు మత్స్యకారులకు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వారికి అండగా ఉంటుందని తోకల ప్రసాద్ అన్నారు. మత్స్యకార గంగపుత్రులకు ప్రజాప్రతినిధులు బ్రిడ్జి నిర్మాణాన్ని త్వరితగతను పూర్తిచేసి మత్స్యకారుల ప్రమాదాల నుండి కాపాడాలని కుటుంబాలను ఆదుకోవాలని ఆయన అన్నారు. మొంధా తుఫాను కారణంగా గల్లంతయి మృతి చెందిన సాయి కుటుంబాన్ని ఆదుకొని ప్రభుత్వం వారికి ఆర్థిక సహాయాన్ని అందించాలని ఆయన విజ్ఞప్తి చేసారు. బ్రిడ్జి నిర్మాణం కోసం మత్స్యకారుల చేస్తున్న ఆందోళన నిరసనకు కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు కొండబాబు విచ్చేసి బ్రిడ్జి నిర్మాణం సెలక్షన్ అయిందని, ఈ బ్రిడ్జి నిర్మాణాన్ని నవంబర్లో ప్రారంభిస్తామని బ్రిడ్జి పూర్తి చేసేందుకు నేను చొరవ తీసుకుంటానని మత్స్యకారులకు హామీ ఇచ్చారని ఆయన అన్నారు. ఎమ్మెల్యే కొండబాబు హామీతో మత్స్యకారులు నిరసన విరమింప చేశారని ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో అర్జున్,ప్రసాద్, రాజు, లోవా, కుమార్, బద్రి, సింహాద్రి, కిరణ్, సాంబయ్య, యోహాను, మోసే, తదితరులు పాల్గొన్నారు.



పార్క్ కూలీల ప్రాణాలకు భరోసాగా

## ఈఎస్ఐ వర్తింప చేయాలి

**కాకినాడ(మనసులో మాట) అక్టోబర్ 30:** ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీసీయూ అనుబంధ సంఘం పార్క్ కమిటీ సమావేశం బుధవారం సాయంత్రం గాంధీ నగర్ పార్క్ లో ఏ.నారాయణమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోక ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుళాయి చెరువు పార్కు, గాంధీ నగర్ పార్కులలో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికులకు, మొక్కలను ట్రిమ్మింగ్ చేస్తున్న కార్మికుల ప్రాణాలకు రక్షణ కరువైందని, విషపూరితమైన పాములు, పురుగులు, కొర్రె సీమల వల్ల ప్రమాదాలకు గురి అవుతున్నారని, గొర్రె చీమలు కొట్టడంతో చేతులు దద్దుర్లతో వాపులు వస్తున్నాయని చికిత్స నిమిత్తం ప్రైవేటు హాస్పిటల్ పాలవుతున్నారని, పనిచేస్తున్న పని ప్రదేశాల్లో ప్రమాదాలు జరుగుతున్న కనీసం వారి ప్రాణాలకు భరోసాగా ఈఎస్ఐ సౌకర్యం వర్తింప చేయడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పార్కుల కాంట్రాక్టర్ శ్రీ లక్ష్మీ గణపతి ఏజెన్సీ కనీసం కార్మికులకు ఈఎస్ఐ సౌకర్యం కల్పించడం వర్తింప చేయాలని,ఈపిఎఫ్, ఈయస్ ఐ సౌకర్యం కల్పించడంపై అలసత్వాన్ని విడనాడాలని ఆయన అన్నారు. కాకినాడ నగరపాలక సంస్థ మున్సిపల్ కార్పొరేషన్ నుండి కార్మికులకి 16,800 మంజూరు చేస్తున్న కేవలం వారికి 9000 వేల రూపాయలు మాత్రమే జీతాలు ఇస్తున్నారని, చాలీచాలని జీతాలతో పనిచేస్తున్న సూపర్వైజర్ కార్మికులపై పనిభారం మోపి వేధింపులకు గురి చేస్తుందని ఆయన అన్నారు. శానిటేషన్ కార్మికులకు ప్రమాదాలు జరిగితే శ్రీ లక్ష్మీ గణపతి ఏజెన్సీ కాంట్రాక్టే బాధ్యత వహించవలసి వస్తుందని ప్రసాద్ హెచ్చరించారు. కార్మికుల జీతాలు పెంచాలని ఈపీఎఫ్, ఎస్ ఎస్ సౌకర్యం కల్పించాలని లేకుంటే భవిష్యత్తు ఉద్యమ కార్యచరణ చేపడుతామని ప్రసాదన్నారు. సమావేశం అనంతరం యూనియన్ కన్వీనర్ గా వి. నాగలక్ష్మి, కో కన్వీనర్ గా ఏ. నారాయణమ్మ, కమిటీ సభ్యులుగా కే .చిట్టమ్మ,కె. విజయలక్ష్మి, కే నాగమణి, ఏ చిన్నారి, ఎన్ రత్నం, ఆర్ నాగలక్ష్మి లను కమిటీగా ఎన్నుకోవడం జరిగిందన్నారు.

## పంట నష్టం 55 శాతం

రైతులు నష్ట పరిహారం దరఖాస్తు చేసుకోండి



**కపిలేశ్వరపురం (మనసులో మాట) అక్టోబర్ 30..** కపిలేశ్వరపురం మండలం లోని గ్రామాల్లో 55 శాతం వరిపంట రైతాంగం నష్టపోయినట్లు గురువారం మండల వ్యవసాయ అధికారి బలుసు'రవి మీడియాకు తెలిపారు. మాన్తా తుఫాన్ కారణంగా మండలం లో వరి సాగు అయిన 6602 హెక్టార్ల వరి పంట లో సుమారుగా 55% అనగా 3882 హెక్టార్ల వరి పంట వెన్ను విరిగి,నీట మునిగి నేలకొరిగి నీట మునిగి పాడయ్యే అవకాశం ఉందని క్షేత్ర స్థాయిలో సిబ్బంది తో పర్యటించి అంచనా వేసినట్లు ఆయన తెలిపారు.రైతులు పొలం లో మిగిలిన పంట ను రక్షించుకోవడానికి ప్రయత్నం చేయాలని దీనికోసం నీరు బయటకు పోవుటకు కాలువలు ఏర్పాటు చేసుకోవాలనీ తెగుళ్ల వృద్ధి చెందకుండా ప్రాపికోనజోల్ 1.2మిలి లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని అలాగే పంటలో గింజ గట్టిపడే దశలో ఉన్న పంట అధిక వర్షాలకు గురి అయితే పొలంలో నీరు అంతర్గత కాలువల ద్వారా తొలగించాలి. నిరంతర వర్షాల వల్ల గింజలోనిద్రావస్థ తొలిగి నిలబడి ఉన్న మరియు పడిపోయిన చేలలో మొలక వచ్చే అవకాశం ఉన్నది. కోత దశలో నిలిచిన లేదా పడిపోయిన పంటలో కంకిలో మొలకలు కనపడితే, 5% ఉప్పు ద్రావణం (50 గ్రాములు కల్లు ఉప్పు లీటరు నీటి లో కలిపి పిచికారీ చేయాలి. ఇది మొలకెత్తడాన్ని మరియు రంగు మారడాన్ని తగ్గిస్తుంది అని రైతులకు సూచించారు

రైతులెవరూ అధైర్య పడవద్దని పంట నష్టపరిహారం అంచనా కోసం గ్రామ స్థాయి బృందాలు పొలాలను పరిశీలించి నమోదు చేస్తారని తెలియజేస్తున్నాము ప్రభుత్వ ఉత్తర్వులప్రకారం 33% కంటే అదనంగా నష్టపోతే ఒక హెక్టారుకు 25 వేల పరిహారం అందుతుందని ఇది ఈ పంట నమోదు చేసుకున్నవారికి ఇస్తామని మండల వ్యవసాయ అధికారి బి రవి తెలియజేశారు నేలటూరు వెదురుమూడి ,కపిలేశ్వరపురం తదితర గ్రామాల్లో పర్యటించి రైతులకు సూచనలు చేశారు పంట నష్ట పరిహారం కోసం రైతులు తమ ఆధార్ కార్డ్, పాస్బుక్ జిరాక్స్ ,కౌలు కార్డ్, బ్యాంక్ అకౌంటు కాపీలు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు,వ్యవసాయ కూలీలు వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

మొంథా తుఫాన్ వల్ల అన్నదాతలకు తీరని నష్టం ముందస్తు చర్యలతో

# ప్రజలకు ఇబ్బందులు తప్పించాం

**- కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**



**ఆత్రేయపురం (మనసులో మాట) అక్టోబర్ 30..** మొంథా తుఫాన్ రైతులకు తీవ్ర నష్టం జరిగినప్పటికీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దార్శనికతతో తీసుకున్న ముందస్తు చర్యల వల్ల సామాన్య ప్రజలకు ఎటువంటి పెద్ద ఇబ్బందులు కలగలేదని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. గురువారం క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ, పూరిగుడిసెలు, రేకుల షెడ్లు, శిథిల భవనాల్లో నివసిస్తున్నవారిని పునరావాస కేంద్రాలకు తరలించడంతో ప్రాణ నష్టం జరగలేదని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు అనుభవం, పరిపాలన నైపుణ్యంతో ప్రజలు సురక్షితంగా బయటపడ్డారని అన్నరు. పునరావాస కేంద్రాల్లో తాగునీరు, భోజనం, అవసరమైన సదుపాయాలను అందజేయడం జరిగిందని చెప్పారు. అధికారులను సమాయత్తం చేయడంతో యంత్రాంగం చురుకుగా పని చేసి ప్రజల్లో అవగాహన కల్పించిందని వివరించారు. తుఫాను కారణంగా దెబ్బతిన్న చెట్లు, విద్యుత్ స్తంభాలు, హోర్డింగులు తొలగించి విద్యుత్ పునరుద్ధరణకు చర్యలు తీసుకున్నమన్నరు. కొత్తపేట నియోజకవర్గంలో సుమారు 10 వేల ఎకరాల్లో వరి పంట, 1500 - 2000 ఎకరాల్లో అరటి, బొప్పాయి, కూరగాయలు, పూల తోటలు దెబ్బతిన్నాయని . ఈ నష్టానికి ప్రభుత్వం ఎకరాకు వరి పంటకు రూ.8,000, అరటికి రూ.14,000, కూరగాయలు, పూలతోట లకు రూ.10,000 పరిహారం అందజేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. మంగళవారం తుఫాను సంభవించగానే బుధవారం ఉదయాన్నే ముఖ్యమంత్రి స్వయంగా ఓడలరేవు ప్రాంతానికి వచ్చి పునరావాస కేంద్రాలను సందర్శించి ప్రజలతో మాట్లాడినట్లడి. పునరావాస కేంద్రాల్లో నివసిస్తున్న కుటుంబాలకు ప్రభుత్వం మనిషికి రూ.1,000, కుటుంబానికి రూ.3,000,అలాగే నిత్యవసర వస్తువులు పంపిణీ చేయడం ప్రారంభించిందన్నారు. తుఫాను సమయంలో ప్రజలను రక్షించడంలో కీలక పాత్ర పోషించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, అలాగే సహకారం అందించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కి బండారు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ప్రజా సేవలో ముందుండి పనిచేసిన ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. కొత్తపేట నియోజకవర్గ రైతాంగాన్ని ఆదుకోవడానికి ప్రభుత్వం తరపున అన్ని విధాల కృషి చేస్తామని, ప్రతి నష్టపోయిన రైతుకు సరైన పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుత్తుల రాంబాబు, పల్లి యేసు, జక్కంపూడి బాలాజీ, కొప్పిశెట్టి ప్రసాద్, కాసా సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పేద కుటుంబానికి గృహం లక్ష్యంగా...

**ప్రభుత్వం సంకల్పబద్ధంగా ముందుకు - కలెక్టరేట్‌లో రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ డైరెక్టర్ ప్రియా సౌజన్య సమీక్ష**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 30:** రాష్ట్రంలో ఇల్లు లేని ప్రతి పేద కుటుంబానికి స్వంత గృహం కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం సంకల్పబద్ధంగా ముందుకు సాగుతోందని రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ డైరెక్టర్ ప్రియా సౌజన్య అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ డైరెక్టర్ ప్రియా సౌజన్య గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా హౌసింగ్ ప్రధాన అధికారి కార్యాలయాన్ని సందర్శించి, గృహ నిర్మాణ సంస్థ పని తీరుపై సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు డైరెక్టర్ ఎన్ బుజ్జి, జిల్లా హౌసింగ్ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలో జరుగుతున్న గృహ నిర్మాణ కార్యక్రమాలపై సమగ్ర వివరాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ప్రియా సౌజన్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్లు లేని పేదలకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన - గ్రామీణ (2.0) పథకం ద్వారా గృహ నిర్మాణం వేగవంతం చేయటానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పేదల సంక్షేమం దిశగా ఈ పథకం విజయవంతంగా అమలవుతోందని తెలిపారు. అర్హులైన కుటుంబాలు తమ ప్రాంతంలోని గృహ నిర్మాణ శాఖ ఏఈ కార్యాలయాలు లేదా గ్రామ సచివాలయ ఇంజినీరింగ్ సహాయకుల ద్వారా ఆవాస్ ప్లస్ యాప్‌లో దరఖాస్తులు సమర్పించవచ్చని ప్రియా సౌజన్య వివరించారు. జిల్లాలో మూడు లక్షల గృహ ప్రవేశాలు పూర్తి చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, గృహ నిర్మాణం పేదల జీవన ప్రమాణాలను మార్చే దిశగా పెద్ద మలుపు తీసుకు వస్తుందన్నారు. జిల్లాలో ప్రభుత్వం నిర్దేశించిన మూడు లక్షల గృహ ప్రవేశాల లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకుని హౌసింగ్ శాఖ వేగవంతంగా చర్యలు కొనసాగిస్తోందని జిల్లా హౌసింగ్ అధికారి ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్ బుజ్జి తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 10,794 గృహాల లక్ష్యానికి 7,394 గృహాలు పూర్తయ్యి 69 శాతం పురోగతి సాధించామని తెలిపారు. మిగిలిన 3,400 గృహాలను నవంబరు చివరి నాటికి పూర్తి చేయడానికి అన్ని నియోజకవర్గాల హౌసింగ్ ఇంజనీర్లు, సిబ్బంది సమన్వయంతో పని చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ ఎన్ బుజ్జి, కార్య నిర్వాహక ఇంజనీర్ సీహెచ్ వేణుగోపాలస్వామి (కొవ్వూరు డివిజన్), రాష్ట్ర హౌసింగ్ జేపీసీ అధ్యక్షులు కేఎస్ చక్రవర్తి, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కూలిన ఇంటి బాధితులకి నిత్యావసర సరుకులు పంపిణీ



**కిర్లంపూడి (మనసులోమాట) అక్టోబర్ 30..** మొంథా తుపాను ప్రభావం కారణంగా జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం పాలెం గ్రామంనికి చిక్కిరెడ్డి సోమరాజు ఇల్లు కూలిపోవడంతో ఈరోజు జగ్గంపేట జనసేన ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్ పడిపోయిన ఇంటికి వెళ్లి పరిశీలించి వారి కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేశారు అలాగే ప్రభుత్వం నుంచి తగిన సాయం అందజేసేలా కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాలెం బాబి, ధర్మపురి,గన్నిరాజు అడబాల నల్లబాబ,వర్రె శివ రామ కృష్ణా,అడబాల ఉషా కిరణ్,సమ్మిటి అయ్యప్ప,సిద్ధ తులసీరామ్ దాడి ధర్మ తదితరులు పాల్గొన్నారు

# సైన్స్ ఎక్స్పోసిన్ అండ్ ఎడ్యుకేషనల్ టూర్ -2025 కు తణుకు నుంచి ఎంపిక



**తణుకు (మనసులో మాట) అక్టోబర్ 30..** సైన్స్ ఫెయిర్ 2025 లో పి.ఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల( బాలురు) తణుకు నుంచి రాష్ట్ర స్థాయిలో పాలిషెడ్ తో ఫార్మింగ్ ద్వారా నీటి వృదను నియంత్రించ వచ్చును అనీ వివరిస్తూ అత్యుత్తమ ప్రతిభ కనబరచిన బి.సాసుపల్లి ధన భార్గవి ఆంధ్రప్రదేశ్ స్కూల్ ఎడ్యుకేషన్ మరియు ఎస్. సి. ఎ.పి తరుపున డిల్లీ లో నవంబర్ 6 నుంచి 8 వరకు 3 రోజుల పాటు జరగబోయే సైన్స్ ఎక్స్పోసిన్ అండ్ ఎడ్యుకేషనల్ టూర్ 2025 కి ఎంపిక కావటం జరిగింది. ఈ విషయాన్ని పలువురు బాలిక ను అభినదిస్తున్నారు.గైడ్ టీచర్ గా వ్యవహరించిన భౌతిక శాస్త్ర ఉపాధ్యాయురాలు జి. మాధవి లత,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె. పద్మావతి నీ.. విద్యార్థినిని తణుకు శాసన సభ్యులు అరిమిల్లి రాధాకృష్ణ,తణుకు ఎం. ఈ. ఓ ఎం-1 ఉప విద్యా అధికారిని ,నరసాపురం డివిజన్ డి. మురళి సత్యనారాయణ ఎం. ఈ. ఓ -2 బి. ఆంజనేయులు, పాఠశాల ఎస్. ఏం. సి సభ్యులు పాల్గొని అభినందించారు.

# మోంథా తుపాన్ బాధితులకు కేటీసీ విద్యా సంస్థ నుంచి సహాయం



**కాకినాడ (మనసులో మాట):** మోంథా తుపాన్ ప్రభావంతో కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలోని ఉప్పాడ పరిసర ప్రాంతాల్లో సముద్ర కోతకు గురై తీవ్ర నష్టం చవిచూసిన సుమారు 150 కుటుంబాలకు కేటీసీ విద్యా సంస్థ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సేవా కార్యక్రమంలో కేటీసీ విద్యా సంస్థ అధినేత డాక్టర్ ప్రవీణ్ చక్రవర్తి, ఆయన సోదరి సౌమ్య, సోదరుడు సోనీ పాల్గొని బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ“మోంథా తుపాన్ వల్ల నష్టపోయిన కుటుంబాలకు మా వంతు సహకారంగా కేటీసీ విద్యా సంస్థ తరఫున నిత్యావసర సరుకులు అందించాం. ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ అండగా నిలవడం మా సంస్థ ధ్యేయమన్నారు. కరోనా సమయంలో కూడా అనేక గ్రామాల్లో వందలాది కుటుంబాలకు ఆహారం, నిత్యావసర సరుకులు అందించాం. ఇలాంటి సేవా కార్యక్రమాల్లో కేటీసీ ఎల్లప్పుడూ ముందుంటుంది,” అని అన్నారు. డాక్టర్ రమ్య (కిరణ్ విలాస్ క్లినిక్) మాట్లాడుతూ తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో అవసరమైన మందులు, ప్రాథమిక వైద్య సహాయం మరియు ఆరోగ్య సేవలను అందించేందుకు ఏర్పాట్లు చేయబడ్డాయి. అవసరమైన మందులు కేటీసీ సంస్థ నాయకుల ద్వారా బాధితులకు అందజేయబడతాయని తెలిపారు. ఈ సందర్భంగా వంశి మాట్లాడుతూ కాకినాడ కలెక్టర్ మరియు మునిసిపల్ కమిషనర్ సూచనల మేరకు, నవంబర్ 1న కేటీసీ క్యాంపస్, ఉండూరు వద్ద గుర్తించబడిన 500 గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య కిట్లు పంపిణీ చేయనున్నాము. ఈ కార్యక్రమం కేటీసీ విద్యాసంస్థ సిబ్బంది, విద్యార్థులు, మరియు అనుబంధ ఇతర ఎన్జీవో బృందాల సహకారంతో జరుగుతుంది,” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్ము (జనతా ఫౌండేషన్), పీటర్ , జే (జనవికాస), మరియు ప్రవీణ్ కూడా పాల్గొని బాధిత ప్రాంతాలను సందర్శించి అత్యవసర సహాయం అవసరమైన కుటుంబాలను గుర్తించారు. రాబోయే రోజుల్లో నిత్యావసర సరుకులు, కూరగాయలు, మరియు వైద్య సహాయం అందించే ప్రణాళికను సిద్ధం చేసింది. ఈ సేవా కార్యక్రమంలో కేటీసీ విద్యా సంస్థ ప్రతినిధులు, సిబ్బంది, మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# ముమ్మిడివరంలో కోటి సంతకాల సేకరణలో వైసిపి..

**ముమ్మిడివరం (మనసులో మాట) అక్టోబరు 30:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం ఇంచార్జి పొన్నాడ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో నియోజవర్గ స్థాయి ముఖ్య నాయకులతో గురువారం ముమ్మిడివరం వైసీపీ కార్యాలయం లో సమావేశం ఏర్పాటు చేశారు, ఈ సమావేశంలో వైఎస్ఆర్సిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణను నిరసిస్తూ కోటి సంతకాల సేకరణ జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో వైసీపీ సీ ఈ సి సభ్యులు పితాని బాలకృష్ణ, కాశి ముని కుమారి, చెల్లిబోయిన శ్రీనివాస్ నియోజకవర్గ నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు, జడ్పిటిసి సభ్యులు, ఎంపీపీలు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# నందీశ్వరుని పునఃప్రతిష్ఠా మహోత్సవం



**తణుకు (మనసులో మాట) అక్టోబర్ 30..** తణుకులో కొలువైన శ్రీ పార్వతి కపర్దీశ్వర స్వామి వారి ఆలయంలో గురువారం నందీశ్వర స్వామి వారి విగ్రహ పునఃప్రతిష్ఠ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు.స్వయంభు: ఆలయంగా విరాజిల్లుతున్న ఈ ఆలయంలో మూడు రోజుల దీక్ష అనంతరం నందీశ్వర విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. వంశపారంపర్య ధర్మకర్త నల్లజర్ల వెంకన్న కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో పూజల్లో పాల్గొన్నారు. వేద పండితులు అల్లవరపు గిరి శంకర్, మధు శర్మ పాల్గొన్నారు.


# ఆయన మరణం తీరనిలోటు



**తణుకు (మనసులో మాట) అక్టోబర్ 30..** గన్నవరం కి చెందిన పారిశ్రామిక వేత్త, టిడిపి సీనియర్ నాయకులు ముక్కామల సురేంద్ర బాబు మరణం కలచి వేసిందని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భం గా కుటుంబ సభ్యులను కలిసి మాట్లాడి పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, పెనమలూరు ఎమ్మెల్యే బోడి ప్రసాద్ నివాళులు అర్పించారు.

శుభకార్యాలలో పాల్గొన్న

# మాజీ ఎమ్మెల్యే జి శ్రీనివాస్ నాయుడు



**నిడదవోలు (మనసులో మాట) అక్టోబర్ 30..** నిడదవోలు నియోజకవర్గం లో మాజీ ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు గురువారం పలు శుభ కార్యాలలో పాల్గొన్నారు. నిడదవోలు మండలం పెండ్యాల గ్రామం లో సరిపల్లి నూకరాజు మనవడు పుట్టినరోజు వేడుకల్లో, అలాగే కోరుపల్లి గ్రామ లో కోటి కాటన్ రాజు మణి ల కుమారుడు చక్రధర్ వివాహ కార్యక్రమం నాకు హాజరు అయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ, చైర్మన్ ఎంపీటీసీ సభ్యులు, గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్, ఆయా గ్రామాల వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుకు మరమ్మత్తులు చేసి, ప్రమాదాల నుండి కాపాడండి



**నిడదవోలు/ ఉండ్రాజవరం (మనసులో మాట)అక్టోబర్ 30..** భారీ వర్షాలతో గుంతలు పడి, పాడైపోయిన రోడ్డును మరమ్మతులు చేసి, ప్రమాదాల నుండి కాపాడాలని పాలంగి పంచాయితీ పరిధి లోని శ్రీ మారుతి నగర్ మహిళలు పంచాయతీ అధికారులను వేడుకుంటున్నారు. సుమారు 20 కుటుంబాలు నివాసముంటున్న, స్పందన మానసిక వికలాంగుల రోడ్డు, కొండాలమ్మ గుడి ముందు వున్న రోడ్డు, వాటర్ లైన్ వేసిన అనంతరం సరిగా పూడిపించకపోవడంతో పాటు, కురుస్తున్న భారీ వర్షాల కారణంగా సందు రోడ్లు, అధ్వానంగా తయారయ్యాయని, గ్రామ సర్పంచ్ కు ఎన్నిసార్లు విన్నవించినా స్పందించడం లేదని, కాలనీవాసులు టి కృష్ణవేణి, కే లీల, టి భాను, ఏ గీత, జకీరా తదితరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్న చినుకు పడినా గుంతలు పడి పోతున్న రోడ్లలో మహిళలు తరచూ పడిపోతున్నారన్నారు. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ తమ కాలనీకి దూరంగా ఉండటంతో తరచు విద్యుత్ సరఫరాలో లో వోల్టేజి సమస్య, వీధి దీపాలు తక్కువగా ఉండడంతో చీకటిలో టూ వీలర్స్ స్కిడ్ అయి పోతున్నాయని వాపోతున్నారు.



## నన్నయ వీసీ ప్రసన్నశ్రీ కి రామోజీ ఎక్సలెన్స్ అవార్డు

**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 30:** ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం ఉపకులపతి ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ ప్రతిష్ఠాత్మకమైన రామోజీ ఎక్సలెన్స్ అవార్డు 2025 కు ఎంపికయ్యారు. తమ తమ రంగాలలో అత్యుత్తమ కృషి చేసి, తమ ఆదర్శప్రాయమైన విజయాల ద్వారా సమాజానికి స్ఫూర్తి నిచ్చిన ప్రముఖ వ్యక్తులను సత్కరించడానికి రామోజీ గ్రూప్ రామోజీ ఎక్సలెన్స్ అవార్డులను ఏర్పాటు చేసింది. రామోజీ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2025 కి కళ – సంస్కృతి విభాగంలో వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ ఎంపికయ్యారు. గురువారం యూనివర్సిటీలో దీనికి సంబంధించిన ఆహ్వాన ధృవ పత్రాన్ని సంస్థ ప్రతినిధులు విశ్వ ప్రతాప్, ఐవీ శ్రీనివాస సుబ్రహ్మణ్యం లు వీసీ ప్రసన్నశ్రీకి అందజేసి ఆహ్వానించారు. ఈ అవార్డు ప్రదానోత్సవం వ్యవస్థాపక చైర్మన్ రామోజీ రావు జయంతి సందర్భంగా నవంబరు 16న ఆదివారం సాయంత్రం 5.30 గంటల నుండి హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో జరుగుతుందని మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. అంతరించిపోతున్న గిరిజన భాషలకు లిపిని రుపొందించి, సమాజానికి చేసిన సేవలకు గుర్తింపుగా రూ.10 లక్షలు నగదు అవార్డు, పతకం, జ్ఞాపికతో సత్కరించనున్నారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ మాట్లాడుతూ రామోజీ ఎక్సలెన్స్ అవార్డుకు ఎంపిక కావడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఇటువంటి అవార్డులు బాధ్యతను మరింత పెంచుతాయని తెలిపారు. అధినేత రామోజీరావు జీవించిన కాలంలో తన సేవలకు నిదర్శనంగా వసుంధర అవార్డును అందించి ప్రోత్సహించారని స్మరించుకున్నారు. మహనీయుడు నేడు లేకపోయినా రామోజీ గ్రూప్స్ తనను గుర్తించి రామోజీ ఎక్సలెన్స్ అవార్డుకు ఎంపిక చేయడం హర్షనీయమన్నారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య కేవీ స్వామి, విశ్వ విద్యాలయ అధికారులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది వీసీ ప్రసన్నశ్రీ కి శుభాకాంక్షలు తెలిపారు.

## అమరావతి మండలంలోని పలు గ్రామాల్లో పంటనష్టాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే



**పల్నాడు, అక్టోబర్ 30,(మనసులో మాట):** అమరావతి మండలం యంద్రాయి,చావపాడు,మద్దూరు,వైకుంఠపురం గ్రామాల్లో తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన పంటపొలాలను పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పరిశీలించారు. పంట నష్టంతో రైతులు ఆందోళన చెందవద్దని ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రతి రైతు నష్టాన్ని అంచనా వేసి తగిన పరిహారం అందేలా చూస్తాం అని రైతులకు ఆయన ధైర్యం చెప్పారు. అధికారులు వేగంగా పంట నష్టాన్ని లెక్కించి వెంటనే నివేదిక ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, మండల నాయకులు, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## 4న తాళ్లరేవులో సామ్యూల్ సాగర్ పుట్టినరోజు వేడుకలు

## రోటరీ క్లబ్ మెగా రక్తదాన శిబిరం



**తాళ్లరేవు(మనసులో మాట), అక్టోబరు 30:** వైఎస్సార్సీపీ రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి, తాళ్లరేవు జెడ్పీటీసీ సభ్యులు దొమ్మేటి సామ్యూల్ సాగర్ పుట్టినరోజు సందర్బంగా వచ్చే నెల 4వ తేదీన మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నారు. స్థానిక క్రీం కాంపౌండ్లోని సామ్యూల్ సాగర్ స్వగృహంలో 4వ తేదీ మంగళవారం కాకినాడ రోటరీ బ్లడ్ బ్యాంక్ సిబ్బందిచే రక్తదాన శిబిరం నిర్వహిస్తారు. ఈ శిబిరంలో రక్తదానం చేసిన వారికి ఏడాది పాటు రూ.1 లక్ష ప్రమాద భీమాతోపాటు రక్తదాన సర్టిఫికెట్ను అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు సామ్యూల్ సాగర్ తెలిపారు. అత్యవసర సమయాల్లో ఎంతోమంది రక్తం లేక ప్రాణాలను కోల్పోతున్నారని. అటువంటి వారికి రక్తాన్ని అందించేందుకు ప్రతీయేటా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలియజేసారు.

# ఏలేరు జలాశయంలో వరద ఉధృతి...

**- జిల్లా కలెక్టర్ ఆదేశాలతో దిగు ప్రాంతాలకు 7175 క్యూసెక్కుల నీటిని విడుదల...**


**- ఏలేరు వరద ముప్పు... అప్రమత్తంగా ఉండాలని ఆరు మండలాల అధికారులకు కలెక్టర్ ఆదేశం..**

**- వరదనుబట్టి చర్యలు తీసుకుంటాం.... ప్రజల అప్రమత్తంగా ఉండాలి...**

**- కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్ముఖన్ సగిలి**







**ఏలేశ్వరం (మనసులో మాట) అక్టోబర్ 30..** ఏలేశ్వరం లోని ఏలేరు జలాశయంలోనికి గురువారం ఉదయం ఐదు గంటల నుండి 11 గంటల్లోగా వరద ఉధృతి 38064 క్యూసెక్కులకు చేరుకోవడంతో ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ,ఏలేరు ప్రాజెక్ట్ చైర్మన్ బస్వా వీరబాబు జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ ఏలేరు రిజర్వాయర్ ప్రాజెక్ట్ కి హుటా హుటిన గురువారం చేరుకొని పరిశీలించారు. గత నాలుగు రోజుల నుండి మొంథా తుఫాన్ కారణంగా ఏలేరు జలాశయానికి ఆవలి ఉన్న ప్రాంతాలలో సరిగ్గా వర్షపాతం నమోదు కాకపోవడంతో ఏలేరు జలాశయానికి వరద ముప్పు తప్పిందని అనుకునే లోగానే బుధవారం అడ్డతీగల మండలంలో 10.66 సెంటీమీటర్లు, వై.రామవరం మండలంలో 6.96 సెంటీమీటర్లు కొయ్యూరు మండలం లో 7.02 సెంటీమీటర్లు ,రాజోవామ్మంగి మండలంలో 3.68 సెంటీమీటర్లు మండలాలలో భారీ వర్షపాతం నమోదు కావడం తో జలాశయములోకి వరద ప్రవాహం రావడంతో ధవిలేశ్వరం ఇరిగేషన్ సర్కిల్ ఎస్.ఈ. ఈ. గోపీనాథ్ హుటా హుట్టిన ఏలేరు ప్రాజెక్టుకు ముందుగానే చేరుకున్నారు. దీంతో ప్రాజెక్ట్ అధికారులు ముందు గానే జిల్లా కలెక్టర్ ని సంప్రదించి 5650 క్యూసెక్కుల నుండి 6వేల 550 క్యూసెక్కుల నీటిని ఆ తర్వాత 7175 ల క్యూసెక్కుల నీటిని దిగువ ప్రాంతాలకు విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. జిల్లా కలెక్టర్ షణ్ముఖన్ సగిలి తో పాటు ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ హుట హుటిన గురువారం ఏలేరు జలాశయానికి చేరుకుని ప్రాజెక్టు ఉన్నతాధికారులతో పరిస్థితిని సమీక్షించారు. వరద నీటిని దిగువ ప్రాంతాలకు ఏలేరు ప్రాజెక్టు నుండి నీటిని విడుదల చేయడంతో ప్రత్తిపాడు కిర్లంపూడి జగ్గంపేట పెద్దాపురం పిఠాపురం గొల్లప్రోలు యు కొత్తపల్లి మండలాలలోని పల్లపు ప్రాంతాలళ్ళు ఏలేరు వరద నీరు ప్రవేశించే ప్రమాదం ఉన్నందున ఆయా ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఏలేరు జలాశయం పరివాహక ప్రాంతాలలో వరద ఉధృతంగా బట్టి 7 వేల నుండి ఆ పై వరకు ప్రాజెక్ట్ నుండి నీటిని విడుదల చేయవలసి వస్తుందని లేదా వరద ఉధృతను బట్టి



మరింత తగ్గించవలసి వస్తుందని ఈ క్రమంలో ఆయా మండలాల ప్రజలు రెవెన్యూ సిబ్బంది పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రాణ ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ షణ్ముగన్ సగిలి వెంట పెద్దాపురం ఆర్డివో శ్రీరమణి, ఏలేశ్వరం తాసిల్దార్ కుసరాజు ఎంపీడీవో రవి వర్మ వీఆర్వో అవసరాల కిషోర్,కూటమి నాయకులు జ్యోతుల పెదబాబు, బొదిరెడ్డి గోపి,మూది నారాయణ స్వామి,యాళ్ల జగదీష్,వెలుగుల నాని,నూకతాటి ఈశ్వరుడు, వైభోగుల సుబ్బారావు, మనీ హంస పవర్ ప్రాజెక్ట్ మేనేజర్ ప్రసాద్ ఏలేరు ప్రాజెక్ట్ కి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇది ఇలా ఉండగా ఏఇది ఇలా ఉండగా ఏలేరు జలాశయంలోనికి సాయంత్రం ఐదు గంటలకు ఈ జలాశయంలోనికి వరద ఉధృతి 12,815 క్యూసెక్కులకు తగ్గడంతో ప్రాజెక్ట్ అధికారులు ఊపిరిపించుకున్నారు. ప్రస్తుతం ఇంకా ఏలేరు జలాశయం నుండి 7175 క్యూసెక్కుల వరద నీటిని దిగువ ప్రాంతాలకు విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

## అపోలోలో 'స్ట్రోక్ అవేర్‌నెస్' ప్రోగ్రామ్



**కాకినాడ (మనసులో మాట), అక్టోబర్ 30:** ప్రపంచ స్ట్రోక్ దినోత్సవం సందర్భంగా కాకినాడ అపోలో హాస్పిటల్లో అవేర్‌నెస్ మీట్ నిర్వహిం చబడింది. ఈ కార్యక్రమంలో న్యూరో సర్జన్ డాక్టర్ మనీశ్ గార్గ్ మాట్లాడుతూ స్ట్రోక్ వచ్చినప్పుడు వెంటనే చికిత్స అందించడం ప్రాణాలను కాపాడటంలో కీలకం అని తెలిపారు. గురువారం కాకినాడ అపోలో ఆసుపత్రిలో విలేకరులతో సమావేశం నిర్వహించారు. స్ట్రోక్ లక్షణాలను గుర్తించడం, చికిత్స ఆలస్యం చేయకుండా తక్షణమే ఆసుపత్రికి చేరుకోవడం చాలా అవసరమని ఆయన చెప్పారు. "ముఖం వంకరగా మారడం, చేతులు–కాళ్లు సడిలిపోవడం, మాట్లాడే సామర్థ్యం తగ్గిపోవడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే జాగ్రత్తలు తీసుకోవాలి" అని డాక్టర్ గార్గ్ సూచించారు. కొన్ని ఫార్మలా ల ద్వారా స్ట్రోక్‌ను త్వరగా గుర్తించవచ్చని ఆయన వివరించారు.

ఈ సందర్భంగా అపోలో హాస్పిటల్స్ న్యూరో విభాగం అధిపతి డాక్టర్ వి భాస్కర్ మాట్లాడుతూ అపోలో హాస్పిటల్స్‌లో 24 గంటల అత్యాధునిక స్ట్రోక్ ట్రీట్‌మెంట్ సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. రోగులు తక్షణమే ఆసుపత్రికి వస్తే 4.5 గంటల లోపే క్లోట్ బస్టింగ్ థెరపీ ఇవ్వడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని వివరించారు. హాస్పిటల్ న్యూరోమేడిసిన్ విభాగం ఇన్‌చార్జ్ డాక్టర్ సునీల్ మాట్లాడుతూ స్ట్రోక్ బాధితులకు అవగాహన, సమయానుకూలమైన చికిత్స, పునరావాసం అత్యంత కీలకం అని చెప్పారు.సముద్ర హెల్త్‌కేర్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్‌కు చెందిన సీనియర్ మేనేజర్ (కార్పొరేట్ బిజినెస్ హెడ్) ఎన్ అంజనేయస్వామి మాట్లాడుతూ అపోలోలో రౌండ్ ద క్లోక్ స్ట్రోక్ మేనేజ్‌మెంట్ సేవలు అందుబాటులో ఉన్నాయి. ప్రజల్లో అవగాహన పెంచడం మా ప్రధాన లక్ష్యం" అని స్వామి పేర్కొన్నారు.

## మొంథా తుఫాన్ తో రైతులకు తీవ్ర నష్టం



**కాజులూరు (మనసులో మాట) అక్టోబర్ 30...** మొంథా తుఫానుతో రైతులుకు తీవ్ర నష్టం జరిగిందని మార్టేరు వ్యవసాయ పరిశోధన కేంద్ర డైరెక్టర్ డాక్టర్ పి .వి. సత్యనారాయణ తెలిపారు. గురువారం మండలంలోని నామవానిపాలెం కోలంక గ్రామాల్లో ఇటీవల సంభవించిన తుఫానుకు నేలనంటిన వరి క్షేత్రాలను కాకినాడ జిల్లా వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు విజయ కుమార్ మార్టేరు , పెద్దాపురం వరి పరిశోధన కేంద్రాల సైంటిస్టులతో కలిసి సంయుక్తంగా పరిశీలించారు. సందర్భంగా మార్టేరు వరి పరిశోధన కేంద్ర డైరెక్టర్ సత్యనారాయణ స్థానిక రైతులతో మాట్లాడుతూ గోదావరి ప్రాంతంలో అధిక దిగుబడిన సాధించే అవకాశం ఉందని అయితే వాతావరణ పరిస్థితులు తట్టుకునే వరి వంగడాలను తాము అందిస్తున్నామని గోదావరి కృష్ణా డెల్టాలో సుమారు ఐదు లక్షల 50వేల ఎకరాలలో, నూతనంగా రూపొందించిన ఎంటియు 13 18 రకాన్ని సాగు చేస్తున్నారన్నారు. ఉభయగోదావరి జిల్లాలో అధికంగా స్వర్ణ రకాల సాగు చేయడం వల్ల ప్రస్తుతం గింజ తోడుకునే దశలో ఉండగా ఈ అకాల వర్షాల వల్ల పంట అంతా నేలమట్టం అయిందని సుమారు 75% నుండి 80% వరకు నష్టం కలిగిందన్నారు. స్థానిక అధికారులు నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వం దృష్టికి వెళ్లడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు వ్యవసాయ శాఖ కమిషనర్ సంయుక్తంగా రైతులకు అధిక ఆదాయం ఇచ్చే సన్న రకాలపై దృష్టి సారించి నూతన వంగడాల సృష్టించాలని కోరారన్నారు. ఈ ప్రాంతంలో అధిక దిగుబడిన సాధించే అవకాశం ఉందని ప్రతి రైతు నూతన వంగడాలపై దృష్టి సాధించి వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సేద్యం చేయాలన్నారు. ప్రస్తుతం రైతులు ప్రకృతి వైపరీత్యాలుతో అధికంగా నష్టపోతున్నారన్నారు. ఈ ప్రకృతి వైపరీత్యాల నుండి తప్పించుకోవడానికి ప్రతి రైతు జూన్ నెలలో ఖరీఫ్ పనులు ప్రారంభించినట్లయితే నవంబర్ నెలలో కోతలు పూర్తవుతాయన్నారు. తదనంతరం రబీలో ఇబ్బందులు తగ్గుతాయన్నారు. ప్రతి రైతు ప్రకృతి వైపరీత్యాలు తట్టుకునే విత్తనాలను ఎంచుకోవాలన్నారు. మార్టేరు వరి పరిశోధన కేంద్ర డాక్టర్ శ్రీనివాస్ , వరి పరిశోధన ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ గిరిజా రాణి, డాక్టర్ దయల్ ప్రసాద్ బాబు , డాక్టర్ సీతారాం శర్మ , డాక్టర్ రామభద్రరాజు , డాక్టర్ సుధీర్ కుమార్ కరప ఏడిఏ బాబురావు మండల వ్యవసాయ అధికారి అశోక్ కోటిపల్లి డిసి దాట్ల విజయ గోపాలరాజు మాజీ సహకార సంఘాల అధ్యక్షులు దంతులూరి వెంకట నరసింహ రాజు భూపతి రాజు రామచంద్ర రాజు బొండా వెంకన్న సహకార సంఘం అధ్యక్షులు బొండా వెంకట నరసింహనాయుడు పలువురు రైతులు కౌలు రైతులు పాల్గొన్నారు.



## అన్నదాతలు కలత చెందకండి

**- కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది**

**- తడిసిన ధాన్యమూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది**

**- టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణ మూర్తి హామీ**

**కాకినాడ (మనసులో మాట), అక్టోబర్ 30 :** మొంథా తుఫాను ప్రభావంతో కరప మండల వ్యాప్తంగా భారీ వర్షాలు, గాలివానలు బీభత్సం సృష్టించాయి. పాతర్లగడ్డ, గొర్రిపూడి, కొంగోడు, పెద్దాపురప్పాడు, విజయరాయుడుపాలెం, యండమూరు, జీ భావారం, సిరిపురం, వేళంగి, కూరాడ, పెద్దకొత్తూరు, వాకాడ, వేములవాడ, కరప,పెనుగుదురు, కొరిపల్లి, జెడ్ బావారం, అరట్లకట్ట తదితర గ్రామాల్లో పంట పొలాలు నేలమట్టమయ్యాయి.మండలం లో 23 గ్రామాలలో సుడిగాలి పర్యటన చేసి నీట మునిగిన పంటపొలాలను టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణ మూర్తి పరిశీలించారు.రైతులు అధైర్య పడవద్దని ఆయన పిలుపునిచ్చారు. తడిసిన ధాన్యమూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు నష్టపోకుండా కూటమి ప్రభుత్వం అన్నివేళలా అండగా ఉంటుందని భరోసానిచ్చారు. క్రాఫ్ట్ ఇన్సూరెన్స్ చేసుకున్న రైతుల వివరాలను సేకరించి నివేదిక ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. కరప మండలంలో మొత్తం 15 వేల ఎకరాల్లో ఖరీఫ్ పంటలు సాగులో ఉండగా, వాటిలో సుమారు 3,500 ఎకరాల్లో పంటలు పడిపోయినట్లు గుర్తించామని తెలిపారు.ప్రస్తుతం పంటలు గింజ గట్టిపడే దశ నుండి పాలు నిండే దశ వరకు ఉన్నాయని, ఈ దశలో తుఫాను వల్ల భారీ నష్టం సంభవించిందని చెప్పారు. ముఖ్యంగా సిరిపురం, జెడ్ బావారం గ్రామాల్లో నష్టం తీవ్రంగా నమోదైందని వివరించారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పంటల పరిశీలనలు పూర్తి చేసి, రైతులకు తగిన సహాయక చర్యలు అందించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఇప్పటికే 18 ఆర్బీకేల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయని తెలిపారు. అన్నదాతలు కలత చెందవద్దని,కూటమి ప్రభుత్వం రైతుల అండగా నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భనలో మాజీ జెడ్పీటీసీ బుంగా సింహాద్రి, మద్దూరి స్వామి, గండి వెంకటేశ్వరరావు, చీపురుపల్లి జయేంద్ర బాబు, పంపన కన్నారావు, పులపకూర శుభ మహేష్, కొమరిశెట్టి నరసింగ రావు,అనుకుల రాంబాబు, పేపకాయల సత్తిబాబు, ఆట్ల గోవిందరాజు, వనుం నారాయణరావు, గొల్లపల్లి బుజ్జి, పలివెల జానకీరామయ్య, గంధం లక్ష్మీనారాయణ, గంటా వీరన్న చౌదరి, రెడ్డి వీర వెంకట సత్యనారాయణ, పుణ్యమంతుల అన్నవరం, జోకా అప్పలరాజు, గండి బుజ్జి, జెల్దాని నూకరాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

## కాపవరం ఉన్నత పాఠశాలలో మాక్ పోలింగ్




**అనపర్తి,( మనసులో మాట), అక్టోబరు 30..** బిక్కవోలు మండలం, జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల కాపవరం నందు, మాక్ ఎలక్షన్స్ నిర్వహించుట జరిగినది. విద్యార్థి దశ నుండి నాయకత్వ లక్షణాలను ప్రజాస్వామ్య విలువలను తెలియజేసే క్రమంలో, దేశ్ ఆప్నాయెన్ సహయోగ్ ఫౌండేషన్ సంస్థ మరియు సమగ్ర శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో యాక్టిజన్ క్లబ్ ఏర్పాటు చేయుట జరిగినదనీ, ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు మాక్ ఎలక్షన్స్ నిర్వహించుట జరిగినదనీ, ప్రధానోపాధ్యాయులు పి గోపాలకృష్ణ రావు తెలియజేశారు. విద్యార్థి అభ్యర్థులు వారి గుర్తును అందరికీ తెలియజేస్తూ, నేను ఇటువంటి మంచి కార్యక్రమాలు చేస్తాను నాకు ఓటేయండి అని ఎన్నికల మాదిరిగా ప్రచారాలు నిర్వహించారు. విద్యార్థులు గుర్తింపు కార్డుతో వచ్చి మాక్ పోలింగ్లో పాల్గొనీ సెల్ఫీలు తీసుకుంటూ ఉల్లాసంగా పాల్గొన్నారు. నామినేషన్లు, ఎన్నికల ప్రచారం, ఓటు వేయడం, ఓట్ల లెక్కింపు విధానం ఇలా ఎన్నో విషయాల పట్ల అవగాహన కలిగించుకున్నారు. 6, 7 మరియు 8వ తరగతి విద్యార్థులు ఒక్కో తరగతిలో నుండి ప్రెసిడెంట్ మరియు వైస్ ప్రెసిడెంట్ లను ఎన్నుకున్నారు. ఆరవ తరగతి నుండి ప్రెసిడెంట్ లు వైస్ ప్రెసిడెంట్ గా ఎస్. లీలా అనసూయ దేవి, ఎం హర్ష కుమార్, ఏడవ తరగతి నుండి కె.సాయిరాం,పి. సురేఖ, 8 నుండి ఏం.మౌళి మణికంఠేశ్వర్, బి రోహిత లు ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీర రాఘవరెడ్డి, టి వి ఎస్ ఎన్ రెడ్డి, వై బి యస్ ఆచార్యులు, యస్ రవి కుమార్, సి హెచ్ కోమలి , కె రవి భాస్కర రెడ్డి, డి లోవకుమారి, చైతన్య, రవి బాబు పాల్గొన్నారు.

## రాజ గోపాల్ సేవలు చిరస్మరణీయం

**ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.వి.నారాయణ**




**తణుకు (మనసులో మాట)అక్టోబర్ 30..** ఉత్తమ ఉపాధ్యాయునిగా, ప్రధానోపాధ్యాయునిగా, ఏపీటీఎఫ్ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా శాఖ అధ్యక్షులుగా, రాష్ట్ర కార్యదర్శిగా అయినపర్తి రాజగోపాల్ చేసిన సేవలు చిరస్మరణీయం అని ఏపీటీఎఫ్ పశ్చిమ గోదావరి జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి బి.వి.నారాయణ అన్నారు.గురువారం, తణుకు హౌసింగ్ బోర్డు కాలనీలో రాజ గోపాల్ ఇంటి వద్ద ఏర్పాటు చేసిన రాజ గోపాల్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు సంతాప సభకు పశ్చిమ గోదావరి జిల్లా శాఖ గౌరవాధ్యక్షులు పి.యన్.వి. ప్రసాదరావు అధ్యక్షత వహించారు. ఈ సంతాప సభలో పలువురు నాయకులు అయినపర్తి రాజగోపాల్ విద్యారంగ అభివృద్ధికి, విద్యార్థుల విద్యాభివృద్ధికి, ఉపాధ్యాయ సంక్షేమానికి, ఉపాధ్యాయ ఉద్యమానికి ఎనలేని సేవలు చేశారని కొనియాడారు.ముందుగా అయినపర్తి రాజగోపాల్ చిత్రపటానికి పూలమాలలు అలంకరించి నాయకులందరూ పుష్పాంజలి ఘటించారు.లిసభా వేదికపై ఇరగవరం ఎంఈవో ఎస్.శ్రీనివాసరావు, పశ్చిమ గోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి బి.వి.నారాయణ, కార్యదర్శి వేంద్ర రామ్ మోహన్, తూర్పు గోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సువర్ణరాజు, జిల్లా ఉపాధ్యక్షులు కండిబోయిన రాంబాబు, ఎస్.టీ.ఎఫ్ జిల్లా మాజీ అధ్యక్షులు ఎస్.వి.జాకబ్ బాబు, పూర్వ రాష్ట్ర కౌన్సిలర్ కోట రామ ప్రసాద్ ఆశీనులయ్యారు.సభా వేదిక పై ఉన్నవారితో బాటు ఎస్.టీ.యూ. జిల్లా కార్యదర్శి వి.ఉదయ కుమార్, ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు లంక రాజు, రాజగోపాల్ రెండవ అల్లుడు పెనుగొండ రత్న కుమార్ ప్రభృతులు రాజా గోపాల్ సేవలను కొనియాడారు.ఈ సభలో ఏపీటీఎఫ్ పశ్చిమ గోదావరి జిల్లా శాఖ ఉపాధ్యక్షులు అల్లం వీరభద్ర రావు, పూర్వ రాష్ట్ర కౌన్సిలర్ కె.త్రిమూర్తులు, నాయకులు ఖండవల్లి రాజశేఖర్, పి.నవరత్న కుమారి, యన్.వి.వి.చౌదరి, ఎస్. జాన్సన్, యన్.జయరాజు, బి.శ్రీరామచంద్ర మూర్తి, ఏ.రాజ బాబు, ప్రభృతులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.సంతాపసభ ఏర్పాటులో విశేష కృషి చేసిన వేంద్ర రామ్ మోహన్ ను ఏపీటీఎఫ్ నాయకులు అభినందించారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక



## తుఫాన్‌ను తట్టుకున్న ప్రకృతి వ్యవసాయ పంటలు

**పల్నాడు, అక్టోబర్ 30,(మనసులో మాట):** స్థానిక మండల కేంద్రమైన రాజుపాలెం గ్రామంలో ప్రకృతి వ్యవసాయ విధానంలో సాగు చేస్తున్న రైతులు నాగేశ్వరరావు, లక్ష్మీనారాయణ పొలాలను పల్నాడు జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ మేనేజర్ కే. అమల కుమారి, హార్టికల్చర్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు డా. జి. క్రాంతి రేఖ, డా. రాధికా రమ్య కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ,ప్రకృతి వ్యవసాయ విధానంలో పలు పంటల సాగు రైతులకు లాభదాయకం మాత్రమే కాకుండా, ప్రకృతి వైపరీత్యాలను తట్టుకునే శక్తినీ పెంచుతుంది" అని అభిప్రాయం వ్యక్తం చేశారు.
రైతు లక్ష్మీనారాయణ తమ పొలంలో వంకాయ, బెండకాయ, దొండకాయ, టమాట, గోరుచిక్కుడు, చిక్కుడు, బీర, స్వరబంతి, చామంతి, కనకాంబరం వంటి కూరగాయ పంటలతో పాటు బొప్పాయి, కొబ్బరి, మామిడి, ఉసిరి, అంజూర వంటి పండ్ల పంటలను కూడా సహజ పద్ధతుల్లో సాగు చేస్తున్నారు. రసాయన ఎరువులు లేదా పురుగుమందులు ఉపయోగించకుండా, అతి తక్కువ ఖర్చుతో అధిక నాణ్యత కలిగిన పంటలను పండిస్తున్నారు. ముఖ్యంగా ఇటీవలి మొంథా తుఫాన్ ప్రభావంతో అనేక పొలాల్లో మొక్కలు దెబ్బతిన్నప్పటికీ, ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగు చేసిన పంటలు మాత్రం తట్టుకుని నిలబడ్డాయి. తెగుళ్లు, పురుగులు, పోషక లోపాల సమస్యలు లేకుండా పంటలు ఆరోగ్యంగా ఉన్నాయి. జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీమతి కే. అమల కుమారి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతిని విజయవంతంగా అమలు చేయాలంటే రైతులు వేసవికాలం నుంచే నేల సిద్ధం చేసి, పశువులకు మేత పంటల తర్వాత ప్రధాన పంట వేయాలి. నేలలో సూక్ష్మజీవులు అభివృద్ధి చెంది సేంద్రియ పదార్థం పెరగడం వల్ల మొక్కలకు అవసరమైన పోషకాలు నేల నుంచే అందుతాయి.
ఘనజీవామృతం, జీవామృతం, కషాయాలు, బ్రహ్మాస్త్రం, దశపర్ణి కషాయం వంటి సేంద్రియ ద్రావణాలను ఉపయోగించడం ద్వారా ఖర్చు తగ్గి, దిగుబడి పెరుగుతుందని వివరించారు. ప్రకృతి వ్యవసాయం రైతుకు ఆరోగ్యం, ఆనందం, ఆహ్లాదం, ఆదాయం అన్నింటినీ ఇస్తుంది. ఈ విధానంలో సాగు చేస్తున్న రైతులు సంతోషంగా ఉన్నారు. మిగిలిన రైతులు కూడా ఈ మార్గంలో అడుగులు వేయాలన్నారు.

## రామకృష్ణాపురం పునరావాస కేంద్రంలో భోజన ఏర్పాటును పరిశీలించిన తుమ్మలపల్లి రమేష్



**కిర్లంపూడి (మనసులోమాట) అక్టోబర్ 30..** మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ విస్తృత పర్యటన చేస్తున్నారు. జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం రామకృష్ణాపురం గ్రామంలో తుమ్మలపల్లి రమేష్ ఆదేశాల మేరకు జనసేన నాయకులు, జిల్లా ప్రోగ్రామింగ్ కమిటీ మెంబర్ దేగల విజయ్ కుమార్ తుఫాన్ బాధితులకు భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈరోజు రామకృష్ణాపురంలో తుఫాన్ బాధితుల భోజనాలు జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జన సేన నాయకులు దేగల విజయ్ కుమార్, కిర్లంపూడి మండలం ఉపాధ్యక్షులు గంధం ప్రభాకర్, భగవాన్, బోండా నంది బాబు, రామకృష్ణాపురం జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నవంబర్ 1 చలో హైదరాబాద్ విజయవంతం చేయండి



**పల్నాడు, అక్టోబర్ 30,(మనసులో మాట):** నవంబర్ 1న ఎంఆర్పీఎస్ తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ పెద్దకూరపాడు మండల ఇన్చార్జి కంచర్ల జాన బాబు మాదిగ కోరారు. సుప్రీంకోర్టు జడ్జి గవాయిపై జరిగిన దాడి కి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మందితో నిరసన కార్యక్రమం చేపడుతున్నారని అన్నారు. మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు నియోజకవర్గాల వారీగా మండలాల వారీగా గ్రామాల వారీగా మాదిగ సోదరులు పాల్గొనాలన్నారు.

# రైతాంగ సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### టీడీపీ మాజీ ఎమ్మెల్యే వర్మ

### గతంలో రైతులను పట్టించుకోని వారు ఇప్పుడు సానుభూతి మాటలు ఎందుకు?

### వంగా గీత పై ఫైర్





**గొల్లప్రోలు (మనసులో మాట) అక్టోబరు 30:** గొల్లప్రోలు మండల పరిధి, దుర్గాడ గ్రామంలో ఇటీవల మొంథా తుపాను ప్రభావం వలన నష్టపోయిన భాదితులను టీడీపీ పార్టీ ఆదేశాలు మేరకు టీడీపీ మాజీ ఎమ్మెల్యే వర్మ గురువారం ఉద్యానవన పంటలను సందర్శించి, నష్టపోయిన రైతులను పరామర్శించారు.
ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ.. గొల్లప్రోలు మండలంలో దుర్గాడ, తాటిపర్తి, చెందుర్తి మరియు చేబ్రోలు గ్రామాల్లో ఎక్కువగా ఆరితేరి పంటలు వేయడం జరుగుతుందని. అదే విధంగా ఉద్యానవన పంటలు పత్తి, మిరప, అరటి, బొప్పాయి, మొక్కజొన్న మరియు టమోటా పంటలు మొంథా తుఫాన్ ప్రభావంతో తీవ్రంగా దెబ్బతిన్నాయనీ అన్నారు, అయితే కూటమి ప్రభుత్వం రైతులను తక్షణమే ఆదుకుంటుంది అని, కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతి పార్టీ అన్ని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే నష్టపోయిన ప్రతీ రైతుకి నష్టపరిహారం అందించే ప్రయత్నంలో భాగంగా అధికారులను, అగ్రికల్చర్, హార్టికల్చర్ మరియు రెవిన్యూ అధికారులను పంట నష్ట నివేదికను అంచనా వేసి రైతులను ఆదుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసారని తెలిపారు.
ఈ సందర్భంగా గ్రామ సచివాలయ అధికారులను నష్టపోయిన ప్రతీ రైతును కలిసి, ఫీల్డ్ కి వెళ్ళి, రైతు ఫోటో తీసుకోని, అప్లోడ్ చేసి ఎన్రోల్ చేయాలనీ మరియు సచివాలయ సిబ్బందులు పంట నష్ట సర్వే భాద్యతగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పిఠాపురం నియోజకవర్గంలో కొత్తపల్లి, పిఠాపురం మండలాలలో పంట చేతికి వచ్చే దశలో పండిన వరి చేను తుఫాన్ వల్ల పడిపోయింది. అయితే వరద నీరు మళ్ళించడం వల్లన పూర్తిగా మునగలేదనీ, ఎగువ ప్రాంతం నుండి వరద నీరు ఎక్కువగా ప్రవహించే అవకాశం ఉందని, ఏది ఏమైనా కూటమి ప్రభుత్వం రైతులను ఆదుకుంటుందన్నారు.
గత ప్రభుత్వంలో ఇదే దుర్గాడ గ్రామంలో మిరప రైతు, పత్తి చేను మరియు అరటి చేనులు దెబ్బతిన్న, వరదకు మునిగితే కనీసం ఎన్రోల్ చేయలేని, రెన్యువేషన్ పంపలేని సంధర్భంలో మేము రైతులు తరుపున ధర్నాలు నిర్వహించిన గత పాలకులు రైతులనీ పట్టించుకోలేని వ్యక్తీ, ఇప్పుడు మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని వైయస్సార్సీపి పిఠాపురం ఇంచార్జ్ వంగా గీత పై ఫైర్ అయ్యారు. అటువంటి మాటలు పట్టించుకోలేనవసరం లేదని వర్మ ధ్వజమెత్తారు.
ఈ కార్యక్రమంలో తూము బాబు, మడికి ప్రసాద్, పెనుగొండ లక్ష్మీపతి, బుద్ధరాజు సాయి, బేతా సత్యనారాయణ, మాడెం సతీష్ మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తీరం దాటిన ఆగని విధ్వంసం - భారీ వర్షంతో జనజీవనం అస్తవ్యస్తం

### - పిఠాపురం లో పలు కాలనీలలో ఇళ్లలోకి చేరిన వర్షపు నీరు

### - ఎడతెరప లేకుండా మూడు గంటల పాటు కుండపోతగా కురిసిన వాన





**పిఠాపురం (మనసులో మాట) అక్టోబరు 30:** భీకరంగా తీరం దాటిన మోంథా తుఫాను బీభత్సం నుండి కోలుకోకముందే పిఠాపురం నియోజకవర్గ వ్యాప్తంగా గురువారం తెల్లవారు జాము నుండి కుండపోతగా కురిసిన వర్షంతో పిఠాపురం మండలంలోని గ్రామాలు సహా పట్టణంలో పలు కాలనీలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి, పిఠాపురం పట్టణంలోని యానాదుల కాలనీలో ఇళ్లలోకి వర్షం నీరు చేరింది, నీరు ఇళ్లలోకి చేరడం వలన నిత్యవసర సరుకులు గృహపకరణాలు తడిచిపోయాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు, కుండపోతగా కురిసిన వర్షంతో ప్రజానీకం తీవ్ర ఇబ్బందులు పడ్డారు, స్థానిక డ్రైవర్స్ కాలనీలో పలు వీధులలో నీరు ప్రవహించడంతో జన జీవనానికి తీవ్ర ఆటంకం ఏర్పడింది. డ్రైవర్స్ కాలనీలో డ్రైనేజీలలో నుండి మురుగనీరు పొంగి రోడ్లపై ప్రవహిస్తుందని మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదంటూ ప్రజలు ఆరోపించారు, ఎడతెరపి లేకుండా కురిసిన వర్షంతో పట్టణంలోని మూడవ వార్డ్ స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వెనుక వీధులలో మరియు తారకరామా నగర్ వీధులలోనూ రోడ్లపై మోకాలు లోతు వర్షపు నీరు చేరింది, పట్టణంలోని సీతయ్య గారి తోట ప్రాంతంలో మున్సిపల్ బాలికల హై స్కూల్ కి వెళ్లే మార్గంలో మోకాళ్ళ లోతు నీరు రోడ్డుపై నిలిచిపోవడంతో అటుగా వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు, పిఠాపురం పాత బస్టాండ్ మరియు ఉప్పాడ బస్టాండ్ సమీపంలో పలుచోట్ల ప్రధాన రహదారిపై వర్షపునీరు కాలవలు మాదిరిగా ప్రవహించడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు, పిఠాపురం పట్టణంలోని మోహన్ నగర్ కు వెళ్లే మార్గంలో రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద కొంతమేర నీరు నిలవడంతో అటుగా ప్రయాణించే వాహనదారులు ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు, పిఠాపురం మండలం కుమారపురం కొత్త కాలనీలో మట్టి రోడ్లపై వర్షపు నీరు నిలిచిపోవడంతో కాలనీకి వెళ్లేందుకు మార్గం లేక కాలనీవాసులు ఇబ్బందులు పడ్డారు, ప్రతి ఏటా కురిసే వర్షాలతో కాలనీలలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని అధికారులు రోడ్లను డ్రైనేజీలను త్వరితగతిన నిర్మించి శాశ్వత పరిష్కారం చూపాలని పిఠాపురం ప్రజలు కోరుతున్నారు.





## జిల్లాలో సుమారుగా 80 - 90 వేల కోట్ల నష్టం

### కాకినాడ జిల్లా వ్యాప్తంగా తుఫాన్ వల్ల నష్టపోయిన పంటలను అధికారులు సర్వే నిర్వహిస్తున్నారు.. - కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్ముఖన్ సగిలి



**కాకినాడ (మనసులో మాట) అక్టోబర్ 30...** కాకినాడ జిల్లా వ్యాప్తంగా పంట కాలువల నిర్వహణలో నిర్లక్ష్యం తో అధికారులు రైతులు లోపాలు చేయడంతో సాధారణంగా వచ్చే వరదలు పంట నష్టానికి ఇరిగేషన్ కాలువలు ప్రధాన పాత్ర పోషిస్తాన్నాయని చెప్పచు .దీనికి సంబంధించిన కొన్ని నిర్లక్ష్య అంశాలు పరిశీలిద్దాం. పంట కాలువలలో పూడిక తీయకపోవడం (సిలిటేషన్ ) సమస్య కాలువల్లో ఏళ్లుగా తరబడి పూడిక (మట్టి, ఇసుక, వ్యర్థాలు) పేరుకుపోవడం వల్ల వాటి నీటి నిల్వ సామర్థ్యం బాగా (కారియింగ్ కెపాసిటీ ) తగ్గిపోతుంది. ఈ పరిణామం లో భారీ వర్షాలు లేదా వరదలు వచ్చినప్పుడు, కాలువలు ఆ నీటిని పూర్తిగా తీసుకోలేక, అవి పొంగి పోర్లి సమీపంలోని పొలాలను ముంచేస్తున్నాయి. దీనిని అధికారులు ముందుగానే పూడిక తీసి ఉంటే ఈ వరదల పరిస్థితి నుండి పంట పొలాలల్లోకి నీరు చేరకుండా నివారించవచ్చు. అంతేకాక కాలువల అసంపూర్ణ నిర్మాణం పొడిగింపు సమస్య కొన్ని ప్రాంతాలలో కాలువలు పొలాల చివరి వరకు లేదా సరైన నీటి విడుదల మార్గాల (ఔట్లెట్స్ ) వరకు పూర్తిస్థాయిలో త్రవ్వకపోయి ఉండవచ్చు లేదా పొడిగించకపోయి ఉండవచ్చు. దీనితో వరద నీరు నుంచి సురక్షితంగా బయటకు వెళ్లే మార్గం లేకపోవడం వల్ల అది పొలాల్లోనే నిలిచిపోయి పంటలను ముంచుతుంది. ప్రభుత్వ అధికారులు పర్యవేక్షణ లేకపోవడం (లాక్ అఫ్ మానిటరింగ్ ) సమస్య కాలువల గట్లు (బండ్స్ ) బలహీనంగా ఉండటం, తూములు (సూల్యూస్ గేట్స్ ) సరిగా పనిచేయకపోవడం లేదా ఆక్రమణలకు గురికావడం వంటి వాటిని ఇరిగేషన్ అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీ చేయకపోవడం వల్ల పంట పొలాలు వరద నీటి నిలువ్వ లు చేరుకుంటున్నాయి. కాలువ గట్లు తెగిపోవడం (బ్రీచ్ ) లేదా తూములు మూసుకుపోవడం వల్ల నీరు అడ్డదిడ్డంగా పొలాల్లోకి ప్రవహించి పంట నష్టం జరుగుతుందని జిల్లా రైతాంగం గగ్గోలు పెడుతుంది. ముఖ్యంగా ఏలేరు జలాశయం నుంచి లబ్ధి పొందుతున్న రైతాంగం ఆ జలాశయానికి ఉధృతంగా వరద నీరు రావడంతో అదనపు జలాలను దిగువ ప్రాంతాలైన కిర్లంపూడి ప్రత్తిపాడు జగ్గంపేట పెద్దాపురం పిఠాపురం గొల్లప్రోలు యూ.కొత్తపల్లి మండలాల్లోని సుమారు 6వేల యాక్టర్ పంట పొలాలు నీట మునిగి రైతులకు భారీ నష్టం వస్తుంది. గురువారం ఏలేరు జలాశయం నుండి 7వేల క్యూసెక్కులు పైబడి వరద నీటిని దిగువ నున్న ప్రాంతానికి అదనపు జలాలు అధికారులు విడుదల చేయడంతో స్వయంగా కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్ముఖన్ సగిలి పరిశీలించారు. సుమారు 6 వేల హెక్టర్లు పంట పొలాలు నీట మునిగినాయని మూడు నాలుగు చోట్ల రహదారులకు గండ్లు పడ్డాయని మీడియాకు తెలిపారు. మొంథా తుఫాన్ కారణంగా కాకినాడ జిల్లాలో సుమారు 80 నుండి 90 వేల కోట్లరూపాయలు వరకు పంట ఆస్తి నష్టం సంభవించి ఉంటుందని సూత్రప్రాయంగా కలెక్టర్ అంచనా గా తెలిపారు . ప్రస్తుతం అధికారులు జిల్లా వ్యాప్తంగా సర్వేలు నిర్వహిస్తున్నారని పూర్తి డేటా వచ్చిన తర్వాత ప్రభుత్వానికి రైతాంగానికి నష్టపరిహారం కోసం, అలాగే రహదారుల సిద్ధిలావస్థ పై కూడా ప్రభుత్వానికి నివేదిక పంపడం జరుగుతుందని కలెక్టర్ షణ్ముగన్ సగిలి తెలిపారు. అలాగే జిల్లా వ్యాప్తంగా అరటి బొప్పాయి జామ వంటి ఇతర పండ్లతోటల పంటలు కూడా తుఫాన్ కారణంగా రైతులు నష్టపోయారని వాటిని కూడా అధికారులు సర్వేలు నిర్వహింస్తున్నారని ఏ మేరకు నష్టం వాటిల్లినాయో పరిశీలించి ఒకటి రెండు రోజుల పాటు రెవెన్యూ అధికారులు వ్యవసాయ శాఖ అధికారులు హార్టికల్చర్ అధికారులు జిల్లా వ్యాప్తంగా సర్వేలు నిర్వహించి నివేదికలు ఇస్తారని కలెక్టర్ చెప్పారు . కాగా నీటిపారుదల శాఖ ఇంజనీరింగ్ అధికారులు కూడా ఎక్కడెక్కడ పంట పొలాలకు గండ్లు పడుతున్నాయో గ్రహించి తిరిగి ఇలాంటి సమస్యలు రాకుండా తగు చర్యలు చేపట్టాలని అందుకు అవసరమైన ప్రతిపాదనలు



## తుఫాన్ బాధితులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయాలి - ఎమ్మెల్యే

**పెద్దాపురం (మనసులో మాట) అక్టోబర్ 30..** ఇటీవల సంభవించిన మేంతా తుఫాన్ కారణంగా సంభవించిన నష్టాలపై బాధితులకు పూర్తిస్థాయిలో న్యాయం జరిగేలా అధికారులు కృషి చేయాలని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప కోరారు. గురువారం పెద్దాపురం ఆర్డీవో కార్యాలయంలో రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీ రమణి, తహశీల్దార్ వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు నేతలు అధికారులతో తుపాను నష్టాలపై సమీక్ష చేశారు. పంట పొలాలకు భారీ నష్టం వాటిల్లినందున రైతులకు నష్టపరిహారం లభించేలా నష్టాలను సమగ్రంగా రూపొందించాలని ఎమ్మెల్యే చినరాజప్ప కోరారు. ఇప్పటికే రైతాంగ పరిస్థితిపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు కోనసీమ పర్యటన సందర్భంగా తెలియజేశామని ఎమ్మెల్యే రాజప్ప తెలిపారు. అధికారులు ప్రజా ప్రతినిధులు సమిష్టిగా తుఫాన్ నష్టాలపై అంచనాలు రూపకల్పన చేసి, ప్రభుత్వానికి నివేదిక అందించాలని ఎమ్మెల్యే చిన్న రాజప్ప కోరారు. రాజా సూరిబాబు రాజు, నూనె రామారావు, ముసిరెడ్డి శ్రీరాములు, అడబాల కుమారస్వామి, బడుగు శ్రీకాంత్, కంటే జగదీష్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ సిబ్బందికి విద్యార్థులకు వ్యాస రచన పోటీలు



**పల్నాడు, అక్టోబర్ 30,(మనసులో మాట):** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా పోలీస్ సిబ్బందికి విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పల్నాడు జిల్లా ఎస్పీ బి కృష్ణారావు ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్ నందు పోలీస్ సిబ్బందికి జిల్లాలోని పలు పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రస్తుత కాలంలో పోలీసు వ్యవస్థలో సాంకేతిక పరిజ్ఞానాల పాత్ర, అనే అంశంపై పోలీసు సిబ్బందికి, స్త్రీలు, పిల్లలను లైంగిక వేధింపుల నుండి రక్షించడంలో విద్యార్థుల పాత్ర అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన నిర్వహించారు. పోలీస్ సిబ్బంది విద్యార్థులలో సృజనాత్మకత ఆలోచన శక్తిని వెలికి తీయడానికి ఆధునిక పోలీసింగ్ పట్ల అవగాహన పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు తోడ్పడుతాయని తెలిపారు. ఈ పోటీలలో పోలీస్ సిబ్బంది విద్యార్థులు చురుగ్గా పాల్గొని తమ ఆలోచనలను అభిప్రాయాలను వ్యక్తపరిచారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన సిబ్బందికి స్కూల్ విద్యార్థులకు పోలీస్ శాఖ తరపున ప్రశంసా పత్రాలు బహుమతులు అందజేయనున్నారు. పోటీలను ఏ ఆర్ డి.ఎస్.పి జి.మహాత్మా గాంధీ రెడ్డి, అడ్మిన్ ఆర్ ఐ రాజా, ఎం టి ఆర్ఐ ఎస్.కృష్ణ, ఏఎన్ఎస్ ఆర్ఐ వై యువరాజ్, పోలీసు అధికారులు పర్యవేక్షించారు.

## తీరం లో బంగారం దొరకడం అవాస్తవం


### - సీఐ శ్రీనివాసు



**పిఠాపురం, (మనసులో మాట) అక్టోబరు 30..** తుఫాను నేపథ్యంలో సముద్ర తీరంలో బంగారం దొరుకుతుందనే ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి శ్రీనివాస్ ఖండించారు, మొంథా తుఫాను సమయంలో ఒకపక్క భారీ అలలు ఎగసిపడుతుంటే మరోపక్క సముద్ర తీరంలో అధిక సంఖ్యలో ప్రజలు బంగారం కోసం వెతుకులాట సాగించారు, ఈ తరుణంలో తుఫాను సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండకుండా బంగారం కోసం ఏగపడటాన్ని సర్కిల్ ఇన్స్పెక్టర్ జి శ్రీనివాస్ తప్పు పట్టారు, తుఫాను అనంతరం సముద్రంలో బంగారం దొరుకుతుంది అనేదానికి ఎటువంటి శాస్త్రి ఆధారాలు లేవన్నారు, మెరిసే ప్రతిదీ బంగారం కాదన్నారు, గతంలో ఉంగరాలు వస్తువులు దొరికాయన్న వారి వద్దకు వెళ్లి వివరాలు తెలుసుకోగా అది బంగారం కాదని కేవలం బంగారు రంగులో గల రేణువులేనని తెలియజేశారు అన్నారు,అయితే తుఫాన్ అనంతరం తీరంలో బంగారం కొట్టుకొస్తుంది అన్న వార్తల్లో ఏమాత్రం వాస్తవం లేదన్నారు, తీరంలో బంగారం కోసం వెతుకులాట చేయకూడదని ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు, తుఫాను తీరం దాటినప్పటికీ సముద్రంలో అలలు ఉధృతి కొనసాగుతుందని అలాంటి సమయంలో ప్రమాదాలు జరిగే పరిస్థితులు ఉన్నాయని లేనిపోని వదంతులు నమ్మి ప్రాణాలు పైకి తెచ్చుకోవద్దని ప్రజలంతా అప్రమత్తంగా వ్యవహరించాలని తెలియజేశారు.

## టిడ్కో ఇల్లు పంపిణీలో జరిగిన అవకతవకలపై విచారణ

### లబ్ధిదారులు కట్టిన లక్ష రూపాయల చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ




**అమలాపురం ( మనసులో మాట) అక్టోబరు 30:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జిల్లా ముఖ్య కేంద్రం అమలాపురం పట్టణానికి చెందిన పేద లబ్ధిదారులకు మున్సిపల్ కార్యాలయం నుండి టిడ్కోఇల్లు కోసం ఎంపికైన 79 మందిని వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అప్పట్లో వారిని అనర్హులు గా ప్రకటించి ఇల్లు కేటాయించలేదని ఈ ఘటనపై త్వరలో విచారణకు ఆదేశిస్తామని అమలాపురం ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు పేర్కొన్నారు. గురువారం అమలాపురం మున్సిపల్ కార్యాలయంలో అప్పట్లో టిడ్కోఇల్లు కోసం అర్హులైన లబ్ధిదారులు 30 మంది లక్ష రూపాయలు చొప్పున కట్టారు. ఆ సొమ్ము లను ఒక్కొక్కరికి లక్ష రూపాయలు చొప్పున చెక్కలను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లో టిడ్కోఇల్లు పంపిణీ విషయంలో అనేక అవకతవకలు జరగాలని నిజమైన అర్హులందరినీ పక్కనపెట్టి అనర్హులకు ఇల్లు కట్టబెట్టారని త్వరలో విచారణ చేపట్టి అర్హులైన లబ్ధిదారులందరికీ ఇల్లు ఇచ్చే కార్యక్రమం చేపడతామని ఎమ్మెల్యే తెలిపారు.



# సమాచార హక్కు చట్టం అమలు చేయని అధికారులపై చర్యలు

## రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ కమిషనర్ రాహుల్ మీనా

**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 30:** సమాచార హక్కు చట్టాన్ని అమలు చేయని అధికారులపై తక్షణ చర్యలు ఉంటాయని రాజమహేంద్రవరం నగర పాలక సంస్థ కమిషనర్ రాహుల్ మీనా అధికారులకు హెచ్చరికలు జారీ చేశారు. గురువారం కమిషనర్ చాంబర్ లో గార్డ్స్ ఫర్ ఆర్టీఐ ప్రతినిధులు గార్డ్స్ ఫర్ ఆర్టీఐ జాతీయ కన్వీనర్ వరదా నాగేశ్వరరావు, జాతీయ మహిళా కన్వీనర్ ఆకుల విజయ భారతి, మాజీ కార్పొరేటర్ గుత్తుల మురళీధరరావు కమిషనర్ కు పుష్ప గుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నాగేశ్వర రావు కమిషనర్ కు నగర పాలక సంస్థలో స.హ. చట్టం సక్రమంగా అమలు కావడం లేదని, అధికారులు చట్టం పట్ల నిర్లక్ష్యం వహిస్తూ నీరుకారుస్తున్నారని ఫిర్యాదు చేశారు. సెక్షన్ 5 (1), 5 (2) ప్రకారం బహిరంగంగా ప్రదర్శించడం లేదని, కమిషనర్ కు మూల విసిరేసినట్టు ఉన్న పీఐఓ బోర్డ్స్ ను చిత్రం ద్వారా చూపించారు. స.హ. చట్టం ప్రకారం సెక్షన్ 4(1)(బి) అధికారుల వద్ద లేదని పిర్యాదు చేశారు. స.హ. చట్టం కార్యకర్తలు ఈ విషయంపై ప్రశ్నిస్తే పరుష పదజాలాన్ని వినియోగిస్తున్నారని కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ఆర్ టీఐ దరఖాస్తు చేస్తే పొంతనలేని సమాధానాలు ఇస్తూ సమాచార హక్కు చట్టం నిర్వీర్యం చేస్తున్నారని మాజీ కార్పొరేటర్ గుత్తుల మురళి ధరరావు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. వీటన్నిటినీ కమిషనర్ రాహుల్ మీనా నమోదు చేసుకున్నారు. స.హ. చట్టం నిర్లక్ష్యం చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకుంటానని, ఈ చట్టంపై నిర్లక్ష్యంగా ఎవరైనా తీసుకుంటే, ఆ విషయాలను తన దృష్టికి తీసుకువస్తే వారిపై చర్యలు తీసుకుంటానన్నారు.

# ప్రభుత్వం రైతులకు న్యాయం చేస్తుంది

## ఆర్ టి సి మాజీ విజయనగరం చైర్మన్ బాలకృష్ణ




**కపిలేశ్వరపురం (మనసులో మాట) అక్టోబర్ 30..** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కపిలేశ్వరపురం మండలం లోని గ్రామాల్లోగడచిన గత పది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు తోడు ముంతా తుఫాన్ ప్రభావంతో ఈదురు గాలులు తో కూడిన వర్షాలకు వరి చేలు నేలకొరికి నీటి లో ఉన్న వరి చేలనూ ఆంధ్ర ప్రదేశ్ ఉమ్మడి రాష్ట్ర ఆర్ టి సి విజయనగరం మాజీ జోనల్ చైర్మన్ నెక్కంటి బాలకృష్ణ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియా తో .మాట్లాడారు.సుమారు ఎకరాకు 25వేలు నుండి 30 వేల వరకూ రైతులు వరకు పంట పెట్టుబడి పెట్టినట్లు, గింజ దశలో వున్న వరిచేలు నీటిలో నానుతూ, కుళ్ళుతున్న గింజ దశలోవున్న వరి చేలు చూసి రైతాంగం తనతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు..కపిలేశ్వరపురం మండలం పరిదిలో నల్లూరు,వడ్లమూరు,కాలేరు,కపిలేశ్వరపురం, టేకి, అంగర తదితర గ్రామాల్లో నెక్కంటి బాలకృష్ణ తుఫాను కు వరి వరి చేలు పాడై దిక్కుతోచని రైతులను పరామర్శించి, భరోసా ఇచ్చారు. ఎన్ డి ఎ కూటమి ప్రభుత్వం తగిన నష్ట పరిహారం అందిస్తుందని రైతుల తో హామీ ఇచ్చారు. సీఎం చంద్రబాబు నాయుడు ముంతా తుఫాన్ ప్రభావం తో జన నష్టం జరగకుండా నిరంతరం పర్యవేక్షిస్తూ అధికారులను,ప్రజాప్రతినిధులను అప్రమత్తం చేశారని నెక్కంటి బాలకృష్ణ కొనియాడారు. అయితే కోత దశలో వున్న వరిచేలు నేలకొరిగి నీటిలో నానుతూ రైతులకు తీవ్ర నష్టం మిగిల్చిందని బాల కృష్ణ వాపోయారు. రైతు పక్షపాతి అయిన సీఎం చంద్రబాబు నాయుడు తుఫాన్ తగ్గిన వెంటనే బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సందర్శించి, వ్యవసాయ రైతులకు జరిగిన నష్టాన్ని పరిశీలించారని అన్నారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పంట సాగు భూములను పరిశీలించి, ప్రభుత్వానికి నివేదిక ఇచ్చిన తర్వాత రైతులకు తగిన పరిహారం అందచెయ్యడం జరుగుతుందని నెక్కంటి బాల కృష్ణ పేర్కొన్నారు.

# ఘనంగా పోలీస్ శాఖ ఓపెన్ హౌస్





**అమలాపురం (మనసులో మాట) అక్టోబరు 30:** డా. బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆర్మడ్ రిజర్వు ప్రధాన కార్యాలయం వద్ద పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా, జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 'ఓపెన్ హౌస్' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ముఖ్య అతిథిగా హాజరై ఓపెన్ హౌస్ ను ప్రారంభోత్సవంచేసారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు విధి నిర్వహణలో ఉపయోగించే డ్రోన్ పరికరాల ద్వారా నిఘా ఏర్పాటు చేయడంలో పురోగతిని సాధిస్తున్నామన్నారు. పోలీస్ అంటే ఇప్పటివరకు ప్రజల్లో ఒక భయం ఉందని పోలీసును క్షేత్రస్థాయిలో పబ్లిక్ కి దగ్గర చేయాలని సంకల్పంతో విద్యార్థి దశ నుండే పోలీసు విధి నిర్వహణ పట్ల అవగాహనను కల్పిస్తున్నామని, పోలీసు విధి నిర్వహణలో ప్రజలకు చేరువు అయ్యేలాగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎవరైనా వేరే గ్రామాలకు వారి ఇంటికి తాళాలు వేసి బయటకు వెళ్లిన సమయాలలో ఎల్ హెచ్ ఎం ఎస్ ద్వారా వారి ఇంటికి రక్షణ కల్పిస్తున్నట్లు, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై తరచూ తనిఖీలు నిర్వహిస్తున్నామని అయినా ఒక వ్యక్తి మద్యం సేవించి మోటార్ సైకిల్ నడపడం వలన ఈ మధ్యకాలం జరిగిన ప్రమాదంలో 19 మంది మరణించారని ఎస్పీ తెలిపారు. సమాజంలో 99.09% మిగిలిన 1% జనాభా ను మార్పులు తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తున్నామని హెల్మెట్ వాడకంపై విద్యార్థిని విద్యార్థులు అవగాహన కల్పించుకొని మీ కుటుంబ పెద్దలు హెల్మెట్ వాడే లాగా వారిని ప్రోత్సహించాలని విద్యార్థిని విద్యార్థులకు హితువు పలికినారు. ప్రతి ఒక్కరూ కూడా ట్రాఫిక్ నియమనిబంధనలను పాటిస్తూ మనమే కాకుండా మన చుట్టుపక్కల వారికి ఎటువంటి ప్రమాదాలు జరగకుండా సుఖ ప్రయాణానికి ట్రాఫిక్ నిబంధనల ను పాటించాలని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రాహుల్ మీనా తెలియజేశారు. ఆధునిక పరికరాలపై అవగాహన పోలీసు శాఖ విధి నిర్వహణలో ఉపయోగించే వివిధ ఆయుధాలు (SLR, AK-47, MP5K, టియర్ గ్యాస్ గన్), బి.పి జాకెట్ల పనితీరును ఆర్మ్డ్ రిజర్వ్ విధులను ఎస్పీ విద్యార్థులకు వివరించారు. సాంకేతికత ప్రదర్శన క్లూస్ టీం, కమ్యూనికేషన్ వ్యవస్థ (VHF సెట్), బాంబ్ డిటెక్షన్, డిస్పోజల్ పరికరాలు, డ్రోన్, డాగ్ స్క్వాడ్ వంటి కీలక విభాగాల సాంకేతికతను విద్యార్థులకు వివరంగా చూపించారు. డాగ్ స్క్వాడ్ విన్యాసాలు డాగ్ స్క్వాడ్ యొక్క క్రమశిక్షణ, నేరస్థులను/ఎక్స్‌ప్లోజివ్ మెటీరియల్‌ను గుర్తించే విధానాన్ని హార్డిల్స్ జంప్ విన్యాసాలతో సహా డెమో చేసి చూపడం విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకుంది. సైబర్ క్రైమ్ పట్ల జాగ్రత్తలు అపరిచితులు పంపే లింకులను, మెసేజ్ లను నమ్మవద్దని, ఉద్యోగాలు/ఎక్కువ డబ్బు ఆశ చూపించే మోసాల పట్ల అతి జాగ్రత్తగా ఉండాలని ఎస్పీ సూచించారు. సైబర్ నేరాలకు గురైతే తక్షణమే 1930కు కాల్ చేయాలని, జిల్లా శక్తి టీం సభ్యులు విద్యార్థుల యొక్క రక్షణ కొరకు విద్యాసంస్థల వద్ద మరియు బహిరంగ ప్రదేశాలలో గస్తీ తిరుగుతూ తాకతాయలు వేధింపులకు గురికాకుండగా బాలికలకు రక్షణ కల్పిస్తున్నారని, ఆపద సమయంలో ఉన్నటువంటి వారు డయల్ 112 కి సమాచారం అందించిన ఎడల పది నిమిషాల వ్యవధిలో పోలీసు వారికి సహకారం అందిస్తారని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తెలియ చేసినారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఏ వి ఆర్ పి బి ప్రసాద్ , ఏ ఆర్ డీఎస్పీ సుబ్బరాజు ,అమలాపురం డిఎస్పి టి ఎస్ ఆర్ కె ప్రసాద్,ఎస్ బి ఇన్స్పెక్టర్ పుల్లారావు , డి సి ఆర్ బి సీఐ మురళి కృష్ణ ,ఏ ఆర్ ఆర్ ఐ లు బ్రహ్మానందం కోటేశ్వరరావు ఆర్.ఎస్ ఐ దిలీప్ పాటు వివిధ విద్యా సంస్థలు విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# స్పేస్ వీక్ - సైన్స్ ఎక్స్పోజర్ అండ్ ఎడ్యుకేషనల్ టూర్ టు ఢిల్లీ

## కార్యక్రమానికి జిల్లా నుండి నలుగురు విద్యార్థినీలు ఎంపిక డిఈఓ









**అమలాపురం (మనసులో మాట) అక్టోబర్ 30:** డాక్టర్ బి.ఆర్. అంబే ద్కర్ కోనసీమ జిల్లా నుండి స్పేస్ వీక్ సైన్స్ ఎక్స్పోజర్ అండ్ ఎడ్యుకేషనల్ టూర్ టు ఢిల్లీ కార్యక్రమానికి నలుగురు విద్యార్థునీలు ఎంపిక కావడం ఎంతో గర్వకారణమని జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ సలీం బాషా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దేశవ్యాప్తంగా ప్రతి జిల్లాకు కేవలం ఇద్దరు విద్యార్థులు మాత్రమే ఎంపికయ్యే "స్పేస్ వీక్ ం సైన్స్ ఎక్స్పోజర్ అండ్ ఎడ్యుకేషనల్ టూర్ టు ఢిల్లీ" కార్యక్రమానికి, జిల్లా నుండి నలుగురు విద్యార్థులు ఎంపిక కావడం అత్యంత గర్వకారణమన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏ ఇతర జిల్లాకు లభించని అరుదైన గౌరవం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు లభించిందన్నారు. తద్వారా కోనసీమ జిల్లాకు చారిత్రా త్మక గౌరవం దక్కిం దన్నారు.ఎంపికైన ప్రతిభా వంతులైన విద్యార్థుల వివరాలు ఆయన తెలిపారు.పైదికొండల రాజేశ్వరి - జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, కే. గంగవరం, రచకొండ సంజన నాగ సూర్య ప్రణవి - మహాత్మా గాంధీ మున్సిపల్ హైస్కూల్ అమలాపురం కె. జ్ఞానపూర్ణదేవి దీక్షిత - జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, కే. గంగవరం ఎం. హెచ్. ఎస్. వి. అనూష - జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, వీరవల్లిపాలెం నుండి ఎంపికైనట్లు డిఈఓ తెలిపారు. ఈ విద్యార్థులు 2025 నవంబర్ 6 నుండి 8 వరకు ఢిల్లీలో జరిగే సైన్స్ ఎక్స్పో జర్ టూర్‌లో పాల్గొననున్నారన్నారు. నాసా ఇంజ నీర్ మరియు STEM ఎడ్యుకేటర్ గేబె వారి ఆధ్వర్యంలో ఇంటరాక్టివ్ సెషన్లు, ప్రాక్టికల్ సైన్స్ వర్క్‌షాప్స్‌లో పాల్గొనే అపూర్వ అవకాశం దక్కిం చుకున్నారన్నారు. అదేవిధంగా నెహ్రూ ప్లానిటోరి యం, నేషనల్ సైన్స్ మ్యూజియం, రష్యన్ సెంటర్ ఆఫ్ సైన్స్ అండ్ కల్చర్ వంటి జాతీయ స్థాయి విజ్ఞాన సంస్థలను సందర్శించనున్నారన్నారు. ఈ పర్యటన విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సృజ నాత్మకత, పరిశోధనా మనోభావం పెంపొందించే దిశగా మైలురాయిగా నిలవ నున్నదన్నారు.ఈ అవకా శాన్ని దక్కించుకోవడంలో జిల్లా సైన్స్ అధికారి సుబ్ర హ్మణ్యం కృషి మార్గదర్శ కత్వం ఎంతో ప్రశంసనీయ మన్నారు.ఎంపికైన విద్యా ర్థులకు, వారికి విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు పలువురు విద్యాశాఖ ఉద్యోగులు హృదయపూర్వక అభినం దనలు తెలిపారని జిల్లా విద్యాశాఖ అధికారి సలీం భాష ఆ ప్రకటనలో తెలిపారు.

# తుఫాను బాధితులకు బియ్యం నిత్యావసరాలు పంపిణీ



**పిఠాపురం (మనసులో మాట) అక్టోబరు 30..** పిఠాపురం నియోజకవర్గం యు కొత్తపల్లి మండలం కోనపాప పేట మరియు ఉప్పాడ గ్రామాలలో ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్ పర్యటించారు, గురువారం ఉదయం పిఠాపురం చేరుకున్న హరి ప్రసాద్ గొల్లప్రోలు మండలంలో తుఫాను ఈదురు గాలులకు ధ్వంసమైన పంటలను పరిశీలించారు, అనంతరం మధ్యాహ్నం యు కొత్తపల్లి మండలం చేరుకుని కోనపాప పేట, ఉప్పాడ గ్రామాలలో తుఫాను బాధితులకు ప్రభుత్వం అందిస్తున్న నిత్యవసర సరుకుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు, ఈ సందర్భంగా పిడుగు హరి ప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల యొక్క భద్రతకు పెద్దపీట వేస్తుందన్నారు, రియల్ టైం గవర్నెన్స్ ద్వారా తుఫానును ఎప్పటికప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమీక్షించి జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారన్నారు, తుఫాను కాకినాడ లో తీరం దాటునుందన్న వాతావరణ శాఖ హెచ్చరికల మేరకు యు కొత్తపల్లి మండలంలో ప్రభావితమయ్యే అన్ని గ్రామాలలోనూ పునరావస కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు, తుఫాను నేపథ్యంలో హుటాహుటిన ఉప్పాడ తీర ప్రాంతంలో రాత్రికి రాత్రి సహాయక చర్యల్లో అలలు ఉధృతకు ధ్వంసమవుతున్న రోడ్డుకు మరియు గ్రామాలకు రక్షణగా రాళ్ల ను చేర్చి నష్టం తగ్గించే దిశగా మరమ్మత్తులు చేపట్టామన్నారు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్ తో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజా సమస్యల పరిష్కారానికి పట్టుదలతో పని చేస్తున్నారని ఇద్దరు అంకిత భావాలు గల కలయికతో రాష్ట్రం అభివృద్ధిలో పయనిస్తుందన్నారు, కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో తుఫాను వస్తే ప్రభుత్వం తూతూ మంత్రంగా కంటి తుడుపు చర్యలు చేపట్టేదని కానీ నేడు స్వయంగా అధికారులు మరియు నాయకులు ప్రజలతో కలిసి పునరావస కేంద్రాలలో బస చేశామన్నారు, గౌరవ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిరంతరం సమీక్షలు చేస్తూ తీర ప్రాంత ప్రజల రక్షణకు ఆదేశాలు జారీ చేశారన్నారు, పునరావస కేంద్రాలలో సదుపాయాలపై ఆరా తీశారని ఒక్క వ్యక్తి కూడా మరణించకుండా యుద్ధ ప్రతిపాదికన అనేక సహాయ కార్యక్రమాలకు పవన్ కళ్యాణ్ ఆదేశించారన్నారు, అలాగే రాష్ట్రంలో తుఫాను బాధితులకు అందించే సహాయ కార్యక్రమం పిఠాపురం నుండే ప్రారంభిస్తున్నట్లు తెలిపారు, మండల వ్యాప్తంగా 13302 మంది తుఫాను బాధిత కుటుంబాలకు పరిహారం అందజేయనున్నట్లు తెలిపారు, అందులో 7242 మత్స్యకార కుటుంబాలు ఉన్నట్లు తెలిపారు, మత్స్యకారులు మరియు పద్మశాలి కుటుంబాలకు 50 కేజీల బియ్యం మిగిలిన వారికి 25 కేజీల బియ్యం సహా కేజీ పంచదార, కేజీ పామాయిల్, కేజీ బంగాళదుంపలు, కేజీ ఉల్లిపాయలు అందజేయనున్నట్లు తెలిపారు, జనసేన జిల్లా అధ్యక్షుడు డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు మాట్లాడుతూ ఉప్పాడ- కోనపాప పేట ప్రజల చిరకాల వాంఛ అయిన సముద్ర గట్టు నిర్మాణ పనులకు త్వరలోనే పవన్ కళ్యాణ్ నేతృత్వంలో అడుగులు పడతాయన్నారు,కేంద్రం వద్ద ఉప్పాడ తీర ప్రాంత రక్షణ గట్టుకు నిధులు కేటాయింపు కోసం పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా కృషి చేస్తున్నారన్నారు, ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్,జనసేన జిల్లా అధ్యక్షుడు తుమ్మల బాబు,కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్,పిఠాపురం మాజీ ఎమ్మెల్యేలు వర్మ,పెండెం దొరబాబులు తుఫాను బాధిత కుటుంబాలకు నిత్యవసర సరుకులను అందజేశారు, కార్యక్రమంలో పిఠాపురం ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ చైత్ర వర్షిని, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ చైర్మన్ తోట సుధీర్, రెవెన్యూ సిబ్బంది పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ఎంపీ ఎమ్మెల్యేలు

# పిఠాపురం రైతుల పాలిట శాపం

## మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ సంచలన వ్యాఖ్యలు..

- ఏలేరు ఆధునీకరణకు తెలుగుదేశం టెండర్లు పిలిస్తే వైకాపా వాటిని రద్దు చేసింది
- ఆధునీకరణ వద్దంటూ సంతకాలు చేసి లేఖలు రాసి రద్దు చేయించారు అంటూ మండిపడ్డ వర్మ.

- మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు మాజీ ఎంపీ వంగా గీత లపై సంచలన వ్యాఖ్యలు చేసిన పిఠాపురం వర్మ..



**పిఠాపురం (మనసులో మాట) అక్టోబరు 30.** మొంథా తుఫాను ప్రభావంతో భారీగా కురిసిన వర్షాలకు పిఠాపురం నియోజకవర్గంలో పలు ప్రాంతాలు జలమయమయ్యాయి, ఏలేరు ప్రాజెక్టు నుండి దిగువకు విడిచి పెడుతున్న నీరుతో పిఠాపురంలో మరింత వరద ముంపు పెరిగింది, పిఠాపురం గొల్లప్రోలు మధ్య టోల్ ప్లాజా సమీపంలో ఇనుప బ్రిడ్జి వద్ద పిడిం దొడ్డి ప్రాంతంలో గొరిఖండి కాలువ ఉధృతంగా ప్రవహిస్తుంది, ఆ ప్రాంతాన్ని మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ ఇరిగేషన్ అధికారులు మరియు రెవెన్యూ అధికారులు తెలుగుదేశం నాయకులతో కలిసి బ పరిశీలించారు , ఈ సందర్భంగా ఎస్ వి ఎస్ ఎన్ వర్మ మాట్లాడుతూ తాత్కాలికంగా ఇసుక బస్తాలతో గట్లను బలపరిచారని అయితే ఈ ప్రాంతంలో ఉధృతంగా ప్రవహిస్తే ఎదురుగా ఉన్న జాతీయ రహదారి సైతం కోతకు గురయ్యే అవకాశం ఉందన్నారు,

పిఠాపురం రైతుల దుస్థితి ఈ విధంగా అవ్వడానికి మాజీ ఎమ్మెల్యే మాజీ ఎంపీలు కారణమని సంచలన వ్యాఖ్యలు చేశారు, తెదేపా హయాంలో ఏలేరు రెండవ ఫేస్ ఆధునీకరణకు 160 కోట్లతో అప్పటి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు టెండర్లు పిలిచారన్నారు, తర్వాత వచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వైకాపా ప్రభుత్వం పిఠాపురం రైతులు నడ్డి విరుస్తూ మాజీ ఎంపీ ఎమ్మెల్యేల సిఫార్సులు మేరకు ఆధునికరణను రద్దు చేశారన్నారు.

రైతుల నుండి స్థల సేకరణలు కూడా చేయడం జరిగిందని ఏలేరు ఆధునీకరణ రెండవ పేస్ లో భాగంగా పనులు జరగనిచ్చు ఉంటే నేడు ఈ దుస్థితి రాకపోదునని పిఠాపురం నియోజకవర్గంలో గల 60 వేల ఎకరాల ఆయకట్టు ప్రశాంతంగా ఉండేదన్నారు, ఆధునీకరణ జరగకపోవడం మూలంగానే ప్రతి సంవత్సరం ఏలేరు దిగువకు విడిచిన నీరు పిఠాపురం రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తుంది అన్నారు, అలాగే ఏలూరు నుండి వచ్చే జలాలను మాత్రమే నాయకులు పంచుకుంటున్నారని వరదలు వచ్చిన సమయంలో తోక భాగంగా ఉన్న పిఠాపురానికి మొత్తం వరద నీటిని వదిలేయడం వల్ల తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు, ప్రతిసారిలా కాకుండా ఈసారి ఏలేరు నుండి 2500 క్యూసెక్కుల నీటిని పెద్దాపురం నియోజకవర్గానికి మళ్లించడం వల్ల పిఠాపురంలో నష్ట ప్రభావం తగ్గిందని తెలిపారు, 2/3వంతు వరద నీరు పిఠాపురం వైపు విడిచి పెట్టాలని 1/3 వంతు పెద్దాపురం వంతుగా ప్రాజెక్టు నిర్మాణం చేసినప్పుడే ప్రకటించారని కానీ గత కొన్ని సంవత్సరాలుగా పిఠాపురం కు మాత్రమే వరద నీటి ని మొత్తాన్ని విడిచిపెట్టడం జరుగుతుందన్నారు. ఒకవేళ వర్షాలు లేక ఏలేరులో నీరు తక్కువగా ఉంటే ముందుగా వేరువేరు నియోజకవర్గాలకు పంటకు ఆ నీరును తరలించుకుంటున్నారని వరదలు వచ్చినప్పుడు మాత్రమే పిఠాపురం కి నీటిని విడుదల చేస్తున్నారని వర్మ తెలియజేశారు. గత ఎంపీ ఎమ్మెల్యేలు ఏలేరు ఆధునీకరణ మరియు పురుషోత్తపట్నం ఆధునీకరణలకు అడ్డుపడి మూలంగానే పిఠాపురం నియోజకవర్గ రైతులు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారని విమర్శించారు.

# యువతకు పోలీసుల హెచ్చరిక

## మాదకద్రవ్యాల వాడకంపై కఠిన చర్యలు




**పిఠాపురం (మనసులో మాట) అక్టోబర్ 30:** పిఠాపురం పట్టణం స్థానిక ఉప్పాడ బస్టాండ్ కూడలిలో పిఠాపురం పట్టణ పోలీసులు మాదకద్రవ్యాల వినియోగం వాటి దుష్పరిమాణాలపై ఎలైట్ యాంటీ - నార్కోటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్ ఫోర్స్ మెంట్ (ఈగల్ ),ప్రత్యేక మాదకద్రవ్యాల నివారణ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో పట్టణ వాసులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు, సర్కిల్ ఇన్స్పెక్టర్ జి శ్రీనివాస్ మత్తు పదార్థాల వినియోగం వల్ల దుష్పరిణామాలను ప్రజలకు తెలియజేస్తూ మాదకద్రవ్యాలు వినియోగించడం వల్ల శారీరకంగా మానసికంగా నష్టం జరుగుతుందన్నారు, సామాజికంగా అనేక దుష్పరిణామాలు ఎదురవుతాయన్నారు,మాదకద్రవ్యాల వినియోగం యువత ఎదుగుదలకు గొడ్డలి పెట్టు లాంటిదన్నారు, మాదకద్రవ్యాల వినియోగం, రవాణా మరియు అమ్మకాలు నిషేధమని హెచ్చరించారు. ప్రతి ఒక్క తల్లిదండ్రులు తమ పిల్లల అలవాట్లపై దృష్టి సారించాలని చెడు మార్గంలో నడుస్తుంటే తల్లిదండ్రులు అదుపులో పెట్టాలని సూచించారు, గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాలు వినియోగంపై ఉపేక్షించేది లేదన్నారు, యువత మత్తుతో జీవితాలను చిత్తు చేసుకోవద్దని హితవు పలికారు, పిల్లల భవిష్యత్తుపై పడే ప్రతికూల ప్రభావాలపై చర్చించి యువతను సరైన దశలో నడిపించేందుకు తల్లిదండ్రులు మరియు సమాజం కలిసి ముందుకు రావాలని పిలుపునిచ్చారు, ఎవరైనా వ్యక్తులు మాదగద్రవ్యాల వినియోగం మరియు రవాణా చేస్తుంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు, ఈ కార్యక్రమంలో పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ మణికుమార్, ఈగల్ టీం సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పరామర్శ



**తణుకు (మనసులో మాట) అక్టోబర్ 30..** వేల్పూరు గ్రామానికి చెందిన తెలుగు దేశం పార్టీ నాయకులు రెడ్డి దుర్గారావు (చిన్న అబ్బులు) తల్లి రెడ్డి సుందరమ్మ ఇటీవల కాలంలో మరణించిన విషయం తెలుసుకున్న తణుకు శాసనసభ్యులు ఆరమిల్లి రాధాకృష్ణ మరణించిన వారి నివాసానికి వెళ్లి, కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, మండలాల పార్టీ నేతలు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఐ.పంగిడిలోని క్వారీలు, రసాయన కాలుష్యం అంశంపై..

# కలెక్టర్ కీర్తి చేకూరి తక్షణ చర్యలు





**కొవ్వూరు (మనసులో మాట), అక్టోబరు 30:** కొవ్వూరు నియోజకవర్గం ఐ పంగిడి గ్రామ పరిసరాల్లో ఉన్న క్వారీలలో అక్రమంగా తవ్వకాలు జరిపి, 150 అడుగుల లోతు వరకు ఉన్న ఖనిజ సంపదను తవ్వి, ఆ క్వారీ గోతులను సత్రు మట్టితో పూడ్చకుండానే వదిలివేయడం, అలాగే ఆ గోతుల్లో చెత్త, కొన్ని పరిశ్రమల నుంచి వెలువడే కెమికల్స్‌ను వదలడం వలన పరిసర ప్రాంతాల్లో కాలుష్య సమస్యలు తీవ్రరూపం దాల్చుతున్నాయి. ఈ విషయమై సామాజిక మాధ్యమాల్లో ప్రచురితమైన ప్రతికూల కథనాన్ని గమనించిన జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తక్షణమే స్పందించి చర్యలు ప్రారంభించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, జిల్లా మైన్స్ అధికారి డీ ఫణి భూషణ్ రెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం శంకర రావులతో కూడిన బృందాన్ని క్షేత్ర స్థాయి పరిశీలనకు పంపించారు. సదరు అధికారులు గురువారం ఐ పంగిడి గ్రామ పరిసరాల్లోని క్వారీలను పరిశీలించి, రసాయనాల వాసన, నీటి కలుషణం వంటి అంశాలను పూర్తి స్థాయిలో అధ్యయనం చేశారు. క్షేత్ర స్థాయి సమీక్ష అనంతరం, తగు నివేదికను సిద్ధం చేసి జిల్లా పరిపాలనకు సమర్పించనున్నట్లు ఆర్డీవో రాణి సుస్మిత తెలిపారు.

ఈ ఘటనకు సంబంధించిన వ్యక్తులు, సంస్థలపై ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలియజేశారు. ప్రజల ఆరోగ్యాన్ని, పర్యావరణాన్ని రక్షించడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని, ఇలాంటి నిర్లక్ష్య చర్యలపై కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.



## రూ. 3.5 కోట్ల అభివృద్ధి పనులకు ఆమోదం

### సాధారణ కౌన్సిల్ సమావేశంలో 16 అంశాలకు కౌన్సిలర్‌లు ఆమోదం

**రామచంద్రపురం(మనసులో మాట) అక్టోబర్ 30:** పురపాలక సంఘ పరిధిలో వార్డుల వారీగా ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను చేపట్టాలని పలువురు మున్సిపల్ కౌన్సిలర్‌లు విజ్ఞప్తి చేశారు. పురపాలక సంఘం కౌన్సిల్ హాల్ నందు గురువారం చైర్ పర్సన్ గాధంశెట్టి శ్రీదేవి అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పట్టణంలోని పలు వార్డుల్లో సాధారణ నిధులు రూ. 3.5 కోట్లతో చేపట్టే అభివృద్ధి పనులకు సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. పట్టణంలోని 28వార్డుల్లోను రూ.2.90 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులపై చర్చించారు. ఈ సందర్భంగా మున్సిపల్ విప్, వాడ్రేవు సాయిప్రసాద్ మాట్లాడుతూ మున్సిపల్ సాధారణ నిదులు తక్కువగా ఉండటంతో ఆమోదించిన వాటిలో ప్రాధాన్యత క్రమంలో నిర్వహించాలన్నారు. రూ. 5లక్షల లోపు అభివృద్ధి పనులను టెండర్ల ప్రక్రియ వల్ల పనులు జాప్యం జరుగుతుందని నామినేషన్ పద్ధతిలో పూర్తి చేయాలని కోరారు. పలు వార్డుల్లో కౌన్సిలర్‌లు సూచించిన పనులకు కాకుండా కార్యకర్తలు సూచించిన వాటికి ప్రాధాన్యతను ఇవ్వటమేమిటని విమర్శించారు. జగనన్న కాలనీల్లో అసంపూర్తిగా పనులు చేసిన కాంట్రాక్టర్లపై ఇంతవరకు ఎందుకు చర్యలు తీసుకోవాలని తక్షణం జగన్నన్న కాలనీల్లో జరిగిన అవినీతిపై చర్యలు తీసుకుని పనులు పూర్తి చేయాలని కోరారు. మరో కౌన్సిలర్ అంకం శ్రీనివాసు మాట్లాడుతూ సంబందిత కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోకపోతే కలెక్టర్‌ను కలిసి జరిగిన అవినీతిపై ఫిర్యాదు చేస్తామన్నారు. సుప్రీం కోర్టు తీర్పు మేరకు పట్టణంలో కుక్కల బెదను తగ్గించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్లు విజ్ఞప్తిచేశారు. రుడా నిధులు రూ 1.5 కోట్లతో ప్రధాన రహదారి మధ్య మొక్కలు పెంచేందుకు ఈ సమావేశంలో తీర్మాణం చేశారు. కొత్తూరు రోడ్డులోని డంపింగ్ యార్డు నందు పొగ బయటకు రాకుండా రూ. 3లక్షలతో మోటారు పైప్‌లైన్‌లను వేసేందుకు కౌన్సిలర్‌లు ఆమోదం తెలిపారు. సాధారణ సమావేశంలో మత్తం 16 అంశాలను ఆమోదించగా అత్యవసర సమావేశంలో 3 అంశాలను సభ్యులు ఆమోదించారు. వైస్ చైర్మన్‌లు కోలమూరి శివాజీ, చింతపల్లి నాగేశ్వరరావు. మున్సిపల్ కమీషనర్ కేవిఆర్ఆర్ రాజు అధికారులు పాల్గొన్నారు.

## రెండవ రోజు సప్తనది జలాభిషేక మహోత్సవములు





**పిఠాపురం, (మనసులో మాట) అక్టోబరు 30..** పిఠాపురం పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీపాద శ్రీ వల్లభ మహా సంస్థానం నందు శ్రీపాద శ్రీ వల్లభ స్వామి వారి పాధికులకు సప్తనది జలాభిషేకం మహోత్సవములు ఘనంగా జరుగుతున్నవి, పూజ గురువులు శ్రీశ్రీశ్రీ సజ్జనగడ రామస్వామి 101వ జయంతి మహోత్స వాలను పురస్కరించుకుని ఈ ఉత్సవాలు చేస్తున్నట్లు ఆలయ ఈవో ఆర్ సౌజన్య ప్రభాకరన్ తెలిపారు , ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడు రోజులు సాగే ఉత్సవాలలో గురువారం రెండ వ రోజు నాడు మహా రుద్రాభిషేకం ఘనంగా జరిపినట్లు తెలిపారు, భక్తులకు ఎటువంటి ఆటంకం లేకుండా అన్ని సౌకర్యాలు చేసినట్లు తెలిపారు , గురువారం రెండవ రోజు ఉత్సవాలలో భాగంగా శ్రీపాద శ్రీ వల్లభ స్వామి వారికి సహస్ర లింగార్చన మహా మృత్యుంజయ పాశుపతాభిషేకం మరియు పూజా నీరాజనం, మంత్రపుష్పము,సహస్ర లింగార్చన, లక్ష్మీ గణపతి సహిత శ్రీ రుద్రహోమం శ్రీ దత్తమాల మహా మంత్రం హోమం, చతుర్వేద స్వస్తి ఆశీర్వచనము వంటి పూజ కార్యక్రమాలు నిర్వహిం చినట్లు ఆలయ వేద పండితులు తెలిపారు. ఈ కార్యక్రమాలలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## తెలుగు భాషాభిమానులకు పండుగ

### ప్రభుత్వ నిర్ణయంపై బ్రౌన్ మందిరం హర్షం

**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 30 :** తెలుగు భాషాభివృద్ధికి విశేష కృషి చేసిన సీపీ బ్రౌన్ జయంతిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పండుగ లా నిర్వహించాలని నిర్ణయించడం తెలుగు భాషాభిమానులకు అసలైన పండుగ అని సీపీ బ్రౌన్ మందిరం నిర్వాహకుడు సన్నిధానం శాస్త్రి హర్షం వ్యక్తం చేశారు. బ్రౌన్ సేవలను ఇంత వరకూ స్వచ్ఛందంగా, కడప, రాజమండ్రి వంటి ప్రాంతాలలోనే ప్రస్తుతించగా ప్రభుత్వం ముందుకు రావడం తెలుగు ప్రేమికులకు ఆనందకరమని గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు సీపీ బ్రౌన్ విగ్రహం స్థాపించాలని ఎంతోమంది ప్రజాప్రతినిధులకు, అధికారులకు చేసిన విజ్ఞప్తులు బుట్ట దాఖలయ్యాయని సన్నిధానం శాస్త్రి ఆవేదన వ్యక్తం చేశారు. కుల సంఘాల ప్రాతిపదికన విగ్రహాలకు అనుమతులు ఇచ్చిన రాజమండ్రి ప్రజా ప్రతినిధులు, అధికారులు బ్రౌన్ విగ్రహం విషయంలో బాధ్యతారహితంగా వ్యవహరించారని ఆయన ఆరోపించారు. బ్రౌన్ మందిరం స్వచ్ఛందంగా విగ్రహ స్థాపనకు ముందుకు వచ్చినా ఫలితం లేకపోయిందని శాస్త్రి ఆవేదన చెందారు. రాజమండ్రి సబ్ కలెక్టర్ గా మెజిస్ట్రేట్ గా పని చేసిన బ్రౌన్ సేవల పట్ల ఇప్పటికయినా ప్రభుత్వం కళ్ళు తెరవడం సంతోషం అన్నారు. ప్రభుత్వానికి చిత్త శుద్ధి వుంటే రాజమండ్రిలో బ్రౌన్ విగ్రహం స్థాపించాలని సన్నిధానం శాస్త్రి కోరారు.

## మొంథా తుఫాను తదనంతర పరిస్థితిపై క్షేత్రస్థాయి పర్యటన చేపట్టిన ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు





**ఐ పోలవరం మండలం,(మనసులో మాట), అక్టోబర్ 30..** మొంథా తుఫాను తదనంతరం క్షేత్రస్థాయిలో జరిగిన నష్టాన్ని అంచనా వేయడానికి ఈరోజు స్థానిక శాసనసభ్యులు ఐపోలవరం మండలం ఐ పోలవరం మరియు టి.కొత్తపల్లి లో క్షేత్రస్థాయి పర్యటన చేపట్టారు.

ఈ సందర్భంగా వారు అకాల వర్షాలకు దెబ్బతిన్న వరి మరియు ఇతర పంటలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ రైతుల ప్రజలతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి ఆధ్వర్యంలో తుఫాను ను చాలా సమర్థవంతంగా ఎదుర్కొందని ప్రాణ ఆస్తి నష్టాలను చాలా వరకు తగ్గించగలిగాం అయినప్పటికీ వ్యవసాయ మరియు ఉద్యాన రంగాలకు జరిగిన నష్టాన్ని కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నివేదిస్తున్నామని రైతులు అధైర్య చెందవద్దని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నేతలు కార్యకర్తలు ప్రజలు అధికారులు మీడియా మిత్రులు పాల్గొన్నారు.

## వెంకటాయపాలెంలో మునిగిన పొలాలను పరిశీలించిన ఆర్డీవో రాణి సుస్మిత





**గోపాలపురం (మనసులో మాట), అక్టోబరు 30:** కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత గురువారం సాయంత్రం గోపాలపురం మండలం వెంకటాయపాలెం గ్రామంలో తుపాను కారణంగా మునిగిన వ్యవసాయ పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన ఆమె, రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల సహాయం అందిస్తుందని భరోసా ఇచ్చారు. జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశాల మేరకు క్షేత్ర స్థాయిలో పంట నష్టాలను అంచనా వేయడం జరుగుతోందని ఆర్డీవో తెలిపారు. రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, నష్టపరిహారం కోసం అవసరమైన నివేదికలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించబడతాయన్నారు. సందర్శనలో వ్యవసాయ శాఖ అధికారులు, తహసీల్దార్, సిబ్బంది, స్థానిక రైతులు పాల్గొన్నారు.



## సర్వం కోల్పోయిన రైతులకు ఆర్థిక సాయం చేయాలి

### వైసీపీ నేతల డిమాండ్

**కపిలేశ్వరపురం (మనసులో మాట) అక్టోబర్ 30..** భారీ తుఫాను,ఈదురు గాలులు,భారీ వర్షాల కారణంగా మండలం లోని గ్రామాల్లో వేలాది ఎకరాల్లో వ్యవసాయ వరి పంట పొలాలు నీట మునిగి రైతులు కోలుకోలేని దెబ్బ తగిలిందని రైతులందరికీ పంట నష్ట పరిహారం విధిగా ఇవ్వాలని వైసీపీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. మండల పార్టీ అధ్యక్షులు గూటం సత్యనారాయణ ఆధ్వర్యం లో గురువారం వైస్ ఎంపీపీ భానుప్రసాద్ రైతుబంధు అధ్యక్షులు పుట్టా కృష్ణబాబు, మెర్ల రామకృష్ణ ,చూడే సూరిబాబు చోడే నానిబాబు మండల పరిషత్ విప్ పలివెల మధు తదితరులు తుఫాను కారణం గా నీట మునిగిన పంట పొలాలను వారు సందర్శించారు.మేడిశెట్టి దుర్గారావు అంగర సర్పంచ్ వాసా కోటేశ్వరరావు, ప్రగడ అర్జున్ రావు బుంగ దావీదు బెల్లం సుధీర్ వల్లూరు సుబ్బారావు జువ్వల చంటి నాగబత్తుల శ్రీహరి నాగబత్తుల కళ్యాణ బెల్లం కిషోర్ గడ్డం రాజా దాసిరాజు బీర వెంకట్ నాగ బత్తుల గణేష్ గోడి సతీష్ బెల్లం లచ్చయ్య కనపర్తి కిట్టయ్య గోడి సునీల్ బీర సునీల్ రైతులను పరామర్శించి పంట నష్ట పరిహారం వచ్చే వరకూ వైసీపీ నాయకులు ప్రభుత్వం పై ఒత్తిడీ తెచ్చి రైతులకు ఆర్థిక న్యాయం జరిగే వరకూ పనిచేస్తారని భరోసా ఇచ్చారు.

## పంట నష్టాన్ని పరిశీలించిన శాస్త్రవేత్తల బృందం

### జిల్లాలో 50 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనా



**తాళ్లరేవు(మనసులో మాట), అక్టోబరు30:** మొంథా తుఫాను ప్రభావంతో పంటలకు జరిగిన నష్టాన్ని పరిశీలించేందుకు వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు, శాస్త్రవేత్తల బృందం గురువారం తాళ్ళరేవు మండలంలోపర్యటించింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం పరిశోధనా సంచాలకులు డా.పివి సత్యన్నారాయణ నేతృత్వంలో సైంటిస్ట్ల బృందం, జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ విజయ్ కుమార్ నేతృత్వంలో అధికారుల బృందం సంయుక్తంగా నష్టాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సత్యన్నారాయణ మాట్లాడుతూ తుఫాను కారణంగా వరితోపాటు మొక్కజొన్న, పత్తి, వేరుశనగ, ఉద్యాన పంటలకు నష్టం వాటిల్లిందన్నారు. ముఖ్యంగా కోస్తాజిల్లాల్లో వరి పూతనుంచి కోతకు సిద్దంగా ఉన్న పరిస్థితుల్లో పడిపోవడం వల్ల తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. ప్రాథమిక అంచనాల ప్రకారం రాష్ట్రంలో 3 లక్షల పైచిలుకు ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు ప్రాథమికంగా అంచనా వేసామన్నారు. పడిపోయిన పంటను ఏ విధంగా రక్షించుకోవాలి, ఎంత నష్టం వచ్చింది అనే అంశాలపై అధ్యయనం చేస్తున్నామన్నారు. మొంథా తుఫాను నెల్లూరు జిల్లాలనుంచి శ్రీకాకుళం వరకు ఎక్కువ నష్టాన్ని చేకూర్చిందన్నారు. కొన్ని రోజుల వ్యవధిలోనే నష్ట పరిహారం అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో సుమారు 2 లక్షల 24 వేల ఎకరాలు సాగుచేసారన్నారు. దీనిలో మొంథా తుఫాను కారణంగా సుమారు 50 వేల ఎకరాల్లో నష్టం జరిగినట్లు ప్రాథమికంగా అంచనా వేసినట్లు తెలిపారు. వీటిలో వరి సుమారు 40 వేల ఎకరాల్లో నష్టం జరుగగా, 5 వేల ఎకరాల్లో పత్తి, మిగిలిన 5 వేల ఎకరాల్లో మినుము, మొక్కజొన్న తదితర పంటలకు నష్టం కలిగినట్లు గుర్తించామన్నారు. హెక్టారుకు రూ.25 వేల చొప్పున నష్ట పరిహారం అందించేందుకు ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. నష్టం ఎంతమేర జరిగిందనేది శాస్త్రవేత్తలచే అంచనా వేస్తున్నట్లు తెలిపారు. 33 శాతం కన్నా ఎక్కువ నష్టపోతే పరిహారం అందజేయడం జరుగుతందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడీ బూబూరావు, ఏఓ ఎన్. ప్రశాంతి. సైంటిస్టు, ఇంజరం సర్పంచ్ ముద్దన వెంకట శివరామ ప్రసాద్, ఎంపీటీసీ సభ్యురాలు కోరుకొండ కిరణ్ కుమారి, చంటి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ కుటుంబాన్ని ఆదుకుంటాం- ఎంపీ హరీష్



**తాళ్ళరేవు(మనసులో మాట) అక్టోబర్ 30:** తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో నిరాశ్రయులైన కుటుంబాల వారందరినీ అన్ని విధాల కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్ తెలిపారు. గురువారం తాళ్లరేవు మండల పరిధిలోని గాడిమొగ తుఫాను బాధితులకు రేషన్ పంపిణీ చేశారు. మండల పరిధిలోని గాడిమొగలో తుఫాను బాధితులకు రేషన్ సరుకులు పంపిణీ చేశారు. అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్, ముమ్మడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు ఆధ్వర్యంలో బాధితులకు బియ్యం, పంచదార పంపిణీ చేశారు. సుమారు 3,000 మందికి పైబడి బాధితులు ఉండగా.. గురువారం నుంచి నిత్యావసర సరుకులు సివిల్ సప్లై అధికారుల ద్వారా పంపిణీ చేశారు. తాళ్లరేవు తహసిల్దార్ పితాని త్రినాధరావు పర్యవేక్షణలో రెవెన్యూ సిబ్బంది, రేషన్ డీలర్ల సమక్షంలో బాధితులకు బియ్యం, పంచదార పంపిణీ ప్రారంభించారు. త్వరలో వీరందరికీ ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం ఇచ్చే అవసరాలతో పాటు నగదు సైతం పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ధూళిపూడి వెంకటరమణ, ఎంజి సూర్యనారాయణ, కామాడి మాతరాజు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
రాయలసీమ
కర్నూలు | అనంతపురం
చిత్తూరు | కడప
శుక్రవారం 31 అక్టోబర్ 2025


# ఆలయంలో నూతన విగ్రహాల ప్రతిష్ఠ

**పలమనేరు అక్టోబర్ 30 ( మనసులో మాట):**పట్టణ సమీపంలోని గంగవరం, సాయి గార్డెన్ సిటీలో వెలసిన శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో నూతనంగా ప్రతిష్ఠించనున్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి,శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలు నవంబర్ 1 నుండి నవంబర్ 3, 2025 వరకు అత్యంత వైభవంగా జరగనున్నాయని ఆలయ కమిటీ ఒక ప్రకటనలో తెలిపింది.మూడు రోజుల పాటు జరిగే ఈ పుణ్యకార్యాలు వైదిక సంప్రదాయాల ప్రకారం యాగశాల కార్యక్రమాలు హోమాలు, అర్చనలు పూర్ణాహుతి వంటి ఘట్టాలతో నిర్వహించబడతాయని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ప్రధానంగా నవంబర్ 3, 2025 (సోమవారం) ఉదయం 9:15 గంటల నుండి 10:15 గంటల మధ్య శ్రీ అభయ ఆంజనేయ స్వామి, శ్రీ సుబ్రహ్మణ్య స్వామి విగ్రహ ప్రతిష్ఠ శ్రీ కుమార్ స్వామి ఆధ్వర్యంలో వేద పండితుల ద్వారా




జరగనుంది.ఇందులో భాగంగా నవంబర్ 1 (శనివారం)సాయంత్రం 5:00 గంటలకు గణపతి పూజ పుణ్యాహవచనం, యాగశాల ప్రవేశం కలశ ప్రతిష్ఠాపన నవంబర్ 2 (ఆదివారం): ఉదయం 7:30 గంటలకు నవగ్రహ పూజలు శ్రీరామ మూల మంత్ర హోమం ఆంజనేయ సుబ్రహ్మణ్య హోమాలు వేదపారాయణం, నవంబర్ 3 (సోమవారం) ఉదయం 7:00 గంటల నుండి విగ్రహ ప్రతిష్ఠ, నేత్రోన్మీలనం, గోపూజ, పూర్ణాహుతి దివ్య దర్శనం తీర్థప్రసాద వితరణ జరుగుతుందని కమిటీ సభ్యులు పేర్కొన్నారు.ఈ చారిత్రక ప్రతిష్ఠా మహోత్సవంలో సాయి గార్డెన్ సిటీ నివాసితులు, సమీప ప్రాంత భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ స్వామి వారి దివ్య ఆశీర్వాదాన్ని పొందాలని ఆలయ కమిటీ ఒక ప్రకటనలో పేర్కొంది.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గుణశేఖరన్,లక్ష్మీ నారాయణ,మోహన్ రెడ్డి, దేవనాథ రెడ్డి, వెంకటేశు, శ్రీనివాసులు రెడ్డి, శ్రీకాంత్,దేవకుమార్, బైరాగి, తులసినాదంనాయుడు,రవిచంద్ర రెడ్డి, ఆనంద బాబు తదితరులు పాల్గొన్నారు.

## పలమనేరు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన న్యాయమూర్తి లిఖిత




**పలమనేరు అక్టోబర్ 30 ( మనసులో మాట):**సుప్రీం కోర్టు,హైకోర్టు ఆదేశాల మేరకు గురువారం పలమనేరులోని ప్రభుత్వ ఆసుపత్రిని జూనియర్ సివిల్ న్యాయమూర్తి లిఖిత ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడికి వస్తున్న రోగులకు సరైన వైద్యం అందిస్తున్నారా అని డాక్టర్స్ ని అడిగి తెలుసుకున్నారు. అలాగే పరిశుభ్రతను పాటించాలని డాక్టర్లకు అక్కడ ఉన్న సిబ్బందికి సూచనలు ఇచ్చారు. అక్కడ అందిస్తున్న సేవలు గురించి ఆరా తీశారు. ఇక్కడకు వచ్చు పేద, వయోవృద్ధులకు మెరుగైన వైద్యాన్ని అందించాలని డాక్టర్లకు, సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో పలమనేరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎల్. భాస్కర్, సీనియర్ న్యాయవాది అరిపుల్లాఖాన్, డాక్టర్లు,ఆస్పత్రి సిబ్బంది. కోర్టు సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి



**పలమనేరు అక్టోబర్ 30( మనసులో మాట) :** పలమనేరు మండలంలో మండల స్థాయి రాజ్యాంగ దినోత్సవ పోటీలు ఈ రోజు గవర్నమెంట్ హై స్కూల్ జరిగినది.ఈ పోటీలలో వ్యాస రచన పోటీలలో కె. అనుశ్రీ 9 వ తరగతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు)పలమనేరు వకృత్వపు పోటీలలో పి.రోహిత్ 9 వ.తరగతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొలమాసినపల్లి, క్విజ్ పోటీలలో విష్ణువర్ధన్,భరత్, అఫాన్,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొలమాసనపల్లి ప్రథమ స్థానంలో నిలిచారు.వీరు 31.10.2025వ తేదీన గవర్నమెంట్ హై స్కూల్ పలమనేరులో జరిగే నియోజకవర్గస్థాయి పోటీలలో ఉంటుంది.మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులను మండల విద్యాశాఖాధికారులు లీలారాణి, బాలసుందరం, హై స్కూల్ హెడ్ మాస్టర్ షంషేర్ అభినందించారు. అదే విధంగా నియోజకవర్గ స్థాయిలోని 5 మండలాలైనపలమనేరు ,గంగవరం, బైరెడ్డిపల్లి, పెద్దపంజాణి, వీ.కోట లలో మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులకు నియోజకవర్గ స్థాయి పోటీలు 31. 10. 2025 వ తేదీన గవర్నమెంట్ హై స్కూల్, పలమనేరు వేదికగా నిర్వహించడం జరుగుతుంది. నియజకవర్గ స్థాయిలో గెలుపొందినవారు. జిల్లా స్థాయి కి ఎంపిక చేయబడతారు. నియోజకవర్గ స్థాయిలో(1)ఎస్సయ్ రైటింగ్ -3 టాప్పర్స్ (2)ఎలక్యూషన్ -3టాప్పర్స్ఇందులోని 6 మందికి క్విజ్ నిర్వహించి ఒక్కరిని మాత్రమే సెలెక్ట్ చేయాలి.టాపిక్స్ ఎస్సయ్ రైటింగ్ : హిస్టరీ బేహింద్ మేకింగ్ అఫ్ ఇండియన్ కన్స్టిట్యూషన్ ఎలాక్యూషన్: మేకింగ్ ఇండియా త్రు విక్సిత్ ఆంధ్ర ప్రదేశ్ క్విజ్: కన్స్టిట్యూషన్ అఫ్ ఇండియా అని తెలిపారు.

## విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించాలి



**పలమనేరు అక్టోబర్ 30 ( మనసులో మాట ):** ఎస్ వి సి ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం స్టూడెంట్ ఇండక్షన్ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేసులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. వెంకటేశులు మాట్లాడుతూ... కళాశాలలో వివిధ రకాల సదుపాయాలు కలవని వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుంటే సాధించ లేనిది అంటూ ఏమీ లేనిదని తెలిపారు. విద్యార్థుల మధ్య ఎటువంటి రాగద్వేషాలు ఉండకూడదని తెలిపారు. సహకారం లేని విద్య వ్యర్థమని తెలిపారు. దేశానికి వెన్నెముక యువతని తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నందీశ్వరయ్య మాట్లాడుతూ.... విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించాలని తెలిపారు. సర్వోత్తమ అభివృద్ధికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ సమన్వయకర్త డాక్టర్ జయశంకర్, ఐక్యూఎస్సీ కోఆర్డినేటర్ డాక్టర్ బెనజీర్, అధ్యాపకులు డాక్టర్ శశికళ, సురేష్, కిరణ్, డాక్టర్ రాజేష్, రజని, సుధారాణి, మునీశ్వరి, రెడ్డప్ప, జయరామ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆచూకీ తెలపండి రూరల్ ఎస్సై శ్రీనివాసులు

**ధర్మవరం: అక్టోబర్ 30 (మనసులో మాట):** ఈనెల 28వ తేదీరాత్రి సుమారు 7.00 గంటల సమయం లో ధర్మవరం నుండి బత్తలపల్లి వెళ్ళు రోడ్ లో గొట్లూరు గ్రామం బిందెల ఫ్యాక్టరీ వద్ద ఒక గుర్తు తెలియని వాహనం ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి, వయసు సుమారు 50-55 సంవత్సరాలు ను గుద్ది అక్కడ నుండి వెళ్ళిపోయినది అని, ఈ ప్రమాదం లో అతనికి తీవ్ర గాయాలయినాయి అని, వెంటనే సదరు వ్యక్తిని చికిత్స నిమిత్తం అక్కడ నుండి అంబులెన్స్ లో అనంతపురము ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడమైనది అని,చికిత్స పొందుతూ అక్టోబర్ 30 ఉదయం అనంతపురము ప్రభుత్వ ఆసుపత్రి నందు మృతి చెందాడని రూరల్ ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుతం అతని శవము అనంతపురము ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ రూము నందు కలదు అని, చనిపోయిన వ్యక్తి వయసు సుమారు 50-55 సంవత్సరాలు ఉంటాయని, బ్లూ కలర్ రైన్ కోట్, తెలుపు రంగు ఫుల్ షర్ట్, బ్లూ కలర్ ప్యాంటు, కాఫీ కలర్ కట్ డ్రాయర్ వేసుకొని ఉండి బట్టలు మాసి ఉన్నవి అని తెలిపారు. అతని తలపై,



గడ్డం పై సుమారు 1 ఇంచు తెలుపు , నలుపు వెంట్రుకలు కలవు, అతని వద్ద పేరు వివరాలకు సంబంధించి ఎలాంటి ఆధారాలు లభించలేదు అని తెలిపారు.అతని గురించి వివరాలు ఏమైనా తెలిస్తే రూరల్ సీఐ 9440796832 లేదా ఎస్సై 9440796834 ఫో న్ నంబర్లకు సమాచారం ఇవ్వవలసిందిగా వారు తెలిపారు.

## కౌన్సిల్ హాల్లో అజెండా ను కౌన్సిలర్లు తీర్మానించక, బాయ్ కాట్

**మొదట అజెండా అంశాలపై చర్చించాలన్న కమిషనర్, కూడదు అన్న చైర్మన్ కౌన్సిలర్లు.**

**మాటల యుద్ధముతో ముగిసిన కౌన్సిల్ సమావేశం**



**ధర్మవరం అక్టోబర్ 30 (మనసులో మాట):** పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో అజెండాకు సంబంధించిన 23 అంశాలను చదవక ముందే, కౌన్సిలర్లు అడ్డుకొని, తొలుత కేబుల్ అజెండాను పై చర్చ జరపాలని మున్సిపల్ కమిషనర్ సాయి కృష్ణను కోరగా, కూడదు మొదట 23 అంశాలపై చర్చ జరగాలని, ఆ తర్వాతనే చట్టం ప్రకారం చర్యలు తీసుకొని న్యాయం చేస్తామన్న తెలపడంతో, అజెండాను తాము తీర్మానించాము అని కౌన్సిలర్లు తెలపడంతో, అటు కౌన్సిలర్లు, ఇటు మున్సిపల్ కమిషనర్ తో పాటు అధికారులు కూడా బాయ్కాట్ చేసి వెళ్లిపోవడం జరిగింది. తొలుత మున్సిపల్ చైర్మన్ కాచెర్ల లక్ష్మి మాట్లాడుతూ కౌన్సిల్ సమాచారాన్ని మూడు రోజులు ముందుగా తెలపాలని ఎన్నో సమావేశాల్లో తెలిపిన కూడా అధికారులుగా మీరు ఎందుకు స్పందించడం లేదని వారు నిలదీశారు. అంతేకాకుండా తాము ఇచ్చిన టేబుల్ అజెండాను చర్చించాలని, ఇది ప్రజలకు సంబంధించిన విషయం అని తెలిపిన కూడా అధికారులు ఎందుకు స్పందించడం లేదని, దీని వెనుక ఎన్డీఏ కూటమి నాయకుల అస్తముందా?? అని వారు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. అజెండా ఆమోదముకు తాము అడ్డు కాదని, పట్టణ అభివృద్ధికి అడ్డు కాదని, అజెండాకు ముందు పట్టణ సమస్యలు మాట్లాడితే తప్పు?? అని అధికారులను వారు నిలదీశారు. అంతేకాకుండా చైర్మన్ తో పాటు వైస్ చైర్మన్ జయరాం రెడ్డి, కౌన్సిలర్ చందమూరి నారాయణరెడ్డి, కౌన్సిలర్ లు మాసపల్లి సాయికుమార్, భాగ్యలక్ష్మి మాట్లాడుతూ కుక్కల ఆపరేషన్ కొరకు 18 లక్షలు ఖర్చు చేశారని, ఆ ఖర్చుకు లెక్క చెప్పరా?? ఎన్ని కుక్కలకు వైద్యం చేశారు. అన్న వివరాలు మీరు ఎందుకు చెప్పడం లేదు అని వారు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. ఇకపోతే పట్టణంలో వీధి లైట్లు, తాగునీటి సమస్య, తదితర సమస్యలను ఎప్పుడు చర్చించిన దానికి పరిష్కారం ఎందుకు అధికారులు చూపడం లేదో అని వారు మరోసారి అధికారులను ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ధర్మవరమును ఎంతగానో అభివృద్ధి చేసి మంచి గుర్తింపును ప్రజల వద్ద పొందారని, అటువంటి మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకల ప్రసీని ఎందుకు మీరు తొలగించాలని వారు ప్రశ్నించారు. మరి టిడిపి, బిజెపి, జనసేన పార్టీల ఫ్లెక్సీలు ఇప్పటివరకు సమయం అయిపోయిందని అయినా కూడా ఫ్లెక్సీలు ఎలా కొనసాగుతున్నాయని వారు ప్రశ్నించారు. అంతేకాకుండా ఎక్కడబడితే అక్కడ అతి పెద్ద ఫ్లెక్సీలు పెట్టడం మీకు సమంజసమేనా? ఆ ఫ్లెక్సీలు కట్టినవాళ్లు మున్సిపల్ కార్యాలయానికి చలానా కట్టారా? ఎంత కట్టారు అన్న వివరాలను అధికారులు అడిగినా కూడా వారి నుండి సమాధానం లేకపోయింది అని వారు తెలిపారు. ఇక టేబుల్ అజెండాలో ఎమ్మెల్యే కేతిరెడ్డి హయాంలో 12,000 మందికి ఇంటి స్థలము మంజూరు చేయడం జరిగిందని, కొనుతురు లేఔట్ లో 1834, రేగాటిపల్లి లేఔట్ లో 2905, పోతుల నాగేపల్లి లేఅవుట్ లో 6494 మందికి ఇంటి స్థలాలు ఇప్పించడం జరిగిందని వారు గుర్తు చేశారు. కానీ వారికి కావలసిన గ్యాస్ సర్వీస్ కొరకు పిల్లల చదువులకు అవసరమైన ఆధారు చిరునామా ఒక అడ్రస్ కావాలి అంటే ఆ కాలనీలను మన మునిసిపల్ పరిధిలోనికి కలుపుకొని వారికి కల్పించి అన్ని వార్డులతో సమానంగా ఓటర్లు ఉండే విధంగా అవసరమైతే వార్డులతో సమానంగా వార్డుల సంఖ్య పెంచాలని తెలిపారు. డి లిమిటేషన్ చేసి ఆ ప్రాంతాలకు మౌలిక సదుపాయాలను కల్పించాలని తెలిపారు. ఇటువంటి ఈ టేబుల్ అజెండాను చైర్మన్గా, కౌన్సిలర్లుగా మేము అడగడం తప్పు? ప్రజలకు మేము ఏం సమాధానం చెప్పాలి అని అడిగారు. మొత్తం మీద కౌన్సిలర్లకు కమిషనర్లకు మాటల యుద్ధం అధికం కావడంతో అధికారులు తయారుచేసిన అజెండాను తాము తిరస్కరిస్తున్నామని, ఇందుకు తాము బాయ్కాట్ చేస్తున్నామని వారు వెళ్ళిపోయారు. తదుపరి చేసేది లేక అధికారులు కూడా బాయ్కాట్ చేసి వెళ్లిపోయారు. కౌన్సిల్ సమావేశానికి ముందే కమిషనర్ను అధికారులను చైర్మన్ ను కౌన్సిలర్లు చైర్మన్ ఛాంబర్ లోకి పిలిపించుకొని పోతుల నాగేపల్లి, కొనుతురు, రేగాటిపల్లి కాలనీలను మున్సిపాలిటీ లోకి చేర్చేలా అజెండాలో ఎందుకు పొందుపరిచారని వారు అడిగారు. కౌన్సిల్ సమావేశంలో టిపిఓ ఎందుకు హాజరు తెలిపారు. ప్రతి కౌన్సిల్ సమావేశానికి సంబంధిత అధికారులు తప్పనిసరిగా హాజరైనప్పుడే పట్టణములోని సమస్యలు సులభతరంగా చర్చించే అవకాశం ఉంటుందని తెలిపారు. 11 గంటలకు సమావేశం కావలసిన కౌన్సిల్ సమావేశం 12 గంటలకు మొదలైంది. కమిషనర్ ఏకపక్షంగా వ్యవహరించడం సరైన పద్ధతి కాదని కౌన్సిలర్లు దుయ్యబట్టారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ విభాగంలోని వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## నేడే ఆరోగ్య శాఖ మంత్రి ధర్మవరంకు రాక

**నియోజకవర్గ మంత్రి ఇన్చార్జ్ హరీష్ బాబు**



**ధర్మవరం అక్టోబర్ 30 (మనసులో మాట):** భారతదేశపు ఉక్కుమనిషి జాతి సమైక్యతకు ప్రతీక అయిన సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఈనెల 31వ తేదీ శుక్రవారం ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు నియోజకవర్గ మంత్రి ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉత్సవాలను పురస్కరించుకొని దేశవ్యాప్తంగా జరుగుతున్న జాతీయ ఐక్యత దినోత్సవ కార్యక్రమాలలో భాగంగా మంత్రి రానున్నట్లు వారు తెలిపారు. ధర్మవరం పట్టణంలో ఐక్యత ర్యాలీ కూడా నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. కావున పెద్ద ఎత్తున ప్రజలు, ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారి విజ్ఞప్తి చేశారు

## అల్పాహారం పంపిణీ చేయడంలోనే తృప్తి ఉంది



**ధర్మవరం అక్టోబర్ 30 (మనసులో మాట):** అల్పాహారం పంపిణీ చేయడంలోనే తృప్తి ఉందని శ్రీ సత్య సాయి సేవాసమితి-2 సుబ్బదాసు భజన మందిరం పిఆర్టి సర్కిల్ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 200 మంది రోగులకు పాలు బ్రెడ్డు బిస్కెట్లు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సేవాదాతగా ఏ. సత్యనారాయణ, రాధా రాణి వారి కుటుంబ సభ్యులు వ్యవహరించడం పట్ల కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ త్రిపేంద్ర నాయక్ మాట్లాడుతూ శ్రీ సత్య సాయి సేవ సమితి -2 వారు చేస్తున్న ఈ సేవా కార్యక్రమం రోగులకు వరంగా మారిందని, వీరిని స్ఫూర్తిగా తీసుకొని మరి కొంతమంది దాతలు ముందుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు

## గిరిరాజ కాలనీ సందర్శించిన నియోజకవర్గ మంత్రి ఇంచార్జ్ హరీష్ బాబు

**ధర్మవరం అక్టోబర్ 30 (మనసులో మాట)** :పట్టణంలోని గిరిరాజ కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను స్థానిక బీజేపీ నాయకులు రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ దృష్టికి తీసుకువచ్చిన నేపథ్యంలో, మంత్రి ఆదేశాల మేరకు ఆయన నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు ఆ కాలనీని స్వయంగా సందర్శించారు. సందర్శన సందర్భంగా హరీష్ బాబు స్థానిక ప్రజలతో సమీక్ష జరిపి, వారు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను సవివరంగా తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ వర్షాకాలంలో నిల్వవుతున్న నీటి సమస్య, పాడైపోయిన రహదారులు, డ్రైనేజ్ వ్యవస్థ లోపం, అలాగే కాలనీలో పెరిగిపోయిన జంగిల్ , దాని వలన వ్యాపిస్తున్న దోమల సమస్యలపై ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించిన హరీష్ బాబు వెంటనే మునిసిపల్ అధికారులతో అక్కడికక్కడే సమావేశం నిర్వహించారు. కాలనీలోని రహదారుల మరమ్మత్తు, డ్రైనేజ్



వ్యవస్థ ఏర్పాటు, జంగిల్ క్లియరెన్స్ పనులను అత్యవసరంగా ప్రారంభించాలంటూ అధికారులకు సూచించారు. ప్రజల ఇబ్బందులు, సమస్యలు తక్షణమేపరిష్కరించడం మన ప్రధాన బాధ్యత అని తెలిపారు. ప్రతి సమస్యకు సమర్థమైన పరిష్కార చూపించేందుకు కృషి కొనసాగుతుంది తెలిపారు ఈ సందర్శనలో బీజేపీ పట్టణ నాయకులు కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉచిత ఉజ్వల పథకమును సద్వినియోగం చేసుకోండి

**ధర్మవరం అక్టోబర్ 30 (మనసులో మాట):** ప్రభుత్వ ఆదేశాల మేరకు లక్ష్మీ ఎంటర్ప్రైజెస్ పరిధిలోని ప్రజలు ఉచిత ఉజ్వల పథకమును సద్వినియోగం చేసుకోవాలని లక్ష్మీ ఎంటర్ప్రైజెస్, హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీదారులు గోవింద చౌదరి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హతగల వారందరూ కూడా మా కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. తదుపరి రిజిస్ట్రేషన్ చేసుకున్న వారి ప్రకారం విచారణ జరిపి, అర్హత ఉంటే సత్వరమే ఉచిత ఉజ్వల పథకమును అనుమతిస్తామని తెలిపారు. ఈ ఉచిత ఉజ్వల పథకం పొందాలి అంటే ఎలాంటి వాహనాలు కలిగి ఉండరాదని, కుటుంబములోని ఏ ఒక్కరికి నెలకు పదివేల రూపాయలు ఆదాయం మించిన వారికి ఈ పథకం వర్తించదు అని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగిగా ఉండరాదని, ల్యాండ్ ఫోను, రిఫ్రిజిరేటర్ ఉండరాదని, 25 ఎకరాల పైబడి సొంత భూమితో పాటు నీటి వసతి కలిగిన వారికి వర్తించదని, ఐదు ఎకరాల పైబడి వ్యవసాయ భూమి ఉన్నవారికి కూడా వర్తించదని, 50వేల రూపాయలు పైబడి కిసాన్ క్రెడిట్ కార్డు కలిగి ఉన్నవారికి కూడా ఈ పథకము వర్తించదని తెలిపారు. ఇవన్నీ కాకుండా అర్హులైన వారు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు నాలుగు, రేషన్ కార్డ్ జిరాక్స్ ఒకటి, మహిళా ఆధార్ కార్డు జిరాక్స్ ఒకటి, మహిళా బ్యాంక్ పాస్బుక్ జిరాక్స్ 1, పూర్తి చిరునామా, రేషన్ కార్డు లోని కుటుంబ సభ్యులలో 18 సంవత్సరాలు పైబడిన వారి ఆధార్ కార్డు జిరాక్స్ లు, ఎస్సీ ఎస్టీ కులాలవారు కుల ధ్రువీకరణ పత్రాల జిరాక్స్ ఒకటి తప్పక సమర్పించాలని తెలిపారు.

## తుఫాన్ ప్రభావం ఆశ్రమ పాఠశాలలో వంటకష్టాలు తీవ్రం

**చిన్న షెడ్డులో వంట చేస్తూ వర్కర్లు, విద్యార్థులు ఇబ్బందులు**



**హుకుంపేట అక్టోబర్ 30 మనసులో మాట** :మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ ఇంగ్లీష్ మీడియం బాలికల పాఠశాలలో వంటశాల లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.తుఫాన్ ప్రభావంతో వర్షాలు, గాలులు పెరగడంతో తాత్కాలిక షెడ్డులో వంటలు వండే వర్కర్లు దినసరి కష్టాలను ఎదుర్కొంటున్నారు. గాలి దెబ్బకు పొయ్యి మలుగిపోవడంతో వంట చేయడం కష్టతరమైందని, వర్కర్లు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం పాఠశాలలో సుమారు 410 మంది బాలికలు ఉన్నారు. వర్షాకాలం కావడంతో తడి నేల, గాలి దెబ్బల కారణంగా పొయ్యి వెలగకపోవడం వల్ల సమయానికి భోజనం వడ్డించడం కష్టమవుతోందని వారు తెలిపారు.వర్కర్లు మాట్లాడుతూ, “మేం చిన్న షెడ్డులో వంట చేస్తూ తీవ్ర ఇబ్బంది పడుతున్నాం. పొయ్యి ఆరిపోతుంది, పొగ ఎక్కువగా వస్తుంది. పిల్లలకు భోజనం ఆలస్యమవుతోంది. అధికారులు కొత్త వంటశాల నిర్మిస్తే సమస్య తీరుతుంది” అని పేర్కొన్నారు.గ్రామస్థులు, తల్లిదండ్రులు కూడా గిరిజన సంక్షేమ శాఖ అధికారులు తక్షణం స్పందించి పాఠశాలకు స్థిరమైన వంటగది ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు గండ్రాజు పల్లె విద్యార్థి యాసిర్



**పలమనేరుఅక్టోబర్ 30 (మనసులో మాట):**గంగవరం మండలానికి చెందిన గండ్రాజుపల్లె 8వ తరగతి విద్యార్థి ఎస్. యాసిర్ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక అయ్యారని ప్రధానోపాధ్యాయులు నాగరాజు తెలిపారు. జిల్లా స్థాయిలో గురువారం నిర్వహించిన సెపక్ టక్రా అనే అంతర్జాతీయ క్రీడా పోటీలకు అండర్-14 కేటగిరీ తరపున ఎంపికైనందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజ, వ్యాయమ ఉపాధ్యాయులు రామకృష్ణ, ఉపాధ్యాయ బృందం విద్యార్థియాసిర్ కు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.కాగా ఈ పోటీలు జిల్లాలోని ఎస్.ఆర్.పురం మండలం గంగమ్మగుడి జెడ్పీ హైస్కూల్ లో నిర్వహించారు. విద్యార్థి యాసిర్ కృషి, పట్టుదలతో విజయాన్ని సాధించడం పట్ల ఆ పాఠశాల కుటుంబం గర్వంగా భావిస్తోంది.
తదుపరి రాష్ట్ర స్థాయి సెపక్ టక్రా పోటీలు నవంబర్ 2, 3, మరియు 4 తేదీలలో అనంతపురంలో జరగనున్నాయి. యాసిర్ ఈ పోటీల్లో కూడా ప్రతిభ కనబరచాలని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

## తుఫాన్ బాధితులను ఆదుకుంటాం

రావికమతం అక్టోబర్ 30 (మనసులో మాట) తుఫాన్ బాధితులను అన్ని రకాలుగా ఆదుకుంటామని ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు తెలిపారు. మండలంలో తుఫాన్ షెల్టర్ లో తలదాచుకున్న 34 కుటుంబాలకు గురువారం సాయంత్రం తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కుటుంబానికి 25 కిలోల చొప్పున బియ్యం పంపిణీ చేశారు. వీరందరికీ వంట నూనె కందిపప్పు బంగాళదుంపలు ఒక్కొక్క కిలో చొప్పున ఆయా గ్రామాల రేషన్ డిపోలలో ద్వారా అందజేస్తామని తెలిపారు. నియోజవర్గంలో తుఫానుకు మరింత అద్వానంగా తయారైన రోడ్ల దుస్థితి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. సాధ్యమైనంత త్వరలో రోడ్లు అభివృద్ధి పరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కోమటి శంకర్రావు, విశాఖ డైరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, తాసిల్దార్ అంబేద్కర్ , మండల ప్రత్యేక అధికారి సుజాత, ఎండిఓ మహేష్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రమణబాబు తదితరులు పాల్గొన్నారు

# మొంథాతో రైతు కంట కన్నీళ్లు

### నష్టపరిహారం ఇచ్చి అదుకుంటామని భరోసా
### మునిగిన పంట పోలాలను
### పరిశీలించిన ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ



**అనకాపల్లి, అక్టోబర్ 30 (మనసు లో మాట)**:మొంథా తుఫాన్ తాకిడి కి పంటపొలాలు నేలమట్టమవడంతో చేతి కొచ్చిన పంట చేజారీ పోతుందని అవేదనతో రైతు కంట కన్నీళ్లు పెట్టిస్తోంది. గురువారం శంకరం తదితర గ్రామాలలో మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ పర్యటించి నీట మునిగిన పొలాలను పరిశీలించారు. అధికారులతో మాట్లాడి దెబ్బతిన్న పొలాలకు నష్టపరిహారం ఇప్పిస్తామని శాసనసభ్యులు రామకృష్ణ తెలియజేశారు. ముందుగానే కాలువల పూడిక తీత ద్వారా చెత్తను తొలగించడం కాలువలు ద్వారా నీరు ప్రవహించడం వలన కొంతమేర నష్టం తగ్గిందని అన్నారు. అధికారులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నామన్నారు. ఇదిలావుంటే శారదా నది పరివాహక ప్రాంతం లో నీట మునిగిన గృహాల బాధితులను సురక్షితమైన పునరావాస కేంద్రాలలో ఉంచడం జరిగిందని అన్నారు. వారికి భోజన సదుపాయాలు ఏర్పాటు చేశామని అన్నారు. ఈ సందర్భంగా శంకరం, వెంకుపాలెం, జోగారావుపేట గ్రామాల్లో పర్యటించి రైతులతో శాసనసభ్యులు రామకృష్ణ మాట్లాడడం జరిగింది. గత మూడు రోజులుగా మెంథా తుఫాను భారీ వర్షాల వల్ల రైవాడ జలాశయం గరిష్ట నీటిమట్టం చేరువలో ఉన్నందున జలాశయం స్పిల్ వే మూడు గేట్లు తెరిచి వరద నీటిని శారద నది లోనికి విడిచి పెట్టడం జరుగుతున్న కారణంగా అనకాపల్లి శారద ఘాట్ లను పర్యవేక్షించిన, ఈ ఘాట్ ని అభివృద్ధి పరిచే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ అదేశించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కమిషనర్ చక్రవర్తి ఇతర ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.జలమయమైన ఆర్టీసీ కాంప్లెక్స్ ను ఎమ్మెల్యే కొణతాల పరిశీలన మెంథా తుఫాను ప్రభావం తో భారీ వర్షాల వల్ల అనకాపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ లో నీరు నిలిచిపోయి ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ పర్యవేక్షించారు. ఇక్కడ నెలకొన్న పరిస్థితి లపై ఆర్టీసీ డిపో మేనేజర్, ఆర్టీసీ అధికారులు, జీవీఎంసీ కమిషనర్ చక్రవర్తి తో చర్చించారు. అతి త్వరగా ఈ సమస్య పరిష్కరించాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కమిషనర్, ఇతర ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు. విజయరామరాజుపేట లోని హస్టల్ ఎమ్మెల్యే రామకృష్ణ సందర్శన అనకాపల్లి జీవీఎంసీ 82 వ వార్డు విజయరామరాజుపేట లోగల నేతాజీ సుభాష్ చంద్రబోస్ హాస్టల్ ను మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ సందర్శించారు. హాస్టల్లో ఉన్న వసతులను పరీక్షించి, హాస్టల్ నిర్మించి చాలా సంవత్సరాలు అయినందున పునర్నిర్మాణం చేసేందుకు ప్లాన్ తయారు చేయాలని అధికారులను అదేశించారు. మంచి వసతులతో పాటు పిల్లలు శరీర వికాసం కోసం క్రీడా ప్రదేశం కూడా ఉండాలని ఆదేశాలు ఇచ్చారు. ప్రభుత్వ అధికారులు, స్థానిక 82 వ వార్డు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## గవ్వలమామిడి సమీపంలో కొండచరియలు విరిగి రాకపోకలు స్తంభన

### రోడ్డు పునరుద్ధరణకు వెంటనే చర్యలు చేపట్టాలని గ్రామ నాయకుల విజ్ఞప్తి



**హుకుంపేట అక్టోబర్ 30 (మనసులు మాట)**:మండలంలోని గన్నేరు పుట్టు పంచాయతీ పరిధిలోని గవ్వలమామిడి గ్రామం సమీపంలో గురువారం ఉదయం తీవ్రమైన వర్షాల కారణంగా మొంథా తుఫాన్ ప్రభావంతో కొండచరియలు విరిగిపడి రహదారి పైకి జారిపడిన ఘటన చోటుచేసుకుంది.దీంతో బాకూరు గడ్డలపాడుజర్రకొండ ప్రధాన రహదారి పూర్తిగా మూసుకుపోవడంతో వాహన రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ప్రాంతీయ ప్రజలు, విద్యార్థులు, రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమాచారం అందుకున్న హుకుంపేట మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు తమర్ల సుబ్బారావు, వార్డు మెంబర్ నూక్కన, సుందర్ రావు, పేసా కమిటీ అధ్యక్షుడు బి. గణేశ్వరరావు, బి. వెంకటరావు తదితరులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు.వారు మాట్లాడుతూ,"గిరిజన ప్రాంత ప్రజలకు ఇది ఒకే రహదారి. తుఫాన్ కారణంగా కొండచరియలు విరిగి రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. అధికారులు తక్షణమే యంత్రాలను వినియోగించి రహదారిపై పడిన రాళ్లను, మట్టిని తొలగించాలి. ప్రజలు కష్టాలు పడకముందే చర్యలు తీసుకోవాలి" అని పేర్కొన్నారు. తమర్ల సుబ్బారావు జిల్లా అధికారులను ఈ విషయం మీద దృష్టి సారించాలని కోరారు. తక్షణమే పనులు ప్రారంభించి రహదారి పునరుద్ధరణ చర్యలు చేపట్టకపోతే పెద్ద ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని హెచ్చరించారు. గ్రామస్థులు అధికారులు స్పందించి వెంటనే రహదారి క్లియర్ చేసి జర్రకొండ మార్గంలో రాకపోకలు పునరుద్ధరించాలనీ కోరుతున్నారు.

## శ్రీకనక మహాలక్ష్మి అమ్మవారి రాట మహెూత్సానికి కలెక్టర్ కు ఆహ్వానం

**విశాఖపట్టణం(మనసులోమాట )అక్టోబర్ 30:** మార్గశిర మాసోత్సవాల నేపథ్యంలో నవంబర్ 01న జరగనున్న బురుజుపేట శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి పందిరి రాట మహెూత్సవ క్రతువుకు రావాలని ఆలయ అధికారులు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ను సాదరంగా ఆహ్వానించారు. ఆలయ ఈవో కె. శోభారాణి, ఇతర అధికారులు, అర్చకులు కలెక్టర్ను గురువారం సాయంత్రం తన ఛాంబర్లో కలిసి సంప్రదాయ రీతిలో ఆహ్వానం తెలిపారు. దుశ్శాలువాతో సత్కరించి ఆహ్వాన పత్రికను, అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు. అర్చకులు, వేద పండితులు అక్షితలు చల్లి ఆశీర్వచనాలు అందజేశారు. కనక మహాలక్ష్మి అమ్మవారి ఆలయ సన్నిధిలో నవంబర్ 01న



మార్గశిర మాసోత్సవాలకు అంకురార్పణ జరగ్గా నవంబర్ 21 నుంచి డిసెంబర్ 19వ తేదీ వరకు ఉత్సవాలు జరగనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.

## మునగపాకలో సాగునీటి కాలువలోని పూడికలు తీయించిన ప్రగడ నాగేశ్వరావు

**మునగపాక, అక్టోబర్ 30, మనసులో మాట** :మునగపాకజి మండలం మునగపాక గ్రామంలో రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు ముంతా తుఫాన్ వల్ల పోయిన పంట పొలాలను పరిశీలించి, అక్కడ రైతులను పరామర్శించి, వరద నీరు పంట పొలాల నుండి పోయే విధంగా అధికారులు వీలైనంత త్వరగా చర్యలు తీసుకోవాలని, పంటకు నష్టం కలగకుండా రైతులకు వ్యవసాయ సంబంధిత అధికారులు నిత్యం అందుబాటులో ఉండాలని, నష్టపోయిన ప్రతి రైతుకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని



తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు దాడి శివ, పిఎసిఎస్ చైర్మన్ విల్లూరి నూకనరసింగరావు, ఆడారి లక్ష్మణరావు, సూరిశెట్టి అప్పలనాయుడు ,రైతు సంఘం అధ్యక్షులు ఆడారి మహేష్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మారుమూల గ్రామాల్లో వైద్య శిబిరం ఏర్పాటు



**కొయ్యూరు, అక్టోబర్ 30 (మనసులో మాట)**: అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం లోని రాజేంద్రపాలెం పిహెచ్సి పరిధిలో రాజేంద్రపాలెం పంచాయతీ సోలాబు,జోగంపేట గ్రామాల్లో వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో డాక్టర్ జగదీష్ నాయక్ 58 మంది రోగులకు చికిత్సలు చేసి మందులు ఇవ్వడం జరిగింది. అలాగే గ్రామం పరిసరాలలో నిలువ నీరు ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, గ్రామంలో ప్రజలు వేడి నీరు మరిగించుకుని త్రాగాలని గ్రామ ప్రజలకు తెలియజేసారు. ఈ శిబిరంలో సిహెచ్ఓ ప్రశాంత్ కుమార్, పి హెచ్ ఎన్ భాగ్యవతి, హెల్త్ అసిస్టెంట్ కళ్యాణం,ఏఎన్ఎం లు రాజేశ్వరి, గ్రామ సచివాలయం ఏఎన్ఎం, 104,డీఈవో నాని, ఆశ తదితరులు పాల్గొన్నారు.

## మొంథా' తుపాను వలన పైడివాడ అగ్రహారం గ్రామంలో తీవ్ర నష్టం

### మాజీ ఎంపిటిసి అక్కిరెడ్డి రామలక్ష్మీ దుర్గినాయుడు ఆవేదన



**సబ్బవరం, అక్టోబర్ 30, (మనసులో మాట)**:సబ్బవరం మండలం పైడవాడ అగ్రహారం గ్రామంలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం దీనికి తోడు గెడ్డలు మరియు వాగులు సంబంధించి కనీసం పూడుకులు తీయక పోవడం దీనికి ప్రధానమైన కారణమణి దీనివలన కొండల వాగులు నుంచి వచ్చే వరసపు నీరు గ్రామంలోనికి ప్రవేశించింది గ్రామాల్లో సుమారు ఐదు అడుగుల పైనే నీరు నిలిచిపోయిందనీ. ఇళ్ల మధ్యలో వరుసపు నీరు నిలిచిపోవడంతో ఇళ్లల్లోకి వరద నీరు ప్రవేశించింది కనీసం త్రాగు నీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బోర్లు ఆన్ చేస్తే బురద నీరు వస్తుంది. గెడ్డ వాగులు నుంచి వచ్చే నీరు గ్రామాల్లోనికి ప్రవేశించడం వల్ల చెత్తాచెదారంతో నిండిపోయింది. అలాగే పెచ్చెట్టి వారి ఇళ్ల వద్ద కొండల నుంచి వచ్చే వరుసపు నీటితో తుమ్మల చెరువులోకి వెళ్లే వాగు ఉధృతంగా ప్రవహించడం వల్ల గడిచిన రోజుల్లో రాకపోకలు నిలిచిపోయాయి. తీవ్రంగా ఇబ్బంది పడ్డారు అలాగే లంకెలపాలెం నుండి అసకపల్లి వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డుపైన వరుసపు నీరు చేరడం వలన గ్రామం వద్ద రోడ్డు పరిస్థితి చాలా దారుణంగా ఉందనీ రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నది ప్రస్తుతం గ్రామం వద్ద ఆర్ బి రోడ్డు చెరువులను తలపిస్తుంది. ఇదే విషయంపైన స్థానిక తహసిల్దారి బి చిన్నికృష్ణ మరియు సిఏ రామచంద్రరావు, గ్రామంలో పరిశీలించి పరిస్థితులను ప్రభుత్వానికి తెలియజేస్తామని చెప్పారనీ మాజీ ఎంపీటీసీ అత్తిరెడ్డి రామలక్ష్మి దుర్గ నాయుడు తెలిపారు ఈ సందర్భంగా పంచాయతీ సెక్రెటరీ , మహిళా పోలీస్, గ్రామ సర్వేరు ఎంపీటీసీ సభ్యులు సీరం అప్పలరాజు, గ్రామ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## రాష్ట్ర రహదారులు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడనాగేశ్వరరావ



**మునగపాక, అక్టోబర్ 30, మనసులో మాట :మునగపాకజి** మండలం మేలుపాక పంచాయతీ పరిధిలో యాదగిరి పాలెం గ్రామం మెంతా తుఫాన్ దాటికి పూర్తిగా నీట మునిగింది. ఈ నీట మునిగిన ప్రాంతంలో రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు యలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ శ్రీ ప్రగడ నాగేశ్వరరావు పర్యటించారు. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వర రావు మాట్లాడుతూ యాదగిరి పాలెం గ్రామాన్ని పూర్తిగా ఆదుకుంటామని, త్వరలోనే క్షేత్రస్థాయిలో పూర్తిగా అధికారులు పర్యటించి జరిగిన నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిస్తారని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ వరద ముంపు బాధితుల పట్ల సానుకూలంగా ఉన్నారని, ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని, రైతులు మరియు ప్రజలు ఎవరు అధైర్యపడకుండా ఉండాలని,అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు కొరపాటి రాజశేఖర్, యాదగిరి రామునాయుడు, ఆడారి ఆదిమూర్తి, దంట్ల వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం అప్రమత్తతోనే ప్రాణ, ఆస్తి నష్టం తగ్గింది




**పాడేరు, అక్టోబర్ 30 (మనసులో మాట)**: ఐదు రోజులుగా కురుస్తున్న మొంథా తుఫాన్ నుంచి రాష్ట్రం ప్రభుత్వం బయటపడగలిగిందని తెలుగుదేశం పార్టీ పాడేరు ఇన్చార్జి, మాజీ శాసనసభ్యులు గిడ్డి ఈశ్వరి పేర్కొన్నారు. పాడేరు వ్యూ పాయింట్ విరిగిపడ్డ కొండ చరియలను గురువారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ యువ నాయకుడు నారా లోకేష్ నిరంతరం అప్రమత్తం చేయడంతోనే ప్రాణ, ఆస్తి నష్టం తగ్గిందన్నారు. వ్యూ పాయింట్ దగ్గర కొండచరియలు విరిగిపడడంతో రహదారి కూడా పూర్తిగా ధ్వంసం అయిందని పేర్కొన్నారు. రహదారిలో ఎవరూ ప్రయాణం చేయని సమయం ఉదయం నాలుగు గంటలకు ఈ కొండచరియలు విరిగిపడడం అదృష్టమన్నారు. ఆ సమయంలో విరిగిపడడం వల్ల ప్రాణ, ఆస్తి నష్టాలు నుంచి బయట పడగలమన్నారు. ఇలా తరచూ వర్షాలు పడే సమయంలో కొండ చరియలు విరిగి పడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మైదాన ప్రాంతానికి వెళ్లేందుకు ఉన్న ఏకైక రహదారి ఇదేనని దీని రక్షించేందుకు రక్షణ చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. విరిగిపడ్డ కొండ చరియలను తొలగించేందుకు కొంత సమయం పడుతుందని ప్రజలు ఈ విషయాన్ని గమనించాలన్నారు.

## జిల్లా లో గంజాయి రవాణా అరికట్టడానికి పక్కా ప్రణాళికలు తయారు చేయండి

### గంజాయి నివారణకు కీలక పనితీరు సూచికలు తప్పనిసరిగా పాటించాలి
### ప్రతి మండలానికి యూత్ క్లబ్ ఏర్పాటు చేయాలి
### జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్



**పాడేరు అక్టోబర్ 30 (మనసులో మాట)**: జిల్లాలో గంజాయి రవాణా అరికట్టడానికి పక్కా ప్రణాళికలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో పోలీస్, వ్యవసాయ శాఖ, అటవీశాఖ, ఉద్యాన, వైద్య, విద్య, ఐ సి డి ఎస్, డిఆర్డిఏ, ట్రైబల్ వెల్ఫేర్, ఎక్సైజ్, బ్యాంక్, సిపిఓ అధికారులతో గంజాయి నిర్మూలనకు వివిధ శాఖల కార్యకలాపాలు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. గత సమావేశంలో తీసుకున్న కార్యాచరణ ప్రణాళిక అంశాల అమలుపై ఆరా తీశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అల్లూరి జిల్లా నుండి గంజాయి రవాణా చేయడం చాలా కష్టం అనే పరిస్థితిని తీసుకురావాలని పేర్కొన్నారు. జిల్లా లో ఏ ప్రాంతాల నుండి ఎక్కువ గంజాయి రవాణా అవుతుందా అని ఆరా తీశారు. ప్రతి నెల నిర్వహించే సమావేశానికి పూర్తి కీలక పనితీరు సూచికల డేటాతో రావాలని సంబంధిత శాఖలను ఆదేశించారు. గంజాయి పంట మీద ప్రజల అభిప్రాయ సేకరణ తీసుకున్నారా అని ఆరా తీశారు. గంజాయి పంటకు బదులుగా ప్రత్యమ్మాయ పంటలు ఎంతమంది రైతులకి ఇచ్చారని ఆరా తీశారు. జిల్లాలో వన్నరబుల్ గ్రామాలు మీద ఎక్కువ దృష్టి పెట్టాలని సూచించారు. పాఠశాలల్లో, కలశాలలో ఫిర్యాదులు బాక్స్ పెట్టారాని, ఫిర్యాదులు ఏమైనా వచ్చాయా అని ఆరా తీశారు. వారానికి ఒకటి లేదా రెండు సెషన్స్ క్లాస్ రూమ్ లో పెట్టాలని సూచించారు. యువత గంజాయి పండించే వైపు ఆకర్షిస్తున్నా కారణాలు వైద్య బృందాన్ని అడిగి తెలుసుకున్నారు. డిగ్రీ, ఇంటర్ కళాశాలలో, ఆశ్రమ పాఠశాల, కేజీబీవి పాఠశాలలో క్రీడా ఆధారిత ప్లాన్స్ తయారు చేసి విద్యార్థుల ఖాళీ సమయంలో నిమగ్నమై ఉంచాలని ఆదేశించారు. విద్యాసంస్థల్లో స్పోర్ట్స్ క్లబ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విద్యార్థుల ప్రవర్తన పై ప్రజెంటేషన్ మాడ్యూల్స్ తయారుచేసి పాఠశాల మరియు కాలేజ్ ఉపాధ్యాయులు గ్రహించేలా సంబంధిత వైద్యాధికారులను ఆదేశించారు. ప్రతి మండలంలో యూత్ క్లబ్ ఏర్పాటు చేసి యువతను పాజిటివిటీ వైపు నడిపించే దిశగా నిమగ్నం చేయాలని సూచించారు. ఆదివాసి సేవా కేంద్రాల సిబ్బందికి గంజాయి సాగు, రవాణా గుర్తించేలాగా శిక్షణ ఇప్పించాలని గిరిజన సంక్షేమ శాఖకు ఆదేశించారు. జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ మాట్లాడుతూ గంజాయి సాగు చేసిన, రవాణా చేసిన వారి మరియు బంధువుల స్థిర ఆస్తులు జప్తు చేస్తామని తెలిపారు. సమాజంలో మార్పు రావాలని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రం నుంచి వచ్చిన గంజాయి స్మగ్లర్లకు ఆశ్రయం కల్పించడం నేరమని అన్నారు. బ్యాంకులు నిరుద్యోగులు అతి పెద్ద మొత్తం లో నగదు జమ చేసిన నిఘా పెట్టాలని పేర్కొన్నారు. గంజాయి సాగు చేసిన వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలనిఅటవీ శాఖను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ బి ఎస్ నంద్, జిల్ లీడ్ బ్యాంకు మేనేజర్ మోతు నాయుడు, జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మజీ, గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు పరిమళ, జిల్లా ఉద్యాన అధికారి కే బి కర్ణ, పాడేరు రంపచోడవరం చింతూరు ఫారెస్ట్ అధికారులు, ఏపీవో పి టి జి ఎం వెంకటేశ్వర్లు తదితర జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## శారదా నది మధ్యలో చిక్కుకున్న కుటుంబాన్ని సాహసోపేతంగా రక్షించిన అగ్నిమాపక ఎస్‌డిఆర్ఎఫ్ బృందాలు

**అనకాపల్లి (మనసులో మాట), అక్టోబర్ 30:** "మొంథా" తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాల కారణంగా యలమంచిలి నియోజకవర్గంలోని రాంబిల్లి మండలం కొత్తూరు గ్రామం పరిసర ప్రాంతాలలో శారదా నది జలాశయం ఉధృతంగా ప్రవహించింది. ఈ క్రమంలో జలాశయం మధ్యలోని పామ్ ఆయిల్ తోటల వద్ద ఉన్న ఒకే కుటుంబానికి చెందిన కె. ప్రసాద్ (35), సువార్త (32), చందు (14) నీటిలో చిక్కుకోవడం జరిగింది. జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ఆదేశాల మేరకు అగ్నిమాపక శాఖ మరియు రాష్ట్ర విపత్తుల స్పందన దళం (ఎస్‌డిఆర్ఎఫ్) సంయుక్తంగా గురువారం ఉదయం వేగవంతమైన రక్షణ చర్యలు చేపట్టింది. అగ్నిమాపక శకటంతో ప్రమాదస్థలానికి చేరుకున్న బృందాలు, స్థానిక శాసన సభ్యులు సుందరపు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో సమన్వయంతో పనిచేసి శారద నది మధ్యలో చిక్కుకున్న ముగ్గురిని సురక్షితంగా రక్షించాయి.



రక్షించబడిన వారిని అనంతరం జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ పరామర్శించి, దిమిలి ప్రభుత్వం పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి తరలించేలా చర్యలు తీసుకున్నారు. ఈ సాహసోపేత రక్షణ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక అధికారి ఆర్. వెంకట రమణ, యలమంచిలి అగ్నిమాపక అధికారి డి. రాంబాబు, పరవాడ డి.ఎస్.పి. విశ్వ స్వరూప్, రాష్ట్ర విపత్తుల స్పందన దళం సభ్యులు పాల్గొన్నారు.

## మొంథా తుపాను బాధితులకు ఆపన్న హస్తం అందించాలి

### బిజెపి బీసీ నేత మూల వెంకటరావు



**విశాఖపట్నం (మనసులో మాట) అక్టోబర్ 30:** మొంథా తుఫాన్ బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు బిజెపి బీసీ నేత మూల వెంకటరావు విజ్ఞప్తి చేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కోస్తా జిల్లాలన్నింటి మీద తుపాన్ ప్రభావం చూపినప్పటికీ, ఎక్కువగా కోనసీమ, కాకినాడ, విశాఖపట్నం, శ్రీకాకుళం,విజయనగరం జిల్లాల్లో భారీనష్టం వాటిల్లిందని తెలిపారు. తుపాన్ కారణంగా ప్రాణ నష్టాన్ని గణనీయంగా నివారించడం సానుకూల పరిణామం.గతంతో పోలిస్తే అధికార యంత్రాంగం ఈసారి మరింత అప్రమత్తంగా వ్యవహరించింది. ప్రదాన మంత్రి, ముఖ్య మంత్రి నుండి మంత్రులు వరకు మారధాన్ సమీక్షలు నిర్వహిస్తూ ఎప్పటి కప్పుడు దిశానిర్ధేశం చేసారు. పారా మెడికల్ సిబ్బంది ప్రశంసనీయమైన కృషి చేశారు. కొందరు ఎమ్మెల్యేలు మంత్రులు ప్రజల వద్దకు వెళ్లి వారి కష్టసుఖాలు తెలుసుకుని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా బిజెపి నాయకులు, తొలి రోజు నుండి సహాయ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గోన్నారు. వైద్యశాఖమంత్రికేంద్ర మంత్రి దగ్గర ఉండి ఎప్పటికప్పుకు శ్రేణులుకు దిశా నిర్దేశం చేశారు. వాతావరణ శాఖ హెచ్చరికల తీవ్రత దృష్ట్యా ప్రమాద తీవ్రతను గుర్తించిన ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమై విశేష ఏర్పాట్లు చేయడం ప్రశంసనీయమన్నారు ముఖ్యంగా ఎక్కడికక్కడ వసతులు ఏర్పాటు చేసి లోతట్టు ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించడం ద్వారా ప్రాణ నష్టాన్ని పూర్తిగా నిరోధించగలిగారని వెల్లడించారు. వసతి కేంద్రాల్లో నాణ్యమైన ఆహారం అందించి బాధితుల అభిమానాన్ని చూరగొన్నారని తెలిపారు. అయితే తుఫాన్ ప్రభావంతో ఏపీలో తీవ్ర నష్టం వాటిలిందని ముఖ్యంగా రైతులకు అపార నష్టం కలిగిందని వారిని ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని మూల వెంకటరావు అభిప్రాయపడ్డారు. రాష్ట్రాన్ని అన్ని విధాల ఆదుకుంటామని ప్రధాని నరేంద్ర మోడీ ఈపాటికే భరోసా కల్పించారని, ఈ మేరకు తగిన ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని మూల వెంకట్రావు విజ్ఞప్తి చేశారు.

### మునగపాక మండలంలోని
## లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ



**మునగపాక, అక్టోబర్ 30, మనసులో మాట**:మునగపాక మండలంలోని లోతట్టు ప్రాంతాలైన చూచుకొండ, గణపతి, యాదగిరి పాలెం, మెలుపాక గ్రామాల్లో అనకాపల్లి జిల్లా ఎస్పీ పర్యటించారు. గతంలో సంభవించిన తుఫానులకు ఆయా గ్రామాల్లో పూర్తిస్థాయిలో మునిగిపోయాయి. పైనుండి జలాశయాలు నుండి నీరు విడుదల చేయడంతో శారదా నదికి ఎక్కువ స్థాయిలో నీరు పోటెత్తుతుంది. దీంతో అప్రమత్తమైనపోలీస్ శాఖ కూడా లోతట్టు ప్రాంతాలను పరిశీలించి ఆయా గ్రామాల ప్రజలతో మాట్లాడి వారికి భరోసా కల్పించారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ప్రమాదాన్ని గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈయన వెంట డిఎస్పి విష్ణు స్వరూప్, సీఐ ధనుంజయరావు, మునగపాక ఎస్ ఐ పి ప్రసాద్ రావు పాల్గొన్నారు.

## సబ్బవరం మండలంలో పర్యటించిన మండల అధికారులు

**సబ్బవరం, అక్టోబర్ 30, (మనసులో మాట)** : సబ్బవరం మండలంలోని ఓమ్మి వానిపాలెం వద్ద రైవాడ కాలువకు గురువారం గండి పడింది. ఈ సమాచారం మీడియా ద్వారా తెలుసుకున్న సబ్బవరం తాసిల్దార్ బి . చిన్ని కృష్ణ , సిఐ రామచంద్ర రావు రైవాడ కాలువ నిర్వహణ అధికారులను వెంటనే అప్రమత్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైవాడ రిజర్వాయర్ నుంచి ప్రవాహం ఎక్కువవటంతో తాము కొన్నిచోట్ల రైవాడ కాలువకు గండ్లు కొట్టామని తెలిపారని పేర్కొన్నారు.మెంతో తుఫాను కారణంగా మండలంలో నమోదైన 204 మిల్లీమీటర్ల భారీ వర్షపాతంతో సబ్బవరం మండలంలో సాగునీటి చెరువులన్నీ నిండుకుండల్లా మారి అలుగులపై నుంచి నీరు ప్రవహిస్తుందనీ , చిన్నయ్యపాలెం వద్ద రైతులకు ఇబ్బంది లేకుండా రాయపూర్ రోడ్డులో మీరు నిల్వ ఉండకపోవడంతో రైతులకి ఇబ్బంది లేకుండా పొలాల మీదకు నీరు వెళ్లకుండా డైవర్ట్ చేయడం జరిగిందని తెలిపారుదీంతో సాగునీటి చెరువులకు జలకళ రావటంతో పాటు సర్ ప్లస్ వాటర్ అలుగులు మీదగా ప్రవహిస్తూ మురుగునీటి కాలువలు చేరటంతో పలువురు చేపలు పెట్టేందుకు ఎగబడుతున్నారు.కేవలం వర్షాధార ప్రాంతమైన ఉత్తరాంధ్ర జిల్లాల్లో సాధారణ వర్షపాతం కూడా నమోదు గాని సందర్భాలు ఉన్నప్పటికీ తుఫాన్లు వచ్చినప్పుడు మాత్రం కురిసే భారీ వర్షాలకు వరి పంట మంచి దిగుబడులు ఇస్తుందని రైతులు చెబుతున్నారు. ఈ విషయంపై సబ్బవరం మండల వ్యవసాయ అధికారి పోతల సత్యనారాయణ మీడియాతో మాట్లాడుతూ, మండలంలో 1300 హెక్టార్లలో, రైతులు వరి వేసినప్పటికీ మెంతో తుఫాన్ వల్ల రైతులకు నష్టం లేదని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. డెల్టా ప్రాంతాలు లాగా వరి ఈదురు గాలులకు పడిపోయిన సంఘటన గాని నేత మునిగిన సంఘటన గాని మండలంలో చోటు చేసుకోలేదన్నారు. తుఫాను ప్రభావంతో రాబోయే కాలంలో రైతులకు ఇబ్బందులు ఏర్పడితే తీసుకోవలసిన సస్యరక్షణ చర్యలు గురించి ఏవో సత్యనారాయణ వివరించారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
తెలంగాణ
హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ
నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం
శుక్రవారం 31 అక్టోబర్ 2025


# అజారుద్దీన్ పై ఎందుకీ అక్కసు?

- డిప్యూటీ సీఎం భట్టి, టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్

**హైదరాబాద్, అక్టోబర్ 30 (మనసులో మాట):**

మంత్రివర్గ విస్తరణకు అనుమతి ఇవ్వొద్దని విజ్ఞప్తి చేస్తూ తెలంగాణ భాజపా నేతలు చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్‌ను ఆశ్రయించడాన్ని కాంగ్రెస్ నేతలు ఖండించారు. ఇందులో అజారుద్దీన్‌కు కేబినెట్‌లో స్థానం కల్పించవద్దనే కుట్ర కనిపిస్తోందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆరోపించారు. అజారుద్దీన్ హైదరాబాద్ బిడ్డ అని, మన కీర్తిపతాకలను రెపరెపలాడించిన వ్యక్తి అని పేర్కొన్నారు. అజారుద్దీన్‌ను కేబినెట్‌లోకి తీసుకోకుండా గవర్నర్‌పైనా ఒత్తిడి తెస్తున్నట్లు తెలుస్తోందని ఆరోపించారు మైనార్టీలకు బిజెపి వ్యతిరేకమని వేరుగా చెప్పాల్సిన అవసరం లేదన్నారు. నాడు భారత క్రికెట్ జట్టుకు అజారుద్దీన్ సేవలందించారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ గుర్తుచేశారు. "అజారుద్దీన్‌కు ఎమ్మెల్సీ ఇచ్చి కేబినెట్‌లోకి తీసుకోవాలని కాంగ్రెస్ నిర్ణయించింది. మైనార్టీకి అవకాశమిస్తే అడ్డుతగిలేలా విషం వెళ్లగక్కుతున్నారు. ఈసీ వద్ద ఆపాలని భాజపా నేతలు ప్రయత్నిస్తున్నారు. మైనార్టీ ఎమ్మెల్యేలు లేకపోవడంతో కేబినెట్‌లో అవకాశం ఆలస్యమైంది. అజారుద్దీన్‌ను మంత్రివర్గంలోకి తీసుకోవడం ద్వారా మైనార్టీలకు సంక్షేమానికి పాటుపడుతున్నాం. భాజపా ద్వంద్వ వైఖరిని




ప్రజలు తెలుసుకోవాలి. ఎన్నికల వేళ అజారుద్దీన్‌ను కేబినెట్‌లోకి ఎలా తీసుకుంటారని ప్రశ్నిస్తున్నారు. రాజస్థాన్‌లో ఉపఎన్నిక వేళ భాజపా అభ్యర్థిని మంత్రిగా చేశారు. భాజపాకు రాజస్థాన్‌లో ఒక నీతి.. తెలంగాణలో మరో నీతి ఉంటుందా" అని ప్రశ్నించారు.

# నేడు కేబినెట్ విస్తరణ

- అజారుద్దీన్ కోసం ప్రత్యేకం
- రాజ్‌భవన్ దర్బార్ హాలులో ఏర్పాట్లు

**హైదరాబాద్, అక్టోబర్ 30 (మనసులో మాట):**

తెలంగాణ మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం ఖరారైంది. శుక్రవారం మధ్యాహ్నం 12:15 గంటలకు కొత్త మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణస్వీకారం చేయనున్నారు. రాజ్‌భవన్‌లో కేబినెట్ మంత్రిగా కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ క్రికెటర్ అజారుద్దీన్ ఒక్కరే ప్రమాణ స్వీకారం చేస్తారు. ఈ క్రమంలో ప్రభుత్వం ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లను ముమ్మరం చేసింది. ప్రమాణస్వీకారోత్సవం జరిగే రాజ్‌భవన్ దర్బార్ హాల్‌ను ప్రోటోకాల్ అధికారులు పరిశీలించారు. మంత్రి ప్రమాణ స్వీకారానికి సీటింగ్ తదితర ఏర్పాట్లను అధికారులు పరిశీలించారు. 22 నెలల క్రితం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు 11 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. ఆ తరువాత మరో ముగ్గురికి మంత్రులుగా అవకాశం ఇవ్వడంతో కేబినెట్‌లో మంత్రుల సంఖ్య 15కు చేరింది. ఇక మిగిలిన మూడు మంత్రి పదవులపై కాంగ్రెస్ అధిష్టానం కసరత్తు చేసింది. ఈ మూడు మంత్రి పదవుల్లో మైనారిటీ వర్గానికి చెందిన వ్యక్తికి అవకాశం ఇవ్వాలని హైకమాండ్ భావించింది. ఈ క్రమంలో మాజీ క్రికెటర్ అజారుద్దీన్ పేరును అధిష్టానం ఖరారు చేసింది. అజారుద్దీన్‌కు హోం, మైనారిటీ శాఖ ఇచ్చే



అవకాశం ఉన్నట్లు సమాచారం. ఇక మంత్రివర్గంలో మరో రెండు ఖాళీలకు అధిష్టానం ఎప్పుడు గ్రీన్ సిగ్నల్ ఇస్తుందో చూడాలి మరి. కాగా.. మైనారిటీని మంత్రివర్గంలోకి తీసుకోవాలని ఎప్పటి నుంచో ఆలోచన ఉందని.. అందులో భాగంగానే అజారుద్దీన్ కేబినెట్‌లోకి తీసుకుంటున్నట్లు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ చెప్పిన విషయం తెలిసిందే. అయితే తనకు హామీ ఇచ్చి పక్కన పెట్టారని రాజగోపాల్ రెడ్డి పదేపదే విమర్శలు చేస్తున్నా ఆయనకు మాత్రం అవకాశం దక్కకపోవడం గమనార్హం.

# మంత్రివర్గ విస్తరణను వెంటనే ఆపాలి

- మైనార్టీలను మచ్చిక చేసుకోవడానికే అజార్ కు మంత్రి పదవి
- ఇది జూబ్లీహిల్స్ ఓటర్లను ప్రభావితం చేసే చర్య
- ఎన్నికల అధికారికి బీజేపీ నేతల ఫిర్యాదు



**హైదరాబాద్, అక్టోబర్ 30 (మనసులో మాట):**

జూబ్లీహిల్స్ ఓటర్లను ప్రభావితం చేసేలా చేస్తున్న మంత్రివర్గ విస్తరణను ఆపాలని బిజెపి ఎన్నికల సంఘాన్ని కోరింది. ఇది కేవలం ఓ వర్గం వారిని మచ్చిక చేసుకునే చర్య తప్ప మరోటి కాదని పేర్కొంది. ఓ వర్గం ఓట్ల కోసమే ఇప్పుడు మంత్రివర్గ విస్తరణ చేపట్టారని విమర్శించారు. అజారుద్దీన్ గతంలో జూబ్లీహిల్స్‌లో పోటీ చేశారని భాజపా నేతలు అభ్యంతరం వ్యక్తం చేశారు. మంత్రివర్గ విస్తరణను ఆపాలని సీఈవోను కోరారు. తెలంగాణ భాజపా నేతలు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్‌రెడ్డిని కలిశారు. మంత్రివర్గ విస్తరణకు అనుమతి ఇవ్వొద్దని ఫిర్యాదు చేశారు. ప్రభుత్వం ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తోందని అందులో పేర్కొన్నారు. మంత్రివర్గంలోకి అజారుద్దీన్‌ను తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల నిర్ణయించారు. ఈ నెల 31న విస్తరణకు అవకాశం ఉందని, అజారుద్దీన్‌కు ఏఐసీసీ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిందని సంబంధిత వర్గాల ద్వారా తెలిసింది. కొందరు మంత్రుల శాఖల్లో మార్పులు జరగవచ్చని కూడా తెలుస్తోంది. ఈక్రమంలో సీఈవోను భాజపా నేతలు కలిసి ఫిర్యాదు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ అజారుద్దీన్ కు మంత్రి పదవి ఇవ్వడంపై బీజేపీ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే పాయల్ శంకర్, మర్రి శశిధర్ రెడ్డితో పలువురు బీజేపీ ప్రతినిధులు ఎన్నికల అధికారులను కలిసి ఫిర్యాదు చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నికల వేళ అజారుద్దీన్ కు మంత్రి పదవి ఇవ్వడం ఎన్నికల కోడ్ ఉల్లంఘన కిందకే వస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కోడ్ ఉల్లంఘించారని ఆరోపించారు. ఇలా మంత్రి పదవి ఇవ్వడం వల్ల ఒక వర్గం ఓట్లు ప్రభావితం అవుతాయ న్నారు ఎమ్మెల్యే పాయల్ శంకర్. 'మంత్రివర్గ విస్తరణపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశాం, చర్యలు తీసుకోవాలని కోరాం. ఒక వర్గానికి మంత్రి పదవి ఇచ్చి రాజకీయంగా లబ్ది పొందాలని చూస్తున్నారని అంటూ పాయల్ శంకర్ అన్నారు. ఒకవేళ అజారుద్దీన్ కు మంత్రి పదవి ఇవ్వాలి అనుకుంటే ఎన్నిక తర్వాత ఇవ్వాలి. కానీ ఉన్నఫళంగా మంత్రివర్గ విస్తరణ చేయడం, అజారుద్దీన్ కు మంత్రి పదవి ఇవ్వడం వెనక ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. ఈ అంశాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్టు తెలిపారు. మర్రి శషిధర్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల లబ్ది కోసం ఒక వర్గం ఓట్లు కోసం అజారుద్దీన్ కు మంత్రి పదవి ఇస్తున్నారు. ఆ వర్గంపై ప్రేమ ఉంటే గతంలో ఎందుకు ఇవ్వలేదు. మంత్రి పదవి ఆశ చూపి ఆ వర్గాన్ని మోసం చేయాలని కాంగ్రెస్ భావిస్తోంది. కోడ్ ఉల్లంఘన జరిగితే చర్యలు తీసుకోవాలంటూ కోరాం. సినీ కార్మికులను ప్రభావితం చేసేలా ప్రకటనలు చేయడంకోడ్ ఉల్లంఘనే అవుతుందన్నారు.

# సహాయక చర్యలు వేగవంతం చేయండి

## ముంపు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించండి

- అవసరమైతే డ్రోన్ల ద్వారా ఆహారాన్ని సరఫరా చేయండి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- వరంగల్, హనుమకొండ తదితర జిల్లాల పరిస్థితిపై సమీక్ష

**హైదరాబాద్, అక్టోబర్ 30 (మనసులో మాట):**

'మొంథా' తుపాను కారణంగా తీవ్ర ప్రభావానికి గురైన వరంగల్, హనుమకొండ తదితర జిల్లాల్లోని వరద బాధితుల కోసం సహాయక చర్యలను మరింత వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి, మంత్రులు, ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వరంగల్, హనుమకొండ నగరాల్లోని వరద సహాయక చర్యలపై పరిస్థితిని సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీలకు తక్షణమే పలు ఆదేశాలు జారీ చేశారు. వరద ప్రభావిత ప్రాంతాలకు తక్షణమే అవసరమైనన్ని పడవలను పంపించాలన్నారు. వివిధ జిల్లాల్లో అందుబాటులో ఉన్న ఎస్డీఆర్ఎఫ్ (స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్) సిబ్బందిని తక్షణమే వరంగల్, హనుమకొండ ప్రాంతాలకు తరలించాలన్నారు. అత్యవసర సహాయక చర్యల కోసం, హైడ్రా సిబ్బందిని మరియు హైడ్రా వద్ద ఉన్న వరద సహాయక సామగ్రిని పూర్తి స్థాయిలో వినియోగించాలని పేర్కొన్నారు.



### సురక్షిత ప్రాంతాలకు తరలించండి

ముంపు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను ఆలస్యం చేయకుండా వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సీఎం ఆదేశించారు. వరదలు తీవ్రంగా ఉన్న ప్రాంతాల్లోని ప్రజలకు సహాయం అందించేందుకు పలు ఆదేశాలు ఇచ్చారు: ఎక్కడైనా ఇండ్ల కప్పులు లేదా బంగ్లాలలో చిక్కుకున్న కుటుంబాలకు డ్రోన్ల ద్వారా అవసరమైన ఆహారం, మంచినీటిని సరఫరా చేయాలని ఆదేశించారు. పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, ఎలాంటి లోటుపాట్లు లేకుండా అప్రమత్తతతో సహాయక చర్యలను ముమ్మరం చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సహాయక చర్యల్లో పాల్గొంటున్న సిబ్బంది ఎలాంటి ప్రాణనష్టం వాటిల్లకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో బుధవారం తలపెట్టిన వరంగల్ జిల్లా పర్యటనను ముఖ్యమంత్రి వాయిదా వేసుకున్నారు. వాతావరణం అనుకూలించిన వెంటనే, రేపు గురువారం రోజున వరంగల్, హుస్నాబాద్ తదితర ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించాలని ఆయన నిర్ణయించారు.



# ఓవర్సీస్ స్కాలర్‌షిప్ బకాయిలు రూ.304 కోట్లు విడుదల

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**హైదరాబాద్, అక్టోబర్ 30 (మనసులో మాట)**

విదేశాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శుభవార్త చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నప్పటికీ, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఓవర్సీస్ స్కాలర్‌షిప్ బకాయిల కింద రూ. 304 కోట్లు విడుదల చేసినట్లు ఆయన వెల్లడించారు. గురువారం మీడియా సమావేశంలో మంత్రి వివరాలను వెల్లడించారు. 2,288 మంది విద్యార్థులకు సుమారు రూ. 304 కోట్లు విడుదల చేశామని, ఒక్కో విద్యార్థికి గరిష్టంగా రూ.20 లక్షల వరకు నిధులు అందించినట్లు తెలిపారు. ఇప్పటివరకు 3,642 మంది విద్యార్థులకు గాను మొత్తం రూ. 463 కోట్లు విడుదల చేశామని వివరించారు. 2022 నుంచి ఈ రోజు వరకు ఉన్న బకాయిలను విడుదల చేశామని మంత్రి తెలిపారు. విదేశాల్లో (యూకే, అమెరికా, యూరప్, ఆస్ట్రేలియాతో సహా పలు దేశాల్లో) ఉన్నత విద్యను కొనసాగిస్తున్న మన తెలంగాణ విద్యార్థులు పడుతున్న ఆర్థిక ఇబ్బందులను గమనించి ఈ నిధులు విడుదల చేశామని, ఈ చర్య విద్యార్థుల కలలను నెరవేర్చడంతో పాటు వారి కుటుంబాల్లో వెలుగులు నింపిందని ఆయన అన్నారు. అర్హత కలిగిన విద్యార్థులకు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో డబ్బు జమ అవుతుందని, అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి అర్హత ఉన్న వారికే ఇస్తామని, అనర్హులకు ఇవ్వబోమని స్పష్టం చేశారు.

### హాస్టల్స్ అభివృద్ధిపై దృష్టి

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ హాస్టల్స్ లో తక్షణ ఇబ్బందులను అధిగమించేందుకు అదనంగా రూ. 60 కోట్లు విడుదల చేశామని, ఈ నిధులను జిల్లా కలెక్టర్లు, సెక్రటరీల పరిధిలో ఉంచామని మంత్రి అడ్లూరి వివరించారు. సీఎం సహాయ నిధి నుంచి కూడా సంక్షేమ హాస్టల్ పిల్లలకు నిధులు అందించినట్లు తెలిపారు. 119 నియోజకవర్గాల్లో సుమారు రూ. 200 కోట్ల బడ్జెట్ తోని 'యంగ్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలకు' ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. పదేళ్లు పరిపాలించిన వారు డైట్ కోసం ఆలోచన చేయలేదని, కాని తాము సీఎం, డిప్యూటీ సీఎం చొరవతో సంక్షేమ హాస్టల్స్ పిల్లల డైట్ చార్జీలను పెంచామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల విద్యార్థులందరికీ విద్య ద్వారా సమాన అవకాశాలు కల్పించడానికి, వారి ఉజ్వల భవిష్యత్తు కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. ఈ నిధుల విడుదలకు కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. సమావేశంలో వెల్ఫేర్ స్పెషల్ సీఎస్ సభ్యసాచి గోష్, ఎస్సీ డీడీ ప్రిన్సిపల్ సెక్రటరీ బుద్ధ ప్రకాష్ పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ కోసమే అజార్‌కు మంత్రి పదవి

## ఎక్స్ వేదికగా కేటీఆర్ ఘాటు విమర్శలు



**హైదరాబాద్, అక్టోబర్ 30 (మనసులో మాట):**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసమే మాజీ క్రికెటర్ అజారు-ద్దీన్‌ను మంత్రివర్గంలోకి తీసుకుంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ప్రభుత్వంలోకి వచ్చిన రెండేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ ఎట్టకేలకు క్షేత్రస్థాయి వాస్తవాలను గ్రహిస్తున్నట్లు కనిపిస్తున్నదని చెప్పారు. అందుకే పూర్తిగా దిగజారిన పార్టీ పరువును కాపాడుకోవడానికి అడ్డగోలు ప్రయత్నాలు చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నికల కోసం సినీ కార్మికులకు అడ్డగోలు వాగ్దానాలు చేయడం, మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌ను కేబినెట్‌లోకి తీసుకోవడం, మంత్రులు గతంలో ఎన్నడూ లేని విధంగా హైదరాబాద్ వీధుల్లో హడావుడిగా తిరగడం వంటివి ఆ పార్టీ తీవ్ర ఒత్తిడిలో ఉందనడానికి నిదర్శనమని చెప్పారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ డిపాజిట్ కోల్పోతేనే అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలను అమలు చేస్తుందన్నారు. అందుకే కాంగ్రెస్, దాని నాయకత్వానికి గుణపాఠం చెప్పడానికి జూబ్లీహిల్స్ ఉపఎన్నిక సరైన వేదిక అని చెప్పారు. ఈమేరకు కేటీఆర్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.

# ఫీజు బకాయిలు అడిగితే విజిలెన్స్ దాడులా?

## రేవంత్ సర్కార్ తీరుపై మండిపడ్డ బండి సంజయ్ కుమార్



**హైదరాబాద్, అక్టోబర్ 30 (మనసులో మాట):**

ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు అడిగితే కాలేజీలపై విజిలెన్స్ దాడులు చేయించడం దుర్మార్గమని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. తాజాగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఫీజు బకాయిల కోసం కాలేజీ యాజమాన్యాలు, విద్యార్థులు, సిబ్బంది ధైర్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. 6 గ్యారంటీలు ఇస్తామని ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏం చేయాలి? మాట తప్పిన కాంగ్రెస్ నేతలపై విజిలెన్స్ దాడులు చేస్తారా? ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో 15 లక్షల మంది విద్యార్థులు అల్లాడుతున్నా సోయి లేదా? అని ప్రశ్నించారు. సర్టిఫికెట్లు రాక, ఉద్యోగాల్లో చేరలేక, ఉన్నత చదువులకు వెళ్లలేక విద్యార్థులు ఆందోళన పడుతున్నరన్నారు. నాలుగేళ్లుగా ఫీజు బకాయిలు చెల్లించకపోతే విద్యా సంస్థలు నడిచేదెలా? అధ్యాపకులకు జీతభత్యాలు, అ÷-దదె, మెయింటెనెన్స్ ఛార్జీలు చెల్లించేదెలా? అని నిలదీశారు. ఫీజు రీయంబర్స్ మెంట్ పథకానికి తూట్లు పొడుస్తున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పోయే రోజులు దగ్గరపడ్డాయన్నారు.

## సీఎం సహాయ నిధి అండ

### సాగరమ్మ చికిత్స కోసం రూ. 7 లక్షల ఆర్థిక సహాయం



**నల్గొండ, అక్టోబర్ 30 (మనసులో మాట):**

ఆపదలో ఉన్న పేదలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందనడానికి మరో ఉదాహరణ ఇది. నల్గొండ జిల్లా త్రిపురారం మండలం అంజనపల్లి గ్రామానికి చెందిన శ్రీమతి పల్లపు సాగరమ్మ వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా భారీ ఆర్థిక సహాయం అందించింది. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సాగరమ్మకు రూ. 7లక్షల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల బాధల్లో పాలుపంచుకుంటూ, ఆపదలో అండగా నిలబడటం తమ ప్రభుత్వ ధర్మమని పునరుద్ఘాటించారు. "ప్రతి కష్ట సమయంలో పేదలు, మధ్యతరగతి ప్రజల వెన్నంటే నిలబడటం మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ఎవరికైనా అవసరం ఉన్నప్పుడు, ప్రభుత్వం వారి పక్కనే ఉంటుందని ఈ సందర్భం మరోసారి నిరూపించింది," అని ఆయన తెలిపారు. శ్రీమతి పల్లపు సాగరమ్మ గారు త్వరగా కోలుకొని, ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో ఆనందంగా జీవితాన్ని సాగించాలని ఆయన హృదయపూర్వకంగా కోరుకున్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేద ప్రజలకు వైద్యపరమైన సాయం అందిస్తూ, వారి ఆరోగ్యానికి ప్రభుత్వం భరోసా కల్పిస్తోంది.

## జప్తు చేసిన 3,872 క్వింటాళ్ల బియ్యం బహిరంగ వేలం

### అదనపు కలెక్టర్ మాధురి

**సంగారెడ్డి, అక్టోబర్ 30 (మనసులో మాట):**

ప్రజా పంపిణీ వ్యవస్థ కింద అందజేస్తున్న బియ్యంతో అక్రమంగా వ్యాపారం చేస్తున్న వ్యక్తుల నుంచి జప్తు చేయబడిన బియ్యం ను బహిరంగ వేలం ద్వారా విక్రయించనున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురి ఒక ప్రకటనలో తెలిపారు. గోదాములలో నిల్వ ఉంచిన సుమారు 3,872.05 క్వింటాళ్ల బియ్యం నవంబర్ 11న సాయంత్రం 4 గంటలకు బహిరంగ వేలం ద్వారా విక్రయించనున్నట్లు వెల్లడించారు. వేలంలో పాల్గొనదలచిన ఆసక్తి కలిగిన వారు తమ సీల్డ్ కోటేషన్లు, సంబంధిత నవంబర్ 11 సాయంత్రం 3:00 గంటల వరకు సమర్పించవచ్చన్నారు. వేలంలో పాల్గొనడానికి ఆసక్తి ఉన్నవారు తప్పనిసరిగా ప్రభుత్వ ఎక్సైజ్ శాఖ గుర్తింపు పొందిన బేవరేజెస్, డిస్టిలరీ సంస్థల ప్రతినిధులు (ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖల ద్వారా ఆమోదం పొందిన వారు మాత్రమే) అయి ఉండాల్నారు. ప్రతినిధుల సమక్షంలో కోటేషన్లు పరిశీలించబడతాయన్నారు. ఆ తర్వాత అదే రోజు సాయంత్రం 4 గంటలకు బహిరంగ వేలం నిర్వహిస్తామన్నారు. వేలానికి సంబంధించిన పూర్తి వివరాల కోసం జిల్లా పౌర సరఫరాల శాఖ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని అదనపు కలెక్టర్ మాధురి తెలిపారు.

## ఇందిరమ్మ మోడల్ గృహనిర్మాణాన్ని ప్రారంభించిన మంత్రి శ్రీహరి



**దేవరకద్ర, అక్టోబర్ 30 (మనసులో మాట):**

దేవరకద్ర మండల కేంద్రంలో ఇంటర్ లాక్ బ్రిక్స్ తో రూ. 5 లక్షల వ్యయంతో నిర్మించిన ఇందిరమ్మ మోడల్ గృహాన్ని, గృహ నిర్మాణ సహాయక ఇంజనీర్ కార్యాలయానికి రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య డైరీ అబివృద్ధి, క్రీడలు యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీ హరి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదలకు 5 లక్షల రూ.లు ఇందిరమ్మ గృహాలు నిర్మాణం కు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ మోడల్ హౌజ్ కం సహాయక ఇంజినీర్ కార్యాలయం నిర్మాణం ద్వారా ఇందిరమ్మ గృహ లబ్ధిదారుల సమస్యలు తెలుసుకుని పరిష్కారం లభిస్తుందని అన్నారు. ఈ నెల 31న పదవీ విరమణ పొందుతున్న గృహ నిర్మాణ శాఖ పి.డి.వైద్యం భాస్కర్ మంత్రి శాలువా తో సన్మానించి, మొక్కను అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు జి .మధుసూదన్ రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,గృహ నిర్మాణ పి డి.వైద్యం భాస్కర్,మండల అధికారులు పాల్గొన్నారు

## స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్స్

**హైదరాబాద్, అక్టోబర్ 30 (మనసులో మాట):**

హైదరాబాద్‌లోని నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ ఆధ్వర్యంలో వారధి ట్రస్ట్ సహకారంతో నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలతో కూడిన నైపుణ్య అభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి మరియు న్యాక్ వైస్ చైర్మన్ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సివిల్ సూపర్ వైజర్, ఎలక్ట్రిషియన్ కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. శిక్షణ కార్యక్రమం నవంబర్ 3 నుండి నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ హైదరాబాద్‌లో ప్రారంభమవుతాయన్నారు. శిక్షణ పొందుతున్న అభ్యర్థులకు శిక్షణతో పాటు ఉచిత భోజనం, నివాసం (వసతి) సదుపాయాలు కల్పిస్తారని తెలిపారు. శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన అభ్యర్థులకు సర్టిఫికేట్ తో పాటుగా ఉద్యోగావకాశాలు కూడా కల్పిస్తారని తెలిపారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు.

# హుస్నాబాద్‌లో మంత్రి పొన్నం పర్యటన

- వరద ప్రభావిత ప్రాంతాల సందర్శన
- రైతులకు హైలెవల్ బ్రిడ్జి హామీ



**కరీంనగర్/హుస్నాబాద్, అక్టోబర్ 30 (మనసులో మాట):**

ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల వరద ప్రభావిత ప్రాంతంగా మారిన హుస్నాబాద్ నియోజకవర్గం, చిగురు మామిడి మండలంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారు. చిగురు మామిడి ప్రాంతం నుండి వస్తున్న వరద ప్రభావంతో దెబ్బతిన్న రోడ్లు, కూలిన విద్యుత్ స్తంభాలు, నష్టపోయిన పంటలను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వరద ప్రభావంతో వరి పొలాల్లోకి పూర్తిగా ఇసుక మేటలు వేయడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం తరుపున అన్నివిధాలా ఆదుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. వరదలకు కొట్టుకుపోయిన రోడ్లు, నష్టపోయిన పంటలకు సంబంధించిన నష్టాన్ని మొత్తం రికార్డ్ చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కరీంనగర్ జిల్లా రైతులకు ఎక్కడా ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ ఇందుర్తి - కోహెడ మధ్య ఉన్న లో లెవెల్ బ్రిడ్జిని పరిశీలించారు. ఈ బ్రిడ్జిపై నుండి వరద ఉధృతంగా ప్రవహిస్తుండటంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతున్న విషయాన్ని ఆయన గమనించారు. ఈ సంవత్సరంలో ఇలా మూడు సార్లు లో లెవెల్ బ్రిడ్జి పై నుండి వరద ప్రవహించడం వల్ల రాకపోకలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని స్థానికులు తెలిపారు. కరీంనగర్ జిల్లా, సిద్దిపేట జిల్లాల మధ్య ఉన్న ముఖ్యమైన లింక్ రోడ్డు అని పేర్కొన్న మంత్రి, ఇందుర్తి-కోహెడ మధ్య హైలెవల్ బ్రిడ్జి మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఇక్కడికి వచ్చినప్పుడు, ఈ హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించిన రిప్రజెంటేషన్ ఇస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ డా. పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వకడే, సీపీ గౌస్ ఆలం, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

# విజిలెన్స్ నిత్యజీవితంలో భాగంగా కావాలి

- ప్రతి అంశాన్ని మానవీయ కోణంలో చూడాలి
- సాంకేతికత వినియోగంతో పారదర్శకత, సులభతర సేవలు
- తప్పులను ముందుగానే నివారించడమే నిజమైన విజిలెన్స్
- విజిలెన్స్ డీజీ శిఖా గోయల్




**హైదరాబాద్, అక్టోబరు 30 (మనసులో మాట):**

ప్రతీ వ్యక్తి కేవలం వృత్తి జీవితంలోనే కాకుండా నిత్య జీవితంలోనూ నీతి, నిజాయితీల అత్యున్నత ప్రమాణాలను పాటించినప్పుడే అన్ని వ్యవస్థలు సక్రమంగా పనిచేయడమే కాకుండా ప్రజలకు పారదర్శక సేవలు అందించడం సాధ్యమవుతుందని రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్ జనరల్, ఎక్స్ అఫీషియో ప్రిన్సిపల్ సెక్రటరీ శిఖా గోయల్ పేర్కొన్నారు. భారతీయ ఇతిహాసాలతోపాటు శతాబ్దాలుగా వస్తున్న వారసత్వ విలువల్లోనూ సత్య, ధర్మ మార్గంలో వెళ్లాల్సిన ఆవశ్యకతను ప్రబోధించిన విషయాన్ని ఆమె గుర్తుచేశారు. విజిలెన్స్ అవగాహన వారోత్సవాల సందర్భంగా హైదరాబాద్ సింగరేణి భవన్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. విజిలెన్స్ వారోత్సవాలను కేవలం వారం రోజులకు పరిమితం చేయకుండా అన్ని రోజులు కూడా నిబద్ధతతో పనిచేయాలన్నారు. నీతి, నిజాయతీ, పారదర్శకత పాటించడం వల్ల కష్టాలు మాత్రమే మిగులుతాయని, పనులు పూర్తి కావన్న అపనమ్మకాన్ని దూరం చేసుకోవాలన్నారు. ప్రతీ ఒక్కరూ ప్రతీ అంశాన్ని మానవీయ కోణంతో చూడాలన్నారు. నిజాయతీతో పనిచేయడం ద్వారా ఢిల్లీ మెట్రో రైలును సకాలంలో, తక్కువ ఖర్చుతో పూర్తి చేయగలమని శ్రీ శ్రీధరన్ నిరూపించారని, సహకార రంగంలో పారదర్శకతను పాటించడం ద్వారా అమూల్ ద్వారా క్షీర విప్లవాన్ని సృష్టించిన కురియన్లు కూడా నైతిక విలువలకు గొప్ప నిదర్శనమని పేర్కొన్నారు. ఇలా ఎందరో వ్యక్తులు నిజాయతీతో సేవలు అందించి ప్రజల మన్ననలు అందుకున్నారని తెలిపారు. అదే సమయంలో నిజాయితీగా ఉంటూ పనులు చేయకపోవడం కూడా నేరమే అన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ పౌరులకు పారదర్శక సేవలు అందించడం ద్వారా అవినీతిని కట్టడి చేయడానికి ఆస్కారం ఉంటుందన్నారు. విజిలెన్స్ అంటే ప్రతీ ఒక్కరినీ నేరస్థులుగా చూడటం, నేరస్థులను పట్టుకోవడం కాదని, నేరం జరగకుండా, ఎవరూ నేరం చేయడానికి సిద్ధపడకుండా పకడ్బందీ వ్యవస్థను ఏర్పాటు చేయడమే విజిలెన్స్ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. నిజాయతీగా పనిచేసిన వారి గొప్పతనం గురించి సమాజం ఎప్పుడూ గుర్తుంచుకుంటుందని, ఆత్మ సంతృప్తి కోసం అంతరాత్మను వంచించుకోకుండా పనిచేయాలని పిలుపునిచ్చారు. దేశానికి వెలుగులు పంచుతున్న సింగరేణి ఉద్యోగులను ఉద్దేశించే అవకాశం కల్పించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. సీఎండీ ఎన్.బలరామ్ అధ్యక్షోపన్యాసం చేస్తూ.. సింగరేణి 136 ఏళ్ల ప్రస్తానంలో సాధించిన విజయాలను, సింగరేణి ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో చేపడుతున్న విస్తరణ ప్రణాళికలను, సింగరేణిలో మహిళా సాధికారత కోసం చేపట్టిన చర్యలను వివరించారు. అనంతరం శిఖా గోయల్ ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు శ్రీ ఎల్వీ సూర్యనారాయణ, శ్రీ కె వెంకటేశ్వర్లు, శ్రీ గౌతమ్ పొట్రు, శ్రీ తిరుమల రావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూవ్ మెంట్ మరియు చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ శ్రీ బి వెంకన్న, జీఎం(కో ఆర్డినేషన్) శ్రీ టి.శ్రీనివాస్, అన్ని ఏరియాల జీఎంలు, కార్పొరేట్ జీఎంలు, వివిధ విభాగాల అధిపతులు, అధికారులు పాల్గొన్నారు.

# ఆహార కల్తీ నివారణ కోసం విస్తృత తనిఖీలు

- -కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి



**నిజామాబాద్, అక్టోబర్ 30 (మనసులో మాట):**

ప్రజల ఆరోగ్యాల పరిరక్షణకు ఎనలేని ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. ఈ దిశగా కల్తీ ఆహార పదార్థాలను నివారించేందుకు విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించాలని అన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం మినీ కాన్ఫరెన్స్ హాల్ లో గురువారం ఆహార కల్తీ నిరోధక శాఖ పనితీరుపై కలెక్టర్ సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, హోటళ్ళు, రెస్టారెంట్లు, మాల్స్, టిఫిన్ సెంటర్స్, ఆహార పదార్థాల విక్రయశాలలు, దుకాణాలు తదితర వాటిని క్రమం తప్పకుండా ఆకస్మిక తనిఖీలు చేయాలని సూచించారు. ముఖ్యంగా అధిక జనాభా కలిగి ఉండే నిజామాబాద్ నగరంతో పాటు, బోధన్, ఆర్మూర్, భీమ్గల్ మున్సిపల్ పట్టణాలలో తనిఖీలను నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని ఆదేశించారు. ప్రజల ఆరోగ్యాలు దెబ్బతినే రీతిలో కలుషిత ఆహార పదార్థాలను తయారుచేసే, విక్రయించే వారిని ఏమాత్రం ఉపేక్షించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూళ్లు, వసతి గృహాలలో విద్యార్థులకు అందించే భోజన పదార్థాలలో కూడా కల్తీని నిరోధించేందుకు క్రమం తప్పకుండా తనిఖీలు చేయాలని ఆదేశించారు. కల్తీ ఆహార పదార్థాలను గుర్తించిన సమయంలో వాటిని సీజ్ చేసి పరీక్షల నిమిత్తం ప్రయోగశాలకు పంపాలని, వాటి నివేదికల ఆధారంగా కల్తీకి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆహార పదార్థాలు విక్రయించే దుకాణాలు, వ్యాపార సంస్థలు తగిన అనుమతులు కలిగి ఉన్నాయా అన్నది పరిశీలిస్తూ, నిర్ణీత గడువును అనుసరిస్తూ వాటిని రెన్యువల్ చేసుకునేలా పర్యవేక్షణ జరపాలన్నారు. ఆహార కల్తీ గురించి ఫిర్యాదులు అందిన వెంటనే స్పందించి దాడులు నిర్వహించాలన్నారు. పూర్తి పారదర్శకంగా, ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయంగా అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, ఆహార కల్తీ నిరోధక శాఖ అధికారిణి సునీత పాల్గొన్నారు.

# 'ఏకలవ్య'లో నాణ్యమైన విద్య అందించాలి



**ఆదిలాబాద్, అక్టోబర్ 30 (మనసులో మాట):**

జిల్లాలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మౌలిక సదుపాయాలు అందించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయన ఈ ఎం ఆర్ ఎస్ ప్రిన్సిపాల్స్, అధికారులతో జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఉట్నూర్, నార్నూర్, ఇంద్రవెల్లి పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు అవసరమైన వసతులు కల్పించాలని సూచించారు. పాఠశాలల్లో సెల్ టవర్స్ ఏర్పాటు చేయడం ద్వారా డిజిటల్ క్లాసులు, ఆన్లైన్ పాఠాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల్లో భాషా, గణిత నైపుణ్యాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. శుక్రవారం (రేపు) సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి సందర్భంగా "నేషనల్ యూనిటీ డే" నిర్వహించి, "నశా ముక్త భారత్" ప్రతిజ్ఞను విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు, సిబ్బంది అందరూ చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి విద్యార్థికి హెల్త్ ప్రొఫైల్ సిద్ధం చేయాలని, సుమారు 480 మంది విద్యార్థులకు ఆర్బీఎస్ కే టీమ్‌ల ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని, ఆరోగ్య సమస్యలు ఉన్నవారిని నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. అత్యవసర సమయాల్లో అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉంచాలని సూచించారు. జిల్లా స్థాయి కమిటీ నేషనల్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఫర్ ట్రైబల్ స్టూడెంట్స్ మార్గదర్శకాలకు అనుగుణంగా పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ అంబాజీ, డిఆర్డీఓ రవీందర్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి నరేందర్ రాథోడ్, ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి గణేష్ జాదవ్, భూగర్భ జలశాఖ అధికారి శ్రీవల్లి, ఈఎంఆర్ఎస్ ప్రిన్సిపాల్స్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యంపై వద్దు

- అధికారులు, సిబ్బందిపై కలెక్టర్ ఆగ్రహం
- రెంజల్ మండల వ్యవసాయ అధికారికి షోకాజ్ నోటీసు జారీ



**నిజామాబాద్, అక్టోబర్ 30 (మనసులో మాట):**

ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యంపై కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల పట్ల అలసత్వం వహించడాన్ని తీవ్రంగా పరిగణిస్తూ, రెంజల్ మండల వ్యవసాయ అధికారికి షోకాజ్ నోటీసు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నవీపేట మండలం అభంగపట్నం, తడ్ గాం, రెంజల్ మండలం వీరన్నగుట్ట గ్రామాలలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా వీరన్నగుట్ట కొనుగోలు కేంద్రం నిర్వహణలో లోటుపాట్లు నెలకొని ఉండడాన్ని కలెక్టర్ గమనించారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిర్దేశిత రైస్ మిల్లులకు కాకుండా వేరే మిల్లుకు తరలించడాన్ని కలెక్టర్ తప్పు పట్టారు. ట్రక్ షీట్లు సకాలంలో తెప్పించుకుని, వెంట వెంటనే ట్యాబ్ ఎంట్రీలు చేయించడంలోనూ జాప్యం చేస్తున్నారని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, పర్యవేక్షణ చేయాల్సిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించని రెంజల్ మండల వ్యవసాయ అధికారికి షోకాజ్ నోటీసు జారీ చేయాలని కలెక్టర్ సంబంధిత జిల్లా వ్యవసాయ అధికారిని ఆదేశించారు. రైతుల ప్రయోజనాలతో ముడిపడిన అంశాలలో విధుల పట్ల నిర్లక్ష్యాన్ని ఎంతమాత్రం ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా సకాలంలో వారి ఖాతాలలో బిల్లుల చెల్లింపులు జరిగేలా కృషి చేయాలని కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. కాగా, తుపాను ప్రభావంతో ధవారం రాత్రి కురిసిన వర్షానికి తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. మాయిశ్చర్ మీటర్ ద్వారా కలెక్టర్ స్వయంగా తేమ శాతం పరిశీలించారు. 17శాతానికి లోబడి తేమ శాతం ఉన్న ధాన్యాన్ని వెంటనే తూకం జరిపించి, మిల్లులకు తరలించాలని సూచించారు. వర్షాల వల్ల ధాన్యం తడవకుండా టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని, ధాన్యాన్ని ఎత్తైన ఖాళీ ప్రదేశాలలో ఆరబెట్టుకునేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. తహసిల్దార్లు, వ్యవసాయ అధికారులు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తూ, నిర్వహణ తీరుతెన్నులను నిశితంగా పర్యవేక్షణ జరపాలని ఆదేశించారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కు సంబంధించిన బిల్లు మొత్తాలతో పాటు, బోనస్ ను కూడా ఎప్పటికప్పుడు రైతుల ఖాతాలలో జమ చేస్తున్నామని తెలిపారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలి

- -కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి



**నిజామాబాద్, అక్టోబర్ 30 (మనసులో మాట):**

స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా చేపడుతూ నిర్దిష్ట గడువు లోగా పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం పరిధిలో చేపడుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిపై కలెక్టర్ గురువారం నిజామాబాద్ సౌత్ తహసీల్దార్ కార్యాలయంలో ఏఈఆర్ఓలు, బీఎల్ఓ సూపర్ వైజర్లతో సమీక్షించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను తప్పిదాలకు తావులేకుండా పారదర్శకంగా చేపడుతూ, రెండు రోజులలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి పోలింగ్ బూత్ పరిధిలో బాధ్యతాయుతంగా పని చేయాలని, అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో తప్పకుండా ఉండేలా నిశిత పరిశీలన జరపాలన్నారు. 2002 ఓటరు జాబితాతో 2025 జాబితాను మ్యాపింగ్ చేసి నాలుగు కేటగిరీలుగా విభజించడం జరిగిందని గుర్తు చేశారు. ఇందులో కేటగిరీ "ఏ" లో 1987 కంటే ముందు జన్మించి 2002తోపాటు 2025 ఎలక్టోరల్ జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ "బి" లో 1987 కంటే ముందు జన్మించి 2002 ఓటరు జాబితాలో లేకుండా 2025 జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ "సి" లో 1987 నుంచి 2002 మధ్యలో జన్మించి 2025 ఓటరు జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ "డి" లో 2002-2007 మధ్యలో జన్మించిన వారిగా విభజించడం జరిగిందని తెలిపారు. మొదట మ్యాపింగ్ చేయబడిన కేటగిరి "ఏ" జాబితాను బిఎల్ఓ యాప్ ద్వారా నిర్ధారించుకోవాలని, అది ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా పోర్టల్ లో నమోదు చేయబడుతుందని అన్నారు. ఆ తరువాత కేటగిరి సి, కేటగిరి డి లలోని ఓటర్లను కేటగిరి ఏ కు మ్యాపింగ్ చేయాలని, ఈ ప్రక్రియను ఎఈఆర్ఓ ల ఆధ్వర్యంలో బిఎల్ఓ సూపర్వైజర్లు, బిఎల్ఓ లు బిఎల్ఓ యాప్ ద్వారా శనివారం సాయంత్రం నాటికి పూర్తి చేయాలని గడువు విధించారు. సమీక్షలో తహసిల్దార్ బాలరాజు, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు ధన్వాల్, సిబ్బంది సాత్విక్, జితేందర్, ఏఈఆర్ఓలు, బీ.ఎల్.ఓ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# సైక్లింగ్ తో శారీరక దృఢత్వం.. మానసిక ఉత్తేజం

- ఆరోగ్యంగా ఉంటే విధుల్లో మరింతగా రాణించొచ్చు
- ఎస్పీ డాక్టర్ వినీత్




**నారాయణపేట జిల్లా, అక్టోబర్ 30 (మనసులో మాట):**

ప్రతి రోజు సైక్లింగ్ చేయడం వల్ల శరీర దృఢత్వం పెరగడమే కాకుండా మనసుకు ఉత్తేజం లభిస్తుందని ఎస్పీ వినీత్ అన్నారు. ఆరోగ్యంగా ఉంటే విధుల్లో మరింత సమర్థతతో రాణించవచ్చని అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా నారాయణపేట జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం సైకిల్ ర్యాలీనీ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ పచ్చజెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. జిల్లా పోలీస్ పరేడ్ మైదానం నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ సావర్కర్ చౌరస్తా, సత్యనారాయణ చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తా మీదుగా సాగి, చివరగా ఎస్పీ కార్యాలయం వద్ద ముగిసింది. ఈ సందర్భంగా ఎస్పీ యువత, విద్యార్థులు, చిన్నారులు, పోలీసులు, ప్రజలతో కలిసి సైక్లింగ్ చేస్తూ, "జోహార్ పోలీస్ అమరవీరులకు జోహార్" అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ, ఆరోగ్యాన్ని కాపాడుకునే దిశగా ఈ సైకిల్ ర్యాలీ ప్రతి ఒక్కరికీ స్ఫూర్తినివ్వాలి అని ఎస్పీ పేర్కొన్నారు. అమరవీరుల సేవలను స్మరించుకుంటూ నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలకు, విద్యార్థులకు, పోలీస్ సిబ్బందికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ ర్యాలీలో అదనపు ఎస్పీ ఎండి రియాజ్ హుల్ హక్, డీఎస్పీలు నల్లపు లింగయ్య,మహేష్, సీఐ శివశంకర్, ఆర్ఐ నరసింహ, ఎస్సైలు వెంకటేశ్వర్లు, నరేష్, శివశంకర్, శ్వేత, శిరీష, కృష్ణ చైతన్య,పిఈటి రమణ,యోగ సభ్యులు, విద్యార్థులు, మరియు ఇతర పోలీస్ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తుపాన్ సహాయక చర్యలలో ఆపద మిత్రలు కీలకపాత్ర

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం, అక్టోబర్ 30 (సమయం న్యూస్):**

మొంథా తుపాన్ సహాయక చర్యలలో ఆపద మిత్రలు కీలకపాత్ర పోషించారని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. విపత్కర సమయంలో ప్రజలను అప్రమత్తం చేస్తూ సహాయక చర్యలలో చురుగ్గా పాల్గొనేందుకు ప్రతి మండలానికి కొంత మంది ఆపద మిత్రలను ఎంపిక చేసి వారికి అవసరమైన శిక్షణ గతంలో అందించామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 300 మంది యువతకు ఆపదమిత్ర లుగా ఎంపిక చేసి, శిక్షణ ఇచ్చామన్నారు. ఖమ్మం జిల్లా మున్నేరు పరివాహక ప్రాంతంలో గల లోతట్టు ప్రాంతాలైన సారధి నగర్, బొక్కల గడ్డ, అగ్రహారం కాలనీ, వెంకటేశ్వర నగర్, పద్మావతి కాలనీలలో మొంథా తుఫాన్ సందర్భంగా శిక్షణ పూర్తి చేసుకున్న ఆపదమిత్రలు బుధ, గురువారాల్లో మున్నేరు లోతట్టు ప్రాంతాల ప్రజలను చైతన్య పరుస్తూ పునరావాస కేంద్రాలకు తరలించుటలో పూర్తిగా సహాయ సహకారాలు అందించారని తెలిపారు. ప్రజలకు తుఫాన్ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేస్తూ, జిల్లా అధికారులతో సహాయక చర్యలలో చాలా చురుగ్గా పాల్గొన్నట్లు జిల్లా కలెక్టర్ అన్నారు.

# ఏసీబీ వలలో 'యాదాద్రి' ఈఈ

## రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డ అధికారులు



**యాదగిరిగుట్ట, అక్టోబర్ 30 (మనసులో మాట):**

యాదగిరిగుట్ట దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఉడేపు రామారావును లంచం కేసులో ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. ఒక ప్రైవేట్ కాంట్రాక్టర్ నుండి రూ. 1.90 లక్షల లంచం స్వీకరిస్తుండగా హైద్రాబాద్‌లోని ఉప్పల్‌లో దుకాణంలో ఆయనను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. విచారణ నిమిత్తం రామారావును యాదగిరిగుట్టకు తీసుకువెళ్లిన ఏసీబీ అధికారులు, ఆయనకు చెందిన పలు ఆస్తులు, అలాగే బంధువుల ఇళ్లలో సోదాలు చేస్తున్నారు. ఇదివరకే రామారావుపై అనేక ఆరోపణలు ఉన్నాయని, పలుమార్లు కేసులు నమోదు అయ్యాయని సమాచారం. ప్రస్తుతం సిటీ సివిల్ కోర్టులో కొందరిని మోసం చేశారన్న సివిల్ కేసు కూడా నడుస్తోంది. వందల ఎకరాల భూములను బంధుమిత్రుల పేర్లపై సమకూర్చారనే ఆరోపణలు కూడా యాదగిరిగుట్ట స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి.

# పంటల నమోదు తప్పనిసరి

## ఏడీఏ శంకర్ రాథోడ్



**కొడంగల్, అక్టోబర్ 30 (మనసులో మాట):**

పంట నమోదు ప్రక్రియను పరిశీలనలో భాగంగా వికారాబాద్ జిల్లా, కొడంగల్ మండలంలోని అన్నారం గ్రామంలో వ్యవసాయ విస్తరణ అధికారులు చేపడుతున్న వివిధ పంటల నమోదు ప్రక్రియను సహాయ వ్యవసాయ సంచాలకులు కె. శంకర్ రాథోడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా, ఆయన నియోజకవర్గంలోని రైతు సోదరులకు ముఖ్య సూచనలు చేశారు. రైతులు తమ పొలాల్లో పండించిన పంట వివరాలను సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని కోరారు. పంట నమోదు చేసుకోవడం వలన అనేక ప్రయోజనాలు ఉన్నాయని ఏడీఏ శంకర్ రాథోడ్ తెలిపారు. దీని ద్వారా రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు రైతుల కోసం చేపడుతున్న వివిధ పథకాలు అమలు కావడానికి ఉపయోగపడుతుందన్నారు. పంటను అమ్ముకునేటప్పుడు కొనుగోలు కేంద్రాలలో రైతు వివరాలు మరియు పంట వివరాలు సరిపోలడానికి ఈ నమోదు ప్రక్రియ ఉపయోగపడుతుందన్నారు. రైతులు తమ పంట వివరాలను సరిగా నమోదు చేసుకోవడం ద్వారా ప్రభుత్వ పథకాలను సక్రమంగా అందుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి దేవేందర్ తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# నేడు రన్ ఫర్ యూనిటీ

## - బొల్లారం సిఐ రవీందర్ రెడ్డి

**పటాన్ చెరు, అక్టోబర్ 30 (మనసులో మాట):**

భారత ఐక్యతకు ప్రతీక అయిన సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని రాష్ట్రీయ ఏకతా దివాస్ లో భాగంగా నేడు బొల్లారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బొల్లారం సిఐ రవీందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 9 గంటలకు కాజిపల్లి ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్ వద్ద ప్రారంభమై, రెండు కిలోమీటర్ల మేర ఈ రన్ కొనసాగుతుందని ఆయన అన్నారు. సామాజిక ఐకమత్యం, దేశ ఏకతకు ప్రతీకగా ఈ కార్యక్రమంలో యువకులు, విద్యార్థులు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

# తెలంగాణ బీసీ జేఏసీ కన్వీనర్‌గా గటిక విజయ్ కుమార్



**వరంగల్, అక్టోబర్ 30 (సమయం న్యూస్):**

తెలంగాణ బీసీ జేఏసీ కన్వీనర్‌గా డాక్టర్ గటిక విజయ్ కుమార్ నియమితులయ్యారు. ఈ నియామక పత్రాన్ని రాష్ట్ర బీసీ జేఏసీ చైర్మన్, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య హైదరాబాద్‌లోని అశోక హోటల్‌లో జరిగిన బీసీ జేఏసీ సమావేశంలో అందజేశారు. ఈ బాధ్యతతో పెరిక కులానికి విశిష్ట గౌరవం లభించింది. రాష్ట్రవ్యాప్తంగా పెరిక బంధువులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సామాజిక ఉద్యమాలు, బీసీ హక్కుల సాధనలో ముందుండి పోరాడిన డాక్టర్ విజయ్ కుమార్ ఈ పదవికి సరైన వ్యక్తిగా భావిస్తూ నాయకులు, బంధువులు అభినందనలు తెలుపుతున్నారు. వరంగల్ జిల్లా నెక్కొండకు చెందిన డాక్టర్ విజయ్ కుమార్ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర పెరిక కుల సంఘం అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సీనియర్ జర్నలిస్టుగా ఆయన పలు సామాజిక, రాజకీయ ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించారు. ఈ సందర్భంగా జరిగిన బీసీ జేఏసీ రాష్ట్ర సమావేశంలో, రాష్ట్రవ్యాప్తంగా బీసీ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయడం, చట్టసభల్లో బీసీలకు సముచిత రిజర్వేషన్లు సాధించి రాజ్యాధికారంలో వాటా పొందడం లక్ష్యంగా ముందుకు సాగాలని నిర్ణయించారు. త్వరలోనే బీసీ జేఏసీ చైర్మన్ ఆర్. కృష్ణయ్య ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా బీసీ రథయాత్ర చేపట్టాలని నిర్ణయించారు. ఆ కార్యక్రమానికి సమన్వయం కోసం జిల్లా, నియోజకవర్గ స్థాయిలో కోఆర్డినేటర్లను నియమించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పెరిక సంఘం కోశాధికారి సందెల లింగం పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# ఇందిరమ్మ ఇండ్ల గుత్తేదారుపై కఠిన చర్యలు

## జిల్లా కలెక్టర్ రాజార్షి షా



**ఆదిలాబాద్, అక్టోబర్ 30 (మనసులో మాట):**

సోనాల మండలం కౌఠ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం సందర్భంగా లబ్ధిదారుడిపై దాష్టీకం చేసిన గుత్తేదారు విషయంలో కఠిన చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ రాజార్షి షా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఘటనపై బోథ్ పోలీసు స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. గుత్తేదారు ప్రవర్తనను తీవ్రంగా పరిగణించి, అతన్ని ఇందిరమ్మ హౌసింగ్ పనుల నుండి తొలగించి బ్లాక్‌లిస్ట్ చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. సదరు గుత్తేదారు చేపట్టిన ఇళ్ల నిర్మాణాన్ని నిలిపివేసి, లబ్ధిదారుల ఇళ్లు, ఇతర మేస్త్రీల ద్వారా పూర్తి చేయడానికి చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు. గుత్తేదారులు, మేస్త్రీలు ఎవరైనా లబ్ధిదారులపై దాష్టీకం లేదా దుర్వినియోగం చేస్తే, భవిష్యత్తులో కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, సరఫరాదారులు, మేస్త్రీలు రిజినబుల్ చార్జీలు తీసుకోవాలని సూచించారు. ఇండ్ల నిర్మాణంలో లబ్ధిదారులకు ఏవైనా సమస్యలు, సందేహాలు ఉన్నట్లయితే మండల తహసీల్దార్, ఎం.పి.డీ.ఓ., ఏ.ఈ. (హౌసింగ్)లను వెంటనే సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో లబ్ధిదారుల పట్ల ఎవరైనా బెదిరింపులు, దుర్వినియోగం లేదా దాష్టీకం చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.

# ఎకరాకు రూ. 25 వేలు పరిహారం ఇవ్వాలి

## బీఆర్ఎస్ డిమాండ్



**వరంగల్, అక్టోబర్ 30 (మనసులో మాట):**

మొంథా తుపాను కారణంగా పంట నష్టపోయిన రైతులకు తక్షణమే ఎకరాకు రూ.25 వేల చొప్పున నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేస్తూ, బీఆర్ఎస్ నాయకులు ఎంఆర్ఓకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు చింతపట్ల సోమేశ్వర్ రావు గారు మాట్లాడుతూ.. పర్వతగిరి మండలంలో మోంథా తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు రైతులు పెద్ద మొత్తంలో పంట నష్టం చవిచూశారన్నారు. చేతికి అందివచ్చిన పత్తి, మొక్కజొన్న, వరి పంటలు వరదలో పూర్తిగా మునిగి నీళ్లపాలు కావడంతో రైతులు తీవ్ర నష్టాల ఊబిలో కూరుకుపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం తక్షణమే వ్యవసాయ అధికారులచే సర్వే చేయించి, ఎకరాకు రూ. 25 వేల చొప్పున పంట నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. "కాంగ్రెస్ ప్రభుత్వంలో నాడు యూరియా దొరకక బ్లాక్‌లో ఎక్కువ ధరకు కొనుగోలు చేసి పంట అంతంత మాత్రమే పండిస్తుంటే, నేడు భారీ వర్షాలతో రైతు పూర్తిగా దివాలా తీసే పరిస్థితి ఏర్పడింది" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పంట నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం అందించాలి. లేని పక్షంలో, రైతుల పక్షాన నష్టపరిహారం చెల్లించకపోతే, బీఆర్ఎస్ పార్టీ రైతులకు మద్దతుగా పెద్ద ఎత్తున ధర్నా, నిరసన, ఆందోళనలు చేస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు లూనావత్ పంతులు నాయక్, మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు, మాజీ సర్పంచ్ గుగులోత్ వెంకన్న, బీఆర్ఎస్ పార్టీ మండల రైతు అధ్యక్షులు బాల్లే వెంకట్రాజు, మండల యూత్ అధ్యక్షులు బూర శ్యామ్, గ్రామ పార్టీ అధ్యక్షులు మెరుగు వెంకన్న, ప్రధాన కార్యదర్శి బోట్ల శ్రీకాంత్, సీనియర్ నాయకులు రంగు కుమార్, (ఫర్టిలైజార్) జంగ వీరమల్లు, పోకల మధు, గొలుసుల యాకయ్య, చిరుకోండ రమేష్, పంజాల భరత్, జంగ సురేందర్, బందారపు రంజిత్, అంజి నాయక్, భద్రు తదితర ముఖ్య నాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

# పోలీసు వ్యవస్థపై అవగాహన

## కొత్తగూడెంలో ఓపెన్ హౌస్




**కొత్తగూడెం, అక్టోబర్ 30 (మనసులో మాట):**

పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా, కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో గురువారం కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో విద్యార్థుల కోసం ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కొత్తగూడెం పట్టణంలోని పలు పాఠశాలల విద్యార్థులు స్వయంగా హాజరయ్యారు. ఈ ఓపెన్ హౌస్ ద్వారా విద్యార్థులకు పోలీసు వ్యవస్థ పనితీరు, విధి నిర్వహణలో ఉపయోగించే వివిధ పరికరాలపై సమగ్ర అవగాహన కల్పించారు. పోలీసు జాగిలాల (డాగ్ స్క్వాడ్) పనితీరును, అల్లర్ల నియంత్రణకు వినియోగించే స్మోక్ గన్, షెల్స్ వంటి పరికరాలను, బాంబు నిర్వీర్య విభాగం యొక్క పని విధానాన్ని విద్యార్థులకు వివరించారు. అలాగే, డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్లు, షీ టీం, సైబర్ క్రైమ్ పోలీసుల పనితీరు, భరోసా సెంటర్ ప్రాముఖ్యత, ఫింగర్ ప్రింట్స్, క్లూస్ టీం వంటి వాటి గురించి పూర్తి వివరాలు అందించారు. నేటి తరంలో సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు ఏదైనా నేరం జరిగినట్లయితే వెంటనే ఫిర్యాదు చేసే విధానాలను కూడా విద్యార్థులకు స్పష్టంగా వివరించారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో ప్రజలను భాగస్వామ్యం చేసే ఉద్దేశ్యంతో అక్టోబర్ 31వ తేదీ వరకు చేపట్టే కార్యక్రమాలలో భాగంగానే ఈ ఓపెన్ హౌస్‌ను ఏర్పాటు చేసినట్లు డీఎస్పీ రెహమాన్ తెలిపారు. పోలీస్ అమరవీరులను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని ఆయన అన్నారు. కార్యక్రమంలో చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, కొత్తగూడెం 3 టౌన్ సీఐ శివప్రసాద్, 1 టౌన్ సీఐ కరుణాకర్, అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు, భరోసా సెంటర్ ఎస్సై అరుణ, షీ టీం ఆర్ఎస్ఐ రమాదేవి, ఫింగర్ ప్రింట్స్, క్లూస్ టీం అధికారులు, డాగ్ స్క్వాడ్ అధికారులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నష్ట పరిహార నివేదిక సకాలంలో పంపండి

- **వర్షాల నష్టంపై సమీక్షించిన కరీంనగర్ కలెక్టర్**




**కరీంనగర్, అక్టోబర్ 30 (మనసులో మాట):**

వివిధ శాఖలకు సంబంధించిన నష్ట పరిహార నివేదికలను సకాలంలో ఉన్నతాధికారులకు పంపించాలని కరీంనగర్ కలెక్టర్ డా. పమేల సత్పతి ఆదేశించారు. జిల్లాలో ఇటీవల కురిసిన వర్షాల వల్ల కలిగిన పంట నష్టం, ఆస్తి నష్టం మరియు తీసుకోవాల్సిన తక్షణ చర్యలపై జిల్లా కలెక్టర్ డా. పమేలా సత్పతి ఉన్నతాధికారులతో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. వర్షాల కారణంగా జిల్లాలో 8 పశువులు మరణించినట్లు సమాచారం అందిందని, వీటి యజమానులకు వెంటనే నష్టపరిహారం అందేలా పశుసంవర్ధక శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పాక్షికంగా లేదా పూర్తిగా దెబ్బతిన్న ఇండ్ల వివరాలను క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, తక్షణమే బాధితులకు పరిహారం అందజేయాలన్నారు. భారీ వర్షాల కారణంగా సుమారు 2036 మెట్రిక్ టన్నుల ధాన్యం తడిసినట్లుగా ప్రాథమిక సమాచారం ఉందని, దీనిపై రైతు వారీగా తడిసిన ధాన్యం వివరాలను త్వరగా సేకరించాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని తడిసిన ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా వెంటనే బాయిల్డ్ రైస్ మిల్లులకు పంపించాలని సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో పూర్తిస్థాయిలో టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం ఎట్టి పరిస్థితుల్లోనూ తడవకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. వర్షం తగ్గుముఖం పట్టిన వెంటనే పత్తి కొనుగోలును తిరిగి ప్రారంభించాలని ఆదేశించారు.

### అప్రమత్తత, నివారణ

రెవెన్యూ, పోలీస్, పంచాయతీ కార్యదర్శులు వర్షాల పట్ల ప్రతిక్షణం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. చెరువులు, కుంటల నీటిమట్టాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అప్రమత్తం కావాలన్నారు. గ్రామాల్లో నీరు ఉధృతంగా పారుతున్న కల్వర్టులపై నుండి వాహనాలు, మనుషులు వెళ్లకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని తెలిపారు. నగరంలో నీరు నిలిచిన చోట దోమలు వృద్ధి చెందకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మున్నేరు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- **కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



**ఖమ్మం, అక్టోబర్ 30 (మనసులో మాట):**

మొంథా తుపాన్ ప్రభావం వలన ఎగువ ప్రాంతాల నుండి వచ్చే వరదతో మున్నేరు వరద ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మొంథా తుపానుతో ఎగువ జిల్లాలో మున్నేరు పరీవాహకంలో భారీ వర్షాలు కురవడంతో మూడవ ప్రమాద హెచ్చరికతో 25 అడుగుల మేరకు ఖమ్మం కాల్వొడ్డు వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న మున్నేరు ప్రవాహాన్ని గురువారం, నగర మేయర్ పునకొల్లు నీరజ, అదనపు కలెక్టర్ పి. శ్రీజ, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. మున్నేరు ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయించి, ప్రమాద హెచ్చరిక జారీ చేయడంతో పాటు లోతట్టు ప్రాంతాల ప్రజలను ఖాళీ చేయించి ధంసలాపురం పాఠశాల, ప్రభుత్వ డిగ్రీ కాలేజ్, నయాబజార్ కళాశాలలో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయించి, పలు కాలనీల ప్రజలను పునరావాస కేంద్రాలకు వాహనాల్లో తరలించినట్లు తెలిపారు. నెమ్మదిగా పెరుగుతున్న మున్నేరు నీటిమట్టం ప్రవాహాన్ని అధికారులు పర్యవేక్షిస్తూ సహాయక చర్యలు ముమ్మరంగా చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం మున్నేరు లోతట్టు ప్రాంత ప్రజల సహాయక చర్యలలో భాగంగా నయాబజార్ స్కూల్, నయాబజార్ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ప్రజలకు కల్పించిన వసతులు, భోజనం నాణ్యత, హెల్త్ క్యాంప్ ను పరిశీలించారు. స్థానికంగా ఉన్న ప్రజలతో కలెక్టర్ మాట్లాడి సమకూర్చిన సౌకర్యాల పై ఆరాతీసారు. చిన్న పిల్లలు, వృద్దులు, మహిళలకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన మెరుగైన వసతులు కల్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని కలెక్టర్ అన్నారు. మొంథా తుపాన్ భారీ వర్షాలతో ఎగువ ప్రాంతంలో నుండి ఉదృతంగా వచ్చే వరదతో మున్నేరుకి వరద ముప్పు పెరుగుతుందని, ప్రస్తుతం ఖమ్మం వద్ద మున్నేరు 25 అడుగుల మేర ప్రవహిస్తోందని, అధికార యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉన్నామని, ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే స్పందించేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. ప్రజలు అనవసరంగా ముంపు ప్రాంతాల్లో తిరగవద్దని కోరారు. అధికారులు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు నీటిమట్టం అంచనా వేస్తూ జాగ్రత్తలు తీసుకోవాలి ఆదేశించారు. వరద పెరిగినందున మున్నేరు నది, బ్రిడ్డిల పైకి ప్రజలు అనవసరంగా రావద్దని, ఎప్పటికప్పుడు లోతట్టు ప్రాంతాల ప్రజలందరూ జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహరా, ఖమ్మం అర్డీవో నరసింహారావు, ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి, ఖమ్మం నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ అనిల్ కుమార్, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, మున్సిపల్, పోలీస్, ఇరిగేషన్ వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- **జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**



**మద్దూరు, అక్టోబర్ 30 (మనసులో మాట):**

పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. గురువారం నారాయణపేట జిల్లా మద్దూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని, జడ్పీ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ప్రభుత్వ ఆసుపత్రిలోని సేవల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్య సిబ్బంది హాజరు స్టాక్ రిజిస్టర్ మందుల స్టాకు తదితర అంశాల గురించి వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఓపి ఎన్ని వస్తున్నాయని అడిగారు. ఆస్పత్రిలోని వివిధ విభాగాలను కలెక్టర్ పరిశీలించి పరిశుభ్రత పై మాట్లాడుతూ ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలన్నారు. వైద్యులు వైద్య సిబ్బంది సకాలంలో హాజరై రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. 30 ఏళ్లు పైబడిన వారందరికీ స్క్రీనింగ్ చేయాలని సూచించారు. ఓపీ రిజిస్టర్ ప్రకారం 95 మంది రోగులకు 75 మందికి మాత్రమే మందులను ఇచ్చారని కలెక్టర్



ప్రశ్నించగా 75 మందికి మాత్రమే మందులు అవసరమని, మిగతా వారు కేవలం వైద్య పరీక్షలు మాత్రమే చేసుకున్నారని ఫార్మాసిస్టు తెలిపారు. అనంతరం కలెక్టర్ జడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా బోధనా అంశాల గురించి విద్యార్థులతో మాట్లాడుతూ క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. విద్యార్థుల సమ్మెటివ్ అసిస్మెంట్ పరీక్షలను జరుగుతున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను పరీక్షలు ఏ విధంగా రాస్తున్నారు అని అడిగారు. విద్యార్థులకు అందించే భోజనం సదుపాయల పై ఆరా తీశారు. విద్యార్థులకు ఫుడ్ సేఫ్టీ ముఖ్యమని విద్యార్థులకు భోజనం అందించక ముందు కమిటీ ద్వారా టేస్ట్ చేయాలన్నారు. మెస్ కమిటీ ఫాం చేశారా? మెస్ కమిటీలో ఎంత మంది విద్యార్థులు ఉపాధ్యాయులు ఉన్నారని ప్రతి ఒక్కసారి రిజిస్టరును కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం మెనూ ప్రకారం అందించాలన్నారు. ఎల్.ఐ. పి. (లార్నింగ్ ఇంప్రుమెంట్ ప్రోగ్రాం ) పై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. వెనుకబడిన సీ,డి గ్రూప్ విద్యార్థులకు స్పెషల్ క్లాసులు తీసుకోవాలన్నారు. ఎఫ్ ఆర్ ఎస్ ద్వారా విద్యార్థుల అటెండెన్స్ కు,జనరల్ రిజిస్టర్ కు తేడా ఉండడంపై ఆమె అసహనం వ్యక్తం చేశారు. ఏ జి ఆర్ రిజిస్టర్, అకాడమిక్ గైడెన్స్ రిజిస్టర్ లో విధిగా అన్ని వివరాలు ఉండాలన్నారు. విద్యార్థులు క్రమం తప్పకుండ పాఠశాలకు వచ్చేటట్లు చూడాలన్నారు. 800 వందల పైచిలుకు విద్యార్థులు ఉన్న పాఠశాలలో ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. ఎన్ ఎం ఎం ఎస్ కు ఎంతమంది సిద్ధం అవుతున్నారనీ, లైబ్రరీ లో ఎన్నిరకాల పుస్తకాలు ఉన్నాయని పార్ట్ 1 బుక్స్ వచ్చాయా? పార్ట్ 2 బుక్స్ అందాయా అని కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ల్యాబ్ లో పరికరాల పై ఆరా తీశారు. విద్యార్థులతో మాట్లాడి ఉపాధ్యాయులు ఎలా బోదిస్తున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. స్పోర్ట్స్ లో ఏయే ఆట వస్తువులు ఉన్నాయని అడగగా వాలి బాల్, ఫుడ్ బాల్ మరియు బ్యాట్, చెస్, ఆటవస్తువులు ఉన్నాయని రోజు ఆడుతామని కలెక్టర్ కు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు పాఠశాలకు మరుగుదొడ్లు అవసరమని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా సానుకూలంగా స్పందించిన ఆమె శాంక్షన్ చేయిస్తా అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి .ఏం గోవిందా రాజు,జిల్లా విద్యాశాఖ సెక్టోరల్ అధికారి శ్రీనివాస్, సి ఎం ఓ రాజేందర్ కుమార్, మధ్యాహ్న భోజన పథకం ఇంచార్జ్ యాదయ్య మండల విద్యాశాఖ అధికారి బాల కిష్టప్ప,పాఠశాల ప్రధానోపాధ్యాయులు సవిత పాల్గొన్నారు.



కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలంలోని చాకలి వానపల్లి గ్రామంలోని కూనవాని పల్లె లో మొంథా తుపాన్ ధాటికి దెబ్బతిన్న వరి పంట
-మనసులో మాట, గన్నేరువరం



తొగుటలో తడిసిన వరిధాన్యం

# మొంథా తుపానుతో భారీగా నష్టం

- చెరువులుగా మారిన ఊరూవాడలు
- భారీగా పంట నష్టం వాటిల్లినట్లు అంచనా

**సిద్దిపేట, అక్టోబర్ 30 (మనసులో మాట):**

మొంథా తుఫాన్ కారణంగా భారీ వర్షాలు కురిస్తున్నాయి. హుజురాబాద్, శంకరపట్నం, సైదాపూర్ మండలాల్లో వందలాది ఎకరాల్లో వరి పంట నీట మునిగిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేశవపట్నం వాగు ఉప్పొంగడంతో ఐకేపీ కేంద్రం గోడ కూలి నిల్వ ఉంచిన వరి ధాన్యం కొట్టుకుపోయినట్లు రైతులు తెలిపారు. వాగు ఉప్పొంగడంతో.. సైదాపూర్‌కు రాకపోకలు నిలిచిపోయాయి. హుజురాబాద్‌లో కూడా చిలుకవాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో.. జూపాక రోడ్డు తెగి పోయింది. భారీ వర్షం కారణంగా రోడ్డుపై ఆరబెట్టిన వడ్లు కూడా కొట్టుకుపోయినట్లు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మొంథా తుఫాన్ కారణంగా.. తెలంగాణలోని పలు జిల్లాల్లో కురిసిన భారీ వర్షం బీభత్సం సృష్టించిన విషయం తెలిసిందే. హనుమకొండ, వరంగల్, మహబూబాబాద్, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిశాయి. వర్షాల కారణంగా భారీగా పంట నష్టం వాటిల్లింది. కుండపోత వర్షాలకు వరంగల్ – ఖమ్మం ప్రధాన రహదారిపై భారీగా వరదనీరు చేరింది. దీంతో ఆ రూట్‌ని పోలీసులు తాత్కాలికంగా మూసివేశారు. తుఫాన్ ప్రభావంతో వరంగల్, హనుమకొండ తడిసి ముద్దయింది. అలాగే.. సిద్దిపేట జిల్లా చేర్యాల, కొమురవెల్లి, మద్దూర్, దూల్మిట్ట మండలల్లో వరి పంటకు అపార నష్టం వాటిల్లింది. చేర్యాల మండలంలో.. భారీగా వరద నీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మ–రోవైపు ముస్త్యాల వద్ద రాగికుంట పొంగిపొర్లడంతో చేర్యాల – హుస్నాబాద్‌కు రాకపోకలు నిలిచిపోయాయి. వర్షం కారణంగా.. భారీగా ధాన్యం తడిసినట్లు రైతులు తెలిపారు. తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. మద్దూర్‌లో 22 సెం.మీ, దూల్మిట్ట 19 సెం.మీ, చేర్యాల 17సెం.మీ, కొమురవెల్లి 12సెం.మీల వర్షపాతం నమోదు అయినట్లు అధికారులు వెల్లడించారు. ఈ మేరకు జిల్లాల్లో ఆకస్మిక వరదలు వచ్చే ప్రమాదం ఉందని, ప్రజలు బయటకు రావొద్దని అధికారులు హెచ్చరిస్తున్నారు. అయితే చాలా జిల్లాల్లో వరి ధాన్యం, మొక్క జొన్న పంటలు, చేతి కొచ్చిన పత్తి పంట తడిసి పోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.



గన్నేరువరంలో వాగుల వద్దకు వెళ్లకుండా పోలీసుల కాపలా

## అలంకార్ జంక్షన్ వద్ద నీటి వరద

### రాకపోకలకు తీవ్ర అంతరాయం

**హనుమకొండ,అక్టోబర్ 30 (మనసులో మాట):**

హనుమకొండ నగరాన్ని వరద ముంచెత్తింది. మొంథా తుఫాన్ ప్రభావంతో నగరంలో రోడ్లన్నీ జలమయమయ్యాయి. బుధవారం రోజంతా కురిసిన వర్షానికి రోడ్ల నీళ్లు వరదలా ప్రవహించాయి. హనుమకొండలోని అలంకార్ బ్రిడ్జి, కేయూ బైపాస్ రోడ్ పెద్దమ్మగడ్డ సమీపంలో ఉన్న బ్రిడ్జి వద్ద వరద ఉధృతంగా ప్రవహిస్తుండటంతో అటువైపు రాకపోకలను నిలిపివేశారు. దీంతో వాహనదారులకు ఇబ్బందులు తప్పలేదు. హనుమకొండ చౌరస్తా మీదుగా వరంగల్‌కు వెళ్లకుండా అంతరాయం ఏర్పడింది. అలంకార్ జంక్షన్, ములుగురోడ్, అజరా హాస్పిటల్‌కు వెళ్లేందుకు ప్రయాణికులకు ఇబ్బందులు తప్పలేదు. ఉదయం నుంచి సాయంత్రం వరకు వరద ఉద్రిక్తత ట్రాఫిక్ స్తంభించిపోయింది. ప్రయాణికులు తెలియక అటువైపు రావడంతో ఎటువెళ్లాలో తెలియక అయోమయానికి గురయ్యారు. యాదవ్‌నగర్ మూలమలుపు వద్ద ట్రాఫిక్ స్తంభించిపోయింది. 4వ డివిజన్‌లోని జ్యోతిబసు నగర్‌కాలనీ, పెద్దమ్మగడ్డ కాలనీలు, అలంకార్ జంక్షన్‌లోని పలు కాలనీలు నీటమునిగాయి. పోలీసులు, ÷ర్‌సిబ్బరది, ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. కాపువాడ మీదుగా వాహనాలను తరలించారు.

## అకాల వర్షంతో అపార నష్టం

- తడిసిన ధాన్యం, పత్తి కొనుగోలు చేయాలి
- బీఆర్ఎస్ నాయకుడు జీడిపల్లి రాంరెడ్డి

**తొగుట, అక్టోబర్ 30 (మనసులో మాట):**

మొంథా తుపాను కారణంగా కురిసిన అకాల వర్షం వల్ల రైతులకు అపార నష్టం వాటిల్లిందని తొగుట మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి గారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తుపాను మూలంగా మండలంలోని వెంకట్రావుపేట లో నష్టపోయిన పంట చేలను, అలాగే తడిసి మొలకెత్తిన వరి మరియు మొక్కజొన్న ధాన్యాన్ని ఆయన పరిశీలించారు. ఆరుగాలం కష్టపడి పంట సాగు చేసిన రైతులకు, పంట చేతికి వచ్చే సమయంలో వర్షాల మూలంగా తీరని నష్టం వాటిల్లిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మండల వ్యాప్తంగా వర్షాల మూలంగా చేతికి వచ్చిన పత్తి పంట దెబ్బతిని రంగు చెడిపోతుందని, వరి మరియు మొక్కజొన్న ధాన్యం పూర్తిగా తడిచి మొలకెత్తుతున్నాయని ఆయన తెలిపారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఆలస్యంగా ప్రారంభించడం కూడా రైతులకు నష్టం జరగడానికి ఒక కారణమని ఆయన పేర్కొన్నారు. తడిసిన ధాన్యాన్ని, పత్తిని ప్రభుత్వమే కొనుగోలు చేసి, నష్టపోయిన రైతులను ఆదుకోవాలని జీడిపల్లి రాంరెడ్డి గారు ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.



వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలిస్తున్న మంత్రి పొన్నం

## మున్నేరు వాగు ఉధృతితో ఆందోళన

### ఖమ్మం-బొమ్మకల్ రహదారిపై భారీగా వరద

**ఖమ్మం, అక్టోబర్ 30 (మనసులో మాట):**

మొంథా ప్రభావంతో కురిసిన భారీవర్షాలకు ఖమ్మంలోని 'మున్నేరు' వారు ఉధృతంగా సాగుతోంది. అంతకంతకూ నీటిమట్టం పెరగడంతో మ–రోమారు భయాందోళనలు మొదలయ్యాయి. వాగు పరివాహకంలోని కాలనీలను వరద చుట్టుముట్టింది. మోతీనగర్, బొక్కలగడ్డ కాలనీల్లోకి వరద చేరింది. మోతీనగర్‌లోని 35, బొక్కలగడ్డలో 57 కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలించారు. మున్నేరుకు భారీగా వరద ప్రవాహం కొనసాగుతోంది. ప్రస్తుతం నీటిమట్టం 24.7 అడుగులకు చేరింది. ఎగువన భారీ వర్షాలతో వరద ప్రవాహం అంతకంతకూ పెరుగుతోంది. మున్నేరు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో వరద నీరు ఖమ్మం–బోనకల్ ప్రధాన రహదారిపై చేరింది. ఖమ్మం నగరం సమీపంలోని దంసలాపురం వద్ద ఆర్‌అండ్‌బీ రహదారిపై మూడు అడుగుల మేర వచ్చింది. దీంతో పోలీసులు ఆ మార్గంలో రాకపోకలను నిలిపివేశారు. వాహనాలు వెళ్లకుండా బారికేడ్లు ఏర్పాటు చేశారు. చింతకాని మండలం రామకృష్ణాపురం సమీపంలో లో లెవెల్ వంతెనపై వరద ప్రవహిస్తోంది. పాలేరు జలాశయానికి భారీగా వరద ప్రవాహం వచ్చి చేరుతోంది. ఖమ్మంలోని రాపర్తి నగర్ బీసీ కాలనీ వద్ద డంపింగ్ యార్డుకు వెళ్లే రహదారి కొట్టుకుపోయింది. టీఎన్జీవోస్ కాలనీని నలువైపులా వరద నీరు ముంచెత్తడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మున్నేరు పరివాహక ప్రాంతంలోని ఏదులాపురం పరిధిలో కేబీఆర్ నగర్, ప్రియదర్శిని కళాశాల ప్రాంతంలో ఉన్న ఇళ్ల చుట్టూ వరద నీరు చేరింది.

## జనగామ జిల్లాలో విషాద ఘటన

### వరద ప్రవాహంలో కొట్టుకుపోయిన జంట
### యువకుడు క్షేమం..యువతి గల్లంతు

**జనగామ,అక్టోబర్ 30 (మనసులో మాట):**

జనగామ జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. మొంథా తుపాన్ ప్రభావంతో జిల్లాలో వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. వరద దాటికి బైక్‌పై వెళ్తున్న యువతీ, యువకుడు కొట్టుకుపోయారు. హైదరాబాద్‌కు చెందిన బరిగల శివకుమార్, వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం దమ్మన్నపేట గ్రామానికి చెదిన యువతి శ్రావ్య ఇద్దరు కలిసి బైక్ వస్తున్నారు. స్టేషన్ ఘనపూర్ నుంచి జఫర్‌ఘడ్ వెళ్లే ప్రధాన రహదారిపై తిమ్మంపేట గొల్ల మత్తడి వద్ద రోడ్డుపై వరదను లెక్క చేయకుండా దాటే ప్రయత్నం చేయగా బైక్‌తో సహా ఇద్దరు కొట్టుకుపోయారు. శివకుమార్ చెట్టు కొమ్మను పట్టుకొని సురక్షితంగా బయటపడ్డాడు. యువతి మాత్రం గల్లంతయ్యింది.



హుజూరాబాద్ లో రోడ్డు పై నుంచి ప్రవహిస్తున్న వరదనీరు



## వరద బాధితులకు మంత్రి కొండా సురేఖ భరోసా

### ఎన్ఎన్ నగర్, బీఆర్ నగర్‌లో పర్యటన

**వరంగల్, అక్టోబర్ 30 (మనసులో మాట):**

ఇటీవల 'మొంథా' తుపాను కారణంగా వరంగల్ నగర పరిధిలోని వరద ముంపు ప్రాంతాలలో రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ క్షేత్ర స్థాయిలో పర్యటించారు. ఎన్ఎన్ నగర్, బీఆర్ నగర్ ప్రాంతాల్లోని వరద ముంపు బాధితులను మంత్రి వ్యక్తిగతంగా పరామర్శించారు. వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న సహాయక చర్యలను ఆమె దగ్గరుండి పరిశీలించారు. సహాయం అందించే ప్రక్రియ వేగంగా, సమర్థవంతంగా జరగాలని అధికారులకు సూచించారు. భరోసా కల్పన: వరద బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని మంత్రి కొండా సురేఖ హామీ ఇచ్చారు, వారికి ధైర్యం కల్పించారు. ఆమె వెంట జిల్లా కలెక్టర్ డా. సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి తదితర జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు. వరద నష్టాన్ని అంచనా వేసి, బాధితులకు త్వరలో ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.



నీట మునిగిన పంట పొలాలు



# చైనాపై 10శాతం టారిఫ్ తగ్గిస్తున్నా

- ట్రేడ్ డీల్స్ నేపథ్యంలో ట్రంప్ కీలక ప్రకటన
- దక్షిణ కొరియాలో భేటీ అయిన జిన్ పింగ్- ట్రంప్
- చైనా-అమెరికా మధ్య కొనసాగుతున్న చర్చలు

**న్యూఢిల్లీ, అక్టోబర్ 30 (మనసులో మాట):**

అమెరికా-చైనాల మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు కొనసాగుతోన్న వేళ ఇరు దేశాల అధినేతలు డొనాల్డ్ ట్రంప్, షీ జిన్‌పింగ్‌ల భేటీ యావత్ ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. దక్షిణ కొరియా వేదికగా వీరిద్దరూ గురువారం భేటీ అయ్యారు. దాదాపు రెండు గంటల పాటు అంతర్గతంగా సమావేశమైన వీరు పలు కీలక అంశాలపై చర్చలు జరిపారు. జిన్‌పింగ్‌తో భేటీ అనంతరం ట్రంప్ కీలక ప్రకటన చేశారు. చైనాపై టారిఫ్‌లను 10శాతం మేర తగ్గిస్తున్నట్లు ప్రకటించారు. జిన్‌పింగ్ తో భేటీ అద్భుతంగా జరిగింది. మా సమావేశంలో పలు అంశాలు చర్చకు వచ్చాయి. జిన్‌పింగ్‌తో ట్రంప్ భేటీకి దక్షిణకొరియాలోని బూసాన్ నగరంలో గల అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు వేదికైంది. విమానాశ్రయంలో వీరిద్దరూ సమావేశమవడంపై కొంతమంది ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అయితే, షెడ్యూల్ కారణాల వల్లే మీటింగ్‌ను ఇక్కడ ఏర్పాటు చేయాల్సి వచ్చిందని అధికారిక వర్గాలు వెల్లడించాయి. వాస్తవానికి ట్రంప్ బుధవారమే దక్షిణకొరియా నుంచి వెళ్లిపోవాల్సింది. దానికంటే ముందు నిన్న సాయంత్రం జిన్‌పింగ్‌తో భేటీ అవ్వాలని అమెరికా అధ్యక్షుడు భావించారు. సమయాభావం కారణంగా సమావేశాన్ని గురువారం ఉదయానికి మార్చారు. చివరి నిమిషంలో నిర్ణయం తీసుకోవడంతో.. ఎయిర్‌పోర్టులోనే భేటీకి ఏర్పాట్లు చేసినట్లు తెలుస్తోంది. ఈ సమావేశం అనంతరం దక్షిణ కొరియా నుంచి ట్రంప్ వెళ్లిపోయారు. ఫెంటనిల్ తయారీలో వాడే ముడి ఉత్పత్తుల రవాణాను కట్టడి చేసేందుకు జిన్‌పింగ్ తీవ్రంగా శ్రమిస్తారని నేను విశ్వసిస్తున్నా. అందుకే ఫెంటనిల్ పేరుతో చైనాపై విధించిన 20శాతం సుంకాలను 10శాతానికి తగ్గిస్తున్నా. దీంతో బీజింగ్‌పై మొత్తం టారిఫ్‌లు 57శాతం నుంచి 47శాతానికి దిగి రానున్నాయి. ఇక, అమెరికా సోయాబీన్ ఉత్పత్తుల కొనుగోళ్లను చైనా తక్షణమే పునరుద్ధరించేందుకు అంగీకారం కుదిరిందని ట్రంప్ వెల్లడించారు. అరుదైన ఖనిజాలకు సంబంధించిన సమస్య కూడా పరిష్కారమైందని అమెరికా అధ్యక్షుడు ఈ సందర్భంగా తెలిపారు. ఇకపై చైనా నుంచి అమెరికాకు అరుదైన ఖనిజాల ఎగుమతులకు ఎలాంటి ఇబ్బంది ఉండబోదన్నారు. ఈ ఖనిజాలను ఏడాది పాటు అగ్రరాజ్యానికి ఎగుమతి చేసేలా ఇరుదేశాల మధ్య ఒప్పందం కుదిరింది. ఈ అరుదైన ఖనిజాల కారణంగానే ఇటీవల ట్రంప్ చైనాపై 100శాతం సుంకాల హెచ్చరికలు చేసిన సంగతి తెలిసిందే. తాజా డీల్‌తో బీజింగ్‌కు ఊరట లభించినట్లయ్యింది. ఇక చైనాతో త్వరలోనే వాణిజ్య ఒప్పందం కూడా కుదరనున్నట్లు ట్రంప్ సంకేతాలిచ్చారు. ఈ సందర్భంగా చైనా అధ్యక్షుడిపై ట్రంప్ ప్రశంసలు కురిపించారు. జిన్‌పింగ్ గొప్ప నేత అని, ఆయనకు 10కి 12 మార్కులు ఇస్తానని అన్నారు. ఉక్రెయిన్-రష్యా యుద్ధం నా అమెరికాతో కలిసి పనిచేసేందుకు చైనా అంగీకరించినట్లు తెలిపారు. వచ్చే ఏడాది ఏప్రిల్‌లో తాను చైనాలో పర్యటిస్తానని వెల్లడించారు. ఆ తర్వాత వీలు చూసుకుని జిన్‌పింగ్ కూడా అమెరికాకు వస్తారని అన్నారు.

# యూ ట్యూబ్ ఉద్యోగులకు వాలంటరీ ఎగ్జిట్ ఆఫర్!

- ఏఐ నేపథ్యంలో కీలక నిర్ణయం తీసుకున్న సంస్థ
- స్వచ్ఛందంగా ఉద్యోగం వీడేందుకు అవకాశం కల్పించిన సంస్థ



**బిజినెస్, అక్టోబర్ 30 (మనసులో మాట):**

ప్రముఖ టెక్ దిగ్గజ సంస్థల్లో లేఆఫ్‌లు కొనసాగుతున్న వేళ.. వీడియో స్ట్రీమింగ్ దిగ్గజం యూట్యూబ్ తన ఉద్యోగుల కోసం కీలకమైన, సానుకూల నిర్ణయాన్ని ప్రకటించింది. భవిష్యత్తులో కృత్రిమ మేధస్సు కీలక పాత్ర పోషించనున్న నేపథ్యంలో, దానికి అనుగుణంగా సంస్థాగత మార్పుల కోసం యూట్యూబ్ తన అమెరికన్ ఉద్యోగుల కోసం 'వాలంటరీ ఎగ్జిట్ ప్లాన్'ను ఆఫర్ చేసింది. ఈ ముఖ్యమైన ప్రకటనను యూట్యూబ్ సీఈఓ నీల్ మోహన్ స్వయంగా చేశారు. ఈ మార్పులను బలవంతపు తొలగింపులుగా కాకుండా, సంస్థాగత పునర్నిర్మాణంలో భాగమని ఆయన స్పష్టం చేశారు.

### ఏఐ శకానికి అనుగుణంగా పునర్నిర్మాణం:

యూట్యూబ్ తన ప్రొడక్ట్ డివిజన్‌ను పునర్నిర్మించడం గత పదేళ్లలో ఇదే తొలిసారి. ఏఐ సామర్థ్యాన్ని పూర్తిగా అందిపుచ్చుకునే లక్ష్యంతో ఈ పునర్నిర్మాణం జరుగుతోంది. ఈ పునర్నిర్మాణంలో భాగంగా, ప్రొడక్ట్ డివిజన్‌ను మూడు ప్రధాన విభాగాలుగా విభజిస్తున్నారు. వ్యూర్ ప్రొడక్ట్స్ విభాగం వీక్షకుల అనుభవాన్ని మెరుగుపరచడంపై దృష్టి పెడుతుంది. క్రియేటర్ అండ్ కమ్యూనిటీ ప్రొడక్ట్స్ కంటెంట్ క్రియేటర్లకు మద్దతు, కమ్యూనిటీ నిర్మాణంపై దృష్టి పెడుతుంది. సబ్‌స్క్రిప్షన్ ప్రొడక్ట్స్ యూట్యూబ్ మ్యూజిక్, ప్రీమియం వంటి సబ్‌స్క్రిప్షన్ సేవలపై దృష్టి పెడుతుంది. ఈ కొత్త మార్పులు నవంబర్ 5 నుంచి అమల్లోకి రానున్నాయి.

### యూట్యూబ్ విజయ ప్రస్థానం

యూట్యూబ్ తన విజయాలను గుర్తుచేసుకుంటూ, గత రెండేళ్ల నుంచి అమెరికాలో నంబర్ వన్ స్ట్రీమర్‌గా కొనసాగుతోందని సీఈఓ మోహన్ వెల్లడించారు. అలాగే, క్రియేటర్లు మరియు భాగస్వాములకు ఈ ప్లాట్‌ఫామ్ ద్వారా ఇప్పటివరకు వంద బిలియన్ డాలర్లకు పైగా చెల్లించినట్లు తెలిపారు. యూట్యూబ్ మాతృసంస్థ అయిన గూగుల్ కూడా ఇప్పటికే ఏఐపై భారీగా పెట్టుబడులు పెడుతోంది. సీఈఓ సుందర్ పిచాయ్ తన బృందాలకు ఏఐ టూల్స్ ను ఉపయోగించి ఉత్పాదకతను పెంచాలని సూచించిన నేపథ్యంలో, యూట్యూబ్ తీసుకున్న ఈ నిర్ణయం టెక్ ప్రపంచంలో ఏఐ యొక్క పెరుగుతున్న ప్రాధాన్యతను స్పష్టం చేస్తోంది.

### ఉద్యోగులకు వాలంటరీ ఎగ్జిట్ ప్యాకేజీ

ఏఐ ఆధారిత భవిష్యత్తుకు అనుగుణంగా మారడానికి సిద్ధంగా ఉన్నామని నీల్ మోహన్ తెలిపారు. అయితే, ఈ మార్పుల నేపథ్యంలో కొత్త సవాళ్లను స్వీకరించడానికి సిద్ధంగా లేని దీర్ఘకాల ఉద్యోగులు సంస్థ నుండి గౌరవంగా నిష్క్రమించడానికి ఈ ప్లాన్ ఉపయోగపడుతుంది. ఈ వాలంటరీ ఎగ్జిట్ ప్లాన్‌ను అంగీకరించిన అర్హత కలిగిన అమెరికా ఉద్యోగులకు సాలిడ్ పరిహార ప్యాకేజీ అందనుంది. ఈ పునర్నిర్మాణంలో భాగంగా ఎలాంటి ఉద్యోగాల తొలగింపులు లేవని యూట్యూబ్ స్పష్టం చేసింది. ఇది ఉద్యోగులకు స్వచ్ఛందంగా కంపెనీని వీడటానికి ఒక అవకాశం కల్పిస్తుంది.

## మరో 2వేలు తగ్గిన
# పసిడి ధరలు



**హైదరాబాద్,అక్టోబర్ 30 (మనసులో మాట):**

బంగారం ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. దీపావళి సమయంలో రికార్డు స్థాయికి చేరిన పసిడి ధర, ప్రస్తుతం తగ్గుముఖం పడుతోంది. అంతర్జాతీయంగా చోటుచేసుకుంటున్న పరిణామాలు, పసిడి పెట్టుబడుల్లో లాభాల స్వీకరణ వంటి కారణాల వల్ల పసిడితో పాటు వెండి ధరలు కూడా తగ్గుతున్నాయి. గత రెండు వారాల్లో పసిడి భారీగా తగ్గింది. ఈ క్రమంలో బంగారం ధర గురువారం కూడా భారీగా పడిపోయింది. దాదాపు రూ.2 వేలు తగ్గింది. అంతర్జాతీయంగా బంగారం ఔన్స్ ధర తగ్గడంతో దేశీయంగా బంగారం ధరలు పతనమవుతున్నాయి. భారత్‌లో నిన్న 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం రూ.1,22,400 ఉంది. ఇవాళ రూ.1,910 మేర తగ్గి రూ.1,20,490 చేరింది. దీంతో పసిడి ప్రియులు కొనుగోలుకు మొగ్గుచూపుతున్నారు.

# యెస్ బ్యాంక్‌కు రూ.2,700 కోట్ల నష్టం!

## రాణా కపూర్-అనిల్ అంబానీ లావాదేవీలపై సీబీఐ ఛార్జ్‌షీట్!

**ముంబయి, అక్టోబర్ 30 (మనసులో మాట):**

యెస్ బ్యాంక్ సహ వ్యవస్థాపకుడు రాణా కపూర్, అనిల్ అంబానీ గ్రూప్ సంస్థల మధ్య జరిగిన ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన మోసాలపై కేంద్ర దర్యాప్తు సంస్థ కీలక వివరాలను తన ఛార్జ్ షీట్‌లో వెల్లడించింది. రాణా కపూర్ తీసుకున్న 'ఏకపక్ష నిర్ణయాల' కారణంగా యెస్ బ్యాంక్‌కు రూ.2,700 కోట్లకు పైగా నష్టం వాటిల్లినట్లు సీబీఐ ఆరోపించింది. సీబీఐ గత నెలలో మొత్తం 13 మంది వ్యక్తులు మరియు సంస్థలపై ఛార్జ్ షీట్ దాఖలు చేసింది. వీరిలో అనిల్ అంబానీ, రాణా కపూర్, ఆయన కుటుంబ సభ్యులు కూడా ఉన్నారు. రుణాలు, పెట్టుబడులకు సంబంధించి నేరపూరిత కుట్ర, మోసం మరియు అవినీతి జరిగిందని సీబీఐ ఆరోపించింది. సీబీఐ ఛార్జ్ షీట్ ప్రకారం, రాణా కపూర్ యెస్ బ్యాంక్ ఎండీ మరియు సీఈఓగా ఉన్నప్పుడు, 2017-2019 మధ్యకాలంలో అనిల్ ధీరూభాయ్ అంబానీ (%ూణూూ%) గ్రూప్‌నకు చెందిన ఆర్థిక కంపెనీల్లో బ్యాంక్ ఏకంగా రూ.5,010 కోట్లను పెట్టుబడిగా పెట్టింది. ఈ పెట్టుబడుల కారణంగా లభించిన షేర్ల విలువలు అకస్మాత్తుగా పడిపోయాయి. దీంతో, బ్యాంక్ పెట్టిన పూర్తి మొత్తాన్ని తిరిగి పొందలేకపోయింది. ఫలితంగా, యెస్ బ్యాంక్‌కు రూ.2,796.77 కోట్ల భారీ నష్టం వాటిల్లినట్లు సీబీఐ నిర్ధారించింది.



### మోసపూరిత లావాదేవీలు

సీబీఐ దర్యాప్తులో భాగంగా కొన్ని ఏడీఏ సంస్థలను షెల్ కంపెనీలుగా గుర్తించినట్లు ఛార్జ్ షీట్‌లో పేర్కొన్నారు. యెస్ బ్యాంక్ చీఫ్ విజిలెన్స్ అధికారి దాఖలు చేసిన రెండు వేర్వేరు ఫిర్యాదుల ఆధారంగా ఈ కేసు నమోదు చేశారు. ఈ కేసులో అనిల్ అంబానీ కుమారుడు, అప్పటి రిలయన్స్ క్యాపిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అన్మోల్ అంబానీ పాత్రపై దర్యాప్తు ఇంకా కొనసాగుతోందని సీబీఐ తెలిపింది. దేశంలో అతిపెద్ద ఆర్థిక సంస్థల్లో ఒకటిగా ఉన్న యెస్ బ్యాంక్‌కు ఇద్దరు అగ్ర పారిశ్రామికవేత్తల మధ్య జరిగిన లావాదేవీల వల్ల వేల కోట్ల నష్టం వాటిల్లడం.. భారతీయ బ్యాంకింగ్ రంగంలో పెను చర్చనీయాంశంగా మారింది.

# రేపటి నుంచి 'ఆర్థిక' మార్పులు ఇవే!

- బ్యాంకింగ్ నిబంధనల్లోనూ చేంజెస్
- ఉద్యోగులు, పెన్షనర్లు కచ్చితంగా తెలుసుకోవాల్సిందే

**బిజినెస్, అక్టోబర్30 (మనసులో మాట):**

నవంబర్ ఒకటో తేదీ నుంచి ముఖ్య ఆర్థిక, బ్యాంకింగ్ నిబంధనల్లో పలు మార్పులు రానున్నాయి. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన బ్యాంకింగ్ సవరణ చట్టం, క్రెడిట్ కార్డ్ రూల్స్ తో పాటు, ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు సంబంధించిన కొన్ని కీలక గడువులు ఈ నెలలోనే ముగియనున్నాయి. ఈ మార్పుల ఈ కింది విధంగా ఉన్నాయి.

### బ్యాంక్ ఖాతా నామినీ నియమాల్లో కీలక మార్పులు

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త నిబంధనల ప్రకారం, బ్యాంకింగ్ రంగంలో అతిపెద్ద మార్పుల్లో ఇది ఒకటి. ఇప్పటివరకు బ్యాంక్ ఖాతాలు, లాకర్లు ఉన్నవారు కేవలం ఒక్కరిని మాత్రమే నామినీగా పేర్కొనే అవకాశం ఉండేది. నవంబర్ 1 నుంచి ఖాతాదారులు గరిష్టంగా నలుగురు వ్యక్తులను నామినీలుగా నామినేట్ చేసే వీలు కల్పిస్తున్నారు. ఈ సవరణ ముఖ్యంగా ఖాతాదారుడి మరణానంతరం డబ్బు లేదా లాకర్లోని వస్తువుల విషయంలో కుటుంబ సభ్యుల మధ్య తలెత్తే వారసత్వ గొడవలు, చట్టపరమైన సమస్యలను తగ్గించడానికి, క్లెయిమ్ ప్రక్రియను సులభతరం చేయడానికి ఉపయోగపడుతుంది. ఈ మార్పులు ఖాతాదారులందరికీ మరింత భద్రతను, స్పష్టతను ఇస్తాయి.

### ఎస్‌బీఐ క్రెడిట్ కార్డ్ కొత్త ఛార్జీలు

ఎస్‌బీఐ క్రెడిట్ కార్డ్ వినియోగదారులకు నవంబర్ 1 నుంచి కొన్ని రకాల లావాదేవీలపై కొత్త ఛార్జీలు అమలులోకి రానున్నాయి. క్రెడ్, చెక్, మొబిక్విక్ వంటి థర్డ్ పార్టీ యాప్‌ల ద్వారా చేసే ఎడ్యుకేషన్ ఫీజు చెల్లింపులపై ఇకపై ఒక శాతం ఛార్జీ వర్తిస్తుంది. అయితే, స్కూళ్లు, కాలేజీలు, యూనివర్సిటీ వెబ్‌సైట్లు లేదా పీఓఎస్ మెషీన్ల వద్ద నేరుగా చేసే చెల్లింపులకు ఈ ఫీజు వర్తించదు. వాలెట్‌లో రూ. 1,000 మించి చేసే లావాదేవీలకు కూడా ఒక శాతం ఫీజు వర్తిస్తుంది. ఈ ఛార్జీలు ఆయా లావాదేవీల మొత్తాన్ని బట్టి ఉంటాయి. క్రెడిట్ కార్డ్ ద్వారా వాలెట్‌లను అధికంగా లోడ్ చేసే వినియోగదారులపై ఇది ప్రభావం చూపుతుంది.



### ఎల్‌పీజీ సిలిండర్ ధరల్లో మార్పు!

ప్రతి నెల ప్రారంభంలో మాదిరిగానే, నవంబర్ 1న కూడా గ్యాస్ సిలిండర్ ధరలలో మార్పులు ఉండే అవకాశం ఉంది. అంతర్జాతీయ చమురు ధరలకు అనుగుణంగా చమురు సంస్థలు ప్రతి నెలా ఎల్‌పీజీ సిలిండర్ ధరలను సవరిస్తుంటాయి. గత కొన్ని నెలలుగా గృహ వినియోగ సిలిండర్ ధరలలో పెద్దగా మార్పు లేనప్పటికీ, వాణిజ్య సిలిండర్ ధరల్లో మాత్రం స్వల్ప హెచ్చుతగ్గులు కనిపించాయి. నవంబర్ 1 న కొత్త ధరలు విడుదలయ్యే అవకాశం ఉంది.

### పెన్షనర్లకు లైఫ్ సర్టిఫికెట్ గడువు

పెన్షన్ పొందుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లకు సంబంధించిన అతి ముఖ్యమైన గడువు ఇది. పెన్షనర్లు తాము జీవించి ఉన్నట్లుగా ధ్రువీకరించే లైఫ్ సర్టిఫికెట్ ను నవంబర్ 1 నుంచి నవంబర్ 30 లోపు తప్పనిసరిగా సమర్పించాలి. ఏటా ఈ ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. 80 ఏళ్లు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న సీనియర్ పెన్షనర్ల కోసం ఈ ప్రక్రియ ఇప్పటికే అక్టోబర్ 1 నుంచే ప్రారంభమైంది. నిర్ణీత గడువులోపు సర్టిఫికెట్ సమర్పించకపోతే, ఆ తర్వాత నెల నుంచి పెన్షన్ నిలిచిపోయే అవకాశం ఉంటుంది.

### యూనిఫైడ్ పెన్షన్ సిస్టమ్ డెడ్‌లైన్ పొడిగింపు

నేషనల్ పెన్షన్ సిస్టమ్ నుంచి యూనిఫైడ్ పెన్షన్ సిస్టమ్ కు మారాలనుకునే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన గడువు ఇది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు ఈ వ్యవస్థకు మారడానికి వాస్తవానికి సెప్టెంబర్ 30 వరకు మాత్రమే గడువు ఇచ్చారు. ఆర్థిక మంత్రిత్వ శాఖ తీసుకున్న నిర్ణయం మేరకు, ఈ గడువును మరో రెండు నెలలు పొడిగించారు. ప్రస్తుతం ఈ పెన్షన్ సిస్టమ్ మార్పిడి గడువు నవంబర్ 30తో ముగియనుంది. అర్హత గల ఉద్యోగులు ఈ గడువు లోపు తమ ప్రక్రియను పూర్తి చేసుకోవాలి.

# ఆసీస్‌తో అమీతుమీ తేల్చుకోనున్న టీమిండియా

### మెల్‌బోర్న్ వేదికగా నేడు రెండో టీ20
### ఎక్స్‌ట్రా పేసర్‌తో బరిలోకి దిగనున్న భారత్
### అర్ష్‌దీప్ సింగ్ ను జట్టులోకి తీసుకునే చాన్స్



ఆస్ట్రేలియాతో ఐదు టీ20ల సిరీస్‌లో తొలి మ్యాచ్‌ను వరణుడు మింగేయడంతో టీమిండియా మరో ఆసక్తికరమైన పోరుకు సిద్ధమైంది. మెల్‌బోర్న్ వేదికగా శుక్రవారం జరిగే రెండో టీ20లో ఆతిథ్య ఆసీస్‌తో టీమిండియా అమీతుమీ తేల్చుకోనుంది. వర్షం అంతరాయం కలిగించిన తొలి మ్యాచ్‌లో భారత్ బ్యాటర్లు దుమ్మురేపారు. అదే జోరును రెండో టీ20లోనూ కొనసాగించాలనుకుంటున్నారు. తొలి టీ20లో ముగ్గురు స్పిన్నర్లు, ఇద్దరు స్పెషలిస్ట్ పేసర్లతో పాటు ఓ పేస్ ఆల్‌రౌండర్‌తో బరిలోకి దిగిన టీమిండియా.. రెండో టీ20లో తమ కాంబినేషన్‌ను మార్చుకునే ఛాన్స్ ఉంది.మెల్ బోర్న్ పిచ్ సాధారణంగా పేస్‌కు అనుకూలంగా ఉంటుంది. ఇది బౌన్సీ పిచ్. బ్యాటర్లు పరుగుల పండుగ చేసుకుంటారు. మైదానం పెద్దది కాబట్టి స్పిన్నర్లు వికెట్లు తీయకపోయినా.. పరుగులు నియంత్రించే అవకాశం ఉంటుంది. ఈ మ్యాచ్‌కు కూడా వర్షం ముప్పు పొంచి ఉంది. పిచ్ కండిషన్స్‌ను పరిగణలోకి తీసుకుంటే.. టీమిండియా ఎక్స్‌ట్రా పేసర్‌తో బరిలోకి దిగవచ్చు. అప్పుడు కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తిలో ఒకరు బెంచ్‌కు పరిమితమవుతారు. అదనపు పేసర్‌గా అర్ష్‌దీప్ సింగ్ తుది జట్టులోకి వస్తాడు.ఓపెనర్లుగా శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ బరిలోకి దిగనున్నారు. తొలి టీ20లో ఈ ఇద్దరు మెరుగైన ప్రదర్శన చేశారు. ఈ ఏడాది పేలవ ప్రదర్శన కనబర్చిన టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కూడా తొలి మ్యాచ్‌తో టచ్‌లోకి వచ్చాడు. తనకు అచ్చొచ్చిన ఫస్ట్ డౌన్‌లో బరిలోకి దిగి దుమ్మురేపాడు. తిలక్ వర్మ, సంజూ శాంసన్, శివమ్ దూబే మిడిలార్డర్‌లో ఆడనున్నారు. స్పిన్ ఆల్‌రౌండర్‌గా అక్షర్ పటేల్ కొనసాగనుండగా.. వికెట్ కీపర్‌గా సంజూకు ప్రాధాన్యత దక్కనుండటంతో జితేష్ శర్మకు మరోసారి నిరాశే ఎదురు కానుంది.స్పెషలిస్ట్ స్పిన్నర్లుగా కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి జట్టులో కొనసాగనున్నారు. ఎక్స్‌ట్రా పేసర్ కావాలనుకుంటే ఈ ఇద్దరిలో ఒకరు బెంచ్‌కు పరిమితమవుతారు. తొలి టీ20లో అర్ష్‌దీప్ సింగ్‌ను కాదని హర్షిత్ రాణాను ఆడించడం విమర్శలకు దారి తీసింది. కానీ అతను బ్యాటింగ్ చేయడంతో పాటు ఆసీస్ కండిషన్స్‌లో బాగా రాణించగలడనే కారణంతో తుది జట్టులోకి తీసుకున్నారు. మరోసారి బుమ్రాకు తోడుగా అతన్నే కొనసాగించనున్నారు.

**రెండో టీ20 ఆడే భారత తుది జట్టు(అంచనా)**

అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్, సూర్యకుమార్ యాదవ్(కెప్టెన్), తిలక్ వర్మ, సంజు శాంసన్(వికెట్ కీపర్), శివమ్ దూబే, అక్షర్ పటేల్, హర్షిత్ రాణా, కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి/అర్ష్‌దీప్ సింగ్, జస్‌ప్రీత్ బుమ్రా.

**ఆస్ట్రేలియా పర్యటనకు ఎంపికైన భారత టీ20 జట్టు:**

సూర్యకుమార్ యాదవ్(కెప్టెన్), అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్(వైస్ కెప్టెన్), తిలక్ వర్మ, నితీష్ కుమార్ రెడ్డి, శివమ్ దూబే, అక్షర్ పటేల్, జితేష్ శర్మ, వరుణ్ చక్రవర్తి, జస్‌ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా,

# టెస్టు మ్యాచ్ టైమింగ్స్‌లో మార్పులు!



టాస్, తొలి సెషన్ ప్రారంభం, లంచ్, టీ బ్రేక్, స్టంప్స్ (ఆ రోజు ఆట ముగింపు). సాధారణంగా ఇది టెస్టు మ్యాచ్ సీక్వెన్స్. కానీ, నవంబర్‌లో సౌతాఫ్రికాతో భారత్ ఆడనున్న రెండో టెస్టు మ్యాచ్‌లో ఈ సీక్వెన్స్ మారనుంది. వచ్చే నెలలో సౌతాఫ్రికా, భారత్ పర్యటనకు రానుంది. ఈ టూర్‌లో రెండు టెస్టు మ్యాచ్‌లు ఆడనుంది. నవంబర్ 22న గువాహటి వేదికగా రెండో టెస్టు జరగనుంది. అయితే ఈ మ్యాచ్‌లో టైమింగ్స్ మారనున్నాయి. గువాహటి టెస్టులో తొలి సెషన్ ఉదయం 9 గంటలకు ప్రారంభం కానుంది. ఈ సెషన్ 11 గంటల దాకా ఉంటుంది. 11:00 నుంచి 11:20 దాకా టీ బ్రేక్ ఉండనుంది. ఇక 11:20 నుంచి 1:20 దాకా రెండో సెషన్ జరుగుతుంది. ఆ తర్వాత 40 నిమిషాలు లంచ్ బ్రేక్ ఉంటుంది. ఇక చివరి సెషన్ 2:00 గంటలకు ప్రారంభమై 4:00 గంటలకు ముగుస్తుంది. దీంతో ఒక రోజు ఆట కంప్లీట్ అవుతుంది. అంటే ఉదయం 9:00 నుంచి సాయంత్రం 4:00 దాకా మ్యాచ్ ఉంటుంది. ఓవరాల్‌గా 6 గంటల ఆట ఉండనుంది. ఐదు రోజులు కూడా ఇవే టైమింగ్స్ ఉండనున్నాయి.అయితే ఈ టెస్టులో తొలి సెషన్ ముగిసిన వెంటనే 20 నిమిషాలు టీ బ్రేక్ ఉండనుంది. ఆ తర్వాత రెండో సెషన్ ప్రారంభం అవుతుంది. రెండో సెషన్ ముగిసిన తర్వాత లంచ్ బ్రేక్ ఉంటుంది. అంటే లంచ్‌కు ముందే టీ బ్రేక్ ఉంటుంది. టెస్టుల్లో ఇలా లంచ్‌కు ముందే టీ బ్రేక్ ఉండడం ఇదే తొలిసారి కానుంది.భారత్‌లో తూర్పు రాష్ట్రమైన అసోంలో సూర్యోదయం-సూర్యాస్తమయం మిగిలిన రాష్ట్రాలతో పోలిస్తే తొందరగా ఉంటాయి. అందుకే సీక్వెన్స్, టైమింగ్స్ మార్చినట్లు క్రీడా వర్గాలు తెలిపాయి. 'గువాహటిలో సూర్యోదయం, సూర్యాస్తమయం కాస్త తొందరగా ఉంటాయి. అందుకే టైమింగ్స్ మార్చాలని నిర్ణయించాం. టీ బ్రేక్ సీక్వెన్స్ మార్చడం వల్ల, మ్యాచ్ ఆడేందుకు అదనంగా సమయం కూడా ఉంటుంది' అని బీసీసీఐ వర్గాలు జాతీయ మీడియాకు వెల్లడించాయి. అటు సౌతాఫ్రికా క్రికెట్ బోర్డు కూడా టైమింగ్స్?లో మార్పులకు అంగీకరించినట్లు తెలుస్తోంది. సాధారణంగా టెస్టుల్లో తొలి సెషన్ 9:30 గంటలకు ప్రారంభం అవుతుంది. రెండు గంటల తర్వాత 11:30 నుంచి 12:10 దాకా లంచ్ బ్రేక్ ఉంటుంది. లంచ్ తర్వాత 12:10కు సెకండ్ సెషన్ మొదలవుతుంది. 2:10 నుంచి 2:30 దాకా 20 నిమిషాలు టీ బ్రేక్ ఉంటుంది. ఇక 2:30 కు చివరి సెషన్ ప్రారంభమై 4:30 గంటలకు ఆట ముగుస్తుంది. అయితే ప్రతి రోజు 90 ఓవర్లు పూర్తి చేసేందుకు, అదనంగా 30 నిమిషాల సమయాన్ని కూడా కేటాయిస్తారు. కాగా, ఈ పర్యటన నవంబర్ 14న ప్రారంభం కానుంది. ఇందులో భారత్?తో సౌతాఫ్రికా రెండు టెస్టు, మూడు వన్డే, ఐదు టీ20 మ్యాచ్?లు ఆడనుంది. తొలి టెస్టు నవంబర్ 14 - 18 మధ్య ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరగనుండగా, నవంబర్ 22- 26 మధ్య గువాహటిలో రెండో టెస్టు ఆడనుంది.

# ముగ్గురు వికెట్ కీపర్లపై కన్నేసిన సీఎస్కే!




2026 సీజన్ కోసం చాలా అంచనాలు ఉన్నాయి. ఎంఎస్ ధోనీ, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వంటి సీనియర్ క్రికెటర్లు మరోసారి ఐపీఎల్‌లో ఆడనున్నారు. ఈ కారణంగా క్రికెట్ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కానీ, ధోనీ ఆడే అవకాశం చాలా తక్కువగా కనిపిస్తుంది. ఎందుకంటే ఇప్పటికే చెన్నై సూపర్ కింగ్స్ జట్టు ముగ్గురు వికెట్ కీపర్లను సొంతం చేసుకునేందుకు కన్నేసినట్లు తెలుస్తోంది.2026 సీజన్ కోసం ఒక మినీ వేలం జరుగుతోంది. డిసెంబర్ రెండవ వారంలో మినీ వేలం జరుగుతుందని చెబుతున్నారు. డిసెంబర్ 13-15 మధ్య జరుగుతుందని చెబుతున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో ఐపీఎల్ వేలం జరుగుతుండగా, ఈసారి భారతదేశంలో జరుగుతుందని వార్తలు వస్తున్నాయి. ఇది ముంబైలో జరిగే అవకాశం ఉందని చెబుతున్నారు.నవంబర్ 15 నాటికి ప్రతి జట్టు ఐపీఎల్ మినీ వేలం కోసం నిలుపుకునే ఆటగాళ్ల జాబితాను ఖరారు చేస్తుందని చెబుతున్నారు. ఇంకా 15 రోజులు మాత్రమే మిగిలి ఉండటంతో, ఏ జట్లు ఐపీఎల్ మినీ వేలం కోసం ఏ ఆటగాళ్లను విడుదల చేస్తాయి? మినీ వేలంలో వారు ఏ ఆటగాళ్లను లక్ష్యంగా చేసుకుంటారు?అదే సమయంలో, గత మెగా వేలంలో ఎవరూ తీసుకోని ఆటగాళ్లు, గత ఐపీఎల్ సిరీస్‌లో తాత్కాలిక ప్రత్యామ్నాయాలుగా ఆడిన వారు మినీ వేలానికి వస్తారని భావిస్తున్నారు. అదే సమయంలో, గాయం కారణంగా గత మెగా వేలంలో పాల్గొనని కామెరాన్ గ్రీన్ వంటి ఆటగాళ్లు కూడా మినీ వేలంలోకి ప్రవేశిస్తారు. ఈ మినీ వేలంలో చాలా మంది ఆటగాళ్లకు అధిక డిమాండ్ ఉంటుంది. ఆ విషయంలో, ఐపీఎల్ మినీ వేలంలో అత్యధిక మొత్తానికి వేలం వేయబడే అవకాశం ఉన్న 3 వికెట్ కీపర్ల జాబితా ఇక్కడ ఉంది.గత మెగా వేలంలో ఇంగ్లాండ్ వికెట్ కీపర్-బ్యాట్స్‌మన్ జానీ బెయిర్‌స్టోను ఎంపిక చేయలేదు. అయితే, ముంబై ఇండియన్స్‌కు చెందిన ర్యాన్ రికిల్టన్‌ను ఐపీఎల్ సమయంలో అంతర్జాతీయ మ్యాచ్‌ల కోసం విడుదల చేసినప్పుడు, జానీ బెయిర్‌స్టో తాత్కాలిక స్థానంలో ఆడాడు. గత సీజన్‌లో ముంబై తరపున 2 ప్లే-ఆఫ్ మ్యాచ్‌లలో ఆడటం ద్వారా అతను చాలా మంది దృష్టిని ఆకర్షించాడు. అనుభవజ్ఞుడైన ఆటగాడిగా కేకేఆర్, రాజస్థాన్ రాయల్స్ అతన్ని లక్ష్యంగా చేసుకునే అవకాశం ఉంది. అతను ఓపెనర్ కాబట్టి సీఎస్‌కే కూడా ప్రయత్నించే అవకాశం ఉంది. గత మెగా వేలంలో న్యూజిలాండ్ వికెట్ కీపర్-బ్యాట్స్ మాన్ టిమ్ సీఫెర్ట్ ను ఏ జట్టు కూడా ఎంపిక చేయలేదు. అయితే చివరి నిమిషంలో అంతర్జాతీయ మ్యాచ్ ల కోసం ఆర్సీబీ నుండి విడుదల చేయగా.. అతడి స్థానంలో ఇంగ్లాండ్ ఆటగాడు జాకబ్ బెథెల్ స్థానంలో తాత్కాలిక స్థానంలో కూడా అతన్ని ఎంపిక చేశారు. అయితే, గత సీజన్ లో సీఫెర్ట్ ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. అతను 2021, 2022 సీజన్లలో కేవలం 3 మ్యాచ్ లు మాత్రమే ఆడి 36 పరుగులు చేశాడు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా టీ20 లీగ్ లలో ఆడుతున్నాడు. ఈ మినీ వేలంలో కూడా అతనికి డిమాండ్ ఉంటుంది. అతను ఓపెనర్ కాబట్టి చెన్నై, కేకేఆర్ కూడా అతనితో ఒప్పందం కుదుర్చుకోవడానికి ప్రయత్నిస్తాయి. భారత వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్‌లకు ఎప్పుడూ అధిక డిమాండ్ ఉంటుంది. అయితే, గత మెగా వేలంలో నారాయణ్ జగదీశన్‌ను ఏ జట్టు కూడా ఎంపిక చేయలేదు. ప్రస్తుతం అతని ఫామ్ బాగుంది. అతను భారత టెస్ట్ జట్టులో కూడా బాగా ఆడాడు. అతను చెన్నై, కేకేఆర్ తరపున ఆడాడు. 13 మ్యాచ్‌ల్లో 162 పరుగులు చేశాడు. అతని ప్రస్తుత ఫామ్ కారణంగా, రాబోయే మినీ వేలంలో అతను మంచి మొత్తానికి వేలంలో సొంతం చేసుకునే అవకాశం ఉంది.

# ముంబయి ఇండియన్స్‌ను వీడనున్న రోహిత్ శర్మ!?




సీనియర్ బ్యాటర్ రోహిత్ శర్మ ఐపీఎల్ ఫ్యూచర్‌పై మరోసారి చర్చ మొదలైంది. వచ్చే సీజన్‌కు అతడు ముంబయి ఇండియన్స్‌ను వదిలి కోల్‌కతా నైట్?రైడర్స్ ఫ్రాంచైజీకి మారనున్నాడని, ఆ దిశగా అడుగులు పడుతున్నాయని రెండు రోజులుగా సోషల్ మీడియాలో ప్రచారం సాగుతోంది. రెండేళ్ల కిందట రోహిత్‌ను కెప్టెన్సీ నుంచి తప్పించడంతో, వచ్చే సీజన్‌కు రోహిత్ నిజంగానే ముంబయిని వదిలేసి [illegible] ఆడాలనుకుంటున్నాడేమోనని నెటిజన్లు అనుకుంటున్నారు. దీనికితోడు కోల్‌కతా రీసెంట్‌గా చేసిన ఎక్స్ పోస్టు ఆజ్యం పోసినట్లైంది. ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్‌లో 202 పరుగులతో రాణించి, మ్యాన్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచిన రోహిత్ వన్డే ర్యాకింగ్స్‌లో రెండు స్థానాలు మెరుగుపర్చుకున్నాడు. దీంతో కెరీర్‌లో తొలిసారి టాప్ ప్లేస్‌లోకి దూసుకెళ్లాడు. దీంతో రోహిత్‌కు మాజీ క్రికెటర్లు, సహచరులు శుభాకాంక్షలు తెలుపుతూ పోస్టులు పెట్టారు. ఈ క్రమంలో కోల్‌కతా నైట్‌రైడర్స్ కూడా ఓ పోస్ట్ చేసింది. ఈ పోస్టుకు ఓ నెటిజన్ రిప్లై ఇస్తూ 'కేకేఆర్‌కు రోహిత్ వస్తున్నాడా' అని కామెంట్ చేశాడు. ఈ కామెంట్‌కు కేకేఆర్ 'కన్ఫార్మ్, వరల్డ్ నెం.1 వన్డే బ్యాటర్' అని రిప్లై ఇచ్చింది. దీంతో ఈ వార్తలకు బలం చేకూరింది. 'కన్ఫార్మ్ అంటే అర్థం ఏంటి' అని కొందరు అడగగా, మరికొందరు ఐపీఎల్ చరిత్రలోనే అతిపెద్ద ట్రేడింగ్ డీల్ చూడనున్నామంటూ కామెంట్లు పెట్టారు. దీంతో అభిమానులు కన్‌ఫ్యూజన్‌కు గురవుతున్నారు. రోహిత్ కోల్?కతాకు వెళ్లడం ఖాయమేనని ఇంకొందరు అభిప్రాయపడ్డారు.ముంబయి ఇండియన్స్ ఫ్రాంచైజీ తాజా పోస్టుతో ఈ ప్రచారాలకు గురువారం తెరదించింది. 'రేపు మళ్లీ సూర్యుడు ఉదయిస్తాడు. అది మాత్రం పక్కా నిజం. కానీ రాత్రి ( వేళలో సూర్యుడు ఉదయించడం కష్టమే కాదు అసాధ్యం కూడా' రాసుకొచ్చింది. దీనికి బ్యాగ్రౌండ్‌లో ముంబయి లోగోతో ఉన్న రోహిత్ ఫొటోను షేర్ చేసింది. ఈ పోస్టులో కేకేఆర్‌కు సంబంధించిన నైట్ అనే ఇంగ్లీష్ పదాన్ని హైలైట్ చేసింది. దీంతో రోహిత్ కేకేఆర్‌కు వెళ్లనున్నాడన్న ప్రచారాన్ని పరోక్షంగా ముంబయి కొట్టిపారేసింది! ఇలా తాజా పోస్టుతో ఫ్యాన్స్ కన్‌ఫ్యూజన్‌కు ముంబయి ఫ్రాంచైజీ క్లారిటీ ఇచ్చింది. కాగా, ఇండియన్ ప్రీమియర్ లీగ్ చరిత్రలో రోహిత్ శర్మ సక్సెస్‌ఫుల్ ప్లేయర్లలో ఒకరు. బ్యాటింగ్‌తోపాటు కెప్టెన్సీలోనూ తనదైన మార్క్ చూపిస్తూ తమ ఫ్రాంచైజీ ముంబయి ఇండియన్స్‌కు ఐదు టైటిళ్లు అందించాడు. 2013, 2015, 2017, 2019, 2020 సీజన్లలో ముంబయిని రోహిత్ ఛాంపియన్‌గా నిలిపాడు. 2011లో ముంబయితో చేరిన రోహిత్ 14ఏళ్లుగా అదే జట్టుతో కొనసాగుతున్నాడు. అయితే రెండేళ్ల కిందట రోహిత్‌ను కెప్టెన్సీ నుంచి తప్పించి ఆ బాధ్యతలు హార్దిక్ పాండ్యకు అప్పగించింది. దీంతో గత రెండు సీజన్లలో రోహిత్ ప్లేయర్‌గానే కొనసాగుతున్నాడు. అప్పట్నుంచి రోహిత్‌కు ముంబయి మేనేజ్‌మెంట్‌కు మధ్య గ్యాప్ పెరిగిందని సోషల్ మీడియాలో ప్రచారం సాగుతోంది.

# నేను ప్రస్తుతం కోలుకునే దశలో ఉన్నాను

### భారత వన్డే వైస్ కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్


సిడ్నీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న భారత వన్డే వైస్ కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్




ఆరోగ్యంపై తాజా సమాచారం ఇచ్చారు. గత కొన్ని రోజులుగా ఆసుపత్రిలో ఉన్న అయ్యర్ ప్రస్తుతం కోలుకుంటున్నట్లు తెలిపారు. దీని గురించి శ్రేయాస్ అయ్యర్ సోషల్ మీడియా పోస్ట్‌ను షేర్ చేస్తూ, "నేను ప్రస్తుతం కోలుకునే దశలో ఉన్నాను. రోజురోజుకూ మెరుగుపడుతున్నాను. మీ నుంచి నాకు లభించిన మద్దతుకు నేను చాలా కృతజ్ఞుడను. నన్ను మీ ఆలోచనల్లో ఉంచుకున్నందుకు ధన్యవాదాలు" అంటూ శ్రేయాస్ ఇన్‌స్టాగ్రామ్‌లో రాసుకొచ్చాడు. దీంతో శ్రేయాస్ అయ్యర్ ఆరోగ్యంపై ఉన్న ఆందోళనలు తొలగిపోయాయి. ఆయన కోలుకుంటున్నందున, డిశ్చార్జ్ అయి మరో వారంలో భారతదేశానికి తిరిగి రావొచ్చు. ముంబైలో ఆయన చికిత్స కొనసాగించే అవకాశం కూడా ఉంది. ఆస్ట్రేలియాతో సిడ్నీలో జరిగిన మూడో వన్డేలో, హర్షిత్ రాణా వేసిన బంతిని అలెక్స్ కారీ అద్భుతమైన షాట్ కొట్టాడు. బ్యాక్‌వర్డ్ పాయింట్‌లో నిలబడి ఉన్న అయ్యర్ వేగంగా పరిగెత్తి డైవింగ్ క్యాచ్ తీసుకున్నాడు. ఈ డైవింగ్ సమయంలో, అతని ఎడమ పక్కటెముకలకు తీవ్ర గాయం అయింది. దీని వల్ల అతని ప్లీహము (ప్లీహము) పైన ఉన్న అవయవంలో అంతర్గత రక్తస్రావం జరిగింది. దీని కారణంగా, అతను అస్వస్థతకు గురయ్యాడు. స్కానింగ్ నివేదికలో శ్రేయాస్ అయ్యర్ ప్లీహములో కొంత భాగం చీలిపోయినట్లు తేలింది. అందువల్ల, అతను ఇంటర్వెన్షనల్ ట్రాన్స్-కాథెటర్ ఎంబోలైజేషన్ చికిత్స చేయించుకున్నాడు. ప్రస్తుతం ఆయన కోలుకున్నారని, ఐసీయూ నుంచి వార్డుకు మార్చారని సమాచారం. శ్రేయాస్ అయ్యర్ మరో వారం రోజుల్లో భారత్ కు తిరిగి వస్తారని సమాచారం. ప్రస్తుతం వైద్య పర్యవేక్షణలో ఉన్న శ్రేయాస్ అయ్యర్ పూర్తిగా కోలుకోవడానికి రెండు నెలలు పడుతుందని తెలిసింది. అందుకే, నవంబర్‌లో జరగనున్న దక్షిణాఫ్రికాతో జరిగే సిరీస్‌లో శ్రేయాస్ అయ్యర్ కనిపించడు. జనవరి నాటికి పూర్తి ఫిట్‌నెస్ సాధించినట్లయితే మాత్రమే అతను న్యూజిలాండ్‌తో జరిగే సిరీస్‌లో కూడా కనిపిస్తాడు.

# నేడు బాహుబలి: ది ఎపిక్ విడుదల

## బాహుబలి-3పై ప్రేక్షకుల్లో ఉత్కంఠ




తెలుగు సినిమా ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా చాటిన 'బాహుబలి: ది బిగినింగ్' , 'బాహుబలి: ది కన్‌క్లూజన్ సినిమాలు ఇప్పుడు ఒకే వెర్షన్‌గా 'బాహుబలి: ది ఎపిక్ వెర్షన్' టైటిల్‌తో మళ్లీ ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. ఈ చిత్రానికి సంబంధించిన ప్రీమియర్స్ గురువారం రాత్రి నుంచే ప్రారంభం కానుండగా, అన్ని ఫార్మాట్లలో సినిమా విడుదలకు సిద్ధంగా ఉంది. కొద్ది రోజులుగా ' బాహుబలి: ది ఎపిక్ వెర్షన్' చివర్లో బాహుబలి 3 పై ప్రకటన ఉంటుందంటూ ప్రచారం జోరుగా సాగింది. అయితే, నిర్మాత శోభు యార్లగడ్డ ఇప్పటికే ఈ రూమర్లపై క్లారిటీ ఇచ్చారు. బాహుబలి 3 ప్రాజెక్ట్ గురించి ఇంకా చాలా వర్క్ చేయాల్సి ఉందని, ప్రస్తుత ఎడిట్‌లో అలాంటి ఎలాంటి ప్రకటన లేదని ఆయన స్పష్టం చేశారు. బాహుబలి 3 ప్రస్తావన లేకపోయినా, ఓ సర్ప్రైజ్ మాత్రం ఉండవచ్చని శోభు ఇటీవలే సూచించిన విషయం తెలిసిందే. ఈ వ్యాఖ్యలతో అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది. అదేంటో తెలుసుకోవడానికి అందరూ ఎదురు చూస్తుండగా, ఇప్పుడు రాజమౌళి పరోక్షంగా దానిపై క్లారిటీ ఇచ్చినట్లు కనిపిస్తోంది. 'బాహుబలి: ది ఎపిక్' ప్రమోషన్స్‌లో భాగంగా విడుదలైన రాజమౌళి, ప్రభాస్, రానా చిట్‌చాట్ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. గంటకుపైగా నిడివి గల ఈ వీడియోలో సినిమా వెనుక జరిగిన ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. బాహుబలి: ది ఎపిక్'లో అవంతిక లవ్ స్టోరీ, కొన్ని పాటలు, కొన్ని సన్నివేశాలు కటింగ్‌లో తొలగించాం. కథాంశాన్ని మరింత సూటిగా చూపించడానికే ఈ నిర్ణయం తీసుకున్నాం  అని తెలిపారు. అలాగే, అందరూ బాహుబలి 3 వస్తుందని అనుకుంటున్నారని ప్రస్తావిస్తూ,  అది కాదు అని స్పష్టంచేశారు. కానీ, ఒక స్పెషల్ సర్ప్రైజ్‌ను మాత్రం కన్ఫర్మ్ చేశారు. రాజమౌళి వెల్లడించిన ప్రకారం, బాహుబలి ఎపిక్ వెర్షన్ ఇంటర్వెల్‌లో 3డి యానిమేషన్ టీజర్ ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ఈ టీజర్ ద్వారా బాహుబలి యూనివర్స్ కొనసాగనుందని చెప్పారు. ఈ యానిమేషన్ సీక్వెన్స్ దర్శకుడు ఇషాన్ శుక్లా రూపొందించినట్లు ఆయన వెల్లడించారు.

# రాజమౌళి-మహేశ్‌బాబు కాంబో

## కొత్త సినిమా విశేషాలు పంచుకోనున్న రాజమౌళి

రాజమౌళి దర్శకత్వంలో మహేష్ బాబు హీరోగా ఒక సినిమా రూపొందుతోంది. ఇంకా పేరు పెట్టని ఈ సినిమాని 'ఎస్ఎస్ఎంబి 29' అని, గ్లోబ్ ట్రాట్టింగ్ మూవీ అని రకరకాలుగా పిలుస్తున్నారు. అయితే ఈ సినిమాకి సంబంధించిన పూజా కార్యక్రమం చాలా సీక్రెట్‌గా జరిపించారు రాజమౌళి. హైదరాబాద్ అల్యూమినియం ఫ్యాక్టరీలో వేసిన సెట్లో చాలా సీక్రెట్‌గా, పగడ్బందీగా ఓపెనింగ్ జరిపి, ఆ రోజు నుంచే కొన్నాళ్లపాటు షూటింగ్ కూడా జరిపారు. ఇటీవలే ఒక షెడ్యూల్ షూటింగ్ కోసం కెన్యా కూడా వెళ్లి వచ్చింది టీమ్. ఇప్పుడు ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, నవంబర్ 15వ తేదీన హైదరాబాద్ వేదికగా ఈ సినిమాకి సంబంధించి ఒక పెద్ద ఈవెంట్ నిర్వహిస్తున్నారు రాజమౌళి. కే.ఎల్. నారాయణ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ సినిమాకి విజయేంద్ర ప్రసాద్ కథ అందించారు. కీరవాణి సంగీతం అందిస్తున్న ఈ సినిమా ఈవెంట్‌లో సినిమాకి సంబంధించిన అనేక విషయాలను వెల్లడించే అవకాశం కనిపిస్తోంది. సాధారణంగా రాజమౌళి తన సినిమాలు మొదలుపెట్టేముందు ఒక ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి, సినిమా ఎలా ఉంటుందో ముందే చెప్పేస్తారు. కానీ ఈ సినిమా విషయంలో మాత్రం చాలా జాగ్రత్తలు తీసుకుంటూ వస్తున్నారు. అయితే ఇప్పుడు ఈవెంట్ నిర్వహించడానికి కారణం ఏంటి అనేది మాత్రం తెలియదు. నవంబర్ 15వ తేదీ జరగాల్సిన ఈవెంట్‌కు సంబంధించి ఇప్పటినుంచే ఏర్పాట్లు ప్రారంభమైనట్లుగా సమాచారం






ఎస్ఎస్ఎంబి 29



# నా నటనకు రిటైర్మెంట్ లేదు

## మాస్ జాతర హీరో రవితేజ



'మాస్ జాతర' అంటూ ఆడియన్స్‌ను అలరించడానికి సిద్ధమయ్యారు హీరో రవితేజ. భాను భోగవరపు దర్శకత్వం వహించిన ఈ సినిమా అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో రవితేజ ప్రచారం జోరు పెంచారు. తాజాగా ఒక ఇంటర్వ్యూలో ఆయన  ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. చిరంజీవిని స్ఫూర్తిగా తీసుకొని ఇండస్ట్రీకి వచ్చినట్లు తెలిపారు. నటనకు రిటైర్మెంట్ తీసుకోను. నా చివరి శ్వాస వరకూ నటిస్తూనే ఉంటాను. సోషల్ మీడియాలో వచ్చే ట్రోల్స్‌ను పట్టించుకోను. అందుకే అవి నన్ను ప్రభావితం చేయవని రవితేజ తెలిపారు. ఈ సినిమా కొంచెం ఆలస్యమైంది. దీని చిత్రీకరణలో నాకు కొన్ని గాయాలు అయ్యాయి. వాటి కారణంగానే చాలాసార్లు వాయిదా పడింది. సంక్రాంతికి విడుదల చేయాలని అనుకున్నాం, తర్వాత వేసవిలో రావాలనుకున్నాం, వినాయక చవితికి రిలీజ్ చేద్దాం అనుకున్నాం.. ఆ తేదీలేవీ కుదర్లేదు. ఇన్ని రోజులకు విడుదల చేస్తున్నాం. ఇదే సరైన సమయమని అనుకుంటున్నా. ఏది జరిగినా మన మంచికే. నా కెరీర్‌లో సినిమా ప్రారంభించిన తర్వాత ఇంత ఆలస్యం ఎప్పుడూ కాలేదు. మొదటిసారి ఇలా జరిగిందన్నారు. జయాపజయాలను నేను పట్టించుకోను. నా పని చేస్తూ వెళ్తాను. ఎవరికైనా నేను ఇచ్చే సలహా ఇదే. మన పనిని వందశాతం కష్టపడి చేస్తూ వెళ్తే ఏదో ఒకరోజు దానికి తగిన ఫలితం వస్తుందని నమ్ముతాను. ఆత్మవిశ్వాసం తగ్గిపోతే ఏదీ సాధించలేరు. అన్నిటికంటే మనపై మనకు నమ్మకం ముఖ్యం.

# మహాకాళిగా కన్నడనటి భూమిశెట్టి

తన సినిమాటిక్ యూనివర్స్ నుంచి ప్రతి ఏడాది ఓ సినిమా వస్తుందని ప్రశాంత్ వర్మ చెప్పిన సంగతి తెలిసిందే. ఇందులోభాగంగా రానున్న మూడో సినిమా 'మహాకాళి'. ఫీమేల్ సూపర్ హీరో చిత్రంగా ముస్తాబవుతోంది. దీనికి ప్రశాంత్ వర్మ కథ అందిస్తుండగా.. పూజ అపర్ణ కొల్లూరు దర్శకత్వం వహించనున్నారు. తాజాగా ఈ చిత్రంలో మహాకాళిగా కన్నడ నటి భూమి శెట్టి నటించనున్నట్లు తెలిపారు. 'విశ్వంలోనే అత్యంత శక్తిమంతమైన సూపర్ హీరోలు రానున్నారు' అంటూ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను పంచుకున్నారు. భూమి శెట్టి ఇటీవల 'కింగ్డమ్'లో కనిపించిన విషయం తెలిసిందే. అందులో సత్యదేవ్ భార్యగా ఆమె అలరించారు. ఇక 'మహాకాళి' షూటింగ్ ఇప్పటికే 50 శాతం పూర్తయినట్లు సమాచారం . ప్రస్తుతం హైదరాబాద్‌లో ప్రత్యేకంగా నిర్మించిన సెట్‌లో చిత్రీకరణ జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఇందులో బాలీవుడ్ నటుడు అక్షయ్ ఖన్నా (ం÷ఖబరజా। ఐరజీనినిజీ) శుక్రాచార్యుడిగా నటిస్తున్నారు. గతంలో ఈ సినిమా గురించి ప్రశాంత్ వర్మ (ఖసజీబజీనిబిర ÷ఎజీసపజీ) మాట్లాడుతూ.. మా యూనివర్స్‌కు కొత్త శక్తి జోడైంది. అత్యంత భయంకరమైన చెడుపై యుద్ధం చేయడానికి కాళికాదేవి స్వరూపం రానుంది. సూపర్ హీరోలు ఎలా ఉంటారో ఈ చిత్రంలో చూపించనున్నాం అని అన్నారు. ఈ యూనివర్స్‌లో భాగంగా ఇటీవల 'అధీర'ను ప్రకటించారు. ఎస్‌జే సూర్య, కల్యాణ్ దాసరి ప్రధాన పాత్రల్లో నటిస్తున్నట్లు తెలిపారు. ఈ సూపర్ హీరో ఫిల్మ్‌కు శరణ్ కొప్పిశెట్టి దర్శకత్వం వహించనున్నారు.




# మార్చి 19న లాక్ చేసిన టాక్సిక్



'కేజీఎఫ్' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత కన్నడ స్టార్ నటుడు యష్ చేస్తున్న చిత్రం 'టాక్సిక్ యాశ్ 19గా తెరకెక్కనున్న ఈ సినిమాకు జాతీయ అవార్డు గ్రహీత గీతూ మోహన్ దాస్ దర్శకత్వం వహిస్తుండగా.. కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తుంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం మార్చి 19న ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా విడుదల తేదీ వాయిదా పడబోతున్నట్లు వార్తలు వచ్చాయి. సినిమా షూటింగ్ ఆలస్యం అవుతుండడంతో విడుదల తేదీ మారబోతుందని టాక్ వచ్చింది. అయితే ఈ రూమర్స్‌పై తాజాగా చిత్రబృందం స్పందిస్తూ.. విడుదల తేదీలో మార్పులు లేవంటూ ప్రకటించింది. చెప్పిన డేట్ ప్రకారమే వచ్చే ఏడాది మార్చి 19న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. కియార అద్వానీ ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తుండగా.. బాలీవుడ్ నటుడు అక్షయ్ ఒబెరాయ్ కీలక పాత్రల్లో నటిస్తున్నాడు. ఈ చిత్రం కన్నడతో పాటు తెలుగు, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానుంది.

## గ్లామర్ తో కట్టిపడేస్తున్న రకుల్..

రకుల్ ప్రీత్ సింగ్ తాజా ఇన్‌స్టాగ్రామ్ ఫోటోలతో అభిమానులను ఆకర్షించింది.. కుర్రకారు మతి పోగొట్టే స్టన్నింగ్ ఫోజులతో ఉన్న తాజా ఫోటోలు నెట్టింట షేర్ చేసింది. అజయ్ దేవగన్ తో కలిసి రకుల్ ప్రీత్ సింగ్ దేదే ప్యార్ దే –2 మూవీ కోసం రెడీ అవుతోంది..ఈ మధ్యనే ఈ మూవీ "జూమ్ షరాబీ"అనే పాటను మూవీ మేకర్స్ విడుదల చేశారు. ప్రస్తుతం ఈ పాట సోషల్ మీడియాలో ట్రెండింగ్ లో ఉంది.అయితే తాజాగా ఈ పాటను మరోసారి గుర్తు చేస్తూ రకుల్ ప్రీత్ సింగ్ తన సోషల్ మీడియా ఖాతాలో కొన్ని అద్భుతమైన ఫోటోలను పంచుకుంది.  ఈ ఫోటోలలో తన స్టైలిష్ లుక్ అభిమానులను ఆకట్టుకుంటుంది. ఈ హాట్ ఫోటోలతో పాటు రకుల్ ప్రీత్ సింగ్ " ఆయేషా పూచ్ రహి హై జూమ్ షరాబీ కైసా లగా?. dede-pyarde అనే క్యాప్షన్ కూడా ఇచ్చింది. ప్రస్తుతం రకుల్ ప్రీత్ సింగ్ షేర్ చేసిన ఫోటోలతో పాటు ఆమె పెట్టిన యాష్ ట్యాగ్ కూడా నెట్టింట్లో ట్రెండింగ్ లో ఉంది.రకుల్ ప్రీత్ సింగ్ ఈ పోస్ట్ పెట్టిన కొద్ది క్షణాలకే చాలా మంది ఆమె అభిమానులు హార్ట్ ఎమోజీలను షేర్ చేస్తున్నారు. ఓ నెటిజన్ ఏకంగా రకుల్ ప్రీత్ సింగ్ ఫోటోలకు నా హృదయ రాణి అని కామెంట్ పెట్టారు.  ఆ ఫోటోల్లో రకుల్ ప్రీత్ సింగ్ ఉదయాన్నే బెడ్ మీద నుంచి లేచి ఎలా అయితే ఒళ్ళు విరుస్తారో అలాంటి హాట్ ఫోజులు పెట్టింది. ప్రస్తుతం రకుల్ ప్రీత్ సింగ్ ఫొటోస్ నెట్టింట వైరల్ గా మారడంతో పాటు ఆమె పెట్టిన పోస్ట్ కు సంబంధించిన పాట కూడా ఇంటర్నెట్ లో ట్రెండింగ్ లో ఉంది.. ఇక రకుల్ ప్రీత్ సింగ్ సినీ పర్సనల్ కెరీర్ విషయాలకు వస్తే.. ఈ ముద్దుగుమ్మ తెలుగులో కెరటం అనే మూవీ తో వచ్చినప్పటికీ ఈ సినిమా అంత పేరు తెచ్చిపెట్టలేదు. కానీ ఆ తర్వాత సందీప్ కిషన్ తో చేసిన వెంకటాద్రి ఎక్స్ప్రెస్ మూవీ హిట్ కొట్టడంతో రకుల్ కి టాలీవుడ్ లో మంచి ఆఫర్స్ వచ్చాయి.అలా ఎన్టీఆర్, రామ్ చరణ్, అల్లు అర్జున్, నాగార్జున, నాగ చైతన్య, మహేష్ బాబు వంటి స్టార్ హీరోలతో నటించింది.